Vol XI
No. 5

30th November, 1964
(Monday)
9th Agrahayana, 1886 S E

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

CONTENTS

	PAGES.
Oral Answers to Questions	383
Appendix to the statement laid on the Table of the House with reference to L A Q No 600 A—* 2677 put and answered originally on 28th November 1964	413
Oral Answers to Questions	436
Business of the House	441
Calling attention to a matter of urgent public importance .	
re The Police firings in Markapuram and Guntakal on 25—9—1964 and 26—9—1964 respectively.	441
Announcement	
re the revised programme of business of the House	451
Papers laid on the Table	
Administration Reports of the Municipal Corporations ..	452
Notifications issued under the Andhra Pradesh Motor Vehicles Taxation Act 1963	452
Government Bills	
The Andhra Pradesh (Andhra Area) Electricity supply undertakings (Acquisition) Extension and Amendment Bill, 1964 —Leave to introduce granted .	453
The Andhra Pradesh Essential Articles Control and Requisitioning (Temporary powers) (Amendment) Bill, 1964 —Leave to introduce granted .	454
Business of the House ..	454
Motion Expressing want of Confidence in the Ministry —not Concluded ..	455-529

PRINTED BY DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH, AT GOVERNMENT TELUGU PRESS AMIRPET, HYDERABAD-16.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

OFFICIAL REPORT.

Twenty-third day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 30th November, 1964

The House met at Half Past Eight of the Clock.

(*Mr Speaker in the Chair*)

ORAL ANSWERS TO QUESTIONS

GAZETTED OFFICERS RE-EMPLOYED

601 —

* 616 (4122) Q —*Sri Vemayya (Buchireddipalem)* —Will Hon. the Chief Minister be pleased to state

(*a*) the number of Gazetted Officers re-employed after their retirement in the State now, and

(*b*) the Special reasons for their re employment?

The Chief Minister (Sri K Brahmananda Reddy) —

(*a*) 96 as in May 1964

(*b*) A vast majority of the re employments are in the Medical and Engineering Departments wherein there is acute shortage of qualified personnel, and the rest are on grounds of individual merits coupled with administrative exigencies

శ్రీ ఎస్ వేమయ్య — అధ్యక్షా మరి medical లో, engineering లో ఎక్కువగా re employed ఉన్నవనిఅన్నారు కాని, ఈవిధంగా re employment ఇస్తూపోతూ ఉంటె, unemployment ఏ విధంగా solve అవుతుందండి? పోనీ, medical Engineering అంటె, ఏమో అనుకోవచ్చు కాని, మిగతా non-technical departments లో కూడ ఇస్తున్నటువంటి విధానం ఎందువల్ల అవలం బిస్తున్నారని?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — నేను మనవి చేశానుకదా, మనకు డాక్టర్లుగాని, లేకపోతే engineers గాని personnel shortage గా ఉంటూ ఉంది ఇప్పుడు doctors విషయంలో, as a matter of fact, వాళ్ల confidentials చూచి

routine గా re-employment చేస్తున్నాము ఎందుకంటే, ఇంకా ఇప్పటికి about 40 to 50 doctors మనకు తక్కువగా ఉన్నారు కడమ వాటిలో, ఏదైనా ఒక scheme తీసుకొంటున్నప్పుడు దాంట్లో అనుభవమున్నవాటిని కొంతమందిని 3 నెలలో, 6 నెలలో, 1 సంవత్సరమో extend చేయడం జరుగుతుంది అది exigencies of service ను బట్టి చేస్తున్నాము

(శ్రీ) వి విశ్వేశ్వరరావు —ఒక సంవత్సరంకంటే ఎక్కువగా re-employment ఇవ్వబడినవారు ఎంతమంది ఉన్నారు ?

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి —ఆ figure లేదండి కాని చాలా తక్కువగా ఉంటారు

(శ్రీ) టి కె ఆర్ శర్మ (కర్నూలు) — 1960 లో re employment గాని, extension గాని ఇవ్వబడినటువంటివారు Engineering deparment లో ఎంత మంది, Medical department లో ఎంతమంది మిగతా departments లో ఎంతమంది ఉన్నారో చెప్పగలరా ?

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి —ఆ నంబర్లు లేవండి కావాలంటె ఒక statement కారణాలతోసహా I shall lay on the Table of the House

(శ్రీ) పి సుబ్బయ్య (యర్రగొండిపాలెం) — Doctors, Engineers అంటే అర్థమవుతుంది కాని non-technical people, non-medical people ను ఉంచడంలో మీరు merit అంటున్నారు మూడు నెలలకు ఆరు నెలలకు ఏమి merit రాదు కనుక, అలాకాకుండ medical engineering తప్ప, తక్కువవాళ్ల విషయంలో strict seniority ప్రకారంగా promotion ఇస్తూ, re-employment ఇవ్వకుండాఉంటే, చాలామంది promotion కొరకు కాచుకొన్నటువంటి వాళ్లకు అవకాశం ఉంటుంది కనుక ఇ ముందైనా ఆ విధంగా చేయడానికి ప్రభుత్వము ఆలోచన చేస్తారా ?

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి — లేదండి అట్లా చెప్పడానికి వీలులేదు Individual cases చూచుకొని, అవసరాన్నిబట్టి ఉంటుంది Services యొక్క అవసరాల దృష్ట్యామాత్రం ఉంటుందనిమటుకు మనవిచేస్తున్నాను

(శ్రీ) ఎ వెంకటేశ్వరరావు (నరసంపేట) —Judiciary లో ఎవరికైనా extension ఇచ్చారా ?

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి —Judiciary లో extension ఎక్కడా ఉన్నట్లు లేదండి

(శ్రీ) ఎన్ వెంకటస్వామి (పరుచూరు) —ఈ extensions ఇవ్వడానికి ఏదైనా age limit ఉన్నదా ? 60 గాని, 65 గాని?

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి — ఆ age limit ఏమీలేదండి సాధారణంగా 55 అని ఉన్నది Teachers కు 60 వరకు ఉన్నది దానికి కొన్ని rules కూడా ఉన్నాయి 60 తరువాత కూడ చేసినటువంటివి ఉన్నాయనుకోండి దానికి వేరే పద్ధతులు ఉన్నాయి కాని నేను మనవిచేసినట్లు service దృష్ట్యా

3 నెలలు, 1 సంవత్సరం, in one or two cases, it may be even beyond two years, Sir

శ్రీ వి విశ్వేశ్వర రావు (మైలవరం) —ఒక సంవత్సరంకంటే ఎక్కువగా ఇచ్చినవారి సంఖ్య చెప్పలేమని అంటున్నారు కాని technical peopleను కూడ re-employment చేయకుండా వాళ్లను advisers గా వేసుకొని, మామూలుగా promotion చేసే పద్ధతి అవలంబిస్తారా ?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —అది double నష్టమండి అతనిని re employ చేస్తే, ఆయనే ఉంటాడు అదిగాకుండా, అతనిని Advisor గా వేస్తే, Advisor కు జీతము ఇవ్వాలి, ఇంకొకరిక ఇవ్వాలి

శ్రీ వి సత్యనారాయణ (పెనుగొండ) —ముఖ్యమంత్రిగారు double నష్టమని అంటున్నారు ఇప్పుడు question ఏమిటంటే, promotions అయ్యే టువంటి వారికి గెబ్బ కొట్టకూడదని మనము retire అయినవాళ్లను retain చేసు కొంటె, promotion కాబోయేవారికి incentive పోతుంది అందువలన, వారిని advisors గా తీసుకోవడంవలన double నష్టంకంటె double లాభము ఉన్నది కాబట్టి మంత్రిగారు ఇది గుర్తిస్తారా ?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —Double లాభంలేదుగాని double నష్టం ఖచ్చితంగా ఉన్నది అసలు చూడవచ్చు 96 out of several thousands అంటె, మనము appreciate చేయవచ్చు, ఎంతవరకు ఇది restrict అయిందని

శ్రీ పి వెంకట క్రిష్ణా రెడ్డి (పెందికొట్కూర్) —Education Depart ment లో D E Os ను ఎంతమందిని re employ చేశారండి

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —D E Os ను ఎవరిని re-employ చేసినట్లు నేను అనుకోనండి

శ్రీ ఎస్ వేమయ్య —Medical Department లో dearth of personnel అని చెప్పడం కొంతవరకు నిజమే కావచ్చు కాని Engineering Department లో కూడా మనకు personnel తక్కువగా ఉన్నారని ప్రభుత్వము భావిస్తున్నదా ? దాంట్లో అదనంగా ఉన్నారు అలాంటప్పుడు, Engineering Department లో ఎందుకు re-employment గాని, extension గాని ఇవ్వడం సంభవిస్తుంది ?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —Engineering Department కు కూడా అది అవసరం అవుతుందండి In certain cases, ఆ officer చేసేటటువంటి పనినిబట్టి గాని అక్కడ ఉన్నటువంటి work బట్టిగాని, మనము కొన్నాళ్లు extension ఇవ్వవలసిన అవసరం ఏర్పడుతుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) —I A S వారికి ఎంత మందికి extension ఇచ్చారు ? ఆ criteria ఏమిటి ? Discretion అనేది, ఆఫీసరు ముఖ్యుడు అనుకుంటేనా ?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —I A officer నరసింహంగారికి ఇచ్చాము

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Extension ఇవ్వడంలో discretion అనేది, ఏ కేటగిరి అయినాసరె మినిస్టరుకు, ఆఫీసరుకు ఉన్న సన్నిహిత సంబంధాన్ని బట్టి ఇస్తారా ? లేక ఏదైనా ఒక ప్రధానమైన క్రైటీరియా ఉన్నదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఎవరి సన్నిహిత సంబంధంతోనూ కాదు లేదు. కొంతమంది ఆఫీసర్సుకు—for instance సి. నరసింహం గారికి మూడేళ్లు ఇచ్చాము ఇంకా ఇచ్చాము, ఇంకా ఇవ్వదలచుకొన్నాము—కాని గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు కావాలని కోరితే ఇచ్చాము. మనకు చాల Capable Officers అవసరం. Favouritism బట్టి కాదు. Services requirement, Plan requirements, ఆఫీసరుయొక్క శక్తిసామర్థ్యాలనుబట్టి ఇస్తాముగాని ఏ బ్రహ్మానందరెడ్డికో, ఏ గోపాలకృష్ణయ్యగారికో సంబంధం ఉండి ఇచ్చేవి కావు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— I A S వారిని ఎందరిని వేశారని అడిగాను. Extension కు అందరికీ సంబంధించి criteria ఏమిటని అడిగాను. ఆఫీసరు ఎవరైనా ఆ మంత్రిగారికిగాని ఆఫీసరుకుగాని ఆయన ఉండకపోతే పని జరగదు అనే పరిస్థితులలో వేస్తున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అదేమీలేదు. మంత్రిగారిపని వారి extension పైన ఆధారపడిలేదు. లేక వారిపని వీరిపైన ఆధారపడిలేదు. Pure గా services యొక్క requirements ను బట్టి చెబుతున్నాను. ఏ డిపార్టుమెంటులో ఎంతమంది ఉన్నారో వారిపేర్లు, extension కు కారణాలతో సహా, జి. ఓ. లతో సహా Table పైన పెట్టుతానని చెప్పాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) :—మంత్రిగారు చెప్పుటలో ఒక ఉద్యోగస్థునిపేరు చెప్పి రెండుమార్లు extension ఇచ్చాము అని, ఇంకా ఇస్తాము అని చెప్పారు. ఇష్టమైతే ఇవ్వవచ్చును—కాని ప్రత్యేకంగా ఒక ఆఫీసరుకు ఇన్ని extensions ఇస్తూంటే మిగిలినవారి మనస్సులలో frustation వస్తుందేమో ఆలోచించారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— సర్వీసెస్ దృష్ట్యా మన అవసరాలదృష్ట్యా ఒకరిద్దరికి ఇస్తే frustation అనుకోను. కాని వారికి frustation, వీరికి help అనేది కాకుండ మన యొక్క requirements, state యొక్క అవసరాలు—grinding principle అని మనవిచేస్తున్నాను—

Death of a Person in Police Custody

602—

*512 (2024) Q.—*Sarvasri V. Srikrishna (Managalagiri) and K. Satyanarayana (Repalle)* :—Will Hon. the Chief Minister be pleased to state :

(*a*) whether a person named Bellamkonda Venkateswarlu of Bethapudy village died in the police station at midnight on 18-9-63 at Repalle, Guntur District ;

(*b*) whether the matter has been investigated ; and

(*c*) if so, the reasons for the death of the said person?

Sri K. Brahmananda Reddy :—

(*a*) Yes Sir.

(*b*) Yes Sir

(*c*) The reasons are not precisely known But after investigation, and on the basis of expert medical opinion, it is believed that in his intoxicated state he lost his balance for having been put in the lock up and committed suicide by hanging himself there

శ్రీ యస్ వేమయ్య — Suicide చేసుకొన్నట్లు ఆధారాలు చెప్పగలరా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — మొదట Sub-Divisional Magistrate examine చేశారు — 27 మంది persons, Police Officials, Jail warder Woman Asst Surgeon, ఇంకా సబ్ జైలులో ఉన్నవారిని examine చేశారు తరువాత ఇంకా అనుమానం వస్తే Crime Branch కు ent ust చేశాము Enquiry జరిగింది తరువాత Expert opinion from Professor of Forensic Medicine Medical College, Guntur తీసుకొన్నాము వీరిచ్చిన అభిప్రాయంకూడ ఉన్నది

శ్రీ కె సత్యనారాయణ — వారిని అరెస్టుచేసిన రోజున సహజంగా పోలీసు స్టేషన్‌కు తీసుకు వెళ్ళగానే అక్కడ duty లో ఉన్న ఆఫీసర్ jail entrance అని వ్రాయాలి అది మామూలు సాంప్రదాయం కాని అట్లా వ్రాయలేదు తెల్లవారి 5½ కు చనిపోయాడని తెలిసిన తరువాత record code up చేయడానికి ప్రయత్నించారు ఏమి చేసినా entrance అనేది లేదనేది serious issue అని బయటపడింది ఇది ఒక సంవత్సరకాలంలో రెండవ సంఘటన మొదటిదికూడ ఆత్మహత్యేనని చెప్పారు ఇదికూడ అలాంటి పద్ధతిలో ఒక మామూలు పై పంచె కట్టుకొని ఊసలకు ఉరిపోసుకున్నట్లు చెబుతున్నారు ఇది కట్టుకథ తప్ప మరొకటికాదు పోలీసు రికార్డు పరిశీలిస్తే కొన్ని disturbances ఉన్నవా లేదా, అనేది మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — వారి అభిప్రాయం సరైనదికాదు మొదట SDM విచారణ చేయడమే గాక CID Branch వారు విచారణ చేశారు Then according to the Professor of Forensic Medicine, "the gripping of the rod by the deceased in the case of suicidal hanging which occurs due to instantaneous rigor known as cadaveric spasm The Professor also agreed with the final opinion of the Medical Officer regarding the cause of death due to asphyxia as a result of hanging The Superintendent also quoted extensively from reputed authorities as the bent legs touching the ground in suicidal cases is nothing extraordinary and held that the deceased Venkateswarlu in all probability might have lost balance in a state of intoxication for having been locked up for no fault of his and committed suicide

శ్రీ టి నాగిరెడ్డి (పుట్టూరు) — పోలీసు స్టేషన్ లాకప్‌లో ఆ దినం రాత్రి చనిపోయి ఉండాలి పోలీసుస్టేషన్ lock up లో మొత్తం ఆరోజు ఎంతమంది ఖైదీలున్నారు దాని height ఎంత ఉన్నది? అతను ఎక్కి తన మెడకు గట్టుకొని, క్రింద ఏమీ లేకుండ చూచుకొని hang కావడానికి there must be some so many factors that must be very easily accessible to him.

అవి అతనికి ఎట్లా దొరికాయి? ఎవరైనా అక్కడ పెట్టారా? లేక ఆయనకు ఆ అవకాశాలు కల్పించడానికి పోలీసులు సహాయపడ్డారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఆ రోజున ఎంత మంది lock up లో ఉన్నారో నాకు information లేదు. రెండవదానికి చదువుతున్నాను. The Superintendent also quoted extensively from reputed authorities that the bent legs touching the ground in suicidal cases is nothing extraordinary and held that the deceased Venkateswarlu in all probability might have lost his balance in a state of intoxication, for having been locked up for no fault of his and committed suicide.

Mr. Speaker:—Did the prisoner die in the police station or in the sub-jail?

Sri K. Brahmananda Reddy:—In the Police lock-up, Sir.

Mr. Speaker:—Then why do the jail warders and others come in?

Sri K. Brahmananda Reddy:—All this police lock-up will be next to the sub jail generally, as you know, Sir.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు):—Lock up లో పెట్టే ముందు ఏదైనా సామానుంటే తీసుకుంటారు. అటువంటప్పుడు ఆ లోపల చచ్చి పోవడానికి తాడు అయిన మందులయినా, ఉండాలి గదా? అవి సప్లై చేసిన వారు ఎవరో రిపోర్టులో మెన్షన్ చేశారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— సప్లై ఎవరూ చేయలేదు.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు (విజయవాడ-సౌత్):—ఆయన చేసిన నేరం ఏమిటి? What is the nature of the offence for which this victim was arrested and what was his age, Sir?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—బెల్లంకొండ వెంకటేశ్వర్లు అనే ఆయన కే.డి. ఆయనకు 7 previous convictions ఉన్నవి. రేపల్లెలో కృష్ణా టాకీసు గోడ ఎక్కి టిక్కెట్టు లేకుండ 'by scaling over the wall" వెళ్లాడట. అప్పుడు అతనిని పోలీసువారు apprehend చేశారు—in a drunken state.

Sri T. V. S. Chalapathi Rao:—If it was a fact that he was a K. D. and became thickskinned for the offences, what is the force in the statement of the Chief Minister that he committed suicide out of frustration. Can there be a frustration to an old established K. D.?

Mr. Speaker:—He is a confirmed convict, having undergone so many convictions. Would he think of committing suicide for a small thing. That is the question put by Dr. Chalpathi Rao.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—That is true. ఈయన 'scale over" చేసి సినిమాలోకి పోయినాడని అరెస్టు చేసి తీసుకు వెళ్లారు. అరెస్టుకు కారణం ఏమిటో మనం చూచుకోవాలి.

శ్రీ జి. బాపనయ్య (నిడుమోలు):—Police lock-up లో చనిపోయాడన్నారు. వార్డెన్ కనుక్కొన్నా మన్నారు. Police lock up లో ఉంటే warden కు ఏమి సంబంధం? Police lock-up లో కూడా warden కావలా ఉంటాడా? ఆచువ్వల గేటు 6' ఉంటే ఎత్తు ఉండదు. అది ఏ రకంగా ఉరి తీసుకొనుటకు ఉపయోగపడుతుంది? పోలీసు lock-up లో పెట్టే ముందు

ఏమీ అతని వద్ద సామాను లేకుండా చూస్తారు కదా ? మరి ఇది ఎట్లా సంభవించింది ?

Sri K. Brahmananda Reddy — The Sub-divisional Magistrate Tenali examined 27 persons including 14 police officials, the jail warder, the Woman Assistant Surgeon, Repalle, besides 12 prisoners who were in the sub jail at that time.

Sri T. Nagi Reddy —But we can see that the sub jail is exactly separate from the Police lock up and nobody from the sub-jail can see as to what is happenning. Then what is the use of trying to contact the people in the sub jail to find out what is happenning in the police lock up.

Mr. Speaker —The S. I. may be examining number of persons and they include a number of persons.

Sri T. Nagi Reddy —The point arises what did they all say. They have already been contacted and examined and did they all say that 'we have seen that it is a kind of suicide and nothing else has happened' ? Did they corroborate the evidence of all these prisoners all these wardens and all these officers-nearly 25 or 30 who have been examined the fact that they saw that it was a suicide ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —అది several aspects of the matter పైన వాళ్ల ఎవిడెన్స్ ఉండి ఉంటుంది. Not actually whether they saw him hanging or not అనే పాయింట్ కాదు. అక్కడ ఉన్నటువంటి సబ్ జైల్ కూడ పోలీసు లాకప్ దగ్గర ఉంది కాబట్టి, అక్కడ జైల్ వార్డెన్ యేకాదు, వుమెన్ అసిస్టెంట్ సర్జన్ యేకాదు, ఇంకా ఇతరులను కూడ ఆయన ఎగ్జామిన్ చేసి వచ్చినటువంటి కన్ క్లూజన్ అని మనవి చేస్తున్నాను.

Mr. Speaker —For one question we are going to take half an hour. There are number of other important questions, particularly Maddikera incident, Republic Forge and some of the other questions. I do not think, at this rate we can finish all within one hour.

Sri T. Nagi Reddy —But unfortunately no answer has been given directly to the question as how this took place. I am afraid, who have given the evidence what does the doctor say. He was hanged and therefore he died, it may be suicide or may not be suicide. Hanging is only the thing about which the doctor cannot say that it was a case of suicide. Doctors cannot give the evidence of that nature. Therefore, we wanted to know as to exactly how they came to conclusion that it was suicide and not anything else. That is how we were interested and for that no direct answer has been given. That was the whole trouble.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —దానిలో మేము చేయవలసినదంతా చేశాము. సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ గారు పోలీసు ఆఫీసియల్స్, వుమెన్ అసిస్టెంట్ సర్జన్ వగైరాలను ఎంక్వయిర్ చేయుటము, తరువాత మాకు కొన్ని అనుమానాలు తోచి, మేము సి. ఐ. డి. కి రిఫర్ చేయడము, సి. ఐ. డి. వారు ఎంక్వయిరీ చేయుటము—(నిజంగా ఏదో చెట్టుకో, దేనికో, ఇంకో దానిపైన హాంగింగ్ అయి ఉంటే అబ్ వియస్ గా ఉండును, కాని ఇక్కడ అనుమానం ఏర్పడింది కాబట్టి) డాక్టర్ ఆఫ్ ఫారెన్సిక్ మెడిసిన్ ఆయనను కూడ ఎగ్జామిన్ చేయమనటం

జరిగింది అందరూ ఒకటే కన్‌క్లూజన్‌కు వచ్చిన తర్వాత ఇంకా ఏమి చేయమంటారు ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎప్పుడూ దొంగతనానికిఅలవాటు పడిన వాడు ఆత్మహత్య చేసుకోడు అతడు ఇంకోసారి జైలుకు వస్తాడు Unusual అని అన్నారు కాని, ఎన్నోమాట్లు జైలుకు వెళ్లిన వాడిని పోలీసులు మళ్లీ పట్టుకోలేక, అవస్థపడలేక ఆ జైలులోనే చంపి పారేయటం అలవాటు అందువల్ల పోలీసువారు అది అన్‌యూజువల్ కాదని వ్రాయటం అయివుంటుంది అందువల్ల పోలీసులు కొట్టి చంపారా, లేదా అని అడుగుతున్నాను అది కాదంటారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—కాదండి అసలు యీ కె డి ని ఏడుసార్లు జైలుకు పోయినవాడిని యీ పోలీసువారు ఎందుకు చంపాలి? దానికి కారణం అగుపడదు ఏడు సార్లు జైలుకు పోయినవాడు ఇంకోసారి జైలుకు పోతాడు, ఇంకో రెండుసార్లు పోతాడు ఇప్పుడు ప్రత్యేకంగా పోలీసువారు వాడిని చంపవలసిన అవసరం లేదు

శ్రీ ఎం పిచ్చయ్య (పాయకారావుపేట) :—అధ్యక్షా, బెల్లంకొండ వెంకటేశ్వర్లు చావుకుముందే, ఆరు నెలల క్రితం నా క్వశ్చన్ ఆన్సర్ చేస్తూ, పోలీసులయొక్క బిహేవియర్ వల్ల ఆత్మహత్య చేసుకొన్న విషయాలు చెప్పారు ఈ నాడు పోలీసులు రాత్రి 10 గంటల తర్వాత జేబులు కొట్టటానికి ప్రయత్నం చేస్తున్నారు రైతులను బెదిరించి—నీవు త్రాగావని డబ్బులు తీసుకోవటం, డబ్బులు ఇవ్వకపోతే వారిని తీసుకువెళ్లి పోలీసుస్టేషన్‌లో లాకప్ చేయటం జరుగుతున్నది వెంకటేశ్వర్లు కొంచెం త్రాగి ఉన్నమాట వాస్తవమే అయినప్పటికీ, చచ్చేటట్లు కొట్టి లాకప్‌లో వడేశారు అతనికి త్రాగటానికి మంచినీళ్లు లేవు ఈ దెబ్బల ఫలితంగా, మంచినీళ్లు లేక చచ్చిపోయాడు అన్నది అక్కడి పబ్లిక్ ఒపీనియన్ ప్రభుత్వం ఎవరిమాటనో ఆధారపడి చెప్పేది ప్రజలు వాస్తవమని నమ్మేటట్లు, అతికేటట్లు లేకపోతే, అది ప్రజలకు పోలీసులమీద, ప్రభుత్వంమీద విశ్వాసం లేకుండా పోవటానికి సహాయపడుతుంది

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—ఈ క్వశ్చన్‌కు సంబంధంలేని వేరే విషయం చెబుతున్నారు వారిని లాకప్ చేయకముందే కొట్టారని కొట్టి జైలులో పారేశారని, జైలులో పారేసిన తర్వాత, అతడు బాగా త్రాగిఉన్నాడు కాబట్టి దప్పికై చచ్చాడని వారు చెబుతున్నారు

శ్రీ ఎం పిచ్చయ్య :—కాదండి లాకప్‌లోఉంచి కొట్టినందువల్ల చనిపోయాడని చెబుతున్నాను

శ్రీ వి శ్రీకృష్ణ :—అధ్యక్షా, శవ పంచాయితీ చేసినపుడు ఎవరెవరు ఉన్నారో ముఖ్యమంత్రిగారు చెబుతారా ?

Sri K Brahmananda Reddy :—He held an inquest over the dead body in the presence of 8 panchayatdars who observed no injuries or signs of assault on the body

శ్రీ వి శ్రీకృష్ణ :—ఆ ఎనిమిదిమంది పేర్లు చెప్పండి

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నా దగ్గర లేవండి.

CHITTOOR SUGARS LTD

603—

742 A (1822) Q —*Sri C D Naidu (Chittoor)* —Will hon the Chief Minister be pleased to state

(*a*) whether any loss was incurred due to the breakdown of the machinery of the Chittoor Sugars Limited during the year ,

(*b*) the amount of loss incurred ,

(*c*) whether the said loss has been claimed by the factory authorities from Binny and Company, Madras , and

(*d*) whether the loss was made good by the said company ?

Sri K Brahmananda Reddy —

(*a*) Yes The factory was closed for 32 days from 15-12-62 to 18-1-1963

(*b*) Rs 9,90,000/- (estimated)

(*c*) The factory approached M/s Binny Engineering Works, Madras for compensation of the loss

(*d*) They were asked to settle the claim by arbitration under the agreement entered into with them The dispute is under arbitration and that the claim has not yet been made good by M/s Binny Engineering Works, Madras

శ్రీ సి డి నాయుడు —అధ్యక్షా, ఈ షుగర్ ఫ్యాక్టరీ యీ సంవత్సరం ప్రొడక్షన్‌లోకి వచ్చింది బిజినెస్ కూడ బాగానే జరిగింది కాని, మొన్న వే జనరల్ బాడీ మీటింగులో 21 లక్షల వరకు నష్టం వచ్చినట్లు చెప్పారు ఇది ఒక ఎలిగేషన్‌గా కాకుండా ఒక ఇన్‌ఫర్మేషన్‌గా తీసుకొని, దానిలో జరిగే malpractices గాని, defects గాని probe చేసేదానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను నేను ఆ ప్రాంత నియోజకవర్గానికి చెందినవాడిని కాబట్టి ప్రభుత్వం దానిపై ఏ విధంగా ఇన్‌వెస్టిగేషన్ చేసినా, దానికి సమాధానం నాకు ఇప్పించేటానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —అధ్యక్షా, నిన్న మోషన్ సందర్భంలో రాజగోపాల నాయుడుగారు కూడ యీ సంగతి మాట్లాడారు అక్కడ నష్టానికి కారణం—రైతులకు కేన్‌కు టన్నుకు 56 రు పైచిల్లర ఇవ్వవలసిఉంటే, ఒక్కొక్క టన్నుకు 13న్నర రు పై చిల్లర ఇచ్చినారు వారి వర్కింగ్ పైన, అన్ని ఖర్చులు పోను రైతులకు సక్రమంగా టన్నుకు 56 రు 50 న పై మాత్రమే ఇచ్చినట్లయితే, 4 లక్షల పై చిల్లర లాభం రావలసిన దానిని, 10 లక్షల రు నష్టానికి తీసుకువచ్చారు అది మంచిది కాదని, సరైనది కాదని, మేము చెప్పిన తర్వాత కూడ మళ్లీ యీ సంవత్సరం డైరెక్టర్స్ తీర్మానం చేసినారు. ఈ సంవత్సరము ఇంత ఇవ్వవలసినది, ట్రాన్స్‌పోర్టు ఫ్రీగా ఇవ్వవలసినది, టన్నుకు ఇంత ఇవ్వవలసినది అని ప్రభుత్వ ఇన్‌స్ట్రక్షన్స్‌కు వ్యతిరేకంగా కూడ వారు తీర్మానం చేసి పంపినారు అది ఎగ్జామినేషన్ స్టేజిలో ఉంది ఆ తీర్మానమును కేన్సిల్ చేయవలసిన అవసరం ఉన్నదా, లేదా, అన్నది కూడ ప్రభుత్వం ఆలోచిస్తున్నది

FOREIGN TOUR BY THE CHAIRMAN AND MANAGING DIRECTOR OF A P I D C

604—

*1227 Q —*Sarvasri Tenneti Viswanatham, S Vemayya and Mohd Ismail* —Will hon the Chief Minister be pleased to state

(*a*) whether the Chairman and Managing Director of Andhra Pradesh Industrial Development Corporation went to Foreign Countries on behalf of the Corporation ,

(*b*) what are the countries visited by them ,

(*c*) what is the purpose of their visit in respect of each of the countries visited by them ,

(*d*) what is the expenditure incurred by the Corporation for their tour ,

(*e*) what are the results of their tour , and

(*f*) whether a copy of the report submitted by them to the Government will be placed on the Table of the House ?

(*a*) Yes Sir,

(*b*) The countries visited are Hungary, West Germany, Norway and U K

(*c*) The Andhra Pradesh Industrial Development Corporation obtained an Industrial licence for manufacture of Glass Products and entered into technical collaboration with M/s Komplex of Hungary When the collaboration agreement was sent to Government of India for approval, they suggested further negotiations with the collaborations in regard to the cost of plant and machinery Since the Hungarian Experts had already visited India thrice, they were reluctant to visit India again at that time or to reduce the cost, the Corporation therefore, deputed its Chairman and Managing Director to visit Hungary to negotiate further with M/s Komplex for reduction in the cost of plant and machinery

As the Chairman and the Managing Director were visiting Hungary the Corporation felt that they might also visit West Germany and Norway as they could do so without much additional expenditure for discussions with certain firms with whom the Corporation was already in correspondence over the establishment of a pig iron plant They also visited U K enroute to held discussions with a British firm which had shown interest in the pig iron project

(*d*) The expenditure incurred by the Corporation on the tour of Chairman and Managing Director is Rs 13,335-55 p

(*e*) & (*f*) The note of the Corporation is placed on the Table of the House

PAPER PLACED ON THE TABLE

ANDHRA PRADESH INDUSTRIAL DEVELOPMENT CORPORATION LIMITED

A note on the visit of the Chairman and the Managing Director of Andhra Pradesh Industrial Development Corporation Ltd to Europe in Connection with the Glass and Pig Iron Projects

The Chairman and the Managing Director left for Europe on the 21st May for discussions with M/s Komplex of Hungary who are the foreign collaborators for the Glass Project and with several reputable firms in U K , West Germany and Norway for suitable collaboration

in the Pig Iron Project The results of the discussions held in Europe regarding these two projects are briefly as follows —

GLASS PROJECT

In accordance with the suggestions made by the Government of India regarding the total project cost, value of imported plant and machinery, fuel system, number of foreign technicians etc., detailed discussions were held with the top representatives of M/s Komplex in Budapest Advantage was also taken of the presence of Dr S. P Varma, Industrial Adviser to the Government of India for glass and other industries, by associating him in the early part of these discussions Some of the glass factories producing bottles, sheet glass and crystalware similar to the one proposed to be established on Hyderabad were also visited by the Chairman and the Managing Director The Indian collaborators who are joint promoters along with the Andhra Pradesh Industrial Development Corporation Ltd in this venture also participated in these visits discussions A copy of the minutes, not placed on the Table of the House of these discussions in enclosed for information

As a result of the discussions held by the Chairman and the Managing Director in Budapest, it has been possible to make certain modifications in the fuel system on the lines suggested by the Government of India and thereby reduce the cost of imported plant and machinery by about Rs 18 lakhs It has also been possible to obtain during these discussions, a further reduction of Rs 5 lakhs in the F O B value of the remaining items of imported equipment The total saving in the F O B value of the imported machinery and equipment from Hungary will, therefore, be about Rs 23 lakhs This will mean, after providing for sea freight, insurance, customs duty, handling, *erection etc , an overall reduction of about Rs 31 lakhs in the capital cost of the Project* Apart from this financial implication, the modification in the fuel system will make the plant a more efficient and competitive one

It was also possible to obtain during these discussions certain further concessions from M/S Komplex in regard to the terms of the deferred payment thereby making it easier for the new company to meet its repayment obligations out of actual earnings

Several other details regarding the implementation of the Project were also discussed, and it was possible to reach a better understanding on these points also

PIG IRON PROJECT

The Chairman and the Managing Director also took advantage of their visit to Europe for discussing the possibility of setting up the Pig Iron Project with the collaboration of reputable firms like Davy Ashmore in the U K , Elektrokemisk in Norway, Lurgi G H H and Rheinstahl in West Germany Some of their factories which produce Pig Iron by different processes were also visited in Norway and West Germany Discussions regarding the suitability of various processes for our raw materials, the economic size of the plant, capital costs, and the terms of payment and financial participation by these collaborators were also held As a result of these discussions, it has been possible to reach a clearer understanding of the problems involved and further steps to be taken for quick implementation of this Project, about which the Government of India are also keen.

Although the Glass and Pig Iron Projects were primarily the object of this visit, the possibility of obtaining collaboration for some of the other projects under consideration like manufacture of Electric Motors and Power Cables was also explored with some firms in Europe

(శ్రీ) తెన్నేటి విశ్వనాథం —Note అంటే మాకు ఏమి లాభం? What is the result? Tour నుంచి వచ్చిన తరువాత press statement కూడ ఇచ్చారు Special గా అక్కడికి వెళ్ళడం వల్ల హంగరీకి ఆ plant కు ఏమైనా లాభించిందా మిగిలిన దేశాలు వెళ్ళడంవల్ల pig iron plant కు లాభించిందా? అందుకు ముందు ఈ సందర్భంలో మరి ఎవరైనా వెళ్ళి ఉన్నారా? మళ్ళీ ఈ సందర్భంలో ఎవరైనా వెళ్ళినారా?

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి —వెళ్ళినారు వీళ్ళు చేసినటువంటి దానిలో reduction in the F O B price to machinery by Rs 5 lakhs which means a saving of about Rs 7 lakhs to the project (b) Further concessions in the repayment terms and repayment after the entire machinery is shipped (c) Substitution of Gas Producers for Electric furnaces by oil firing equipment, thereby reducing the cost of 18 lakhs on the F O B basis

వీరు పోయినందుకు ఉపయోగపడ్డది దీనిలో ఈ third item నేను చెప్పినటువంటి దానిలో gas producer నుంచి fuel కు పోయేదానికి వీరు మాట్లాడి వచ్చినారు తిరిగి వచ్చిన తరువాత Government of India, fuel కు shift చేయవద్దని, gas లోనే ఉంచుకోవలసిందని దానివల్ల ఉపయోగం ఉన్నదని చెప్పడం జరిగింది

(శ్రీ) తెన్నేటి విశ్వనాథం —ఈ terms అయిన తరువాత మెషినరీ వగైరా వచ్చే ఏర్పాట్లు అన్నీ జరిగినాయా? ఇది ఎప్పుడు ఆరంభం అవుతుంది?

Sri K Brahmananda Reddy —The new company has now acquired land for the project in Sanathnagar, Hyderabad The import licence is expected to be issued in a few days The Hungarian Engineers have already visited Hyderabad and collected all necessary data and the project report is expected in the next few months Action is being taken to obtain the consent of the Controller of Capital Issues for going into the market for raising the capital market

(శ్రీ) ఎన్ ప్రసాదరావు (ఖమ్మమ్) —విదేశాలకు పోయేముందు gas system బదులు fuel system అయితే advantageous గా ఉంటుందని Government of India వారు suggest చేశారు అని చెప్పారు ఇంత ఖర్చుపెట్టి వెళ్ళి వచ్చారు వెళ్ళివచ్చిన తరువాత పాత system కే పోవాలనే నిర్ణయం రావడానికి కారణం ఏమిటి? ఈ ఖర్చు అంతా వృథాయే కదా?

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి —వృథా ఏమీ లేదు 18 వేల రూపాయలు పెట్టాము 18 వేల రూపాయలుకూడ pig iron project కు దానికి debit చేయాలి 18 వేల రూపాయలు ఖర్చు పెట్టిన దానికంటె మాకు వచ్చిన లాభం బాగానే ఉన్నది మన price structure లో గాని మన concessions in repayment terms గాని ఈ item లేకపోయినప్పటికి it will be very useful, Sir. Therefore, it is useful not only for this project but for the Pig Iron Project also

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) —Hungarian representatives యిదివరలో మూడు తడవలువచ్చి మాట్లాడి పోయినారు అని చెప్పారు మూడు తడవలు వచ్చి మాట్లాడి పోయినప్పుడు వారితో ఈ విషయాలన్నీ చర్చించడానికి అవకాశం లేకపోయిందా? అవకాశం ఉంటే ఎందువల్ల చర్చించలేదు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —మూడుసార్లు వచ్చినారు అన్నీ చూచినారు అన్నీ చర్చించిన తరువాత కాకపోయినప్పటికి మళ్ళీ రమ్మంటే వాళ్ళు ఒప్పుకోనటువంటి పరిస్థితిలో ఉన్నప్పుడు మనవాళ్ళను అక్కడికి పొమ్మని Government of India వారుకూడ సలహా యివ్వడం, మనవాళ్ళు అక్కడికి పోవడం, ఆ చర్చల ఫలితంగా ఈ లాభం ఏర్పడడం జరిగింది

BRANCHES OF STATE BANK OF INDIA

605—

*1425 Q —*Sarvasri P Rajagopal Naidu (Tavanampalle), P Narayana Reddy (Myduka) and K Mona Reddy (Rajempet)* —Will the hon Minister for Finance be pleased to state

(*a*) the number of branches of State Bank of India opened in the State during 1963–64, and

(*b*) the number of permanent Currency Chests established in the Sub Treasuries during 1963-64 ?

The Minister for Finance (Dr M Chenna Reddy) —

(*a*) Two

(*b*) Five

శ్రీ పి రాజగోపాలనాయుడు —ఈ సంవత్సరం వాటిని ఏమైనా increase చేసె దానికి ప్రయత్నం చెస్తారా ?

డా ఎమ్ చెన్నారెడ్డి —ఈ సంవత్సరం రెండు జరిగినాయి వాళ్ళు మొత్తం plan ప్రకారం 42 branches అదనంగా తెరవాలని ఉన్నది 1st January నుండి యిప్పటికి రెండు మాత్రమే చేసినారు ఇంకాకొన్ని తప్పకుండా చేసారుగాని ఆ వివరాలు యింకా వారు రూపొందించలేదు

SANSKRIT ELEMENTARY SCHOOLS

606—

*312 (4233) Q —*Sri G C Kondaiah (Nellore)* —Will the hon Minister for Education be pleased to state

(*a*) the number of Sanskrit Elementary Schools in the State and the places where they are situated ,

(*b*) whether these schools are provided with full teaching grants, and

(*c*) if not, the reasons for the same ?

Sri K Brahmananda Reddy —

(*a*) The number of Sanskrit Elementary Schools in the State is 10 A statement indicating the places where the Schools are situated is placed on the Table of the House

(*b*) & (*c*) No, Sir, but only half of the net cost is being sanctioned as per rule 37 (b) of the Grant-in-aid Code

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

NUMBER OF SANSKRIT ELEMENTARY SCHOOLS IN THE STATE.

Elementary Schools for Girls

1 A Y S K Sanskrit Elementary School, Rajahmundary, East Godavary District

2 Mahila Vidyalayam Sanskrit Elementary School, Kakinada, East Godavary District

3 K V N Sanskrit Elementary School, Kovvur (West Godavary District)

Elementary Schools for Boys

1 Zilla Parishad Sanskrit Elementary School, Parvathipuram (Srikakulam District)

2 Sanskrit Elementary School, Podagatlapalli, East Godavary District

3 B V S Sanskrit Elementary School, Aryapuram (Rajahmundry)

4 S B B K Sanskrit Elementry School, Narendrapuram

5 Z P Sanskrit Elementary School Kaikalur, Krishna District

6 V S Sanskrit Elementary School, Nellore

7 S V O Elementary School, Sriyasasramam, Chittoor District

శ్రీ జి సి కొండయ్య —ఇతర schools కు యిచ్చినట్లు full grant యివ్వడానికి వర్ని మెంటుకు అభ్యంతరం ఏమి ఉంటుంది ?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —ఏమీ లేదు రెండు స్కూల్సుకు ఇచ్చారు The Government of Andhra Pradesh have also sanctioned two teaching branches of the K V N Sanskrit Government Elementary School, Kovvur Additional గా రూ 7,000 అవుతుంది నే బారం ఉన్నది I will look into the matter because when two have been given, why not the others I will just see

HINDI PANDITS

60?—

*1403 Q—*Sarvasri P Rajagopal Naidu, P Narayana Reddy, K Mitra Reddy and S Jagannadham (Narasannapeta)* —Will the hon Minister for Education be pleased to state

(*a*) whether the Central Government has decided to pay full grants for the employment of the Hindi Pandits, from out of Central Government funds,

(*b*) if so, whether the State Government is going to increase the number of Hindi Pandits and the Hindi Periods in the Schools and Colleges in the State, and

(*c*) the number of additional scholorships allotted to our State under Hindi Propagation Scheme this year 1964-65 ?

Sri K Brahmananda Reddy —

(*a*) Yes, Sir

(*b*) No, Sir, there is no proposal to increase the number of Hindi Pandits It is proposed to increase the number of periods in Hindi from *two to three*

(c) Though the Government of India have increased the total number of scholarships from 220 to 1,000 no separate quota has been fixed for Andhra Pradesh

(శ్రీ) పి రాజగోపాలనాయుడు —(B) కి సమాధానం చెపుతూ రెండు గంటల నుంచి మూడు గంటలు హెచ్చించాము అని చెప్పినారు అయినప్పుడు హిందీ పండితులను హెచ్చించడానికి ఎందుకు ప్రయత్నించడంలేదు ? 1,000 scholarships యిచ్చినప్పుడు ఆంధ్రకు ప్రత్యేకంగా కోటా ఏమీ యివ్వబడలేదు అన్నారు ఎందువల్ల యివ్వబడలేదు ? Southern Zone ఏమైనా fix చేశారా ? ఏ విధంగా అవి రాష్ట్రంలో పంచి పెట్టబడుతున్నాయో చెపుతారా ?

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి —ఇది వరకు 60 % of expenditure యిచ్చే వారు తరువాత from 1962-63 100 % యిస్తాము అని చెప్పారు ఆంధ్ర ప్రదేశ్ కు యింత quota అంటూ ఒక fixation లేదని నేను మనవిచేశాను 220 నుంచి 1000కి increase చేసినారు దానికి యివ్వవలసినటువంటి full contribution వారు యిస్తారు

(శ్రీ) పి రాజగోపాల నాయుడు —మనకు యిప్పుడు ఏమైనా scholarships యిచ్చి ఉన్నారా ? ఇచ్చి ఉంటే ఎన్ని యిచ్చినారు Periods ను increase చేసిన తరువాత హిందీ పండితులను ఎందుకు increase చేయుటలేదు ?

Sri K Brahmananda Reddy —The Government of India have reported Sir, that they have decided to continue the scheme of scholarships for students from Non-Hindi speaking States for post-Matric studies in Hindi during 1964-65 and increased the number of scholarships from 220 to 1,000

YOGIC CULTURE

608—

*440 Q —*Sarvasri A Sarveswara Rao, P Shyamasundara Rao (Achanta) and V Satyanarayana* —Will the hon Minister for Education be pleased to state

(a) whether the Government has a proposal to constitute a Directorate of Yogic culture and to introduce Yoga Vidya in all Schools by stages, for students of twelve and above years of age in the light of the recommendations made by the Expert Committee appointed by the Centre to evaluate the therapeutic value of Yogic Culture and to determine its place in the set up of a Welfare State, and

(b) what are the recommendations of the Expert Committee ?

Sri K Brahmananda Reddy —

(a) No, Sir,

(b) No recommendations of the Expert Committee have been received so far from the Government of India

(శ్రీ) ఎ సర్వేశ్వరరావు —Government of India నుంచి Expert Committee యొక్క recommendations మనకు రాకపోవచ్చును కాని ఆ recommendations ఏమిటి అనే విషయం ఈ ప్రశ్న వచ్చిన తరువాత ఏమైనా వ్రాశారా ? విద్య చాల ప్రధానమైనదని Government of India కూడ భావిస్తున్నది దానిమీద భిన్నాభిప్రాయం మనకు ఉండనక్కరలేదు, అందుకోసం యిక ముందు అయినా ప్రయత్నం చేస్తారా ?

Sri K Brahmananda Reddy —There is no proposal, Sir, pending with the Government There is no proposal to constitute Directorate of Yogic Culture and to introduce Yogic Vidya in the schools

శ్రీ వి రామచంద్రరావు (మేడ్చల్) —సెక్యులరిజమ్ అనే అపవాదు వస్తుందనే వుద్దేశంతో యీ యోగిక్ కల్చర్ గల స్కూల్సును ఏర్పాటు చేయడానికి ఒప్పుకోవడం లేదా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —సెక్యులరిజం అనే పదం కూడా మంచిది కాదని మన ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అంటున్నారు అది Correctword కాదు అని

N C C, N C C R AND A C C

609—

*1409 Q —*Sarvasri P Rajagopal Naidu, P Narayana Reddy and K Mara Reddy* —Will the hon Minister for Education be pleased to state

(*a*) the number of officers and the strength of the cadets of,

(1) National Cadet Corps (2) National Cadets Corps Rifles and (3) Auxiliary Cadet Corsp in our State during 1963-64, and

(*b*) whether any camps were conducted for Bharat Scouts and Guides in our State ?

Sri K Brahmananda Reddy —

(a) NCC officers, 392 cadets 25635, NCC Rifles officers, 191 cadets 42549, ACC officers, 2278 cadets 1,40,390

(b) 74 Scouts camps and 28 guides camps were conducted during 1963-64

శ్రీ పి. రాజగోపాలనాయుడు —ఈ కాంప్సుకు ఎంత ఖర్చు పెట్టబడింది ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఎక్స్పెండిచర్ వారి బడ్జెటులో నుండి పెట్టబడుతుంది నా దగ్గర ప్రస్తుతం ఆ ఇన్ఫర్మేషన్ లేదు

శ్రీ పి నారాయణరెడ్డి —ఈ ఎ సి సి, యన్ సి సి అన్ని స్కూల్సులోను ఇంట్రడ్యూస్ చేశారా? లేకపోతే చేస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —చేస్తున్నారు It is made compulsory in all colleges, Sir

శ్రీ పి రాజగోపాలనాయుడు —హైస్కూల్సు ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —That is also being increased

శ్రీ యం లక్ష్మణస్వామి (కంకిపాడు) —ఈ యన్ సి సి, ఎ సి సి, స్కౌట్సు వీటన్నింటికి కలిపి ఒక ఇంటిగ్రేటెడ్ స్కీము ఏమైనా తీసుకు వచ్చే ప్రపోజల్ వున్నదా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఇవి రెండు రకాలుగా వున్నవి ఇంటిగ్రేట్ చేసే పద్ధతి లేదు That is also being increased

శ్రీ యం రామగోపాలరెడ్డి (మైదారం) —ఎన్ సి సి ఎ సి సి. లలో కొందరు మంచి పిల్లలు వున్నారు వారికి చక్కని ఆహారం యిచ్చి మంచి ఆఫీసర్సుగా చేయడానికి, తర్ఫీదు యివ్వడానికి, గవర్నమెంటు ఆలోచిస్తుందా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —మంచి ఆహారం, వారు యింటి వద్ద తినేదే, అయితే డ్రిల్లు చేసినప్పుడు దానికి టిఫిన్, కాఫీయో టీయో యివ్వడం వున్నది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —హైస్కూల్సులో యీ యన్ సి సి, ఎ సి సి ఇంట్రడ్యూస్ చేసినప్పుడు యిదివరకు డ్రెస్ యిచ్చేవారు ఇప్పుడు పేరెంట్సు నుంచే తెచ్చుకో మంటున్నారు ఇది వరకు గవర్నమెంటే వాటిని మెయిన్‌టెయిన్ చేసేది ఇప్పుడు కంపల్సరీగా స్టూడెంట్సునే తెచ్చుకో మంటున్నారు అది చాలా కాస్ట్లీ ఎఫైయిర్

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —అట్లాగే వున్నదటండి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అంటే ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — కొంత మందికి ఇంటివద్ద నుంచి తెచ్చుకునే పద్ధతి వున్నదని ఫైనాన్స్ మినిస్టర్ గారు చెబుతున్నారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అవి వారు భరించలేరు దానిని కంపల్సరీ చేస్తే ఎలా? తిరిగి ఆలోచిస్తారా?

Sri K Brahmananda Reddy,—I cannot say anything Probably from the prohibitive nature of expenditure వుంటే వుండవచ్చు అది ప్రొహిబిటివ్‌గా లేకపోతే తిరిగి ఆలోచిస్తాం

COLLEGE FOR WOMEN AT CUDDAPAH

610—

*1296 Q —*Sarvasri K Mura Reddy and P Narayana Reddy* —Will the hon Minister for Education be pleased to state

(*a*) whether it is a fact that there is no college for women in Cuddapah district now and

(*b*) if so, whether there are any proposals to start a women's College in Cuddapah district during 1964-65 or in the 4th Plan period?

Sri K Brahmananda Reddy —

(a) Yes, Sir,

(b) There are no proposals to start a college for women in Cuddapah during 1964-65

శ్రీ కె మూరారెడ్డి —కనీసం ఫోర్తు ప్లాన్‌లోనైనా స్టార్ట్ చేస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఫోర్తు ప్లాన్‌లో ఒక ప్రోగ్రాం వున్నది To start 10 Arts and Science Colleges in the State including Colleges for Women

శ్రీ పి. నారాయణరెడ్డి —మంత్రిగారు లేవడానికి కారణ మేమిటి? ఈ రోజున పత్రికలలో ప్రతి జిల్లాలలోను స్త్రీలకు పాలిటెక్నిక్స్, కాలేజీలు, వృత్తి విద్యకు సంబంధించి కాలేజీలు ఏర్పాటు చేయాలని వచ్చింది స్టేటుమెంటు యిచ్చారు దానిని ఒప్పుకుని నెక్స్ట్ ఇయర్ స్టార్ట్ చేస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఇప్పుడు గరల్స్ కొశ్చన్ కాదు గరల్స్‌కు సంబంధించి కూడా మనం సాధ్యమైనంతవరకు కాలేజస్, ఇంప్రూవ్ చేసుకుంటూ పోతున్నాం నేను యిప్పుడు చెప్పినట్లుగా నాలుగు ప్రణాళికా కాలములో

మరో పది కాలేజీలు కావాలి అందులో కూడా కొన్ని వుమెన్ కాలేజెస్ వుంటాయి

MEDICAL AID TO PAEDIATRIC WARDS

611—

*419 (4855) Q.—*Sri A. Sarveswara Rao*:—Will the hon. Minister for Health and Medical be pleased to state:

(*a*) whether the Maternity and Child welfare wing of the W.H.O. deputed any body to study the conditions and submit a Master Plan for improving the paediatric wards in Andhra Pradesh;

(*b*) whether W.H.O. & UNICEF have promised medical and financial aid for the women and children Hospitals and Maternity Centres in Andhra Pradesh during this year; and

(*c*) what are the institutions to which the aid was promised?

The Minister for Health and Medical (Sri Y. Sivarama Prasad):—

(a) The answer is in the affirmative.

(b) The UNICEF have promised to give only Medical aid for certain hospitals and Maternity child welfare centres and primary Health centres during the year 1964-65.

(c) The following institutions have been promised by UNICEF for Medical aid during the year 1964-65:—

		No. of centres
1.	Skim Milk Powder	
	(a) Primary Health Centres and Maternity & Child Health centres	489
	(b) Hospitals	9
2.	Drugs and Diet supplements	
	(a) Hospitals	4
	(b) Primary Health Centres	159
	(c) Maternity and Child Health Centres	113

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—ఈ సంస్థ తిరుపతి కాలేజి, అండ్ హాస్పిటల్‌కు కొన్ని వేల రూపాయలు సహాయం చేశారని, యింకా చేయాలనే అభిప్రాయం వున్నదని తొమ్మిది నెలల క్రితమే ఒక ప్రకటన జరిగినది. ఆ సహాయం విషయం ఆలోచనలోకి వచ్చినదా, యింకా రాలేదా? మంత్రిగారు చెప్పగలరా?

Sri Y. Sivarama Prasad:—Dr. A. M. Gade and Dr. Tatachepu have, under the UNICEF programme, visited some of the districts in Andhra Pradesh and discussed UNICEF's assistance for the development of paediatrics. In the assistance, they have proposed to give is being covered by the subsidiary plan to operations. They have stated that the following institutions are qualified for UNICEF's assistance. The average assistance is 9000 dollars. Guntur Medical College and Hospital, Kurnool Medical college and Hospital, Kurnool, Gandhi Medical College and hospital, Secunderabad, Kakatiya Medical College and M. G. M. Hospital, Warangal.

First assistance is 6000 dollars.

Assistance to District Hospitals: District Hospital Mahaboobnagar మహబూబ్‌నగర్, నిజామాబాద్ వరకు సెలెక్ట్ చేశారు, తరువాత సంగారెడ్డి, నల్గొండలో చేస్తారు తెలంగాణాలో, ఆంధ్ర ప్రాంతంలో నెల్లూరు జిల్లాలో చేస్తామన్నారు.

శ్రీ ఎ సర్వేశ్వరరావు — ఇది తొమ్మిది నెలల క్రిందట జరిగిన వ్యవహారం ఆ సహాయం చేరినదా? చేరబోతున్నదా? స్పష్టం చేయవలసినదిగా కోరుతున్నాను

Mr Speaker —Whether the promised aid has been given at all

శ్రీ వై శివరామప్రసాద్ — ఇస్తామని ప్రామిస్ చేశారు ఇస్తారు, కొంచెం వెనకాముందుగా

శ్రీ యం పిచ్చయ్య —64-65వ సంవత్సరంలో వారు ప్రామిస్ చేసిన మొత్తం ఎంత, దాని ప్రకారం యింతవరకు కవర్ గాని ల్లాలు ఏవి?

శ్రీ వై శివరామ ప్రసాద్ —ఇప్పుడే చదివాను తతిమ్మా ఏన్ని Cover కావట్లె

MEDICAL AID CENTRES

612—

*222 (3883) Q —Sri G C Kondaiah —Will the hon Minister for Health and Medical be pleased to state

(a) whether any Model Health and Aid Centres are proposed to be started in the States by the Central Government,

(b) if so, the places where such Centres will be started in Andhra Pradesh, and

(c) by whom the expenditure will be borne?

Sri Y Sivarama Prasad —

(a) No, Sir

(b) and (c) —Do not arise.

శ్రీ జి సి కొండయ్య —ఈ రకమైన మెడికల్ ఎయిడ్ సెంట్రల్ గవర్నమెంటు యిస్తుందని, కొన్ని సెంటర్స్ ప్రత్యేకంగా, వేరే పెడతారని పత్రికలలో వచ్చింది లేదని మంత్రిగారు అంటున్నారు కారణ మేమిటి?

శ్రీ వై శివరామప్రసాద్ —ఇంతవరకు యిచ్చినట్లు తెలియలేదు అందుకని లేదని చెప్పాను

FILARIA UNITS

613—

*343 (4407) Q —*Sri S Vemayya*— Will the hon Minister for Health and Medical be pleased to state

(*a*) whether there are any proposals with the Government to establish Filaria Units at Gudur and Nellore Municipalities, in Nellore District during 1964-65,

(*b*) if not, the reasons therefor, and

(*c*) whether the Government are aware of the fact that Filaria Cases are reported to be more in the above Municipalities now?

Sri Y Sivarama Prasad —

(*a*) No, Sir

(*b*) There are no funds for the N F C P Units during the Third Five Year Plan to open extra units

(c) As revealed from the Survey conducted in may 1963 the trend of incidence of filariasis in Gudur Municipality seem to be high

Regarding incidence of Filaria in Nellore Municipality, the Municipality has to be surveyed in order to note the trend of incidence

శ్రీ యస్ వేమయ్య — గూడూరులో ఎక్కువగా ఉన్నవి అన్నారు సాలుకు ఎన్ని కేసులు రిపోర్టు చేయబడుతున్నవి ? ఇది చాలా rampant గా వున్నది ధనాభావం వల్ల పెట్టలేక పోతున్నామనడం సరియైన వైఖరి కాదు ధనం సేక రించవచ్చు నాలుగో ప్రణాళికలోనైనా దీనిక ప్రాముఖ్యమిచ్చి చర్యలు తీసు కొనడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

శ్రీ వై శివరామప్రసాద్ — ఇప్పుడే చర్య తీసుకుంటున్నాం ఇన్ఫర్ మేషన్ కొరకు కమిషనర్ కు వ్రాశాము రాగానే డి పి హెచ్ గారు చర్య తీసుకుంటారు

శ్రీ కె గోవిందరావు (అనకాపల్లి) — గూడూరులోనే గాక శ్రీకాకుళం, విశాఖపట్నం, జిల్లాలలో కూడా యీ ఫైలేరియా చాలా రాంపెంట్ గా వున్నది యీ యూనిట్స్ అక్కడ కూడా ఎక్స్టెండ్ చేసి సత్వరమైన చర్యలు తీసుకొన డానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ వై శివరామప్రసాద్ — ప్రయత్నిస్తాం

శ్రీ జి బాపనయ్య — ఇదివరకు యీ ఫైలేరియా యూనిట్స్ వుండేవి అవి ఏ ఏ ప్రాంతాలలో పని చేస్తున్నవి ? ప్రయత్నించేస్తాం అని చెప్పడంగాకుండా, యిది మానవులను వికృత పరచే జబ్బు కాబట్టి ప్రయారిటీ దీనికి యిచ్చి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ వై శివరామప్రసాద్ — ప్రయారిటీ సంగతి నేను చెప్పలేనుగాని దీనికి కూడా తగిన చర్యలు తీసుకుంటున్నాము

NUTRITIVE VALUE OF SUGAR

614—

* 1201 Q —*Sri T V S Chalapathi Rao,*—Will the hon Minister for Health and Medical be pleased to state

(a) what is the nutritive value of the sugar that is being manufactured in the various sugar Mills of the State ,

(b) whether it was ever analysed for its nutritive value

(c) if so, what is the result , and

(d) if not, will the Government be pleased to submit samples of sugar for analysis of their nutritive value ?

Sri Y Sivarama Prasad —

We now summarize some of the evidence collected by the District Health Officer The District Health Officer, Kurnool interrogated one Mr Yusuf, resident of the Maddikera village on 22nd September 1964 morning He has a wife and 3 daughters aged 11, 9 and 7 years The name of the eldest girl is Rehmatunnisa Bee, 11 years age She is not attending the Urdu Elementary School and the other 2 daughters are attending the Urdu Girls' Elementary School They were selected as beneficiaries in the CARE mid day meal programme As these two younger daughters have suffered from chickenpox recently they did not attend the school on 17th September 1964 and their father had forbidden them to take the mid-day meal given in the school for some time because of their week condition as a result of chicken-pox On 17th September 1964 the elder daughter Rehamatunnisa Bee had attended the school and collected the mid-day meal on behalf of her 2 younger sisters and she had consumed the entire mid-day meal in the school without bringing it home As per the father's version the girl developed signs and symptoms resembling acute food poisoning from the early morning of 19th and she died the same night The other members of the family *viz*, father, mother and 2 daughters were not affected since they did not eat the mid-day meal

(2) One Mr P Anjaiah, was also interrogated by the District Health Officer and the following is the evidence collected He has got a wife and 5 children Out of which 3 children are of school going age On 17th September 1964, 2 children out of 3 school going children have attended the school and eaten the mid-day meal served to them Those 2 children did not bring home any of the mid-day meal Hence there is no possiblity of the 3rd child of school going age taking the mid-day meal served on 17th September 1964 The 2 children who went on 17th and had eaten the mid-day meal developed symptoms on 19th September 1964 and died on 21st September 1964 whereas the other members of the family including the remaining 3 children all have escaped the present tragedy

In addition to these examples, there are several other instances where one can easily trace the development of signs and symptoms either to the direct eating of the mid-day meal at the school Premises or taking mid-day meal at home when the same was brought by the children who attended the school on 17th September 1964

Considering all the above circumstances we are of the opinion that it is highly probable that the mid-day meal that was served on 17th September 1964 might have been bacterially contaminated and the sudden out-break of Gastro-entritis among the school children might be due to ingestion of the contaminated food by the school children To summarise the evidence in support of our conclusion is as follows :—

Appendix to the statement laid on the Table of the House with reference to L A Q No 600 A—* 2677 put and answered originally on 28th Nov 64

(a) The only private school in the village which is not participating in the CARE mid day meal programme has escaped infection

(b) The enquiries from the parents of the affected children go to show that these children had taken the mid-day meal on 17th September 1964 It is however not denied that there have been a few cases of adults who in all probability did not take the mid-day meal and yet suffered from Gastro-intritis but the cases of adults have come as late as 23rd and 24th of September

The following is the position in regard to medical facilities made available

Date	*No of doctors attending to the treatment of the cases*
19-9-1964	One Doctor belonging to the Local Fund Dispensary, Maddikera
20-9-1964	2 Doctors, Chief District Medical Officer of Health
21-9-1964	3 Doctors Chief District Medical Officer of Health
22-9-1964 till 12 noon	13 Doctors, Chief District Medical Officer of Health
23-9-1964	5 Doctors, Chief District Medical Officer of Health
24-9-1964	6 Doctors, Chief District Medical Officer of Health

There are two nurses to augment the efforts of the doctors on duty Out of the cases that are being admitted to the Hospital, very few cases are in the need of intravenous saline and other immediate supportive treatment Majority of the cases are in the convalscent stage, the doctors available are sufficient to meet the situation

Preventive measures adopted

On 19th evening when the information reached Pathikonda, the Range Health Inspector, Pathikonda with 4 other Health Inspectors and one Health Visitor had rushed to the village and started immediate inoculation on the presumption that it may be after all due to an epidemic of cholera They also started dis-infection of drinking water wells in the various localities The District Health Officer visited the village on 21st September 1964 as he was attending other affected villages in the district that is Cumbum and mobilised extra 9 Health Inspectors for house to house anti-cholera inoculations and through disinfection of all the houses from where attacks and deaths were being reported The number of inoculations done up to 24th September 1964 was 5,020 We interrogated the District Health Officer as to what suspected material he had collected for sending to the Laboratory for Chemical and bacteriological investigation with a view to arrive at

the cause of the present out-break He gave us a list of articles and other food-stuffs that were seized from the various places like the store-room in the Main Bazaar Primary School, from the kitchen, etc The list of materials that were collected and sent to the Institute of Preventive Medicine, Hyderabad for necessary chemical and bacteriological examination is enclosed to the report as Appendix No VI Care has been taken to subject the cook and the two servant maids to necessary investigation like rectal swabs, blood sample, etc This had been done by a Special team deputed for the purpose

Administrative and technical supervision of mid day meal programme

After going through all the available evidence the Committee is of the view that the administrative control and supervision over the mid-day meal programme is far from satisfactory For example, there is no supervision over the issue of daily requirements, the method of cooking the method of distribution etc, in Maddikera village Inspite of instructions from the Zilla Parishad for maintaining proper standard of cleanliness, it is found that there are lapses on the part of the Headmasters and those responsible for the preparation and distribution of food The only remedy is supervision and inspection by the Headmasters, Panchayat Presidents, Executive Officers, Block Development Officers, Revenue Officers and the officers of the Education Department The District Health Officer of the district is exercising close supervision whenever he visits the schools having the mid-day meal programme As a evidence of this fact the relevant extracts from the District Health Officer's tour diary are herewith enclosed as Appendix VII As a result of the recommendations of the District Health Officer, Kurnool, the subject of hygienic handling of mid day meal programme and the instructions to be issued were discussed in a meeting of the Zilla Parishad and the Collector has issued the instructions to all the Block Development Officers A copy of the instructions issued by the Collector is enclosed as Appendix VIII

We have given a message to the Director, Institute of Preventive Medicine, Hyderabad from Maddikera requesting him to expedite the Chemical and bacteriological examination of all the samples that were sent by the District Health Officer on 22nd September 1964

After discussing the further steps to be taken to bring down the secondary wave of a few gastro-entritis cases that are being reported from the rest of the population of the Maddikera village, we returned to Kurnool at about 8 p m on 24th September 1964 Before leaving the place we have instructed the District Health Officer to concentrate on a complete house spraying with Diazinon so as to bring down the fly nuisance and to concentrate on the daily chlorination of all drinking water wells in the village and to complete the mass inoculations of the entire population as early as possible

We have also instructed him not to disband any of the existing Health Staff working in the village for atleast another 15 days We

have also instructed him to send us the daily report of attacks and deaths from the Maddikera Panchayat by means of telegram or wireless message, whichever is convenient

Conclusion

The Committee is of the opinion that the news of the out-break of epidemic reached the Chief District Medical Officer late on the 19th of September and that he went to the spot on the morning of 20th itself and took stock of the situation He mobilised help on 20th and 21st and rushed equipment and mdicines, etc, to the village The worst part of the tragedy was on 19th and 20th when there were 17 and 12 deaths, *i e*, a total of 29 deaths out of 38 The effect of mobilising medical help could be reflected only in the figures of mortality from 21st onwards It is worth noting that the number of deaths dwindled from 21st onwards as may be seen from the figures recorded on page 11

The Committee is of the opinion that the present out-break of epidemic might be probably due to local bacterial contamination of the mid-day meal in the course of its preparation or cooking or distribution The final clinching evidence, should, however, come from the various chemical and bacteriological analysis that are being undertaken

The Committee is of the opinion that all possible help was rendered by officials and non-officials In particular, the Chairman, Zilla Parishad played an effective role in securing additional medical help and blankets, etc, from the General Hospital, Kurnool

(Sd) xxxxxxxxxx	(Sd) S A KHADER,
25-9-1964	25-9-1964,
Director of Public Health,	*Collector, Kurnool*
Camp Kurnool	

Copies of Appendices are not enclosed

REPORT ON THE ANALYSIS OF SAMPLES SUSPECTED FOR POISONING CASES AT MADDIKERA VILLAGE, KURNOOL DISTRICT

(i) *Chemical Analysis Report*

The articles referred to in the reference of the District Health Officer, Kurnool (sent *vide* his letter No H 3 1166/64, dated 22nd September 1964) except Item No 21 have been found on chemical examination to be free from contamination with Gammaxine and other chemical poisons Sample No 21, which is suspected to contain Gammxaine contained Gammaxine

The absence of chemical poisons has also been confirmed by feeding animals with the suspected food material when no adverse effects have been noticed on the animals for a period of five days

(ii) *Bacteriological and Biological Examinations*

Specimens 1, 5 and 15 (milk powder samples) and 4, 11 and 14 (corn meal samples) have been thoroughly screened for common food poisoning group of organisame, *viz*, Staphylococci, Salmonellae, Shigallae, E coli Sero types and colostidia (CL welchii and CI Rotilinum), both by culture (aerobic and anaorobic) and animal pathogenicity tests All these five samples are found to be free from any of the pathegans

Specimen No 2 (cloth used for spreading cooked corn meal) was found to be negative for pathogenic organisms

Among the three water samples (Items Nos 6, 7 and 10) one was already reported to be positive for v cholera (Item No 6) The other two samples are found to be negative for V Cholera But all the three samples of water are found to be heavily contaminated with faecal coliform and pyocyanous bacilli

Item Nos 8 and 9 (vomit samples from two patients) are found to be negative for pathogens

Item No 16 (rectal swabs from seven different patients) one was already reported as positive for V cholera No growth on culture was obtained from the three rectal swabs The remaining three swabs are found to be negative for vibrio cholera

Item No 19 (Aluminium tumblers with remnants of dried milk) were found to be free from pathoganic organisms

Regarding Item Nos 12, 13, 17, 18, 20, 21, 22 and 23 which were already reported on 26th September 1964, no further significant results are obtained

Regarding postmortem stomach and intestinal contents from the concerned viscera of the deceased Gollakalva Ramanjeneyulu received through the Chemical Examiner, no pathogans could be isolated It was however observed that sufficient autolytic process had occured in these specimens, as they were sent in Salaine, notwithstanding the diffuse ertythema present in the mucosal surface of colon and lower part of ileum

(iii) *Poisons*

All vomit and motion were examined and did not find any poison in any of them

(Sd) Dr K DATTATREYULU,
Director-in-charge, Institute of Preventive Medicine, Hyderabad

Appendix to the statement laid on the Table of the House with reference to L A Q No 600 A—* 2677 put and answered originally on 28th Nov 64.

Mr Speaker —The hon Minister for Aealth has already laid the necessary information on the table of the House If the members want any further information they may now get it

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా, టేబిలుమీద పెట్టిన కాగితాలలో డి ఎం హెచ్ ఓ చాల వివరంగా చెప్పారు. ఇది కలరావల్ల జరగలేదని జిల్లా కలెక్టరు ఇంకో ఆఫీసరు వారిద్దరు చెప్పారు కలరావల్ల జరిగిందని చెప్పడానికి కారణం ఏమిటి? 'We are of the opinion that the Gastro-entritis out reak in Maddiken school children may not be due to cholera అని వారు clear గా చెప్పారు కలరావల్ల వచ్చిందని general impression యిస్తున్నారు కారణం ఏమిటి?

శ్రీ వై శివరామప్రసాద్ —అది ఒక stage లో ఆ అభిప్రాయం వద్దారు Final conclusion కలరా అని చెప్పారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — కలరా అయితే అంటువ్యా చచ్చి వుండవలసింది ఎందువల్ల రావలేదో explanation చెబుతారా? కలరా అయితే చిన్నపిల్లలకే రావడానికి కారణం ఏమిటి? ఊర్లో ఎవరికీ రాకపోవడానికి కారణం ఏమిటి? అందుచేత ఇది కలరా కాదు, food poison అని prove అవుతున్నది, దానికి కారణం ఏమి చెబుతారు?

శ్రీ వై శివరామప్రసాద్ —Food poison కాదని chemical examination వల్ల prove అయినది పిల్లలకు వచ్చింది ఎందువల్ల అంటే నూతిలో నీళ్ళు వాడడంవల్లనే వచ్చిందని నిర్ధారణ అయినది ఇది కాక 23-24 న పెద్ద వారికి వచ్చిందని మనవి చేస్తున్నాను

శ్రీ తెన్నేటి విశ్వనాథం —కలరా అని చెబుతున్నారు పిల్లలకు ఆ స్కూలులో Anti cholera vaccine వారం రోజుల ముందర వేశారని రిపోర్టు ఉంది అది రైటా తప్పా

శ్రీ వై శివరామప్రసాద్ —వారంరోజుల క్రిందట కాదు, కొంతకాలం క్రిందట వేశారు 500 students వరకు వేశారు తక్కినవారికి జరగలేదు ఊళ్లో rest వేశారు కనుక 500 మందికే వేయడం జరిగింది

శ్రీ జి లచ్చన్న —కలరా వేక్సిన్ వేసినవారికి తిరిగి కలరా వచ్చిందన్న విషయం ప్రభుత్వానికి వచ్చిందా? ఏ నూతి నీరు అన్నం వండడానికి వాడిన ఆ నూతి నీరు పిల్లలకే కాకుండా టవునులో ఉన్న ఇతరులు వాడుకుంటున్నారన్న విషయం ప్రభుత్వానికి తెలుసునా? స్కూలుకు రాని పిల్లలకు ఎందుకు attack రాలేదు?

Mr Speaker —Town people are not using this water

శ్రీ జి లచ్చన్న —నేనూ, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారూ వెళ్లి చూశాము ఆ ప్రాంతంలో వున్నవారు కూడా నూతి నీరు వాడుకుంటున్నారు స్కూలు పిల్లలకే ఎందుకు వచ్చింది?

శ్రీ వై. శివరామప్రసాద్ :— వారిద్దరే కాకుండా నేనుకూడా వెళ్ళి చూశాను. ఆ నూతి నీరు వూరిలోవారు వాడడంలేదు. తక్కిన నూతి నీరు వాడుతున్నారు. ఈ మఠానికి దగ్గరగా వుండడంవల్ల ఒళ్ళు బద్ధకంనుంచి ఆ cook తీసుకువచ్చి వాడడం జరిగింది. కలరా inoculation జరిగినప్పటికీ వచ్చిందని చెప్పారు. వస్తే రావచ్చును. Inoculation వల్ల cent percent protection కాదు. 50% లేక 60% protection ఉంటుంది. కాని cent percent protection small pox vaccination మోస్తరుగా ఉండదని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— మంత్రిగారు కలరా inoculation ఇచ్చిన తరువాత కూడా వచ్చిందని ఒప్పుకున్నారు. 50% రక్షణ ఇస్తుందని అన్నారు. ఇచ్చిన కలరా వేక్సినుని examine చేయడానికి Central Government examination కి పంపించారా, రిజల్టు ఏమిటి? వేక్సిను సరియైనది కాదని, శక్తి లేదనే విషయం బయటపడిందా?

శ్రీ వై. శివరామప్రసాద్ :— అందరికి ఇచ్చె వేక్సినేషనే ఇచ్చారు. సెంట్రల్ గవర్నమెంటుకి పంపినట్టు భోగట్టా లేదు, పంపలేదు అనుకుంటాను.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :— లోపల ఇచ్చిన రిపోర్టులో తెలుస్తున్నటు వంటిది 17 వ తేదీ 18 వ తేదీ ఈ రెండు దినాలు చేసినటువంటి ఆహారం తినడం వల్ల జరిగినదని. Actual గా 18 వ తేదీన కొన్ని స్కూల్సు మూసినారు. ఆ మూసిన స్కూల్సులో ఉండినవారు చచ్చిపోవడం incident of death దీనిలో ఉంది. 18 వ తారీకున ఏ స్కూల్సు మూసినారో, ఆ స్కూల్సులో చచ్చినారు. 17 వ తేదీన తిన్నవారికే ఎక్కువ attack అయి ఉండాలి. 17 వ తేదీన తిన్న వారికి 19 వ తేదీవరకు reaction ఉండకుండా పోయింది. దీనికి ఉండేటటువంటి దాంట్లో ఆ విధముగా అనుమానం కలిగించడానికి అవకాశం ఉంది. దాని విషయమై ఆలోచిస్తారా?

శ్రీ వై. శివరామప్రసాద్ :— ఆ రిపోర్టులో clear గా వ్రాయబడి ఉంది. 17 వ తారీకున infection వచ్చి ఉంటుందని clear గా వ్రాయబడి ఉంది. 15 తారీకు అయితే period of incubation ఎక్కువైనది. 18 మట్టుకు ఏ స్కూలు దగ్గర వుండాలో అక్కడ Deputy Inspector inspect చేయడంవల్ల local holiday ఇవ్వబడింది. 17 వ తేదీనకూడా తిన్నారు. అందుకని వారికి వచ్చిందని మనవి చేస్తున్నాను.

డా॥ టి. వి. యస్. చలపతిరావు :— కర్నూలుజిల్లాలో జూలై మాసంలో కలరా ఉధృతంగా ఉన్నట్లు రిపోర్టులో మెన్షన్ చేశారు. కర్నూలు జిల్లాలోని బావులను క్లోరినేటు చేశారా? ఏ బావినీరు వాడినారని రిపోర్టులో చెప్పారో ఆ బావిని ఎప్పుడు క్లోరినేటు చేశారో తెలియజేస్తారా?

శ్రీ వై. శివరామప్రసాద్ :— కర్నూలు జిల్లాలో ప్రతి కొంత తాలూకాలో కొన్ని గ్రామాలలో కలరా ఉంది. మద్దికెర చుట్టుప్రక్కల ప్రాంతములలో

Appendix to the statement laid on the Table of the House with reference to L A Q No 600 A—* 2677 put and answered originally on 28th Nov 64

యిదివరకు కలరా లేదు కాని తగిన precautions తీసుకొని కలరా ఇన్‌స్పెక్టర్నును appoint చేయడం జరిగింది పదిరోజులు ఉంచినతరువాతకూడ పంచాయతిబోర్డు కలరా లేదుకాబట్టి అవసరం లేదని మానిపించారు

Dr T V S Chalapathi Rao — When were the wel's chloronated?

Sri Y Sivarama Prasad — Other wells are chloronated This well was in disuse and probably this was not chloronated

Dr T V S Chalapathi Rao — Unused wells should be chloronated Otherwise epidemics will start So, at least in future will the Government take care to see that unused wells are chloronated when there is epidemic in any area ?

Sri Y Sivarama Prasad — The Government will not only see that unused wells are chloronated, they will also try to see that unused wells are closed up (Laughter)

డా॥ బి వి ఎల్ నారాయణ —(ఒంగోలు)మంత్రిగారు జవాబు చెపుతూ contamination of water ఆ బావినీళ్ళకిచ్చినందువల్లనే వచ్చింది కాని దాని water culture చేసి cholera germs produce చేశారా, కలరా దానివల్ల వచ్చినట్లయితే cholera bacilli దానిలో growth కావాలి అది ఏమయినా చేశారా ?

శ్రీ వై శివరామప్రసాద్ — నీటిని chemical examination చేస్తే cholera germs ఉన్నట్లు తెలింది

డా॥ బి వి ఎల్ నారాయణ — Bacteriological examination చేశారని అంటున్నారు Culture grow చేశారా ? పేషెంటుకి డయోరియా వామిటింగ్సు వస్తే we take the culture for examination to see whether there is really cholera bacilli or not Did the Government do it ?

శ్రీ వై శివరామప్రసాద్ — అదంతా నాకు తెలియదు. నీళ్ళలో ఉంది Rectal swabs తీస్తే దానిలో ఉంది దానినిబట్టి నిర్ధారణ చేస్తారు

Dr B V L Narayana — It does not mean that contains cholera bacilli

Mr Speaker — You (Dr B V L Narayana) are a doctor The Minister is not a doctor You are showing your knowledge of medicine

శ్రీ వై శివరామప్రసాద్ — కెమికల్ ఎగ్జామినర్ కల్చరు చేసిచూసి నిర్ధారణచేసి opinion యిచ్చారు That is bacteriological examination

శ్రీ జి లచ్చన్న —ఫలానా నూతి నీరు వాడినారని అందువల్ల కలరా వచ్చిందని ఎవరైనా ప్రభుత్వం ముందు statement యిచ్చారా? ఆ నూతి నీరు ఎప్పటి నుంచి వాడబడుతున్నది? ఒక రోజు వాడితేనే కలరా వచ్చిందా, అది రకు వాడారో లేదో ప్రభుత్వం పరిశీలించిందా?

శ్రీ వై. శివరామప్రసాద్ —అది వరకు ఒక నెల రోజుల నుంచి mid-day meal అంటే 15 తారీకు నుంచి మొదలు పెట్టబడింది 16వ తారీకున cook కి జబ్బు వచ్చింది వర్షం కురవడం వల్ల ఆ రోజున వంట లేక పోయింది 17వ తారీకున బహుశః సుస్తీగా ఉండడం వల్ల దూరంగా వెళ్ళలేక అక్కడ నుంచి తీసుకొని వచ్చి ఉంటారు నీళ్లు తెచ్చినట్లు గుడ్డ తడిపినట్లు ఒప్పుకున్నాడు, కాని తరువాత కాదన్నాడు

శ్రీ యస్ వెంకటస్వామి —అధ్యక్షా, ఈ బావి నీటితో పాటు వంట చేసిన పరిసర ప్రాంతాలు చాల ఘోరముగా వున్నవి అని వారి రిపోర్టులో నే వుంది అది గ్రామము బయట ఒక మఠం ఒక వేప చెట్టు క్రింద వంట చేశారు వారికిచ్చిన పాత్రలు చిన్నవి కావడము వల్ల 300 మంది పైగా పిల్లలకు 3 సార్లు వండి పెట్టడము జరుగుతూ వుంది అందువల్ల ఎప్పుడైనా ప్రమాదము వచ్చే పరిస్థితి వుంది శుభ్రమైన వాతావరణములో చేస్తున్నారో లేదో inspect చేసి వంట చేయించే ఏర్పాటు చేస్తారా?

శ్రీ వై. శివరామప్రసాద్ —తప్పకుండా తగు జాగ్రత్త తీసుకొంటాము

శ్రీ యమ్ పిచ్చయ్య —అధ్యక్షా, చావులు ఎట్లా సంభవించాయో దాని విషయములో నిపుణులు పరిశీలిస్తున్నారు కెమికల్ ఎగ్జామినేషన్ ఫలితాలు రాలేదు ఈ లోపుగా బాధ్యత గల కలెక్టరు జిల్లా పరిషత్తు చైర్మన్ దాని మీద comments చేయడము స్టేటుమెంట్సు ఇవ్వడము Public opinion ని mislead చేయడానికి సహాయ పడుతుందా లేదా ?

Sri Y Sivaram Prasad - The clinching opinion will be decided after the chemical examination is over

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —అధ్యక్షా అక్కడ వండడానికి సరియైన వసతులు లేవని ఈ ప్రశ్నవల్ల తెలుతున్నది ఇప్పుడు కూడ అదే రకముగా కొనసాగుతున్నదా ? లేక సరియైన స్థలము ఏర్పాటు చేశారా ?

శ్రీ వై. శివరామప్రసాద్ —ఈ ఏర్పాట్లు చేయడానికి గాను ప్రస్తుతము mid-day meal ఆపి వేయబడింది

శ్రీ యస్ వేమయ్య —అధ్యక్షా నిన్న ఇచ్చిన స్టేటుమెంటులో all dead persons were children between age group of 2-12 అని వుంది బడికి పోయిన పిల్లలకు వ్యాధి సోకడం చని పోవడము అనేది సహజము బడికి పోయే వారు 6 సంవత్సరాలకు పైబడిన వారు వుంటారు కాని 2 సంవత్సరాలు 12 సంవత్సరాల మధ్య వున్న చిన్న పిల్లల చని పోయినట్లు వారిచ్చిన స్టేటుమెంటు వల్ల తెలుస్తున్నది చిన్న పిల్లల బడికి రావడము చని పోవడము ఎట్లా జరిగింది ?

శ్రీ వై. శివరామప్రసాద్ —మంచి ప్రశ్న అడిగారు సంతోషము వారు బడికి రాలేదు 11 గంటలకు బడి వదిలి పెట్టగానే భోజనాలు పెడితే అక్కడ కూర్చుని తినడానికి చోటు లేక పోవడము వల్ల, చాలమంది బీదవారు కావడము

వల్ల ఇంటికి తీసుకొని వెళ్లి తమ్ముళ్లకు, ఇంతరులకు పెట్టడము జరిగింది నేను ఒక ఇంటిలోకి వెళ్ళి విచారించాను పిల్లలు పోయిన ఒక తల్లి చెప్పినది ఈ మాట ఆ విధముగా చిన్న పిల్లలకు వ్యాపించినదని మనవి చేస్తున్నాను

శ్రీ జి సి వెంకన్న (ఉరవకొండ) — అధ్యక్షా, ఈ తిండి విషముతో కూడు కొన్నది అని ప్రజల అభిప్రాయము కనుక ఈ gift goods ముందు chemical examination చేసిన తరువాత supply చేస్తారా?

శ్రీ వై శివరామప్రసాద్ —దానిలో ఏమీ అనుమానము లేక పోయిన తరువాత ఆలస్యము చేయడమెందుకు?

శ్రీ వి శ్రీకృష్ణ —అధ్యక్షా మద్దికెరకు 6 మైళ్ల దూరములో అనంతపురం జిల్లాలో ఈ contamination వుందని, అక్కడ epidemic వుందని చెప్పారు కర్నూలు జిల్లావారు అక్కడ ఏమీ లేదని health staff ను withdraw చేసిన ప్రయత్నాలను ఆపడానికి కారణము 2 జిల్లాలకు coordination లేదా? లేక ఇది ప్రభుత్వముయొక్క సమర్ధతకు చిహ్నమా?

శ్రీ వై శివరామప్రసాద్ —వస్తే రావచ్చునని భయముతో అక్కడ ఇనస్పెక్టరునువేస్తే అక్కడ పంచాయతీ ప్రెసిడెంటు అక్కర లేదని మాన్పించి వేశారు

శ్రీ యన్ ప్రసాదరావు —అధ్యక్షా, ఈ incident జరిగిన తరువాత జిల్లా మెడికల్ ఆఫీసరు, హెల్తు ఆఫీసరు వెళ్లి ఈ motions లో మ్యూకస్ వుంది కాబట్టి కలరా సింప్టమ్స్ కాదు మరి ఏదైనా కారణమయి వుండాలి అని అభిప్రాయము చెప్పారు మొదట కలరా అనుకోలేదు ఆ తరువాత తెలినది అని మేము అక్కడకుపోయినపుడు తెలిసిన విషయము మ్యూకస్ వుండడము కలరా సింప్టమ్స్‌లోని ఒక భాగమా?

శ్రీ వై శివరామప్రసాద్ —కనుక్కొని చెబుతాను

శ్రీ కె రాఘవులు —గ్రామస్థులు ఆ బావినీరు త్రాగరని చెప్పారు ఆ త్రాగని బావినీటిని వంటలు చేసేదానికి ఉపయోగించి బాధ్యతా రహితముగా ప్రవర్తించిన వారిపైన ఏ చర్యఅయినా గైకొన్నారా?

శ్రీ వై శివరామప్రసాద్ —ఎడ్యుకేషన్ డిపార్టుమెంటువారు చర్య తీసుకొంటున్నారు

శ్రీ వి సత్యనారాయణ —అధ్యక్షా, ఈ సమస్యపైన ప్రభుత్వ అధికారులు రెండు అభిప్రాయాలు చెప్పడం జరిగింది D H O కలరా అయి వుండదనే రకముగా చెప్పారు. దానితో prestige ఇందులో involve అయి వుంది ప్రభుత్వ prestige కాపాడుకోడానికి పాడుపడిన నూతినుంచి నీరు పట్టుకొచ్చారాఅంటే ముందు అవును అని తరువాత కాదు అని అన్నారు అని

అంటున్నారు ఇతర దేశాలలో ఇలాంటి సంఘటన జరిగింది అంటే మంత్రి రాజీనామా ఇస్తారు రోగి మోషన్‌ను examine చేయడము జరగలేదు అందువల్ల మరొకసారి examine చేయడానికి పూనుకొంటారా?

శ్రీ వై శివరామప్రసాద్ —ఇప్పుడు ఎవరి motion examine చేయమన్నారో నాకు తెలియలేదు

శ్రీ టి నాగిరెడ్డి.—ఈ విషయాన్ని పునఃపరిశీలన చేయమని వారు అడుగుతున్నది Motion ఎక్కడ దొరుకుతుంది examine చేయడానికి

శ్రీ యన్ మోహనరావు(ఘనాపూర్) —కలరా కాదని చెబుతూవుంటే మంత్రిగారు కలరా అని అంటున్నారు కలరా దేశ వ్యాప్తముగా వస్తున్నదని కేంద్ర ప్రభుత్వము హెచ్చరిక చేశారు మన ప్రభుత్వ డిపార్టుమెంటు దానిని గ్రహించి దానికి కావలసిన జాగ్రత్త తీసుకొనకపోయిన కారణముగా ఈ దుస్సంఘటన జరిగింది దానికి ప్రతిఫలముగా రాజీనామా ఇచ్చివుండవలసినది ఇప్పుడైన ఇవ్వడానికి సిద్ధముగా వున్నారా?

శ్రీ వై శివరామప్రసాద్ —ఇవ్వడానికి సిద్ధముగా లేమని మనవి చేస్తున్నాను ఇది కలరా కాదని, ఎప్పుడూ చెప్పలేదే రమణక్క అనే పేషంటుకు rectal swab తీస్తే కలరా అని definite గా prove అయినది కర్నూలు మెడికల్ కాలేజీలో బాక్టీరియల్ ఎగ్జామినేషన్ చేస్తే ఇది కలరా అని prove అయినది Viscera examine చేస్తే దానిలో chemical poison ఏమీ లేదని నిర్ధారణ అయినది

Sri K Ma'ar'ddy —In the enquiry report it is mentioned that only children working in the schools got the attack of motions and all that Then it is by indication that it is not cholera but food poisoning ఎందుకంటె ఇట్లా ఆ గ్రామములో ఇంకా ఎవరికయినా motions అయినవా? వస్తే ఎంత మందికి వచ్చినవి? Cholera is very contagious రాజన్నపేట హాస్పిటల్‌లో attacks వస్తున్నవి ఆ పరిస్థితులలో పిల్లలకు ఎట్లా వచ్చింది? How did they escape from the contagious disease? So, it looks only as food poisoning

శ్రీ వై శివరామప్రసాద్ — Food poison కాదని చెబుతున్నాను ఇదే stock నుంచి మద్దికరకు 2 మైళ్ళ దూరములో వున్న అగ్రహారం అనే గ్రామం వుంది అక్కడ స్కూలులో వండి పెట్టారు వారికి ఏమీ రాలేదు ఈ ఆహారమే animals కి feed చేసి చూశారు అవి ఏమీ affect కాలేదు అది food poison కాదని నిర్ధారణ అయినదని మనవిచేస్తున్నాను

శ్రీ యమ్ రామగోపాల రెడ్డి —అధ్యక్షా, ఈ సంఘటన జరిగిన ఒకదినము తరువాత ప్రభుత్వానికి తెలిసినట్లు వింటున్నాము అది ఎంతవరకు నిజము ఈ సంఘటన జరిగిన ఎంత ఆలస్యముగా అక్కడకు మెడికల్ స్టాఫ్ కెమికల్ ఎగ్జామినేషన్‌కు చేరినదో శలవిస్తారా?

శ్రీ వై శివరామప్రసాద్ —18వ తేది రాత్రి కొన్ని attacks మొదలు పెట్టినవి 19వ తేదీన ఎక్కువ attacks వచ్చినవి అప్పుడు లోకల్ ఫండు డి స్పెన్సరీ డాక్టరు ప్రయత్నం చేశారు అప్పుడైతే అతని శక్తికి మించిపోయినదో అప్పుడు వెంటనే కర్నూలుకు inform చేశారు 19 తేది రాత్రి కర్నూలుకు తెలిసినది 20వ తేది పొద్దున్నే కర్నూలు నుంచి Chief District Medical Officer, ఇద్దరు డాక్టర్లు వచ్చి treat చేయడము జరిగింది

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య —ఎదురుగా వున్న బావినిరు వాడామని చెప్పారు దానిలోకి ఎవరైనా దిగగలరా ? దానికి కొద్దిగానే మెట్లు వున్నాయి తరువాత నాలుగైదు నిలువులు దిగితే కాని నీరు అందదు మేము వెళ్ళి చూచాము మేము దిగి వుంటే అసెంబ్లీలో మా సీటు ఖాళీ అయ్యేది రిపోర్టులో చూస్తే అతడు మొదట ఒప్పుకొన్నాడు, తరువాత ఒప్పుకోలేదు అన్నాడు 6వ పేజీలో చూస్తే The store room where the CARE foods are stocked at Pathikonda block was examined by us and the godown was found to be reasonably satisfactory except that some of the corn flour packets were eaten by rats and corn flour was spilled over on the ground in small heaps due to rat bites అని సస్పెషన్‌గా వుంది ఎలికలు తిరిగాయా తిరిగితే వాటిని చంపటానికి వేసినమందు వున్నదా ఎలుకలు చంపటానికి మందు ప్రతిచోటా వాడుతున్నారు కలెక్టరు, ఎస్ పి విచారించామన్నారు మద్దికెరలో ఎక్కడయినా ఎలికలు చంపే మందు వాడారా ఏమోడ మన్నారు వాడలేదన్నారు స్టోర్ చేసిన చోట వాడింది లేనిదీ చూడకుండా ఎలా తెలుస్తుంది ? ఆ బావిలో నీరు తీసుకురావటం అసంభవం అది కారణం కాదు కారణం స్టోరేజ్‌లో వుండాలి, అసలు దాంట్లో నైనా వుండాలి దానిని విచారించకుండా .

Mr Speaker —You can't be making a speech for nearly 10 minutes You are expected to put questions

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఆవేదన అట్లా అనిపిస్తుంది

శ్రీ వై శివరామప్రసాద్ —ఆవేదన అందరకూ వుంది పిల్లలు పోవటం అందరికి ఆవేదనే పిల్లలు వున్నవారికి ఎక్కువగా ఆవేదన వుంటుంది నీరు లోతుగా వున్నప్పటికి దగ్గరగా వుందని కక్కుర్తి పడివుంటాడు, తోడి వుంటాడు కెమికల్ ఎగ్జామినేషన్‌లో రాట్ పాయిజన్ కన్పించలేదని మనవిచేశాను

శ్రీ టి కె ఆర్ శర్మ —మొత్తం ఎంక్వయిరి చూస్తుంటే పెర్‌ఫంక్టరీగా వుంది వాటర్ మూడు శాంపుల్స్ పంపిస్తే ఒకదానిలో కలరా వుంది పిల్లల మోషన్ కంటెంట్స్ ఎగ్జామిన్ చేయిస్తే 34 కేసెస్ ఎగ్జామిన్ చేస్తే 6 కేసులలో మాత్రమే వుంది కంక్లూజివ్‌గా ఆ వాటర్ ఉపయోగించినట్లు రిపోర్టులో బయట పడలేదు ఎంక్వయిరి పెర్‌ఫంక్టరీగా వుంది కనుక సమగ్రంగా పరిశీలించటానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ వై శివరామప్రసాద్ —అవసరం లేదండి అన్నీ చూసిన తరువాతనే మనవిచేశాను. కనుక ఇక అవసరం లేదని భావిస్తున్నాను

శ్రీ తెన్నేటి విశ్వనాధం — అంతా ఫైనల్ గా చేశామని మంత్రిగారు చెబితే మాకు నిస్పృహగా వుంటుంది 34 కేసెస్ ఎగ్జామిన్ చేస్తే 6 కేసులలో దొరికాయని అన్నారు ఇంతకు పూర్వం ఎప్పుడయినా ఆ నూతిలో నీరు ఆ స్కూలుకు వాడినట్లు ఎవిడెన్స్ వున్నదా, లేక ఆ ఒక్కరోజే వాడారా?

శ్రీ వై శివరామప్రసాద్ — కలరా వున్నంత మాత్రాన అందరి పేషెంట్స్ దగ్గరా పాజిటివ్ గా కన్పించదు వాష్టింగ్ లో ఒక ప్రక్క పాజిటివ్ గా కన్పిస్తే మరో ప్రక్క నెగిటివ్ గా కన్పించవచ్చు వంటవాడు మొదట ఒప్పుకొన్నాడు, తరువాత డినై చేశాడు అని మొట్టమొదటే చెప్పాను

డా టి వి యస్ చలపతిరావు — మధ్యాహ్న భోజనం అని పెద్ద పదం వాడారు మధ్యాహ్నం భోజనం అంటే ఏమి పెట్టారు? వాష్టింగ్, మోషన్ వాటర్ ఎగ్జామిన్ చేశారన్నారు వారి బాడీలను పోస్ట్ మార్టమ్ కు పంపారా పంపితే దానిపై ఏమి రిపోర్టు వచ్చిందో చెబుతారా?

శ్రీ వై శివరామప్రసాద్ — పోస్ట్ మార్టమ్ జరిగింది ఫుడ్ పాయిజన్ కన్పించలేదు మధ్యాహ్న భోజనం అంటే ఉప్మా పెట్టారు

డా టి వి యస్ చలపతిరావు — ఉప్మాకేనాండి ఇంత జరిగింది?

శ్రీ వై శివరామప్రసాద్ — ఉప్మా అంటే కారన్ ఫ్లోర్, మెరపకాయలు, ఉప్పు, ఉల్లిపాయలు ఇవన్నీ ఉంటాయి

శ్రీ తెన్నేటి విశ్వనాధం — వాటర్ ఉపయోగించినట్లు వంటవాడు మొదట ఒప్పుకొన్నాడు తరువాత డినై చేశాడని మంత్రిగారు చెప్పారు ఏ సాక్ష్యం మీద రిపోర్టు వ్రాశారు?

శ్రీ వై శివరామప్రసాద్ — మొదటి సాక్ష్యం ఎప్పుడూ నిజం After thought అబద్ధం చెప్పవచ్చు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — పర్సనల్ ఎక్స్ప్లనేషన్ సర్ పిల్లలున్న వారికే ఆవేదన తెలుస్తుందని మంత్రిగారు అన్నారు ఆయన కొక్కరికే పిల్లలు వుండబట్టా ఇంతపని చేసింది? ఇంతమంది చచ్చిపోతే హృదయం లేకుండా వున్నవారు పిల్లలు వున్నవారేనా అని అడుగుతున్నాను.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — గోపాలకృష్ణయ్యగారు humour కూడా తీసికోవాలి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — హ్యూమర్ తప్పకుండా తీసికొంటాను కాని humour, humanity రెండూ పోయినటువంటి సమాధానం చెబుతున్న ప్రభుత్వానికి, ఆ సమాధానాన్ని మేము humour గా ఎలా తీసికోగలం?

Mr Speaker —You take it in the spirit in which it is meant He never meant anything seriously and particularly about Raja Saheb I do not think you should take seriously what he says

శ్రీ వై. శివరామప్రసాద్ —ఆవేదన అంటే పిల్లలున్నవారికి ఆవేదన ఎక్కువగా వుంటుందని చెప్పాను దానిలో తప్పేముందండి?

శ్రీ తెన్నేటి విశ్వనాథం —వారు చేసిన రిమార్కు ముఖ్యమంత్రిగారికి ఎప్లయి అవుతుందా? (నవ్వు)

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —అది విశ్వనాథంగారికి కూడ ఎప్లయి అవుతుంది (నవ్వు)

శ్రీ ఎన్ ప్రసాదరావు —ఈ సమస్య మీద చాలా ప్రశ్నలు వచ్చాయి మా దగ్గర వున్న సమాచారం అంతా యివ్వటం, మేము వెళ్లిచూసిన తరువాత రిపోర్టు వచ్చిన తరువాత మాకు స్పష్టంగా కన్పించేది ఏమిటంటే కలరా వల్ల ఇది జరగలేదని దానిమీద సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పటం ప్రశ్నల సమయంలో డిస్కస్ చేయటానికి అవకాశం లేదు కనుక దీనిపై అరగంట డిస్కషన్ ఎలా చేయాలని కోరుతున్నాను

Mr Speaker —We will consider

REPUBLIC FORGE LTD

564—

*738-B (1252) Q —*Sri Tenneti Visuanatham* —Will Hon the Chief Minister be pleased to state

(a) What was the amount of guarantee given to the Republic Forge Ltd,

(b) What are the respective parts played by the Industrial Development Corporation and the Government in sanctioning the guarantee,

(c) What are the names of the Directors of the Republic Forge Ltd , as on the date of application requesting for a guarantee,

(d) What were the (*i*) assets (*ii*) subscribed capital and (*iii*) Paid-up Capital of the Republic Forge Ltd , on the date on which the guarantee was given,

(e) What generally are the principles followed by the Government in considering applications for giving guarantees in the matter of Joint Stock Companies ?

Sri K Brahmananda Reddy —

(a) Sir, the Andhra Pradesh Industrial Development Corporation Ltd , has guaranteed deferred payment to the extent of Rs 178 lakhs for import of machinery from France by Republic Forge

(b) The Board of Directors of the Corporation, having decided to stand guarantee, approached the Government for concurrence in August, 1962, the Government did not agree When the decision was made known to the Company by the Corporation, it applied to the Corporation for reconsideration Stating among other things that the Board of Directors of the Republic Forge Ltd had been reconstituted since the time of its original application The Corporation then recommended to the Government reconsideration of the earlier decision The Government examined the matter and permitted the Corporation to stand guarantee for deferred payments

(c) The following were the Directors of the Company when the application was originally made by it in October, 1961

1	Sri P S Rao	Chairman
2	Sri K A Srinivasan	Director
3	Sri S K Husain	do
4	Sri Karidas Gopaldas	do
5	Sri Y F S Chenoy	do
6	Sri J H Subbiah	do
7	Sri J H Be Beancoips	Managing Director

when the Company asked for reconsideration and the guarantee was given the following were the Directors —

1	Dr Dharma Teja	Chairman
2	Sri B Hanumanth Rao	Managing Director
3	Sri M S Appa Rao	Director
4	Sri K Srinivasa Rao	do
5	Sri S Ramachar	do
6	Sri Y M Prasad	do
7	Sri M Tirumala Rao	do

(d) Assets and capital of the Company as on the date on which the guarantee was given, that is on 2-5-63 are as follows —

Assets	Rs 1,538 of furniture only
Subscribed Capital	Rs 7,29,700
Paid-up Capital	Rs 1,82,250

(e) with the Setting up of the Industrial Development Corporation such applications are first made to and considered by the Corporation, which seeks the approval of Government where necessary The Corporation and the Government take into account the importance of the project and the security offered by the applicant to the Corporation for the guarantee

(శ్రీ) తెన్నేటి విశ్వనాథం —లక్ష యాభై వేల రూపాయల చిల్లర వరకు paid up capital ఉన్నదని చెప్పారు అసలు issued capital ఎంత ఆ రోజున తరువాత చివరి భాగంలో security కూడ consider చేశామన్నారు ఆవేళ ఏమి security ఉన్నది 150 వేల capital ఉన్న కంపెనీకి రు 1538 assets అని చెప్పారు ఏమి security ఇచ్చారు ?

(శ్రీ) కె బ్రహ్మానంద రెడ్డి —గారంటీ ఇచ్చామని చెప్పాను కాదండీ

Against this guarantee the company is required to make an initial deposit of the first 3 instalments amounting to Rs 31,87,500 thereby reducing the risk of the Corporation According to the Corporation's proposal, the company is required to provide in the shape of fixed assets to the Corporation of Rs 1,96,25,000 at 50% margin to cover the risks Against this, the Republic Forge Co, have agreed to hypothecate fixed assets of the value of Rs 2,0650,000 in favour of the Corporation which is adequate The assets to be hypothecated are imported machinery at landed cost, cost of machinery Rs 1,56,00000 plus Rs 1,50,0000 towards customs duty etc Rs 145 lakhs, Land and buildings Rs 31,50,000, indigenous machinery to be supplied Rs 30 lakhs,-

Total Rs 205,50,000 An additional safegaurd, Sir, was that the Republic Forge Co should deposit with the APIDC an amount of Rs 30 lakhs from the share capital of Rs 120 lakhs to be raised by them as share capital which would be released for meeting the capital expenditure of the company is connection with the implementation of the scheme

శ్రీ తెన్నేటి విశ్వనాథం — ఇది అంతచాల future hopes security గా ఇచ్చినట్లున్నది ఈ రోజుకు వారికి ఉన్న assets ఎంత ? ఎంతవరకు share capital collect అయినది ఇప్పటివరకు ఏమున్నా progress అయినదా ఇప్పుడు ఉన్నటువంటి directors అప్పటి వాళ్లేనా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ఇక్కడున్న డైరెక్టర్స్ పాతవాళ్లే నేను ఇంతాక చదివిన second list లో వాళ్లేనండి సాధారణంగా ఈ guarantees ఎప్పుడూ కూడను ముందే ఇస్తారు ఇప్పుడు Finance Corporation ఉన్నదనుకోండి అది ముందు ఇచ్చేదే ఇప్పుడు as against the machinery, Liability will come into operation somewhere in 1967 if they fail to pay కాబట్టి దీనిలో మామూలుగా యిటువంటి institutions కు ఇచ్చేదే తప్ప దీనిలో ప్రత్యేకంగా ఇచ్చినది ఏమీలేదు

శ్రీ తెన్నేటి విశ్వనాథం — ఇప్పుడు ఆ hopes ఏమాత్రం realise అయినాయి Capital ఎంత వసూలైనది Work ఎంత progress అయినది

Sri K Brahmananda Reddy —Civil works జరుగుతున్నాయి The first instalment is expected to be shipped in March 1965 I have approached various financial institutions for under-writing of the share-capital and their proposals are under active consideration It is understood that the project has been cleared by the Technical Committee of the Industrial Finance Corporation of India who have been requested to under-write Rs 30 lakhs The formal Commitment of the I F C and other institutions is expected shortly and the company is expected to get the entire share capital

శ్రీ తెన్నేటి విశ్వనాథం — ఇప్పటికి ఇంకా ఏమీ progress లేదన్నమాట civil works అంటే చాలా vague గా ఉంది ఏ civil works వాటి cost ఎంత? Total civil works లో ఏ portion complete అయినది

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —Civil works గురించి నేను ఇందాక మనవి చేశాను సుమారు 30 లక్షల రూపాయల విలువ The civil works of the factory have been started, Sir, and the work is under progress Tenders for supply of steel structures for the main factory buildings have been called for and orders are expected to be placed by the end of December 1963

శ్రీ టి నాగిరెడ్డి — అధ్యక్షా, paid up capital, subscribed capital ఎంత ? ఇప్పటికి వసూలైన capital ఎంత దీనికి ప్రభుత్వానికి వాళ్ళు ఇచ్చినటువంటి గారంటీ ఎంత దీనికి విదేశీ కొలాబరేషన్ ఏదో ఉండాలి కదా? ఆ విదేశీ colloborationists ఎవరు ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — రేనాల్ట్స్ కంపెనీవారు Paid up capital 2 lakhs and odd Subscribed capital Rs 796 thousands.

శ్రీ టి నాగిరెడ్డి —Subscribed capital లో నుంచి మనకు కొంత గ్యారంటీ ఇవ్వవలసిన అవసరం ఉంది అని చెప్పారు— 30 లక్షలు, ఎంతో అది ఎప్పుడు ఇవ్వాలనే time limited ఏదైనా ఉన్నదా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — మొదట 6 months time ఇచ్చారు ఆ 6 months లో వారు చేయలేక తరువాత మళ్ళీ extend చేయడం జరిగింది

శ్రీ టి నాగిరెడ్డి —మీరు ఎంతమట్టుకు extend చేశారు 6 months, 1 year కాదు గ్యారంటీ క్రమైనా వస్తుందనే నమ్మకమా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —Till end of September, 64 extension ఇచ్చినట్లున్నది Further extention is under consideration

శ్రీ వి శ్రీకృష్ణ — అధ్యక్షా, ఇప్పుడు security ఇవ్వడానికి fixed assets చూపించమన్నారు 20ది lakhs ఇచ్చామని చెప్పారు దానిలో industries machinery to be supplied అన్నారు To be supplied 38 lakhs కూడా fixed assets క్రింద తీసుకన్నారాండి?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — Security అంటే machinery అనుకోండి వాటికి supply కావాలి కదా మనం ఇచ్చినదికూడ against imported machinery and other assets ఆ machinery కూడను first supply కూడ ఇంతవరకు రాదు, ఇకముందువచ్చేది

శ్రీ వి శ్రీకృష్ణ — To be supplied అన్నారండి అది

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ఇక్కడ లోకల్ గా supply అయ్యేటటువంటి machinery కూడ All assets of the company పైనుంచి వచ్చేటటువంటి machinery ఇక్కడ ఉన్నటువంటి civil works

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — అధ్యక్షా, మొట్టమొదట ఇంతకు పూర్వం ఉన్న గవర్నమెంటు ఎందువల్ల refuse చేసినది తరువాత ఈ గవర్నమెంటు ఏ కారణంవల్ల ఇచ్చింది ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —అప్పుడు ఆలోచన చేసి దానిలో కొంత మంది డైరెక్టర్సుపైన ఇక చేస్తారనేటటువంటి నమ్మకం లేక పోవడంవల్ల

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — కారణాలు ఏమిటని అడిగాను, ఆలోచన కారణం కాదు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఆలోచన చేసేకాము ఆలోచన చేసిఉన్నటువంటి Directors లో కొంత మందిపైన ఈ కంపెనీని పెట్టగలరా లేదా అనేటటువంటి విషయంలో విశ్వాసం సరిగా రాలేదు కాబట్టి అప్పుడు ఇవ్వలేదు.

శ్రీ ఎన్ ప్రసాదరావు —అధ్యక్షా, మొట్టమొదటి ఈ proposal వచ్చినప్పుడు గవర్నమెంటు Directors మీ నమ్మకం లేక refuse చేశారో పోరేక్షప్పుడు ఇచ్చారు ఇప్పుడుఉన్నటువంటి Portion ఏమిటంటే అసలు వారికి land లేదు

డబ్బులేదు, వారికి assets ఏమీ లేవని ఇప్పుడు ఇచ్చినటువంటి statement ప్రకారం కనబడుచున్నది అయినప్పటికి ఇప్పటికే గవర్నమెంటు 30 లక్షల రూపాయల deposit చేయమని దాదాపు 7, 8 నెలలయినది ఇప్పటికి 2, 3 సార్లు వాళ్ల defaulters అయినారు ఆ కంపెనీకి శక్తి లేదని తెలుస్తుంది అటువంటి సందర్భంలో గవర్నమెంటు ఈ డబ్బును ఏరూపంలో realise చేయదలచుకుంది?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — శక్తి లేదని మేము ఇంకా అనుకోవడం లేదండి

డా టి వి ఎస్ చలపతిరావు — డిఫార్డ్ పేమెంట్సు మీద కొంటున్నారాండి కంపెనీవారు లేక cash ఇచ్చి కొంటున్నారాండి?

Sri K Brahmananda Reddy — Deferred payment 20 half-yearly instalments

Dr T V S Chalapathi Rao —It will be a first charge to the company which supplied the machinery How can they pledge it again? It will be a second mortgage to the Finance Corporation If it is a fact that the proposed machinery is going to be purchased on deferred payments one of the clauses of purchase will be that it will be a first charge It will be mortgaged to the company until the entire payment is made So, if they propose to mortgage such machinery to the Corporation, it will be a second mortgage Is the Corporation satisfied that the security is sound ?

Sri K Brahmananda Reddy —The security is sound enough, Sir This is against the imported machinery నేను ఇందాకా చదివినట్లు మనము 1 8 lakhs to interest plus principal కు guarantee చేసినప్పటికిని in our estimation the total assets on which the Government will have the first lien will be over 200 lakhs

శ్రీ తెన్నేటి విశ్వనాథం —ఆ guarantee అడిగినప్పుడు, ఎన్నాళ్లలో production ఆరంభమవుతుందని వారు మాటయిచ్చారు? ఇప్పుడు ఇంకా ఎన్ని extensions కావలంటున్నారు?

Sri K Brahmananda Reddy —ఏ extensions ?

శ్రీ తెన్నేటి విశ్వనాథం —కాదండి అప్పుడు ఏ date కు production ఆరంభమవుతుందని అన్నారు ఇప్పుడు వాళ్ల అంచనా ప్రకారంగా ఏ date కు ఆరంభవుతుంది?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —వాళ్లు మొదట 63 లో అంటే మొట్టమొదటలో six months time ఇవ్వబడిందని చెప్పాను దానిలో మళ్లీ extend చేయడం జరిగింది మళ్లీ further extension ఇవ్వవలసిన అవసరం ఉంటుందని నేను అనుకోంటున్నాను

శ్రీ తెన్నేటి విశ్వనాథం — ఆ application లో ఎప్పుడు production ఆరంభం చేస్తామని మొదట చెప్పారు?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — వాళ్ళు మొట్ట మొదట చెప్పినటువంటి దాంట్లో production 66 లో వస్తుందని చెప్పారు

BUSINESS OF THE HOUSE

Mr Speaker —There are two matters under Rule 74, one in which Sri T Nagi Reddy, Sri Gopalakrishnayya and Sri Pola Subbayya gave notice Sri T Nagi Reddy

Sri Ramachandra Rao Deshpand (Narayankhed) — On a point of inforamation, Sir In today's Andhra Reporter, there is an item saying 'Rumour Havoc' The news says "Police are the trail to locate the origin of a big rumour that had a field day in the city last week and which gave sleepless nights to quite a few and perverse pleasure to multitude" Therein, they have posed some questions saying "Has the House of a Minister been raided ? Has the House of a top Government Official been raided ? Did they find ..."

Mr Speaker —You cannot be reading out reports from papers and ask me for information, You tell me

Sri Ramachandra Rao Deshpande — That is correct, Sir, but I would just like to have information because incidentally one of the Ministers is not there today

Mr Speaker —Where is the question of information and what is the 'point of information' ? How do you expect me to answer all those questions It is for the Ministers to answer You can send in some short notice question or a motion under Rule 74 or an adjournment motion-whatever it may be

Sri Ramachandra Rao Deshpande —That is correct But what I say is that because there is some news in the paper, I would like to know how far it is true and whether the Government would give any statement to that effect ?

Mr Speaker —You put it in the shape of a question or a motion under Rule 74 or some such thing I cannot straightway ask the Ministers to answer to what has appeared in the press—vague informanion

Sri K Brahmananda Reddy —There is nothing that I can answer I would advise the hon Member not to read trash

Mr Speaker —There is no point in acting upon vague rumours There are so many rumours prevalent in the city for the last three or four days How can responsible members act upon such rumours Now Mr Nagi Reddy, please do not take more than three minutes

Sri K Brahmananda Reddy — I would only request one thing Between 11 and 11 40, you may not request any Leader to speak because I will not be here I will be in the other House

Mr Speaker —It is left to them I cannot compel them.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re THE POLICE FIRINGS IN MARKAPURAM AND GUNTAKAL On 25-9 1964 and 26-9-1964 respectively

శ్రీ టి నాగిరెడ్డి —అధ్యక్షా, పోయిన్న దసరా సెలవులో ముఖ్యము ఆంధ్రదేశంలో ఒక తీవ్రమైనటువంటి సంచనలము కలిగింది సాధారణంగా దానిమీద ఏ మంత్రి

ప్రభుత్వమైనా సరే ఒక statement ఇస్తుందని ఆశించాము. పత్రికలు విడుదల చేస్తారనో లేకపోతే తమ అభిప్రాయాలు తెలియజేస్తుందనో, విచారణ జరిపిస్తుందనో అనుకొన్నాము. కాని దురదృష్టవశాత్తు ఈ నాటివరకు, కాల్పులు జరిగి జనము చనిపోయినప్పటికీ కూడా, ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుకూడా అనిపించిందని నేను అనుకోవడం లేదు. గుంతకల్లులో, మార్కాపురంలో జరిగిన కాల్పులకు కారణం ఏమిటో కనుక్కోవలసిందిగా ప్రధానముగా ఒక judicial enquiry జరిపించమని ప్రతిపక్షములో ఉన్నటువంటి మేము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాము. సాధారణంగా ప్రభుత్వము ఇలాంటి విషయాలలో judicial enquiry జరిపితే, అది వారికీ, ప్రజలకుకూడ మేలు. నాకు తెలిసినంతవరకు, గుంతకల్లులోను, మార్కాపురంలోను, ఏ విధమైనటువంటి ముందు సూచనకూడా ఇవ్వకుండానే కాల్పులు జరిగాయని నేను విచారించినదాన్ని బట్టి తెలుస్తున్నది. మార్కాపురంలో అసెంబ్లీ సభ్యులు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లుతోసహా చాలామంది వెళ్లారు. గుంతకల్లుకు నేనే స్వయముగా వెళ్లాను. చాలామందిచేత విచారించాను. గుంతకల్లులో జరిగినటువంటి కాల్పులు చాలా ఘోరమైనటువంటి కాల్పులు. దీన్ని గురించి ప్రభుత్వంవారు ఒక police report చదువుతారని నాకు తెలుసును. పోలీసు రిపోర్టులో, పోలీసులు చాలా జాగ్రత్తగా లాఠీఛార్జీలు చేశారని ప్రజలకు ముందే, మీరంతరు తొలగిపోకపోతే కాల్పులు కాలుస్తామని warning చేసినా కూడా, జనము కదలకపోవడంచేత కాల్పులు కాల్చామని వారు అనివుంటారని, ఆ విధంగా అది చదవబోతున్నారనేది కన్పడుతూనే ఉన్నది. నేను ప్రభుత్వానికి విజ్ఞాపన చేసేది, ఇందులో ఉన్నటువంటి సత్యాసత్యాలు నిర్ణయించేది ఎవరని? నేను విచారించినంతవరకు గుంతకల్లులో లాఠీఛార్జి జరిగినట్లు నేను వినలేదు. నేను కొన్ని వందల మందితో మాట్లాడాను. కాల్పులవల్ల చనిపోయినవాళ్లను, ఆ శవాలను చూచాను. వారి కుటుంబాలను పరిశీలించాను. ఎక్కడైనా లాఠీఛార్జీతో దెబ్బలుతగిలినవాళ్ళు ఉన్నారేమోనని చూచాను. ఎందరనో అడిగాను. కాని లాఠీఛార్జి జరిగినట్లుగా నాకు ఎవరూ చెప్పలేదు. కాని లాఠీఛార్జి జరిగినట్లుగా పత్రికలలో ప్రకటించుకొన్నారు. కాని ఎవరిమీద జరిగినట్లు? ఎక్కడ జరిగినట్లు? ఆ లాఠీ మెత్తని లాఠీయా? ఎవరికి దెబ్బలు తగలనటువంటి లాఠీయా? కాబట్టి ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మేము కనీసం ఒక judicial enquiry జరిపించండని చెప్పాము. ఈనాడు కాంగ్రెసు ప్రభుత్వము హయాములో కొత్తకొత్త పద్ధతులు ప్రారంభించారు. Circle Inspector of Police press conference పెట్టి, తన ఘనతను బ్రహ్మాండంగా చెప్పుకోవడం జరిగింది. ఆయన అక్కడ ధీమాగా చెప్పుకొన్నాడు, నా జీవితంలో ఈనాడు గుంతకల్లు పట్టణాన్ని రక్షించినానని. మరి ఆయన press conference పెట్టుకోడానికికూడా అవకాశం ఇచ్చినటువంటి కాంగ్రెసు ప్రభుత్వము, ఒక judicial enquiry పెట్టించడానికి ఈ గుండెదడ, భయము ఎందుకు? సాధారణంగా మేము, కమ్యూనిస్టులు, కేరళలో ప్రభుత్వములో ఉన్నప్పుడు, కాల్పులుజరిగిన ప్రతిసారి

ఒక judicial enquiry పెట్టాము అది సామాన్యమైనటువంటి democratic procedure ఈలాంటి democratic procedure ను ఆచరణ లో పెట్టడానికి ప్రభుత్వము నిరాకరిస్తుందంటె నా నమ్మకము ప్రభుత్వము guilty conscience feel అవుతున్నదనే మరి guilty conscience లేకపోతే, నేరుగా ఒక judicial enquiry పెట్టి, పరిస్థితులను విచారించి, లాఠీఛార్జి జరిగిందా లేదా, ప్రజలను బెదిరిపొమ్మని ఏ విధమైన సూచనలు ఇచ్చారు, కాల్పులు దేనితో జరిపారు అదంతా విచారించండి ఎక్కడనో అరుగులమీద కూర్చొన్నవాడుకూడా చనిపోయినాడు సర్కారు side canal లో పడి చనిపోతె, పోలీసువారు ఆ శవాన్ని రోడ్డు మీదకు తీసుకువచ్చి, రోడ్డు మధ్యలో చచ్చాడని ఒక నూతనమైన దృశ్యాన్ని కలిగించాలని ప్రయత్నం చేశారు మరి అది జనానికి తెలియకుండానే ఉంటుందా, రోజురోజు చూసేవారికి ? ఒక school నుంచి వచ్చిన పిల్లవాడు చచ్చిపోతె, వాడు చనిపోయినప్పుడు ధాన్యంలేక, గాని రాత్రి 12 గంటలకు, తెల్లవారె టప్పటిలోపల, ధాన్యం కన్పడడానికి ఒక చిన్న మూటలో ధాన్యం కన్పడేటట్లు పెట్టేశారు ఇవన్నీ జరిగినటువంటి వాస్తవ ఘటనలు ఇది ఎవరికీ పట్టలేదు ఈ విషయాన్నిగురించి కనీసం మీరు విచారణ అయినా పెట్టవద్దా ? ప్రజలకు తిండి పెట్టలేకపోతే పెట్టకపోతేగాక జనం చనిపోతే, దానిగురించి ఒక విచారణ అయినా చేయవద్దా ? లాఠీఛార్జి జరిగిందని అంటున్నారు, దేనితో జరిగిందో మాకు అనుమానం ఉంది ఇప్పుడు కాంగ్రెసు ప్రభుత్వములో లాఠీఛార్జితో దెబ్బలు తగలకుండా కొట్టేటటువంటి పద్ధతి కొత్తగా నేర్చుకొన్నారా ఏమి ? అహింసాత్మకమైనటువంటి లాఠీఛార్జి పద్ధతి, ఎవరికి దెబ్బలు తగలకుండా ఉండే టటువంటిది చేస్తున్నారా ఏమి? ఇవన్నీ అధ్యక్షా ప్రజానీకాన్ని చాలా గందర గోళ పరుస్తున్న విషయాలు ఆ తరువాత బలరామిరెడ్డిగారు అక్కడికి వెళ్లింది, తరువాత ఏమి జరిగింది అది నేను ఆహార సమస్యమీద మాట్లాడేటప్పుడు చెప్పుతాను అది ఎంత ఘోరము జరిగిందో అసలు ఇంత ఘోరమైన విషయాలు జరుగుతూవుంటె, ప్రభుత్వానికి చీమకుట్టినంతకూడా చలనంలేదు కొంత నీతికి, నియమానికి కొంచెము political morality కి democratic procedure కు నిలయము కావాలంటె, కనీసం ఇప్పటికైనాసరే, judicial enquiry జరిపి, న్యాయాన్యాయాలు విచారించవలసిందని కోరుతున్నాను

(Mr Deputy Speaker in the Chair)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, మేము Estimates Committee కి శ్రీశైలం వెళ్లాము దారిలో, మార్కాపురంలో firing జరిగిందని అన్నారు Estimates Committee వెళ్ళిన తరువాత నేను, Chairman గారు అయినటువంటి ఓబుల్ రెడ్డిగారు, మేము అంతాకూడా మార్కాపురం వెళ్లాము అక్కడ జరిగిందేమిటి ? అక్కడ ఒక ఊరేగింపు జరిగింది ఆ ఊరేగింపులో దుకాణాలు మూయండని అడిగినారు అంతవరకు ఏమీలేదు అక్కడు మూడు లారీలు ఉన్నాయి అవి ఎక్కడికి పోతున్నాయని అడిగాము, అంటె ఈ లారీలు

గుంటూరునుంచి వచ్చినాయని అన్నారు ఏమి తెచ్చారంటె, బియ్యము తెచ్చామని అన్నారు ఆ ఊరిలో ఎక్కడా బియ్యములేవు, బాధపడుతున్నారు జనము ఎక్కడ దింపారండి అంటె, అక్కడ ఖలాసా చోట ఉన్నాయని అన్నారు అంతకు ముందు supply officer ను అడిగితే, ఏమీ రాలేదని అన్నారు అక్కడికి ఊరేగింపు వెళ్ళి తాశీల్దారును పిలవమని అన్నారు అయ్యా మీరువచ్చి పట్టుకొంటె ధాన్యం లేదంటున్నారు, ఇప్పుడు వచ్చింది పట్టుకోండని అడుగుతున్నారు అక్కడికి వెళ్ళినప్పుడు పూల సుబ్బయ్యగారు ఆ ఊరేగింపులో ఉన్నారు వారు మొట్టమొదట చేసినపని ఏమిటంటె, పూల సుబ్బయ్యను పోలీసు లారీలోకి వేసినారు వచ్చిన జనానికి జవాబు చెప్పడానికిబదులు అతనిని పోలీసు లారీలోకి వేసినారు అప్పుడు జనం సుబ్బయ్యగారు ఏరీ అని అడిగింది సరిగా ఆ యింటిలో మూడు లారీలయొక్క ధాన్యము రహస్యంగా దాచిపెట్టి ఉంచారు T S O కు తెలుసు, అతనువస్తే కొంప మునుగుతుందని తెలుసు అందుకనే ఏమైన తప్పుకోడానికి ప్రయత్నించాడు తహశీల్దారు వచ్చారు వెంటనే firing order ఇచ్చారు అక్కడ ఎట్లా ఉన్నది—అంటే జలియన్‌వాలా బాగ్ ఇరకాటకం బజారు ఎట్లా వున్నదో అంతకంటె అధ్వాన్నంగా ఉన్నది చిన్నబజారులో పెట్టి firing చేశారు అప్పుడు D S P firing order ఇచ్చారు తరువాత రిపోర్టు వ్రాయవలసివచ్చింది 6 గురికి దెబ్బలు తగిలాయి ఒకరు కర్నూలు హాస్పిటల్‌లో చనిపోయారు వారందరినీ హాస్పటల్ చేర్చారు-మేము వెళ్ళేటప్పటికి పరిస్థితి ఏమంటే సుబ్బయ్యగారిని తీసుకువెళ్ళి జైలులో పెట్టారు ఏమిటి పరిస్థితి అని అడిగితే firing చేశారని అన్నారు, ఎందుకు చేశారు? S P, D S P అంతా వచ్చారు వారంతా కూర్చొని రిపోర్టు వ్రాశారు ఎందుకంటే తాశీల్దారుకు దెబ్బలు తగిలాయన్నారు తాశీల్దారుకు ఆరోజుకు కాదు, ఈరోజుకైనాసరే ఆయన వంటిమీద ఏమాత్రం చిన్న దెబ్బ అయినా తగిలిందా అని అడుగుతున్నాను మర్నాడు కలిసి అడిగినప్పుడు వారు చొక్కా విప్పదీసి చూపించి ఇక్కడ నొప్పిగా వుందని అన్నారు నొప్పిగా వున్నది అనేది దెబ్బ అనుకొని అందరిని కాల్చేశారు వచ్చి రిపోర్టు వ్రాశారు Tahsildar కు First Class Magistrate power ఉన్నది ఆయన firing order ఇచ్చారా అని అడుగుతున్నాను లేదు ' I consulted the Tahsildar and gave orders for firing" అని D S P వ్రాశారు D S P కి ఎమి అధికారం ఉన్నది? First Class Magistrate, firing order ఇస్తే ఆయన కాల్చాలి ఆయనకు ఏమీ తెలియదు ఆ పరిస్థితులలో మొత్తం అధికారం చేతుల్లో పెట్టుకొని తెల్లవార్లు కూర్చొని—how to justify it అని—ఆ రూల్సు అన్నీ చూచి అది వ్రాశారు అదీ పరిస్థితి గుంతకల్‌లో ఆ క్రిందటి మూడురోజులు వరుసగా వ్యాపారస్థులు అక్కడ వున్న జొన్నలు, రాగులు బళ్ళారికి మైసూరుకు ఏ ధరకు పడితే ఆ ధరకు అమ్మేసుకున్నారు స్థానిక ప్రజలు ధాన్యం కావాలంటే లేదన్నారు వ్యాపారస్థులు తమవద్ద దాచిపెట్టిన ఇతర ధాన్యం ఏమవుతుందోనని ప్రజలను ఎట్లాగా వెళ్లగొట్టడ

మని Sub-Inspector ను, Circle Inspector ను పిలిచారు-వాళ్లను firing చేయమని Firing కు కూడ మొదలూ చివరా లేదు ప్రజలు provocation లో ఒతికిపోయారని చెబుతున్నాను నేను, లచ్చన్నగారు, గిరిప్రసాద్ గారు పోలీసు స్టేషనుకు వెళ్లాము మేము ఊళ్ళోకి వెళ్లినతరువాత ఒక సంగతి తెలిసింది 6½ గంటలకు టముకు వేశారట —1 రూపాయకు 2 కిలోగ్రాములు జొన్న బియ్యం ఇస్తున్నారు కొనుక్కోమని దానికి ఆ జనం అనుమానించారు—నిన్న 6 గంటల వరకు బియ్యం లేవనిచెప్పి ఇవ్వాళ ఎందుకు ఇస్తున్నారా అని అనుకున్నారు. కారణం ఏమంటే-జనం అంతావస్తే firing లో మొత్తం కొట్టివేయవచ్చునని అది వ్యాపారస్థులతో కలిసి చేసినపని అది ఎవరు చేశారో అర్థంకాలేదు ఊరిలోకి పోయి అడిగాము అడిగితే S I —Police Station లో చెప్పింది ఏమంటే—నేను వేయించానండి మునసబుతో చెప్పి—అన్నారు దానికి కారణం ఆయన చెప్పలేదు అక్కడ జనం వస్తారు, వస్తే firing చేయవచ్చునని ఉద్దేశం అక్కడ ఉన్న వ్యాపారస్థులు మావద్దకు వచ్చి అన్యాయం జరిగిందన్నారు ధాన్యం అంతా అయిపోయింది, ఏమీ లేదు, గవర్నమెంటు సప్లయి చేయుటలేదు స్టోర్సునుండి, అన్నారు తమ వద్ద ఉన్న ధాన్యం వేరే అమ్మిపారేశారు Provocation ఉన్నది 3 చోట్ల వరుసగా పనిగట్టుకొని firing చేశారు అన్యాయంగా, ఆ దారిన పోయే ఒక కుర్రవాడు fire అయితే, అతనివాళ్ళు పోయి—ఏమండీ మా అబ్బాయి చనిపోయాడు తెలుసా అని అడిగితే ఇట్లా రమ్మని S I పిలుస్తున్నారని, ఆ లోపలకు పోతే, నీవుకూడ ఉన్నావని పోలీసు lock up చేశారు పిల్లవాడు రాలేదు, అతనికోసం పోయినవారుకూడ రాలేదనే భయంతో అక్కడికి ఎవరూ పోలేదు ఆ రోజున తుపాకులతో ఒజార్లలో వీరవిహారంగా తిరిగారు దీనినంతా నిర్మల్ లో వేసినట్లు ఒక జడ్జిని వేసి విచారణ చేయించాలి అప్పుడు దానికి మేము అభినందించాలి ఆ విధంగా జడ్జిని వేసి విచారణ చేయిస్తే పూర్తి వివరాలు తెలుస్తాయి మీరూ బాధ్యులుకారు అక్కడ ఉన్న ఆఫీసర్సు వారి ఇష్టం వచ్చినట్లు చేశారు కాబట్టి వెంటనే judicial enquiry చేయించమని చెబుతున్నాను

శ్రీ పి సుబ్బయ్య —అధ్యక్షా, పోలీసు ఫైరింగ్సు జరుగుతూ ఉంటాయి మామూలుగా ప్రభుత్వానికి రిపోర్ట్సు వస్తాయి దానినిబట్టి వీరు ఇక్కడ చదువుతూంటారు అన్నిటికంటె విచిత్రం ఏమిటంటే అక్కడ లూటీ చేయడానికి ప్రయత్నిస్తుంటే దానిలో indulge అయితే D S P firing చేశామని స్టేటుమెంటు ఇచ్చారు అది బ్రాడ్ హెడింగ్స్ తో డెక్కన్ క్రానికల్ లో పడింది ఇది దర్యాప్తుచేసి వాస్తవం ఏమిటో తెలియజేస్తే దీనిపైన enquiry, justifiable or unjustifiable అనేవి తేలుతుంది కాల్చింది పోలీసులు-దానికి ఆర్డరు ఎవరు ఇచ్చారు ? ఎవరు ఇచ్చిందీ లేదు. D S P తాసిల్దారును consult చేసి "in consultation with the Tahsildar, I gave orders of firing" అని చెప్పారు కాబట్టి ఎవరు ఇచ్చారు ? అంత హడావిడిగా జరిగిపోతూంటే ఆయన ఈయనను consult చేయడం, ఈయన ఆయనను consult చేయడం—ఎలా సాధ్యమయినదో అర్థం కావడంలేదు. ఈ firing ఎట్లా జరిగింది ? 7 గురికి

దెబ్బలు తగిలాయి ఒకరు చచ్చిపోయారు—22 వ తేదీన అది చాల విచారకరమైన విషయం ఇద్దరు students ఉన్నారు, ఒకరికి 13 ఏండ్లు, ఒకరికి 14 ఏండ్లు, ఇద్దరు రైతులు-అమాయకులు ఇద్దరు స్టేటు లేబరర్సు ఉన్నారు ఈ 7 మందికి గాయాలు ఎక్కడనుంచి తగిలాయి? వారు చెప్పింది వాస్తవమైతే— రాళ్ళు విసిరారు కాల్చారు, దెబ్బలు తగిలాయంటే అవి front portion లో ఉండాలి, కాని ఆ 7 మందికి ఎక్కడ తగిలాయి? Front portion లో ఒక్కరికికూడ తగలలేదు, వెనకనుంచి దెబ్బలు తగిలాయి దీనికి ఎలా justify చేయగలరు? వారు చెప్పినట్లు అక్కడ ఒక గొంది ఉన్నది అది లేకపోతే 60 70 మంది చచ్చిపోయి ఉండేవారు జలియన్‌వాలాబాగ్ మాదిరి నిజంగా జరిగేది అక్కడ వారు అటూ ఇటూ పోవడంవల్ల 100 గజాలు అవతల ఉన్నవారికి తగిలింది దానికి ఏమి సంజాయిషీ చెబుతారు? ఇప్పుడు ఇది ఎంక్వైరీ చేయమని డిప్యూటీ కలెక్టరుకు ఇచ్చారు దానిలో Tahsildar—interested Dy S P—interested ఉటువంటి కేసులో ఎంక్వైరీ డిప్యూటీ కలెక్టరుకు ఇచ్చారు తాసిల్దారుకు దెబ్బలు తగిలాయని Dy S P నేను కలిసి firing order ఇచ్చామని చెబుతూ ఉంటే దీనినిగురించి ఎంక్వైరీ డిప్యూటీ కలెక్టరుకు ఇచ్చారు దీనివల్ల ఏమి న్యాయం కలుగుతుంది? తప్పక సరిగా న్యాయం జరగాలంటే ఒక జడ్జిని వేసి విచారణచేయించాలి న్యాయాన్ని పరిశీలించి బయటకు తీసుకురావాలంటే దోషులు ఎవరో, ఎవరికి ఎంతపాత్ర ఉందో తెలియాలంటే ఇప్పుడు చేసిన విచారణ చాలదనీ, ఒక జడ్జిని వేసి విచారణ చేయిస్తేనే న్యాయం జరుగుతుంది లేకుంటే రాష్ట్రంలో ఎన్నో firings జరిగాయి అవన్నీ automatic గా మామూలు ధోరణిలో పోలీసువారు చేసినట్లుంటున్నాయి అసలు జి ఓ లో ఏమి ఉంది ఏ firing జరిగినా మోకాలు క్రిందకు జరగాలిందా? మరి అక్కడ జరిగిన firing చూస్తే ఆ విధంగా ఉన్నదా? అందరికీ vital parts లో firing జరిగింది కదా? మరి పోలీసువారే ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే ఏమి చేయవలెనో ఆలోచించండి ఈ వివరాలన్నీ బయటపడటానికి ఒక జడ్జిని నియమించి విచారణ జరిపిస్తే తప్ప ఇటువంటి incidents ఇంకా recur అయి ఇంకా ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయి అసలు అక్కడ firing ఎందుకు జరిగింది? మర్చెంట్సు దొంగ నిల్వలు చూపిస్తున్నారు 400 బస్తాలు ఉన్నవి అంతకుముందు బియ్యం లేక ప్రజలు బాధ పడుతున్నారు కొద్దిగా ఉంటే ఇంటింటికి పంచిపెట్టాము దొంగ నిల్వలు 400 బస్తాలు ఉంటే ప్రజలు బియ్యం లేక అల్లాడుతుంటే అక్కడ బియ్యం ఉన్నవని చెప్పడం తప్పా? అక్కడ FSO కు పోలీసుకు information పంపి అది సీజ్ చేయమని చెబితే చేశారా? కనీసం ఆరోజు అయినా సాయంత్రం ఆ బియ్యంకొట్టు తణిఖీ చేస్తె 400 బస్తాలు వచ్చేవి దాని సమాచారం ఏమయినది? శ్రీశైలం ప్రాజెక్టు బ్లాక్‌మార్కెటుకు లారీలలో పంపారని వార్తలు ఇవన్నీ బయట పడాలంటే యదార్థం తేలి democracy వర్ధిల్లాలంటే తప్పకుండ judicial enquiry పెట్టించాలని కోరుతున్నాను—

Sri K Brahmananda Reddy —Sir, the incidents that led to the opening of fire by the Police took place in Markapuram on the 25th, in Guntakal on the 26th and in Royadurg on the 28th September 1964 In the first incidents, the crowd deliberately attacked grain shops and godowns while in the third incident the crowd marched to the Police Station demanding the release of a person who was arrested earlier in the day for having threatened the merchants to sell the foodgrains at reduced rates on pain of loot In other words, the crowd were taking law into their hands in all the three places

In Markapur, the hon Member Sri Poola Subbaiah took out a procession on Bharat Bandh Day The processionists used language of voilence and abuse during their march and forced certain shopkeepers on their way to close the shops on pain of loot Having learnt that a merchant Sri Yekkala Nagaiah has stocked some 400 bags of rice in his private godown near Nehru Road, the procession gradually swelled to 2,000 and proceeded towards the town shouting that the godown should be looted Actually, however, they surrounded the godown of another merchant Sri Tannedu Subbarao The hon Member stood in front of the godown demanding that the godown should be broken open and rice distributed on the spot

మనకు వచ్చేటట్టువంటి ఇబ్బంది ఏమిటంటే—మనం ఎప్పుడైతే ప్రొసెషన్ ఒకటి తీసి పెద్ద హడావుడి చేస్తామో, దాని వెనుక ఒక క్రౌడ్ వస్తుంది చూడండి— ఏదైనా కోడితే తీసుకొందమనేవారు-వారంతా మనవెనుక ఉన్నారని ఆ ప్రొసెషన్స్ లీడ్ చేసేటటువంటి లీడర్స్‌కు ఒక అపోహ దానివల్ల కొంత ఉద్రేకం వస్తూ ఉంటుంది

The hon Member stood in front of the godown demanding that the godown should be broken open and rice distributed on the spot The D S P and the Tahsildar, Markapur, appeared on the spot and asked the crowd to disperse They availed the good offices of some prominent persons like Shri Janakiram Reddy and Shri Rahim Beg All appeals to Sri Poola Subbaiah and the mob to desist from unruly behaviour failed and the mob became restive and began to pelt stones heavily The Tahsildar therefore declared the mob as an unlawful assembly and ordered lathi charge At this state, the D S P took Sri Poola Subbaiah, M L A, by the hand to the police van kept at a distance near the Nehru Road to discuss matters in quieter surroundings The mob perhaps mistaking that the D S P had arrested the Hon. Member became aggressive and intensified hurling of stones 14 members of the Police including the Inspector and the Tahsildar received stone injuries Usual warnings, lathi-charge and even blank firing having failed, the Police had to resort to firing of 5 rounds of ball ammunition when seven persons were injured of whom one unfortunately died in the hospital about a week ago, i e, on 22-11-64

In Guntakal the behaviour of the crowd was even more unreasonable Despite their slogans and marchings creating an atmosphere of uneasiness and tension, the Secretary of the local Vanijya Mandali gave

them an assurance that foodgrains would be sold cheap from the next day

ఇది గుంతకల్‌ది, దాని కాన్ఫెరెన్స్ కొంచెం అర్థం చేసుకోవాలి బళ్లారిలో జరిగింది అక్కడ జరిగిన సరుకు ఇక్కడ కొంత దిగుమతి అయినది

But all the same, one crowd number about five to six hundred attacked the shop of one Pulla Kesaiah in Kasipuram Road while a wholesale loot took place in Gooty Road and Dharmavaram Gate Road area causing losses to the tune of 10,000. In Dharmavaram Gate area people were actually carrying away bags of rice from the godown of one Kamisetty Chenniah. These lootings of course took place in a short time before police could reach the spot. Where the Police were in time and effectively checked the mobs there was trouble and violent stone-throwing at the Police. This happened in three places in quick succession. All other milder methods having failed, the Inspector of Police opened fire to disperse the crowds and used in all 19 rounds of blank fire and 7 rounds of live ammunition. 4 persons died, 2 on the spot and 2 others in the Hospital and three others were injured. In all these places, the concerned R.D.Os. as S.D.Ms. conducted magisterial enquiries. In Markapuram as many as 82 witnesses including the President of the Panchayat and a retired Postmaster were examined while in Guntakal responsible persons like the Municipal Chairman, the Medical Officer of the Medical Dispensary and another proprietor of the Medical Stores testified unruly character of the crowds. Enquiries were thorough and the magistrates were categorical that the Police were justified in opening fire as a last resort and the force used by them was the minimum requierd to meet the situation. In the light of such overwhelming evidence to prove the attacks or the designs to attack, Government do not consider it necessary to order for judicial enquiries. Government do not fight shy of ordering a judicial probe if there is *prima facie* evidence of police excesses.

Sri T. Nagi Reddy: —Who is to decide that 'if'? Is it you, is it we, is it the Police or is it the people?

Sri K. Brahmananda Reddy: —It is not you at any rate.

Sri T. Nagi Reddy: —At last it is you who have to take the responsibility.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— మన రాష్ట్రంలోనే నిర్మల్ ఫైరింగ్ విషయం ఇప్పుడే మన గోపాలకృష్ణయ్యగారు చెప్పినారు. నిర్మల్ పోలీసు ఫైరింగ్‌లో ఒక పిల్లవాడు ఎవడో చచ్చిపోయాడు. దానిపైన మేము జ్యుడిషియల్ ఎంక్వయిరీ ఆర్డర్ చేశాము. రిపోర్టుకూడ వచ్చింది. పోలీసు ఫైరింగ్ unjustified అని కూడ వచ్చింది. వారిపైన చర్య తీసుకొంటున్నాము. అట్లాగే పురాతన ఉద్యమాలలో పాల్గొన్న స్నేహితులు జొన్నలగడ్డ రామలింగయ్యగారిని కొట్టారని ఒక ఆరోపణ వచ్చింది. విశ్వనాథంగారు, గోపాలకృష్ణయ్యగారు వ్రాసినారు. లా మినిష్టర్‌కు వ్రాసినారు. మేము చూసినాము. దానిలో కూడ మాకు అనుమానము తోచినపుడు— జిల్లా జడ్జి ఎంక్వయిరీ చేయాలని ఆర్డర్ వేశాము. ఎవిడెన్స్‌నుబట్టి, ఉన్న పరిస్థితినిబట్టి

మనము సమగ్రంగా ఆలోచించుకొన్నప్పుడు ఎవరినో అనవసరంగా ఫైర్ చేసి నప్పటికి, ఇంకోటి చేసినప్పటికి, మేము సపోర్ట్ చేయాలనే పరిస్థితి కాదు ఎక్కడైతే అవసరమో అక్కడ తప్పకుండా చేస్తాము అంతేగాని, భారత్ బంద్ అని క్రౌడ్ ను తీసుకువెళ్లటం, వాళ్లను రెచ్చగొట్టటం, వాళ్లను తీసుకువెళ్ళి కొన్ని ప్లేసెస్ లో లూటీ చేయటం— యీ పద్ధతివల్ల ఆహార సమస్యను సాల్వ్ చేస్తున్నామని వారంతా లోపల భ్రమ చెందటం - ఇవన్నీ ఆలోచించు కొన్నప్పుడు-- మేము పరిస్థితులు ఆలోచించుకొని చేయవలసిందే తప్ప నాగిరెడ్డి గారు వత్తిడి పెట్టినందువల్ల మేము చేసేదిలేదు కేరళలో తాము ప్రతిదానికి జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేశామన్నారు ఎన్ని వేశారో, వారి రిపోర్టులు ఏమి అయినాయో, రిపోర్టులలో కూడ పోలీసు రిపోర్టులు బలపర్చే రిపోర్టులు వచ్చినాయో, అది మాకు తెలియదు కాని మేము మాత్రం ఒక పద్ధతి— బ్లాంక్ ఉర్డర్ లేదు ప్రతి కేసు విచారణ చెస్తాము ఎవిడెన్స్ చూస్తాము మాకు అనుమానమొచ్చి తోచినప్పుడు సి ఐ డి కి కూడ పంపిస్తాము సి ఐ డి కూడ సరిపోనపుడు, ఇంకా ఫర్దర్ ప్రూఫ్ కావాలన్నది చిక్కినపుడు తప్పకుండా జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేస్తాము మీకు గుండె నిబ్బరం ఉంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయమని నాగిరెడ్డిగారు చెబితే—వారు చెప్పిన ఛాలెంజెస్ కంతా నేను ఒప్పుకొని పోతుంటే ఇంక నాకేమీ పనుండదు అంగుని వారు ఛాలెంజ్ కాదు చేయవలసినది పరిస్థితులనుబట్టి అవసరమా, లేదా, అన్నది మనం ఆలోచించాలి తప్ప కేవలం ఛాలెంజెస్ వల్ల చేసేది లేదు మీకు గుండె నిబ్బరం ఉంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకోండి అని సవాల్ చేయటం మనం చూస్తూ ఉంటాము సవాళ్ళకు అది సరైనటువంటిది కాదు గుండె నిబ్బరం బాగా ఉంది ఇంకా గట్టిగా ఉంది గుండెనిబ్బరానికి ఏమీ లోటు లేదండి Government do not fight shy of ordering a judicial probe if there is *prima facie* evidence of police excesses In fact, they ordered for such a judicial enquiry into the recent Nirmal incidents The District Judge, Medak has submitted his report and the Government have accepted his findings The Officers found responsible are being dealt with
దీని సందర్భంలో ఆ ఇన్ఫర్మేషన్ లేదనుకోండి నేను రామలింగయ్యగారి విషయం చెప్పినాను-తాత్కాలికంగా వచ్చింది కాబట్టి . . . . .

The incident in Rayadurg was comparatively a minor one. A crowd of about a thousand marched to the Police Station and demanded the release of Sri Chandrakanta Naidu, a local Communist Leader, the gentleman who was arrested earlier in the day under Section 151 Cr P C for having threatened to loot the shops of merchants in case they do not sell grains at reduced rates He was produced on the same day before the 2nd Judicial Magistrate who remanded him for production in Court the next day. Instead of allowing the law taking its normal course, the crowd wanted to have its way They were not satisfied Even the concerned R D O camping at Rayadurg at the time arranged for his release on bail Even before bail proceedings

could be completed the crowd began to pelt stones After due warning and a mild lathi-charge 4 blank rounds were fired under the orders of the R D O when the mob dispersed There were no casualities Government consider this trivial and has not ordered for the usual magisterial enquiry also

Sri T Nagi Reddy —I want a small question to be answered, Sir When he gives a statement, when there is a contradiction given by the Minister

Mr Deputy Speaker —I am not allowing any discussion

Sri T Nagi Reddy —I do not want any thing else except that I want to know what preliminary steps were taken before the firing He says preliminary steps were taken What is the use of giving a statement without details, Sir ?

Mr Deputy Speaker —There is another call attention notice given by hon Sri S Vemayya

Sri T Nagi Reddy —Please execuse me It is serious matter where five people died

Sri B Sriramamurthy —Point of order, Sir

Mr Deputy Speaker —No point of order I am not allowing it

Sri T Nagi Reddy —Will you please excuse me ? I am asking for information I am not asking any thing else The hon Chief Minister is expected to

Mr Deputy Speaker —I am not allowing it

Sri T Nagi Reddy —Will you please allow atleast 2½ hours discussion on this

Sri Pillalamarri Venkateswarlu —On a point of order, Sir Yesterday, the Hon Speaker gave the ruling After the Minister gave a reply to the motion under Rule 74, the Hon members were allowed, just as has happened in the Parliament, to raise some doubts and questions

Mr Deputy Speaker —No, no He has not given any ruling

Sri Pillalamarri Venkateswarlu —He gave the ruling, Sir Kindly refer the proceedings

Mr Deputy Speaker —I will refer it He has not given ruling

Sri Pillalamarri Venkateswarlu —The point is questions can be raised. When we raise questions, it is natural for the Hon Chief Minister to give a reply That is the procedure we have followed yesterday I do not know why we are changing every day the procedure that is being followed on the previous day Our Hon Speaker himself gave a ruling Let it be observed in this case also This is also a very serious matter Firing took place Five people were killed We are asking for a judicial enquiry

Sri T Nagi Reddy —You may ask him about the lathi-charge, Sir Without lathi charge there has been firing

Mr Deputy Speaker .—When he is on a point of order, why does another member rise ?

Sri Pillalamarri Venkateswarlu —We have asked for information and correctly, also according to the procedure that has been allowed yesterday I do not know why it is being refused now You did not give us any reasons for refusing to allow the question

Mr Deputy Speaker —There was no point of order asked and therefore there is nothing to be allowed now

We will go to another item Sri S Vemayya gave a notice to call the attention of the Minister for Finance and Industries regarding the rise in prices of the essential articles required by the handloom weavers This is postponed to tomorrow as the hon Finance Minister would collect certain information and place it before the House

Sri Tenneti Viswanatham —Referring to what Mr Speaker said yesterday, he allowed us

Mr Deputy Speaker —It was not a point of order Mr Viswanatham

Sri Tenneti Viswanatham —I am not saying any point of order I am making a submission after the whole thing is over You have said it is not a question of giving a ruling on point of order Although he did say, he allowed a few questions to elucidate the statements contained in his statement And please do not say that the Hon Speaker did not give a ruling He actually allowed us to put a few questions

Mr Deputy Speaker —That I said also that during the speech you can do it and in his reply he can give the reply

ANNOUNCEMENT

re — THE REVISED PROGRAMME OF BUSINESS OF THE HOUSE

Mr. Deputy Speaker —The business already fixed for the days 1-12-64 to 10-12-64 is revised as indicated below —

1-12-1964	1	Presentation of Supplementary Budget
	2	Discussion on No-confidence Motion (continued)
2-12-1964	1	Discussion on No-confidence Motion (to be concluded). (Chief Minister's reply and mover's reply)
	2	The Andhra Pradesh Shops and Establishments Bill, 1964 to be referred to Joint Select Committee
	3	The Andhra Pradesh Irrigation (Construction and Maintenance of Water Courses) Bill, 1964 (as reported by the Regional Committee)
3-12-1964		Non-official business
4-12-1964	1	Other Bills (Morning)
	2	Discussion on the recent floods — Evening from 4 p m to 7 p m.
5-12 1964		Other Bills
6-12-1964		Sunday—Holiday)

7-12-1964	Discussion and voting on Supplementary Estimates of Expenditure
8-12-1964	1 Appropriation Bill
	2 Discussion on the Fourth Five year plan
9-12-1964	Discussion on the Fourth Five year plan
10-12-1964	Discussion on the Fourth Five year plan

PAPERS LAID ON THE TABLE

ADMINISTRATION REPORTS OF THE MUNICIPAL CORPORATIONS

శ్రీ ఎ వెంకట్రామయ్య — అధ్యక్షా 1955 వ సంవత్సరపు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 181 వ సెక్షన్ 2 వ sub-section ప్రకారం ఈ క్రింది పరిపాలన నివేదిక ఈ కాపీలను మీ అనుమతితో ఈ సభ ముందు ఉంచుతున్నాను

	Name of the Corporations		*Years*
1	Former Hyderabad Muncipal Corporation	From	1956-57 to 1959-60
2	Former Secunderabad Municipal Corporation		1956-57 and 1957-58
3	Municipal Corporation of Hyderabad		1960-61 and 1961-62

Mr Deputy Speaker —Papers laid on the Table

శ్రీ ఎ వెంకట్రామయ్య — అధ్యక్షా ఈ సందర్భంలో ఒకమాట తమద్వారా మనవి చేయవలసి ఉన్నది 8-7-64 వ తేదీన అసెంబ్లీలో గౌరవ సభ్యులు వావిలాల గోపాలకృష్ణయ్యగారు కొన్ని విషయాలు చెప్పారు ఆ విషయాలపైన స్పీకరుగారుకూడ కొన్ని ఆదేశాలు యివ్వడం జరిగింది అవన్నీ దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంతవరకు ఈ పరిపాలన నివేదికలన్నీ తీసుకు వచ్చి సభవారిముందు ఉంచాలనే ఆతృతతో యివన్నీ తీసుకువచ్చి పెట్టడం జరిగింది 63-64 సంవత్సరానిదికూడ రావలసియున్నది అదికూడ ఈ session లోపలనే పెట్టేదానికి గట్టిగా ప్రయత్నం చేస్తానని తమద్వారా మనవి చేస్తున్నాను అంతే కాకుండా ఇన్ని సంవత్సరాలనుంచి అసెంబ్లీ ముందు ఈ నివేదికలు రాలేదనే విషయాన్ని గురించి తగిన చర్యలు తీసుకోవడంకూడ జరుగుతోందని ఆ రోజున మనవిచేయడం జరిగింది ఆ విషయాన్నిగురించి కఠినమైన చర్యలు department వారిపైన తీసుకోనేదానికి కూడ ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ సందర్భంలో తమద్వారా మనవిచేసుకుంటున్నాను

NOTIFICATIONS ISSUED UNDER THE A P MOTOR VEHICLES TAXATION ACT 1963

The Minister for Labour and Transport (Sri B V Gurumurthy) — Sir, I beg to lay on the Table under sub Section (2) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Act 5 of 1963 a copy each of the notifications issued in the following G Os under

sub-section (1) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963

G O Ms No & date in which the Notification was issued	Date of publication in the A P Gazette
1 969 Home (Tr II) Dept dated 1-7-1964	Part-I, dt 2-7-64.
2 1176, Home (Tr, II) Dept, dated 8-7 64	Part I, dt 6-8-64
3. 1345, Home (Tr, II) Dept, dt 31-7-64	Part-I, dt 3-9-64
4 1454, Home (Tr II) Dept, dt 18 8 64	Part-I dt 3-9-64
5 1799, Home (Tr II) Dept, dt 20-10-64	Part-I, dt 29-10-64

Mr Deputy Speaker —Papers laid on the Table

GOVERNMENT BILLS

The Andhra Pradesh (Andhra Area) Electricity Supply Undertakings (Acquisition) Extension and Amendment Bill, 1964

The Minister for Finance (*Dr M Chenna Reddy*) —Sir, on behalf of the hon Minister for Public Works I beg to move for leave to introduce the Andhra Pradesh (Andhra Area) Electricity Supply Undertakings (Acquisition) Extension and Amendment Bill, 1964

Mr Deputy Speaker —Motion moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — One Point of order, Sir. House లో ఉండగా ఆయన ఏదో అక్కడికి యిక్కడికి వెళ్ళాడు అని యింకొకరు తీసుకురాకూడదు Absent అయి permission తీసుకొని ఉంటే యింకొకరు తీసుకునిరావాలి

Mr Deputy Speaker — He is not here

Dr M Chenna Reddy —He has gone for the meeting of the Legislative Council

Sri Vavilala Gopalakrishnayya — Has he informed you ?

Mr Deputy Speaker —He has told us

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — వ్రాసి యిచ్చారా ?

మిష్టర్ డిప్యూటి స్పీకర్ — వ్రాసి యివ్వడం చెప్పడం ఒకటే There is nothing wrong We have allowed it We have been allowing it

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — మీరు allow చేయుతేదని నేను అనడంలేదు కాని House లో ఉండగా హాజరు కాకపోతే ఎలా allow చేయగలము ?

Mr Deputy Speaker —I am informing you that he is not here he is in the Council

Sri Vavilala Gopalakrishnayya —Who is informing ? He says "I am informed that he is not here,"

Mr Deputy Speaker —On the information given to me that he has gone to the Council, Dr C e na Reddy is moving

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —That is the very point I am raising మీకు చెప్పి పోలేదని దానిలో అర్థం అవుతున్నది

మిస్టర్ డిప్యూటి స్పీకర్ —చెప్పి వెళ్ళారు It is not necessary that he should inform me only

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —Exactly మీరు యిప్పుడే అంటున్నారు "నా information ఏమిటంటే వారు House లో లేరు అవతల House కు వెళ్ళారని" మీరే అంటున్నారు దాని అర్థం మీకు అయినా వారు చెప్పలేదు

Mr Deputy Speaker —No, no Speaker is there and he has allowed it

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఆ మాట చెప్పితే పోయెను

Mr Deputy Speaker —When I say, I mean the Speaker

(*Pause*)

Mr Deputy Speaker —The question is

"That leave be granted to introduce the Andhra Pradesh (Andhra Area) Electricity Supply Undertakings (Acquisition) Extension and Amendment Bill, 1964

The motion was adopted

Tha Andhra Pradesh Essential Articles Control and Requisitioning (Temporary Powers) (Amendment) Bill, 1964

Dr M Chenna Reddy —On behalf of the Minister for Public works I beg to move for leave to introduce the Andhra Pradesh Essential Articles Control and Requisitioning (Temporary Powers) (Amendment) Bill, 1964

Mr Deputy Speaker —Motion moved

(Pause)

The question is —

"The leave be granted to introduce the Andhra Pradesh Essential Articles Control and Requisitioning (Temporary Powers) (Amendment) Bill, 1964

The motion was adopted

BUSINESS OF THE HOUSE

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా, ఒక మనవి ఇందాక సభా కార్యక్రమాన్ని గూర్చి చెప్పేటప్పుడు నాలుగవ పంచవర్ష ప్రణాళికపై డిస్కషన్ను గూర్చికూడా చెప్పారు మాకు యింతవరకు కూడా ఆ కాపీలు యివ్వ లేదు సరిగా ఆనాడు యిస్తే ఎట్లా ?

Mr Deputy Speaker —Before discussion copies will be supplied to you I will just exactly find out the particular date

Dr M Chenna Reddy —We will give them much before the discussions

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — రెండు మూడు రోజులు ముందుగా నైనా యివ్వకపోతే లాభంలేదు.

డాక్టర్ యం. చెన్నారెడ్డి — మూడు రోజులు ముందుగా యిస్తాము.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు — ఇంకా మూడురోజులే వున్నది.

Dr. M. Chenna Reddy — The discussions are on 8th, 9th and 10th. So they will be distributed by 5th or even 4th.

MOTION EXPRESSING WANT OF CONFIDENCE IN THE MINISTRY

శ్రీ పి. సత్యనారాయణ — అధ్యక్షా, నిన్న ప్రభుత్వం యీ పరిశ్రమలో నున్న కార్మికులు యింకా యితరత్రావున్న పేద ప్రజలకు తిండి గింజలు సరఫరా చేయడంతో విఫలమైనదనే విషయమునుగూర్చి చెప్పాను. అంతేగాక, యీ విషయంలో ప్రత్యేకంగా ఒక ప్రైవేటు బాడి చేసిన నిర్ణయాలనుకూడా యీ ప్రభుత్వం త్రోసిపుచ్చడం జరిగింది. ఆ విషయం అలా వుండగా—బజారులో వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఏ మేరకు యీ ధరలు పెరుగుతున్నవనే లెక్కలు తయారు చేయడంలో విషయాలను సక్రమంగా ఆలోచించకుండా కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్సును తప్పుల తడకగా తయారుచేయడం జరుగుతున్నది. ధరల పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని కార్మికులు తమ కరువుభత్యమును పెంచవలసినదిగా కోరుతున్నారు. దానిలో న్యాయం జరగకపోవడం కనబడుతున్నది. దేశంలో యీ లెక్కలు తయారు చేయడంలో అనేక రాష్ట్రాలలో చాలా లోపభూయిష్టమైన పద్ధతిలో జరుగుతున్నది. దొంగలెక్కలను తయారు చేస్తున్నారు. ఆ విధంగా కార్మికులకు రావలసిన డి. ఎ. తగ్గించివేయడం జరుగుతున్నది. ఈ విషయంలో నేను ఒకటి చెప్పగలను. ఈ విధంగా దొంగలెక్కలు తయారుచేసి కార్మికులకు న్యాయంగా రావలసిన కరువు భత్యమును రాకుండా చేయడం నిజంగా కార్మికుల జేబులు కొట్టడం క్రిందకు వస్తుంది. తప్ప యింకొకటి కాదని మనవిచేస్తున్నాను. 1958లో ఆంధ్రప్రభుత్వం హనుమంతరావు కమిటీని ఏర్పాటు చేసినది. ఆ కమిటీ కొన్ని రికమెండేషన్స్ చేసినది. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కాబట్టి యీ కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్సుకు అనుగుణంగా డి. ఎ. ను పెంచాలని రికమెండ్ చేయడం జరిగింది. ఆనాటి నుండి యీనాటి వరకు గవర్నమెంటు ఆ రికమెండేషన్‌ను అంగీకరించలేదు. హనుమంతరావు కమిటీ రికమెండేషన్‌ను యీ సందర్భంలో తమ దృష్టికి తీసుకు వస్తాను.

"As we have already stated it is clear to us that during the plan period there is every indication that the general price level will not come down appreciably and if at all, may go up. That being so, the economic position of the working class is likely to deteriorate further and the discontentment to increase. Therefore we are clearly of the opinion that the time is now ripe for both the Government and private industries to link their D. A. to the cost of living index numbers."

ఈ విధంగా హనుమంతరావు కమిటీ ఆరు సంవత్సరాల క్రితమే నిర్ణయించినప్పటికి, యీనాటికూడా ఆ విషయంలో ప్రభుత్వం జోక్యం కల్పించుకోలేదు. అంతేగాక, వారు తయారుచేసిన లెక్కలుకూడా దొంగలెక్కలుగా వున్నవి. ఈ

విషయానికి సంబంధించికూడా ఒక కమిటీని నియమించినది ఆంధ్ర ప్రభుత్వం అయితే అందులో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం యివ్వడం లేదు ఏ పార్టీ యున్నా అందులో మాత్రం స్థానం యివ్వలేదు ఇందుచేత ప్రభుత్వపు పక్షపాత దృష్టి కనబడుతున్నది. ఈనాడు యూనియన్లకు యిప్పటికి కూడా చాలా ప్రాముఖ్యత అందికూడా అందరికీ యివ్వడం లేదు, అందరికీ సమానంగా లేదు, పి.డబ్ల్యు. హైకోర్టు, ఆర్.టి.సి. ప్రెసిడెంటులో ఇది యూనిఫారమ్‌గా లేదు. వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా ప్రభుత్వం ప్రవర్తించడం జరుగుతున్నదని నేను మనవి చేస్తున్నాను

ఇంక యీ ప్రభుత్వం తను చేసిన చట్టాలను తాను అమలుజరిపే పద్ధతిని ఒకసారి చూడండి. అగ్రికల్చర్ లేబర్ లక్షల సంఖ్యలో వున్నారు. ఈనాటికి మినిమమ్ వేజెస్ ఆక్టు వారికి వర్తింపజేయడం లేదు. ప్రైవేటు అండర్ టేకింగ్స్ విషయం అలా వుంచండి. గవర్నమెంటు అండర్ టేకింగ్స్‌లో పద్ధతి ఎలావున్నదో గమనించండి. శ్రీశైలం ప్రాజెక్టు తీసుకోండి అక్కడ ఫ్యాక్టరీస్ ఆక్టు, మోటారు ట్రాన్స్ పోర్టు ఆక్టు, మెటర్నిటీ బెనిఫిట్ ఆక్టు యివేమీ అమలు జరుపడం లేదు. చట్టాలు చేసి చెత్తకుండీలో పారేస్తున్నారు. అమలుజరిపే నాథుడు లేడు. అంతేకాదు విజయవాడ హైవేస్ వర్కర్లకు సంబంధించి కూడా ఆ చట్టాన్ని అమలుజరపడం లేదు. కనీసం సిక్ లీవ్ అయినా యివ్వమని అడిగితే అందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా లేదు. సిక్ లీవ్ నెలనాళ్ళ యివ్వడానికి ప్రభుత్వం ఎందుకు సిద్ధంగా లేదు, 230 రోజులూ పనిచేయవలసినదేనా? చట్టాలు చేస్తారు, ఆశయాలు వల్లెవేస్తారు, ఆచరణలో మాత్రం యీ విధంగా చేస్తున్నారని మరొకసారి మీ దృష్టికి తెసుకువస్తున్నాను

ప్రభుత్వరంగంలో యిట్లావుంటే ప్రయివేటు రంగంలో పెట్టుబడిదార్లు విపరీతంగా దోచుకోడానికి ప్రభుత్వం అవకాశం యిస్తోంది. గుంటూరులో జూట్ కార్మికులు 110 రోజులు సమ్మె చేయవలసివచ్చింది. ఏలూరులో జూట్ కార్మికులు దీర్ఘకాలం సమ్మె చేయవలసిన అవసరం వచ్చింది. మినిమం వేజెస్ ఆక్టు కూడా అమలుజరగడం లేదు. ఆ ఆక్టు ప్రకారం 5 సంవత్సరముల కొకసారి జీతాలు రివైజ్ చేయాలి. 5 సంవత్సరములు అయిపోయింది ఈనాటికి రివైజుచేసే ఆలోచన ప్రభుత్వానికి వున్నట్లుగా కనబడడం లేదు. ప్రయివేటు పెట్టుబడిదారులను మించి దోచుకోడానికి, వారిదగ్గర పనిచేసే ఉద్యోగస్థులను దోచుకోడానికి ఏమాత్రం కూడా వెనుకాడడం లేదని మనవి చేస్తున్నాను. అలా దోచుకోవడమే కాకుండా దేశరక్షణకోసం ఏర్పాటుచేసిన డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సును పేద ప్రజలను, కార్మికులను అణగద్రొక్కడానికి, ట్రేడ్ యూనియన్స్‌ను నాశనం చేయడానికి ఉపయోగిస్తున్న ఉదాహరణలు కూడా నేను యివ్వగలను. ఈ మధ్య ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారు లీగల్‌గానే స్ట్రైక్ చేశారు. చట్టరీత్యా నోటీసు యిచ్చి సమ్మె చేశారు. అయితే, వారి నాయకులను డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సు క్రింద జైలులో పెట్టారు. మంగళగిరిలో గ్లాస్ ఫ్యాక్టరీ వర్కర్స్ నోటీసు యిచ్చి, సమ్మె చేశారు. 6 మంది

కార్మికులను డిఫెన్సు రూల్సుక్రింద జైలులో పెట్టారు ప్రభుత్వం తన బాధ్యత నెరవేర్చదు, తిండపెట్టదు, చట్టాలను అమలు జరపదు ప్రయివేటు పెట్టుబడి దారులకంటె హీనాకష్టంగా పనిచేయాలని దోహదం చేస్తోంది కార్మికులు తమ హక్కులను రక్షించుకోడానికి, న్యాయంగా రావలసినవి రాబట్టుకోడానికి, ప్రభుత్వం ఒప్పుకొంటున్న చట్టాలనుపయోగించుకొని సమ్మెచేస్తుంటే ప్రభుత్వం డిఫెన్సు రూల్సుతెచ్చి వారి నోరుమూయించడానికి జైలుకు పెట్టడానికి పూనుకుంటోంది ఇది చాలా గర్హించవలసిన విషయం ప్రభుత్వంపట్ల నేను తీవ్రమైన అసంతృప్తిని అవిశ్వాసాన్ని ప్రకటిస్తున్నాను అన్ని ప్రాంత ప్రజల పరిస్థితి వుంది ఆ ప్రజలకు తిండిగింజల సప్లయిలేదు భద్రాచలం తాలూకా సర్ ప్లస్ ప్రాంతమని జిల్లా అధికారులు ప్రకటించారు ఆ ప్రాంత ప్రజలు అడవిదుంపలు తింటున్నారు అదేనా సర్ప్లస్ అంటే? స్థానిక ఎం ఎల్ ఎ, ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయని ప్రజలు చెప్తే ఆ మేరకు నాడే ఒక అణా పెంచారు ఆ ఎం ఎల్ ఎ ప్రభుత్వందగ్గరకు వెళ్ళి నేను రిప్రజెంటు చేసినదానిఫలితం యీ అణా పెంచడం అని చాల విచారంగా చెప్పుకోవలసిన పరిస్థితి వచ్చింది బూర్గంపాడు, పాల్వంచ, కొత్తగూడెం, ఇల్లెందు తాలూకాలలోని ప్రజలు తిండిలేక అడివి దుంపలు తినవలసివస్తోంది ప్రతి సంవత్సరం ఆ తొలకరి రోజులలోనో తిండిగింజల సప్లయిలేక, కొనుక్కునే శక్తిలేక దుంపలు తినేవారు కాని, యీ సంవత్సరం అప్పుడే అడవిదుంపలు తెచ్చుకొని తినవలసిన స్థితిపట్టింది ముఖ్యమైన పట్టణాలలో పేరుకు ఒకటి రెండు చౌకదుకాణాలు తెరవడం తప్ప గ్రామాలలోని ప్రజలకు తిండిగింజలు సప్లయిచేసే బాధ్యత ప్రభుత్వం తీసుకోవడం లేదు ఇల్లెందులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రైబల్ హాస్టలుంది అందులో 80 మంది కోయవిద్యార్థులున్నారు వారికి రోజుకు ఆరణాల తిండి పెడుతున్నారు అది ఒక పూటకుకూడ చాలదు రెండుపూటా అడుక్కు తినవలసిందే హాస్టలు అధికారులు ఆరణాలతో రెండుపూట్ల తిండి పెట్టాలంటే బియ్యం దొరకడం లేదు, మిగతా వస్తువులు దొరకడం లేదు కాబట్టి ఒకపూట— అదికూడ గంజిపోస్తామని, గంజి యిస్తున్నారు ఇదికూడ ఒక తీవ్రమైన విషయమని మనవిచేస్తున్నాను నిన్న ఒక మిత్రుడు ప్రతిపక్షం వారు నిర్మాణాత్మకమైన సూచనలివ్వాలని, సహకారం చేయాలని చెప్పారు ఇవ్వడానికి సిద్ధంగా వున్నామని నేను తెలుపుతున్నాను కాని, ఎక్కడ తీసుకుంటున్నారు? ఫుడ్ అడ్వయిజరీబోర్డులు వేస్తున్నారు స్థానికంగావున్న ఎం ఎల్ ఏలను ఒక్కనా వేయడానికి యిష్టపడటం లేదు ఖమ్మంలో మునిసిపల్ చైర్మనును వేయలేదు ఇల్లెందులో స్థానిక ఎం ఎల్ ఎ, శ్రీ కె ఎల్ నరసింహారావుగారుంటే వారినీ వేయలేదు కొత్తగూడెంలో నన్ను తీసుకోలేదు తరువాత, నన్ను మాత్రం ఫుడ్ అడ్వయిజరీ బోర్డులోకి తీసుకున్నారు సహకారం తీసుకోడానికి నిరాకరిస్తూ, ప్రతిపక్షం వారు నిర్మాణాత్మకమైన సూచనలు చేయాలని చెప్పడం న్యాయం కాదు ప్రభుత్వం ధరల పెరుగుదలను అరికట్టలేకపోయింది ఆ దృష్ట్యా కరువుభత్యం పెంచమంటే పెంచలేదు చట్టాలనమలుజరపడంలేదు ప్రయివేటు పెట్టుబడదారులకంటె ప్రభుత్వం హీనాకష్టంగా చూచుకుంటూ, కార్మికులమీద దాడి చేస్తున్నది డిఫెన్సు రూల్సు అవసరంలేనిచోటకూడ తెచ్చి

కార్మికులమీద ఉపయోగిస్తున్నది ఈ అన్ని కారణాలవల్ల యీ ప్రభుత్వంమీద తీవ్రమైన అసంతృప్తి, అవిశ్వాసాన్ని ప్రకటిస్తున్నాను

శ్రీ జె వెంగళరావు (వెంసూరు) —అధ్యక్షా, ప్రతిపక్షాలవారు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానమును వ్యతిరేకిస్తున్నాను ఈ తీర్మానం ఫలితం ఏమవుతుందో ప్రతిపక్ష నాయకులే చెప్పారు, నేను కొత్తగా చెప్పనక్కరలేదు దాని జాతకం వ్రాసేవుంది పిల్లలమర్రి వెంకటేశ్వరులుగారు 1954 లో ప్రతిపక్షాలవారు అవిశ్వాస తీర్మానం తెచ్చి ప్రభుత్వాన్ని తలక్రిందులు చేశారని చెప్పారు వెంకటేశ్వరులుగారు, మిగతా ప్రతిపక్ష నాయకులుకూడ 54 కి 64 కి ఎంత తేడా వుందో తెలుసుకోవాలి

శ్రీ టి నాగిరెడ్డి —ఇంకా చెడిపోయింది పరిస్థితి

శ్రీ జె వెంగళరావు —బలం లేకపోయినా ప్రతిపక్షాలు యీ తీర్మానం ఎందుకు తెచ్చాయి అని ఆలోచిస్తే—ఇది ఆల్ ఇండియా పాట్రన్‌లో వచ్చింది లోకసభలో ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం తెచ్చారు ఇతర రాష్ట్రాలలోకూడ తెచ్చారు, అసలు ఇది లేకముందే మనవారుకూడ ఊరుకోరు, తెస్తారు అనుకున్నాము లేకపోతే ఆంధ్రప్రదేశలో ప్రతిపక్షం చచ్చుగా వుందని ప్రపంచం అనుకుంటుందని లేకతప్పదు అందుకోసం తెచ్చారు తప్ప దీనివల్ల ఆహార సమస్య పరిష్కారం అవుతుందని కాని, ప్రజలు నమ్ముతారనికాని ప్రజలంత పిచ్చివారు కారు రాజకీయ స్వప్రయోజనంకోసం తెచ్చారు ముఖ్యంగా ఆంధ్రప్రదేశలో నానాటికీ హరిస్తున్న పలుకుబడి తగ్గించిపోతున్న కమ్యూనిస్టు పార్టీలోవున్న చీలికలవల్లనేమి స్వతంత్ర్యపార్టీ విధానాలవల్లనేమి—ఈనాటి పరిస్థితులలో పోతున్న, పోగొట్టుకున్న పలుకుబడిని తిరిగి ప్రజలనుంచి పొందడానికి అసెంబ్లీలో దుమ్ముదులపాలని ప్రచారంకోసం సాధనంగా తెచ్చిన అవిశ్వాస తీర్మానం యిది కాని, దీనివల్ల ఆహార సమస్య పరిష్కారం అవుతుందని అంటే ఎవ్వరూ నమ్మరు ప్రభుత్వం తప్పు చేసిందని యిక్కడ ఏకరువు పెట్టినంత మాత్రాన నమ్మడానికి ప్రజానీకం పిచ్చిది కాదని వారికి మనవి చేస్తున్నాను అవిశ్వాస తీర్మానం కొత్తదేమీ కాదు దేశంమీద చైనా దాడి చేసినప్పటియంచు ప్రతిపక్షాలు సహకరిస్తున్నాయి ఇప్పుడే చెప్పారు సహకరించనక్కరలేదు చేసేపని ఎదురు రాకుండా వుంటేచాలు ఆ సహకారం ఎట్టిదో కూడ చెబుతాను గత సంవత్సరంనుంచి ప్రతిపక్షాలు కొన్ని ఉద్యమాలు తెచ్చి ఫెయిలయి చివరకు లెంపలు వేసుకున్న సంగతికూడ మనకు తెలుసు అదనపు శిస్తుకు వ్యతిరేకంగా చేసిన సత్యాగ్రహాలు చూచాము చివరకు ఫెయిలయి గౌరవం దక్కించుకోడానికి అరెస్టు చేసినవారినైనా వదలిపెట్టండనే దశకు వచ్చింది నిరసన దీక్షకు పూనుకున్నారు దానివల్ల ఎంత సమస్య పరిష్కారమైనదో చేసినవారికే తెలియాలి దేశంలో ఆహార పరిస్థితి క్లిష్టమైనమాట నిజమే ఇది నేను కాదనడం లేదు హైదరాబాదు బంద్, బొంబే బంద్, భారత్ బంద్ అంటూ చేశారు వాటివల్ల ఏమి బందు అయినదో నాకు తెలియదు అది ఫెయిల్యూర్ యావద్భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీ ఫెయిలయినదని నేను వేరే చెప్పనక్కరలేదు ఆహార పరిస్థితి గురించి యీనాడు చర్చించవలసిన అవుసరం వుంది కాని యీ సమస్య పరిష్క

రించడానికి మార్గం యిది కాదు నిన్న మూడు నాలుగురుంది మాట్లాడారు నిర్మాణాత్మకమైన సూచనలు ఎవరైనా యిచ్చారా? కమ్యూనిస్టుపార్టీగాని, ఇతర ప్రతిపక్షాలుగాని—వారికి యీ ఆహారసమస్య ఇట్లాగే వుండాలి దేశంలో యిబ్బందులు యిట్లాగే వుండాలి పరిష్కారం కాకూడదు, అయితే, వారికి లాభం లేదు దీనిని సాకుగా తీసుకుని ప్రభుత్వంమీద దుమ్ము తూర్పారపట్టడమే వారి ఉద్దేశం పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు బలరామిరెడ్డిగారు ఎక్కడకు వెడితే అక్కడ ధరలు పెరుగుతున్నాయన్నారు బలరామిరెడ్డిగారు వెళ్లినచోట ధరలు పెరుగుతున్నాయని, వెంకటేశ్వరులుగారు వెళ్లినచోట ఫైరింగ్స్ జరుగుతున్నాయని అనుకోడానికి వీలులేదు వారిలోకూడ తెలిసినవారున్నారు ఆంధ్ర దేశంలో గత 3-4 నెలలనుంచి ఆహారం విషయంలో యీ దుస్థితి ఎందుకు వచ్చింది అనేది ఆలోచించాలి భారత దేశంలో వున్న రాష్ట్రాలలో 4 రాష్ట్రాలే మిగులు రాష్ట్రాలు, మిగతావి తరుగు రాష్ట్రాలు మనరాష్ట్రం మిగులు రాష్ట్రం అయినప్పటికీకూడ, దురదృష్టవశాత్తు ప్రక్కనవున్న కేరళ, మైసూరు, మహా రాష్ట్రాలు తరుగురాష్ట్రాలు అవడంవల్ల, గత 2 సం లుగా అక్కడ పంటలు దెబ్బ తినడంవల్ల, అక్కడివారు ఎక్కువ ధర పెట్టి కొనడంవల్ల మనదగ్గర యీ క్లిష్టపరిస్థితి వచ్చినమాట నిజం ఇది అఖిల భారత సమస్య మన రాష్ట్రంలో మేమె సీలు వేసుకు కూర్చుంటాము ఇతర రాష్ట్రాలవారు మాడిపోతున్నప్పటికీ ఒక బస్తాకూడ యివ్వము అనడానికి వీలులేదు కేంద్ర ప్రభుత్వం కాదు మనం ఇండిపెండెంట్‌గా చేయాలి అని నిన్న సుందరయ్యగారు అన్నారు అదెట్లా సాధ్యం? అది కమ్యూనిస్టుపార్టీ వుంటే చేస్తుందేమో కాని దేశంలోని రాష్ట్రాలన్నీ సహకరిస్తేనే కేంద్రం కేంద్రప్రభుత్వంతో సంబంధం లేకుండా మా విధానంమాది అనడానికి వీలులేదు పొరుగురాష్ట్రాలకు ఆహారధాన్యాలు సప్లయి చేస్తున్నాము అక్కడనుంచి వ్యాపారస్థులువచ్చి కొనుక్కుంటున్నారు ఆంధ్రప్రదేశ్ ధాన్యానికి మార్కెటు మదరాసు, కేరళ రాష్ట్రాలు అందువల్ల ధాన్యానికి కిటకిట వచ్చినమాట నిజమే ప్రభుత్వం దళారీలను, దొంగ వ్యాపారస్తులను ప్రోత్సహిస్తోందన్నారు ఈ పరిస్థితిని బాగు చేయాలంటే కాంగ్రెసు ప్రభుత్వమే చేయాలి, ప్రతిపక్షంలోవున్న వారు చేసేది కాదు, వారు చేయలేరుకూడ కాంగ్రెసు ప్రభుత్వం బాధ్యతతో ఆ కార్యక్రమం తీసుకుంది సాంకేతికంగా కొన్ని ఆటంకాలున్నాయి సౌత్ జోన్‌లోవున్న రాష్ట్రాలలో మన రాష్ట్రంకూడ వున్నప్పుడు మన బోర్డర్స్‌ను సీల్ చేసుకొని కూర్చోడానికి లేదు ధాన్యం మూవ్‌మెంటును స్టాప్ చేయడానికి లీగల్‌గా అధికారాలు లేవు అయినప్పటికీ, ముఖ్యమంత్రిగారు చాల తీవ్రమైన ప్రయత్నంచేసి, ప్రధానమంత్రిగారిని, కేంద్రమంత్రులను ఒప్పించి ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రత్యేకమైన జోన్‌గా తీసుకురావడానికి ఎంతో కృషి చేశారు దానివల్ల ఇప్పుడు కొంత అదుపులో పెట్టడానికి అవకాశం వచ్చింది రాష్ట్రంలో ఫ్రీ మూవ్‌మెంట్ అలాచేసి ప్రయివేటు వర్తకుడు బయటకు తీసుకువెళ్లడానికి వీలులేదనే నిర్ణయం తీసుకుంది ఈ సమస్య యీ నాటితో పరిష్కారమయ్యేది కాదు ఇది వావిలాల గోపాలకృష్ణయ్యగారికీ, సుందరయ్యగారికీ తెలియని విషయంకాదు నిద్రపోయేవారిని లేపవచ్చుగాని, నిద్రపోతున్నట్లు నటించేవారిని లేపడం దేవుని తరంకూడాకాదు. అట్లా నిద్రపోయేటట్లు నటించే తెలిసినవారికి నేను పెద్దగా

చెప్పనక్కరలేదు ఇంకా పది సంవత్సరాలు—మనమంతా కృషిచేసి అదనపు పంట పండించాలి జనాభా పెరుగుదల సమస్య ఎక్కువగా వున్నది యావరేజిన 6 పర్సెంటు జనాభా పెరుగుదల వుంది దానిని అదుపులోకి తేవడానికి ప్రయత్నం చేయాలి మనం నాలుగవ ప్రణాళికలో మొట్టమొదటి అంశం అదే పెట్టుకున్నాము ప్రపంచ ఆహార సంస్థ డైరెక్టరు బి ఆర్ సెన్‌గారు వరల్డ్ ఫుడ్ సిట్యుయేషన్ గురించి 1980 వ సంవత్సరం వరకు యీ జనాభా సమస్య పరిష్కారం చేసుకొని, ఇప్పుడు పండించే పంటకంటే అదనంగా పండించకపోతే కరువుకాటకాలు ప్రపంచం ఎదుర్కోవలసివుంటుంది, అందులో భారతదేశానికి యిది గడ్డు సమస్య అని అభిప్రాయం వెలిబుచ్చారు తెలిసినవారు, పెద్ద మేధావంతులు చెప్పిన లెక్కల ప్రకారం మనం చెబుతున్నాము ఈ నాడు అవిశ్వాస తీర్మానాలవల్లకానీ బలరామిరెడ్డిగారిని ఒకరినే దూషించడంవల్ల కాని పరిష్కారం అయ్యేదికాదు బలరామిరెడ్డిగారు ఒక్కరే ఏమి చేస్తారు? ప్రభుత్వం జాయింటు రెస్పాన్సిబిలిటీకాని ఆయన వ్యక్తిగతంగా చేసే స్వంత వ్యవహారం కాదు బాధ్యత కాంగ్రెసుప్రభుత్వానిది దంతటికి బలరామిరెడ్డిగారి దొక్కరిదే కాదు ఏదో పేపరు తీసుకువచ్చి కూడా చదివారు పుట్టు కథలు పుట్టించి కాంగ్రెసుకు చెడ్డపేరు తేవాలని చూస్తే ఎవరూ నమ్మేగికాదు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారివంటి పెద్దలకు చెబుతున్నాను ఎన్నో బాధ్యతా రహితమైన వ్యక్తిగతమైన నిందలు మంత్రులపై మోపడం జరిగింది నేను ఛాలెంజి చేస్తున్నాను, అవన్నీ ధైర్యంఉంటే రుజువుచేయండి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —విచారణ పెట్టించండి

శ్రీ జె వెంగళరావు —Specific instances తో charges పంపితే విచారణ పెట్టిస్తారు విజిలెన్సు కమిషన్‌కు పంపవచ్చును

శ్రీ తెన్నేటి విశ్వనాథం —ఛాలెంజి అన్నమాట ఇలాంటి సభలలో వాడకూడదని పెద్దలందరు ఇదివరకు ఏర్పాటుచేసారు ఆమాట కాకుండా మరొకమాట ఏదైనా చెప్పండి

శ్రీ జె వెంగళరావు —అటువంటి సాంప్రదాయం ఏదైనా ఉంటే ఆమాటకాక మరొకమాట వాడడానికి నాకు అభ్యంతరంలేదు మంత్రులపై కోపం ఉంటే వ్యక్తిగతమైన నేరారోపణ చేయడం ఆ కోపం తీర్చుకోడానికి మార్గం కాదని మనవిచేస్తున్నాను ఎ సి సుబ్బారెడ్డిగారు పేరుపెట్టి చెప్పారు ఆయన ప్రమేయమున్న విషయంలో అక్రమాలు చేస్తున్నారని, పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారి స్టేటుమెంటు అంతా చూస్తే చివరకు ఆయన నియోజక వర్గంలో ఏదో పని మంజూరు చేయులేదని చెప్పారు కోపంతో ఇవన్నీ చెబుతున్నారు ఆయన నియోజక వర్గంలో కోనాయపాలెం అనే ఊరిలో ఒక ఎస్టిమేటు మంజూరు చేయకపోతే ఈ దుమ్ము అంతా P W D మినిస్టర్ పై కొట్టేయడం జరిగింది పి డబ్ల్యు డి మినిస్టరుకు ఎస్టిమేట్లను శాన్‌క్షన్ చేసే అధికారంలేదు మిత్రులకు తెలుసో, లేదో రెండు లక్షల వరకు ఎస్టిమేట్లు మంజూరుచేసే అధికారం చీఫ్ ఇంజనీరుకుఉంది మైనర్ ఇరిగేషన్ పనులకు

10, 15 లక్షల వరకు వచ్చినా ఏపనికి ఎస్టిమేటు లేకుండా చేయడంలేదు కేంద్ర ప్రభుత్వం కావలసిన డబ్బు ఇస్తోంది ఆ డబ్బుతో ఎన్ని ఇరిగేషన్ కార్య క్రమాలైనా తీసుకొని చేయడానికి ముందుకు వెడుతున్నాము ఆహారపరిస్థితి పరిష్కారం కావాలంటే ఎంతో హృదయపూర్వకమైన సహకారం కావాలి, సహకరించకపోతే మానె, దయచేసి లేనిపోని అభాండాలు వేస్తే పరిష్కారం కాదు తప్పులేవైనా జరిగితే కాంగ్రెసువి, మంచి జరిగితే మాత్రం మేమే చేసామని చెప్పుకోడం వారికి అలవాటు పొరపాటు ఏదైనా జరిగితే అది కాంగ్రెసు ఖాతాన ఖర్చు వ్రాయడం మంచి జరిగితే వారి ఖాతాలో జమ వ్రాసుకోవడం ప్రతి పక్షాలకు అలవాటు అయిపోయింది ఒక ప్రక్క చెబు తున్నారు-బ్రహ్మానందరెడ్డిగారు అధిక శిస్తులు పెంచి పారేశారు, దానివల్ల ప్రభుత్వానికి 450 లక్షల కంటె అదనం గా ఆదాయం వస్తోందని వాగ్దాన భంగం చేసారని చెప్పారు బ్రహ్మానందరెడ్డిగారు గత బడ్జెటు సమావేశంలో floor మీద చెప్పారు 4 0 లక్షల కంటె అదనంగా శిస్తువస్తే దానిని తిరిగి ఇస్తాను అని చెప్పారు మాట vague గా చెబితే మంచిదికాదని అను కుంటాను ఎన్ జి వోల రువు భత్యం ఎక్కువ చేయాలన్నారు R T C employees కు ఎక్కువ చేయాలన్నారు Wage Board రికమెండేషన్లు అములు చేయాలని అన్నారు, అవి కూడా కాదనడంలేదు కాని పన్ను మాత్రం పైసా ఇవ్వ వద్దంటే ఎట్లా? Wage Board రికమెండేషన్లు అమలు చేయడానికి ఎక్కడ నుంచి డబ్బు వస్తుంది పన్నులు సక్రమంగా ఇవ్వాలని ప్రజలకు నచ్చచెప్పాలని ప్రతి పక్షం వారిని కోరుతున్నాను

శ్రీ వి శ్రీకృష్ణ —Wage Board రికమెండేషన్లకు గవర్నమెంటు పన్నులకు సంబంధం ఏమిటి? అవి ప్రైవేటు మానేజిమెంటుకు చెందినవి

శ్రీ జె వెంగళరావు —D A ఇతరమైన వాటిని పెంచాలనే దాని గురించి చెప్పాను ఆహార సమస్య విషయంలో భారత ప్రభుత్వం fail అయింది రాష్ట్ర ప్రభుత్వం fail అయింది అని చాలా మంది మిత్రులు చెప్పారు 17 సంవత్సరాలైనా చేతకాలేదు అన్నారు చేతనైనా చేతకాకపోయినా ఈ దేశంలో కాంగ్రెసు చేయాలేకాని మరొకరువచ్చి చేసేది లేదని ప్రజలందరకు తెలుసును ప్రపంచ చరిత్ర చూడండి, రష్యాలో స్వతంత్రం వచ్చిన తరువాత 45 సంవత్సరాలు dictatorship లో ఉండి తుపాకీతో పరిపాలన జరిగిన తరువాత కూడా ఆహారసమస్య పరిష్కారం కాలేదు ఈ సంవత్సరం వారు అమెరికా నుంచి wheat తెచ్చుకున్నారు చైనా సంగతి చెప్పనక్కరలే లేదు ముగ్గురు పిల్లల కంటె ఎక్కువ ఉంటే అక్కడ రేషన్లు ఇవ్వరు, మనకు ఇక్కడ 30 మంది కంటె ఎక్కువ ఉన్నా ఇవ్వననడానికి లేదు, Fundamental rights దెబ్బ తింటాయి, హైకోర్టుకు write కు పోతారు, సుప్రీం కోర్టు opinion కు పెడుతుంది మనది cent percent decmocracy మాత్రమే కాదు, 200 % democracy మనది మనం ఏమిచేయడానికిలేము, వారు హో, హో అని నవ్వుతున్నారు, మనది 200 % డెమాక్రసీ కాకపోతే, ఏ దేశంలో మహాత్మా గాంధీని చంపినవానికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడే హక్కు ఉంటుంది? మాసెటంగ్

ఫోటోలు పెట్టుకుని సభలు జరుపుకునే హక్కు ఎవరికి ఉంటుంది? మహాత్మా గాంధీని చంపిన వానికి మీటింగ్ ఫోటోలు పెట్టుకున్న వారిని కూడా అదుపులో పెట్టుకోడానికి ప్రజాస్వామ్యంలో శాసనాలు లేవు మనవద్ద మనది ఎంత డెమాక్రసీయో ఉదాహరణకు మాత్రం చెబుతున్నాను నిన్న విజయవాడ గృహదహనాలు గురించి సుందరయ్యగారు చెప్పారు విజయవాడ గృహదహనాల కేసులు కోర్టులో కొట్టివేసారు కాబట్టి ప్రభుత్వం తమమీద తప్పు కేసులు బనాయించిందని అన్నారు హైకోర్టులో ఎన్ని ఖూనీ కేసులు పోతున్నాయో మనం చూస్తూనే ఉన్నాము నిజంగా మర్డర్ చేసినవారు కూడా జైలుకు వస్తూంటారు కోర్టు తీర్పు చెప్పినంత మాత్రంచేత నైతికంగా వారి బాధ్యత తీరిపోదు దీనికి జవాబు చెప్పవలసిన వారు బెజవాడ ప్రజానీకం తప్పకుండా చెబుతారుకూడా కోర్టులోకొట్టి వేసినంత మాత్రంచేత బైట పడ్డామని అనుకోవచ్చును, కాని నైతిక బాధ్యతపోదు కోర్టులకు eye witness కావాలి, ఇండ్లు తగలబెట్టడానికి eye witness ఎట్లా వస్తుంది? ఎవరూ చూడకుండా అర్ధరాత్రి నిప్పుపెట్టే దానికి eye witness ఎక్కడ దొరుకుతుంది? కేసులు కొట్టివేసినంత మాత్రంచేత అయిపోలేదు ప్రభుత్వం మా మీద తప్పు కేసులు బనాయించి పార్టీమీద కక్షసాధించుకుంటోంది అన్నారు దానిని తేల్చుకోవలసింది మనం కాదు విజయవాడ ప్రజానీకమే తేలుస్తుందని మనవి చేస్తున్నాను రాజగోపాలనాయుడుగారు ఉపన్యాసంలో చెన్నారెడ్డిగారి మీద డైరెక్టు attack చేసారు, వారే దానికి జవాబు చెబుతారని అనుకుంటాను కాంగ్రెసు రైలు బ్రహ్మాండమైన వేగంతో B y of Bengal లో పడేటట్లు ఉన్నది, మేము signal చూపిస్తున్నామని అన్నారు, కాంగ్రెసు రైలు ప్రయాణీకులను గమ్యస్థానం చేర్చడంలేదని అన్నారు, స్వతంత్ర పార్టీ రైలు మనలను ఎక్కడకు చేర్చలేదు, కమ్యూనిస్టుపార్టీ రైలులో ఎక్కినవాడు ఏవరకు బ్రతుకడు కాంగ్రెసుపార్టీ రైలు ఎక్కనివాడు రైలు తప్పిన ప్రయాణీకుడు కాతప్పదు కాంగ్రెసుపార్టీ రైలు ఎక్కనివాడు వేళకు రైలు తప్పితే ఎంత బాధపడతాడో అన్నిబాధలు పడతాడు స్వతంత్రపార్టీ రైలు ఏమిటో మనం చూచాము, నాంపల్లి రైల్వేస్టేషన్‌లో నైజాం నవాబుగారి పెట్టెలుంటాయి, గుడ్డు షెడ్డులో ఉంటాయి స్వతంత్రపార్టీ రైలు నైజాం నవాబులు, గవర్నరు జనరల్సు, మహారాజులు ఎక్కితే తప్ప కదలదు అది స్వతంత్రపార్టీ రైలు కమ్యూనిస్టు పార్టీ రైలుకు డబుల్ ఇంజన్లు వెనక ముందు కూడా, రెండు మైళ్ల స్పీడ్ పోవాలనే ఆశ మధ్యకు పోయిన తరువాత రష్యా రైలు చైనారైలు రెండు ముక్కలైపోయి చెరొక దారినిపోతాయి ఈ రైలు ప్రయాణం గురించి నేను చెప్పినమాట కాదు వెనుక ఆంధ్రపత్రికలో ఒక సీరియల్ వచ్చింది, రైలు తప్పిన ప్రయాణీకులు అని కమ్యూనిస్టుపార్టీ గురించి ఒక్కమాట చెప్పాలి కమ్యూనిస్టుపార్టీ ఎప్పుడూ సకాలంలో దేనినీ ఒప్పుకోలేదు ఈ దేశానికి స్వాతంత్ర్యమే రాలేదన్నారు మొన్నటి వరకు తరవాత ఒప్పుకున్నారు, కొంత కాలం ఈ ప్రణాళికలు పనికిరావు అన్నారు, రెండవ ప్రణాళిక సగంలో కావాలు ఒప్పుకున్నారు ఇప్పుడు నాలుగవ ప్రణాళికకు 700 కోట్లు చాలవు 900 కోట్లు కావాలి అంటున్నారు, ఇప్పటికి ఒప్పుకున్నారు ఎప్పుడూ సకాలంలో యథార్థాన్ని ఒప్పుకోకుండా నాలుగైదు సంవత్సరాల తరువాత ఒప్పుకోడం భారత్ కమ్యూనిస్టుపార్టీ

చరిత్రలో ఉన్నదని మనవి చేస్తున్నాను వ్యక్తిగత నిందలువేస్తే మంత్రులు భయపడి పారిపోతారని అనకోవద్దు పారిపోయేవారు ఎవరూలేరని యథార్థాన్ని గ్రహించాలని కోరుకున్నాను అదికాకుండా పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు A I C C మహాసభ గురించిచెప్పారు ఏదో ప్రభుత్వధనం దుర్వినియోగం అయిపోయిందట కాంగ్రెసు జండాలు తాటిచెట్లమీద చింతచెట్లమీద ఎగిరినాయట ఎగురుతాయి, తప్పకుండా ఎగురుతాయి కాంగ్రెసువారు చెల్లించిడా త్రివర్ణం మూడురంగులు వేశారంటే వేశారు కాంగ్రెసు డబ్బుతో కాంగ్రెసుమీద అభిమానులు యిచ్చిన డబ్బుతో వేశారు రష్యావాళ్ళు పుగాడుకి యిచ్చిన డబ్బుతో మేము వేసుకోలేదు నేను ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను కొన్ని కంపెనీలకి రష్యన్ ఆర్డర్సు సెంట్రల్ కమ్యూనిస్టు పార్టీయొక్క మద్దతుతో రష్యన్ ఆర్డర్లు యిప్పించి ఆ డబ్బుతో State Communist Party, Central Communist Party నడుస్తున్నది, అది enquiry చేయాలని కోరుతున్నాను రష్యన్ డబ్బు తీసుకొని తమ పార్టీ నడుపుకొనేవారు, కార్యక్రమం నడుపుకొనేవారు కాంగ్రెసువారిమీద నిందారోపణ చేయడానికి ఎట్లా నైతికమైన హక్కు వచ్చినదని జవాబు చెప్పవలసినదని కోరుతున్నాను ఇది యథార్థం కాదనడానికి వీలులేదు గుంటూరులో కొన్ని కంపెనీలలో ప్రముఖ కమ్యూనిస్టులకు లోపాయికారీగా వాటాలున్నాయని చెబుతున్నాను నిజంగా రష్యన్ ఆర్డర్సు వస్తే అన్ని కంపెనీలకు ఎందుకు రాకూడదు? సెంట్రల్ కమ్యూనిస్టు పార్టీ ఎవరైతే secret గా చెబుతారో రష్యన్ ఎంబసీస్‌ద్వారా ఆ కంపెనీస్‌కే ఆర్డర్సు వస్తున్నాయి దానిని స్టేటు కమ్యూనిస్టు పార్టీకి సెంట్రల్ కమ్యూనిస్టు పార్టీకి చందాలుగా యిస్తున్నారు వారు అందుచేత యిది యథార్థం, enquiry చేయించాలి కాంగ్రెసుమీద నీలాపనిందలువేసి కాంగ్రెసు ఏదో పెద్ద మిల్లర్సు దగ్గర బిర్లాస్ దగ్గర డబ్బుతీసుకున్నారు, మహాసభ జరుపుకున్నారు అని చెప్పే నైతిక శక్తి ఎక్కడినుంచి వచ్చింది? మేము రష్యాదగ్గర చైనా దగ్గర తెచ్చుకోలేదు ఈ దేశంలో ఉన్నవారిదగ్గర అడుగుతున్నాం అందుచేత వెంకటేశ్వర్లు చెప్పినటువంటిది ఏదయితే ఉందో కాంగ్రెసువారు దుర్వినియోగం చేశారు అనేటటువంటిది వేంకటేశ్వర్లుకూడ మేము సభ పెట్టుకున్నామని వారుకూడా ఆ గుంటూరులోనే పెట్టుకున్నారు, వారి సభ కూడా వారి జండాలు కూడా.

శ్రీ వి శ్రీకృష్ణ —ఇక్కడ వ్యాపారస్థుల దగ్గర పుచ్చుకోవడం గురించి తరువాత సమాధానం చెప్పుకోవచ్చు

శ్రీ జె వెంగళరావు —నా ఉపన్యాసం అయినతరువాత చెప్పవచ్చును కదా

శ్రీ వి శ్రీకృష్ణ —నేను point of order raise చెస్తున్నాను రష్యా నుంచి చైనానుంచి తెచ్చుకుంటున్నారనే మాట వాడుతున్నారు ప్రభుత్వం అంత సమర్థవంతంగా ఉందా?

Mr Deputy Speaker —He has called the attention of the Government only

శ్రీ వి శ్రీకృష్ణ —ఇతర దేశాలనుంచి డబ్బు తెచ్చుకున్నాం అంటే It is a serious charge that we are getting money from outside

Mr Deputy Speaker —He has asked the Government to examine

Sri V Srikrishna — It is not so It is a charge against a particular party that it is getting money from outside the Country

Mr Deputy Speaker —You refuse that

శ్రీ జె వెంగళరావు —నాకు తెలిసే అంటున్నాను అనాలనే అంటున్నాను నాకు తెలుసును ఆ విషయం యధార్థమని దానిని ప్రభుత్వాన్ని విచారించమని అడుగుతున్నాను చాలమంది తెలుసును తెలియక చెప్పినది కాదు మరోసారి చెబుతున్నాను అందుచేత A I C C సమావేశం విషయంలో వెంకటేశ్వర్లగారు చెప్పినటువంటివి ప్రభుత్వధనం దుర్వినియోగం చేసి కాంగ్రెసు మహాసభ బ్రహ్మాండంగా జరుపుకొన్నామన్నారు, అదే రకంగా గుంటూరులో రోడ్లు వెడల్పుగా ఉంటాయి కాబట్టి అక్కడ జరిగితే బాగుంటుం దని వారుకూడా అక్కడ జరుపుకున్నారు మేము కట్టిన జండాల దగ్గర మాకు పోటీగా జండాలు కట్టారు ఎక్కడనుంచి వచ్చింది ఆ డబ్బు అని సభ్యులను ప్రశ్నవేశారు గుంటూరులో ఎక్కడ చూచినా మా తరువాత ఎర్ర జండాలు కనిపించేటట్లు చేశారు అందుచేత ఎవరి స్తోమతు వారికే ఉంది ఎవరికి ఇచ్చే టటువంటివారు వారికి ఇచ్చారు దానికోసం వారు ఎందువల్ల కాంగ్రెసును నిందించి కమ్యూనిస్టువారే మంచివారనడం న్యాయం కాదని మనవిచేస్తున్నాను అధ్యక్షా, నేను ఒక మాట మాత్రం చెప్పి ముగిస్తున్నాను కమ్యూనిస్టు పార్టీ మిత్రులకు నేను మనవి చేసేది ఆహార సమస్యలో ఏదో విఫలమైనదని మీరు ఆ అవిశ్వాస తీర్మానం చేసినంత మాత్రాన మేము భయపడడం లేదు ప్రజలకు మామీద అవిశ్వాసం లేదు ఒకటిమాత్రం చెబుతున్నాను ఈ దేశంలో చైనాను మద్దతు చేసేవారు చైనా అటంబాంబు ప్రయోగం యావత్ ప్రపంచం నిరసన చేయగా మనదేశ కమ్యూనిస్టులు చైనాను అభినందించారు వారిని అసహ్యించు కొంటున్నారు ప్రజలు, మమ్ములను అసహ్యించుకోవడం లేదు మామీద అవిశ్వాసంలేదు ప్రజలకు, వారిమీదే అవిశ్వాసం ఉంది ఈ గడ్డలోపుట్టి చైనాను అభిమానిస్తూ Mao Tse Tung ఫొటో పెట్టుకొనేవారిని అటంబాంబును తయారు చేయడాన్ని అభినందించే కమ్యూనిస్టు పార్టీని దేశద్రోహకరమైన చర్యలను చేస్తున్నవారిని వ్యతిరేకిస్తున్నారు వారిమీద అవిశ్వాసం ఉందని మనవిచేస్తూ ముగిస్తున్నాను

శ్రీ జి. అచ్చన్న —అధ్యక్షా, ఈ అవిశ్వాస తీర్మానం బలపరుస్తూ ఒక విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావాలని నా మనవి ఆహార సమస్యమీద రాష్ట్రమొత్తంమీద తీవ్రమైన ఆందోళన జరుగుతున్న సందర్భంలో దేశం మొత్తం మీద కూడా ప్రజలు చాలా అలజడిగా ఉన్నప్పుడు ప్రతిపక్షాలన్నీ ఏకముఖంగా ఒక సమావేశం ప్రత్యేకంగా పిలవండి పరిస్థితులు చర్చించుకుందాం అంటే ఇప్పుడు అవసరంలేదు, ప్రభుత్వమే వ్యవహారం చేసుకుంటది పత్రికా

పూర్తిగా సమాధానం చెప్పి సమావేశం జరపకపోవడం ఇది ప్రభుత్వం ఏదయినా అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు శాసనసభని తమయొక్క విశ్వాసములో ఉంచుకుని శాసనసభ్యుల యొక్క అభిప్రాయాన్ని తెలుసుకునే సాంప్రదాయాన్ని పాటిస్తున్నదీ లేనిదీ దీనివల్ల రూఢిగా కనిపిస్తున్నదని మాత్రం మనవి చేస్తున్నాను ఎందుకు ఈ అలజడిలో మనం శాసనసభ్యులను పిలవాలి, అలజడి అయిపోయిన తరువాత దొంగ పోయిన ఆరు నెలలకు ఏదో వ్యవహారం జరిగినట్లు జరుపుకుందాం అనే మూకీభావం ఒక విధముగా ఉదాసీనత శాసనసభపట్ల ముఖ్యమంత్రిగారికి ఉన్నదా లేదా అనేది తమరు, ప్రపంచం అంతా గమనించవలసివున్నదని మాత్రం మనవి చేస్తున్నాను అదేవిధముగా అంతేకాకుండా రెండవ విషయం ఒక ప్రక్క మార్కాపురంలో గుంతకల్లులో firings జరిగాయి వరదల భీభత్సం రాష్ట్రం మొత్తంమీద విపరీతంగా వచ్చింది ప్రభుత్వం కూడ ఆందోళనపడి విమానాలమీద తిరిగి అలజడి పడుతున్న సందర్భంలో దొంగలు పడిన ఆరు నెలలకు వ్యవహారం చేసుకుందాం అనుకున్నా ఈ శాసనసభ జరిగిన ప్రప్రథమ రోజున ఒక స్టేటుమెంటు శాసనసభ ముందు పెట్టి వరదల పరిస్థితి యిది, కాల్పుల సందర్భం ఇది అని శాసనసభకు తనంతట తానుగా సమస్యను విపులపరుస్తూ జరిగినదాని వివరణ తెలియజేయవలసిన ధర్మం ప్రభుత్వానికి లేదని ముఖ్యమంత్రిగారు రూఢి చేశారు ఎవరో ఒకరు 74 సూత్రప్రకారంగానో Short Notice Question ప్రకారంగానో సమస్యను చర్చకు తీసుకువస్తేనేగాని మేము చెప్పము అనే ధోరణి పూర్తిగా శాసనసభపట్ల ప్రభుత్వానికి ఉన్నటువంటి మూకీభావము, నిరసనభావము అని చెప్పవలసివచ్చినందుకు విచారిస్తున్నానని మనవి చేస్తున్నాను. ఆహార సమస్య గురించి అనేకమంది అనేక మాటలు చెప్పారు ఇప్పుడే గౌరవ సభ్యులు వెంగళరావుగారు ఆహారసమస్యమీద ప్రభుత్వం విఫలమైందంటున్నారు, మేము ఏమీ జడియం, వారు ఏమి అనుకున్నా భయం ఏమిటన్నారు నిజమే భయం వుండవలసిన అవసరంలేదు కావలసినంత మెజారిటీ ఉన్నప్పుడు ఎవరేమి అనుకున్నా మాకేమి అనే ధోరణి సహజంగా అధికారపక్షంలో ఏర్పడుతుంది అని వెంగళరావుగారు పెద్దలు ప్రముఖులు వారి ఉపన్యాసం ద్వారానే బలపరిచారు అది నిరంకుశత్వానికి అరాచకానికి అనేక విధాల అక్రమ చర్యలకు దారి తీస్తోంది ఆ ధోరణి మాత్రం తప్పు అని ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావడానికి ఈ విశ్వాసరాహిత్య తీర్మానం కాని ఈ విశ్వాసరాహిత్య తీర్మానం పాసయిపోతుంది అని, తెచ్చినవారికి లేదు, ప్రజలకు లేదు, పార్టీకి ఉండవలసిన అవసరంలేదు ప్రభుత్వదృష్టికి జరుగుతున్న అరాచకాలను, అక్రమాలను అఘాయిత్యాలు ఎందువల్ల జరుగుతున్నవి పరిపాలనా విధానంలో లోపం వుందా లేదా ఒకసారి పునరాలోచించుకొని తప్పులు సవరించుకొనడానికి ప్రయత్నం చేస్తారని ఆశ చేత విశ్వాసరాహిత్య తీర్మానం తేవడం, వారు భయపడతారని కాదు, భయంలేకుండా నిరంకుశంగా జరుగుతున్నాయని తేవడం తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను నేను చెప్పినమాటలు కావు నిన్న Times of India లో రాష్ట్రపతిగారు భోపాల్‌లో చెప్పిన ఉపన్యాసం ఒకసారి పరిశీలించాలని మనవి చేస్తున్నాను "Peasants and Politicians have gone astray" అన్నారు వారు స్పష్టంగా చెప్పినది ప్రభుత్వం గమనించాలని మనవిచేస్తున్నాను

Dr Radhakrishnan said here yesterday that the present situation in the country was unsatisfactory and to improve it the people in general and those in public life in particular should follow the fundamental principles of self-control charity and compassion in day-to-day life అవి వారు యిచ్చిన సలహా అంతే కాదు, The President said that if this was not checked, in time, the consequences would be very serious తరువాత యింకా ప్రెసిడెంటుగారు చెప్పిన విషయము

The President who was speaking at a Civic Reception accorded to him by the Baroda Municipality said that indifference to principles of self-control and compassion was the root cause of many present-day difficulties He wanted everyone to work for putting our house in order especially on the food and political fronts Those in public life should realise that power, prestige and position are all there but above all is the country The prestige, position and power should be the reward of self-control The basis of government was 'Indriya Nigraha' (selfcontrol) and those who were not able to govern themselves would never be able to govern others The President was pained to say that the States fighting among themselves, forgetting that they belong to one Nation Also not many States were without group rivalry and factionalism which adversely affected the administrative machinery The States were openly taking sides on one issue or the other It had detrimental effect on the morality of the Nation ఈ రోజున మనం రాష్ట్రపతిగా వున్న రాధాకిషన్‌గారు చెప్పిన ఉపన్యాసము అది ఏ గౌరవప్రదమైన ప్రతిపక్షమువారో చెపితే గిట్టక, కార్పణ్యముతో కోపముతో, తాపముతో చెబుతున్నారనే మాటలు చెపితే అర్థము వుంటుంది కాని రాష్ట్రపతికి ఈనాటి కాంగ్రెసు ప్రభుత్వముమీద కాని, ఏ మంత్రిమీదైన ద్వేషం, ఈర్ష్య అసూయ పెట్టుకొని చెప్పారని గౌరవ సభ్యులు ఎవరైనా చెపితే దానినిదర్శనము వారికి తెలియాలి కాని ఊహించడానికి వీలులేని సందర్భము Food problem గురించి ఒక ప్రక్క prestige కొరకు ప్రాకులాడుతున్నాము ప్లానింగు ఫలితము అని మన కంటికి కనపడుతున్నది ఎందుకు అంగీకరించరో అర్థము కాకుండా ఉంది ప్లానింగు పూర్తిగా విఫలమయినది 17 ఏళ్ల స్వరాజ్యములో 14 ఏళ్ల ప్లానింగు పరిపాలనలో ఈ రోజున తిండికి లేక బాధ పడుతున్నారు మంచినీరు లేకుండా బాధపడుతున్నారు ఈరోజున గ్రామాలలో రహదార్లు లేక బాధపడుతున్నారు మొదటి పంచవర్ష ప్రణాళికలో రెండవ ప్రణాళికలో మన ఆహార సమస్య తీరకుంది అని చెప్పడము, 2వ ప్రణాళిక ఆఖరున 3వ ప్రణాళికలో తప్పకుండా పూర్తి అవుతుందని చెప్పడము, 3వ ప్రణాళిక పూర్తి అవుతూవుంటే 4వ పంచవర్ష ప్రణాళిక అంతానికి బ్రతికి వుంటే తప్పకుండా మంచినీరు త్రాగగలమని భువనేశ్వరులో కాంగ్రెసు ప్లాటు ఫారమ్‌పైన చెప్పుకోవలసిన గతి ఎందుకు పట్టినది అని అడుగుతున్నాను ఇది అసందర్భమైన ప్లానింగు అవుతా కదా! స్వరాజ్యము రాకముందునుంచి భారత దేశములోని అన్ని పార్టీలు అన్ని సంస్థలు, రైతులు, అందరుకూడ ముందు మైనరు ఇరిగేషన్ మరమ్మత్తులు కావాలి అని నిరంతరము ఆందోళన చేస్తున్న చరిత్ర వుండినది అలాంటిది కాంగ్రెసు పార్టీ అధికారములోనికి వచ్చిన తరువాత ప్లానింగు పిచ్చిలో, భ్రమలోపడి మైనరు ఇర్రిగేషన్‌ను మరచి

పోయాను అని ఈ రోజున పార్లమెంటులో చెప్పుకోవలసిన స్థితి ఏర్పడినది మైనరు ఇర్రిగేషన్‌ను వదలి పోవడంవల్ల మనకు ఆహార సమస్య వచ్చింది అంటున్నారు ఆహార సమస్యకు కారణము ఆహార కొరత అంటున్నారు నిజముగా ఆహారము కొరత అయినట్లయితే ఈ రోజున రు 100/-లే కాదు రు 1000/-లు ఇచ్చినా బియ్యము దొరకడానికి వీలు వుండదా అని నా మనవి రు 1000/-లు ఇచ్చినా దొరకకూడదు ఈ రోజున సంసారం జరుపుకొంటున్న కుటుంబీకులు తాము బజారుకు వెడితే వారికి ఆహార పదార్థాలు దొరకవు ఆ కుటుంబీకులే హోటలుకు వెడితే ఎన్ని టికెట్లు తీసుకొన్నా అంత ఆహారము దొరుకుతుంది ఆహారము కొరత అనేది దేశములో కృత్రిమంగా కల్పించిన ఆందోళన అనవసరముగా తెచ్చిపెట్టిన ఆందోళన ఎంత పల్లెటూరుకు పోయినా ఒక అరగంట టైము ఇస్తే 50 మందికి అయినా వండిపెట్టే వంట పూటిళ్లవాళ్లు వున్నారు దేశములో ఆహారం కొరత అని చెప్పడము అసందర్భము అయిన ఆందోళన. అధికారములో వున్న పార్టీ ఈ ప్రచారము చేసినందువల్ల మంచిగా బ్రతుకుతున్నవారిని దొంగలుగా చేసి మీరు దొంగలు అని చెప్పారము, ఇది ప్లానులోని ప్రత్యేక విశేషము స్వేచ్ఛగా, న్యాయముగా, నీతిగా బ్రతుకుతున్న వ్యాపారస్థులుకాని ప్రజలుకాని దొంగలుగా మార్చడానికి ఈ ప్లానింగు, కంట్రోల్ ఉపయోగపడుతున్నదా లేదా అనేది కొంత ఆత్మ పరిశీలన చేసుకోవలని మనవిచేస్తున్నాను "ఈ రోజున ఆహార సమస్య గురించి no confidence motion లో చర్చవస్తుంది సభ్యుల అభిప్రాయాలు తెలుసుకొని మేము తరువాత ఆలోచించి చెబుతాము" అనే ప్రభుత్వ దృష్టి సభను చాల అగౌరవపరచడము సభను తేలికగా చూడడము ఈ సభ ముందు ప్రభుత్వము నిజముగా ప్రజాస్వామిక సంప్రదాయాలను మర్యాదగా పాటించినట్లయితే ఒక ప్రాతిపదిక మీద ప్రభుత్వము రావాలి "ఆహార పరిస్థితి ఇది మేము ఇట్లా భావిస్తున్నాము మీ అభిప్రాయాలు ఏమిటి అనే స్టేటుమెంటు పెట్టి చర్చ చేసుకొనే సంప్రదాయము ప్రజాస్వామికములో ఇంతవరకు నా నది కాని బ్రహ్మానంద రెడ్డిగారి దయవల్ల కొత్త పద్ధతి "మీరు ఏమి అనుకొంటారో అనుకోండి, తరువాత ఆలోచించి చెబుతాను మా యింటిలో" అని అంటారు, ఆయన సభలో చెప్పరు మరొక సభ దీన్నిగురించి చర్చ జరుపుతుందా? ఈ సభలో న్యాయముగా ప్రాథమిక దశలోనే ఆహార పరిస్థితి పైన ఒక స్టేటుమెంటు రావాలి Food situation పైన ఒక స్టేటుమెంటు రావలసివుండె Firings పైన ఒక స్టేటుమెంటు రావలసివుండె ఇవేమీ పెట్టకుండా "మీరు ఏమీ అనుకొంటే అనుకోండి" అని చెప్పడము ఎవరయినా పత్రికావిలేఖరులు అడిగితే వచ్చేశాసనసభ సమావేశములో అంటారుమరి ఏమీ లేదు ప్రతి పక్షాలు తిట్టిన తిట్లు తినడానికి ఏదో సభ పెట్టుకొన్నాము అనే భావముతో మాట్లాడుతూ వుంటే ప్రతి పక్షాలు ఇక్కడ తిట్టినది ఏమిటి, ఏమి బూతులు తిట్టారు ఇట్లా వ్యవహారము చేసుకొంటే ఇది శాసన సభ పట్ల గౌరవము కాని, మర్యాద కాని కాదని మనవిచేస్తున్నాను తమకు ఒక ఉదాహారణ మనవిచేస్తాను శ్రీకాకుళం జిల్లాలో మిగతా జిల్లాల రేట్లు నా దగ్గర లేవు నేను ప్రయత్నించడానికి నాకు వ్యవధి లేదు ఉన్న వ్యవధిలో సరియైన information దొరకలేదు. శ్రీకాకుళం జిల్లాలో T S Os appoint కాక ముందు ధాన్యము బస్తా

ఖరీదు రు 35 లు TSOs ను appoint చేసినట్లు ఆర్డర్సు పడగానే రు 45 ల వరకు వెళ్ళినది ఇది కంట్రోల్ ఫలితమా ? కాదని ఎవరైనా చెప్పగలరా అని అడుగుతున్నాను ఇప్పుడు F S Os వస్తున్నారు, Procurement అంటున్నారు ఎంతవరకు వెడుతుందో తెలియదు ఇ: Check Posts పెట్టారు శ్రీకాకుళం జిల్లా సరుకు విశాఖపట్టణానికి ఎత్తుకుపోతున్నారు దాన్ని తనిఖీ చేయాలని అనుకుంటే పరిస్తే జరిగిన ఫలితము ఏమిటంటే గత నెల 15, 20 తారీఖుల మధ్య బియ్యముబస్తా రు 82 ల వరకు వెళ్ళినవి పొంగూరు బియ్యము రు 90 ల వరకు పెరిగింది ఒకే జిల్లా చీపురుపల్లి వెడితే రు 105 ల వరకు పెరిగింది ఎవరివల్ల ఇది వస్తున్నది ఇది అంతా వర్తకులు చేసినదేనా ? నేను స్వయముగా చూసిన ఒక కేసు మనవి చేస్తాను "నరసన్నపేటలో stock వుంది కొనుక్కొని రండి" అని T S O ఒక వర్తకునికి చీటీ ఇచ్చాడు ఆ వర్తకుని పేరు మరచి పోయాను ఆ వర్తకుడు తీసుకొని వస్తున్న లారీని శ్రీకాకుళం, నాగావళి గట్టుదగ్గరవున్న Check Post వారు అడ్డారు అక్కడ ఇద్దరు వున్నారు ఒకరు Civil Supplies వారు వారు దొంగలు ఏమో అని రెవెన్యూ వారు వచ్చారు వీరిద్దరూ ఆ Check Post దగ్గర కాపలా వున్నారు ఈ ఇద్దరు అటకాయిస్తే ఆ వర్తకుడు TSO ఇచ్చిన చీటీ చూపించాడు DSO పర్మిషన్ లేనిదే వదలము అన్నారు DSO Camp లో వున్నారు ఇది నా దృష్టికి ఆ మరుసటి రోజున వచ్చినది నేను P A వద్దకు వెడితే T S O కి చెప్పి మేము order వేస్తామని P A గారు అన్నారు 2 1/2 రోజులు పట్టింది ఆ వర్తకుడు ఆ లారీని రోజుకు రు 100/- ల బాడుగ మాట్లాడుకొన్నారు 2½ రోజులు అయినది రు 250/- లు బాడుగ అయినది ఇది ఎవరినెత్తిమీద పడింది ఈ విధానమువల్ల ధర పెరగడం జరుగుతున్నాదా లేదా అని ఆలోచించాలి అనవసరముగా కంట్రోలు పెడుతున్నారు దేశములో చక్కెరకు కొరత వుందా ? దీనికి కంట్రోల్ ఎందుకు పెట్టాలి ? కేంద్ర ప్రభుత్వము పెట్టినది మేము ఏమి చేస్తాము అంటే మన ప్రభుత్వము తన అభిప్రాయము చెప్పాలి చక్కెర రు 1-20 పైసలు అని కాగితముపైన వ్రాసినా బజారులో రు 3-50 పైసలు ఇస్తేగాని కిలో చక్కెర దొరకదు ఇది అబద్ధమంటారా ? అబద్ధమని ముఖ్యమంత్రిగారు అనరే ఒప్పుకొంటున్నారు ఇది వాస్తవమైన పరిస్థితి ఇది కంట్రోల్ వల్ల వచ్చినదా కాదా ఈ కంట్రోలు రాకముందు ఎన్ని మణుగులు చక్కెర కావాలన్నా దొరికేది ఇవాళ కావాలని చక్కెరకు కంట్రోల్ తెచ్చి పెట్టారు గవర్నమెంటు అడ్మినిస్ట్రేషన్‌లో, ప్లానింగులో, పాలసీలోవున్న తప్పులను దిద్దుకోడానికి ప్రభుత్వము ఎందుకు ప్రయత్నించదో ! 17 ఏళ్ల స్వరాజ్యము తరువాత తిండి కరువు వచ్చింది అని చెప్పుకొన్న ప్రభుత్వము అధికారములో వుండేదానికంటె, ఆత్మగౌరవము వుంటే రాజీనామా యిచ్చి బయటకు వెళ్లాలి ఒకరు అడుగవలసిన పనికాదు అది. "మాకు మెజారిటీ వుంది మాకు సంఖ్యా బలమువుంది" అని చెప్పడము కాదు ఆత్మగౌరవము వుంటే — ఒక సందర్భములో గాంధీగారు చెప్పారు గాంధీగారి స్పీచస్ పుస్తకము దొరకలేదు వారిజీవితముపైన వ్రాసిన పుస్తకాలు దొరికినవి వారి స్పీచస్ ఎవరో పట్టుకెళ్లారుట. తమకు స్పష్టముగా జ్ఞాపకమువుండి వుంటుందని నా విశ్వాసము. కంట్రోల్స్ [illegible]

[illegible]

రద్దుచేయడము చేతకాకపోతే స్వరాజ్ గవర్నమెంటు రాజీనామా ఇవ్వడము నాకు సంతోషము" అని గాంధిగారు అప్పట్లో బయలో స్టేటుమెంటు ఇచ్చారు కంట్రోల్స్‌మీద వారిచ్చిన భావాలు This control on food is one of the vicious legacies of the Second World War Control then was probably inevitable అది ఏమీలేదు యుద్ధములో వారికి ఒకే అవసరము అయి వుండేమో కాని ఇప్పుడు మనకు అవసరము లేదని చెప్పారు The control was probably inevitable because very large quantities of cereals and other food-stuffs were exported from outside ఇప్పుడు ఆ గతి మనకు పడుతున్నదంటే చెప్పుకునండి ఇప్పుడు ఆ గతి మనకు పడుతున్నదా? ఈ వాక్యములో మరొక అర్థమువుండనికాదు వారికిచ్చిన అర్థమే ఈ వాక్యములో వచ్చింది అని నామనవి వారు స్పష్టంగా కంట్రోలు వచ్చిన వెంటనే కొరతనం వస్తుందని చెప్పారు, కొరతనం ముందు వచ్చి తరువాత కంట్రోలు వస్తుందని నా మనవి రేషనింగ్ గురించి ప్రభుత్వ పాలసి ఎమిటో మనకు తెలియదు గాంధిగారు ఇంకా "Control gives rise to fraud, suppression of truth, intensification of the black market and to artificial scarcity Above all, it unmans the people and deprives them of initiative, it undoes the teaching of self-help they have been learning from a generation It makes them spoon-fed This is a tragedy next only, if indeed not equal to the fratricide on a large scame and the insane exchange of population resulting in unnecessary deaths, starvation, want of proper shelter and clothing more poignant for the inclement weather The second is more spectacular We dare not forget the first because it is not spectacular

Our Ministers are of the people from the people Let them not forget to themselves a greater knowledge than those experienced men who do not happen to occupy the ministerial chairs but who hold the view strongly that sooner the control is removed the better A physician writes to say that the food control has made it impossible for those who depend upon rationed food to procure the eatable cereals and pulses and therefore he says the people endlessly suffer from ailments caused by rotten stuff In the place of controlled food, the Government can very well run the very stores for selling good grains which they will buy in the open market They will then go about automatic regulation of process and set free the hoarded cereals, pulses and oil seeds. Will they not trust the grain dealers and the growers Democracy will practice under the strain of apronstrings It can exist only on trust" అని చెప్పారు ఈనాడు గాంధిగారి శిష్యులంతా, గాంధిగారి ధర్మాలను అనుసరిస్తున్నవారంతా గాంధి ఆశయాల ప్రకారం నడుస్తున్నామని చెప్పుకొనే వారంత గాంధిగారు చెప్పిన సలహాల ప్రకారం, ప్రతి ఇస్యూమీద ఏ విధంగా నడవాలని గాంధిగారు చెప్పారో వాటి ప్రకారం కాకుండా, గాంధిగారు చెప్పినదేదీ పాటించకుండా, మేమంతా గాంధిగారి శిష్యులం, మాదే కాంగ్రెసు అంటూ కాంగ్రెసు బెట్టుపేరు పెట్టుకొని వ్యవహారం చేసుకోవటం ఎంతవరకు ఆత్మగౌరవం అయిన విషయమో ప్రభుత్వం ఆలోచించాలని మనవి చేస్తున్నాను

వెంగళరావుగారు మాట్లాడుతూ [illegible]

శ్రీ ఇ. అయ్యపురెడ్డి — గాంధీగారి సిద్ధాంతాల గురించి లచ్చన్నగారు చెప్పారు వారు ప్రొహిబిషన్ గురించి గాంధీగారు చెప్పిన సిద్ధాంతాన్ని ఒప్పుకొంటున్నారా?

శ్రీ జి. లచ్చన్న — నేను ఇప్పుడు రిఫరెన్స్ యివ్వలేను కాని గాంధీగారు కొన్ని సందర్భాలలో యిది పొరబాటున చేసిన పని, ఈ విషయమై యింత ప్రమాదం వస్తుందని అనుకోలేదు, అందుకు నేను సిగ్గు పడుతున్నాను, క్షమార్పణ కోరుకుంటున్నాను, చెంపలు వేసుకొంటున్నాను అని చెప్పిన ఘట్టాలు వున్నాయి గాంధీగారి గురించి నేను చెబుతున్నానంటే గాంధీగారి శిష్యుడు నేనని కాదు, గాంధీగారి శిష్యులమని చెలామణి అయే పెద్దలు గమనించాలని నా మనవి గాంధీగారే యిప్పుడు వుంటే ప్రొహిబిషన్ గురించి ఇంటింటా వంట పొయ్యిగా వుండి, కాంగ్రెసు అధికారంలో వుండి లైసెన్సును పుచ్చుకోవటం న్యాయమౌతుందని వారు ఒప్పుకొంటారని నేను అనుకోవడం లేదు, చేతకాని పని విరమించుకోండి అని చెబుతారు కాని, చేతకాని పని చేయమని వారు చెప్పరని మాత్రం నేను మనవిచేస్తున్నాను

ఇక, ఎ ఐ సి సి, గురించి వెంకటరావుగారు చెప్పారు, ప్రతిపార్టీ తన పార్టీ సభను బ్రహ్మాండంగా చేసుకోవచ్చు దానిలో తప్పులేదు వారి ఆర్గ్యుమెంటులో కన్పించింది రష్యా నుండి డబ్బు తెచ్చుకొని కమ్యూనిష్టుపార్టీ బ్రతకలేదని చెప్పగలరా? అని అడిగారు బ్రతికారో లేదో అధికార పక్షమే చెప్పాలి కాని రష్యానుండి మీరు తెచ్చుకొంటున్నారు కాబట్టి మేము ప్రజల సొమ్ము తింటామని మీ ప్రభుత్వ ఆర్గ్యుమెంటా, దేనికి ఈ ఆర్గ్యుమెంటు తెచ్చారని అడుగుతున్నాను 30 లక్షల రూపాయలు గుంటూరు మునిసిపాలిటికి గ్రాంటు యివ్వలేదా? కాంగ్రెస్ మీటింగ్ అవుతున్నది కాబట్టి ఎరేంజ్‌మెంట్స్ కోసం యిచ్చిన డబ్బు కాదంటారా? కాంగ్రెసు డబ్బు కాంగ్రెసు కోసం ఖర్చు పెట్టుకోండి మీది పేదలపార్టీ కాబట్టి మీకు ఎంత డబ్బయినా దొరుకుతుంది స్వతంత్రపార్టీ రైలు నాంపల్లి స్టేషనుదగ్గర వుందట, వారు కలగన్నారేమో స్వతంత్రపార్టీ అని వ్రాసినట్లు కరపాం రాజునుండి సురంగి రాజుగారివరకూ కాంగ్రెసులో మంచుకోకపోతే మీకు తృప్తి కలుగలేదు సాలూరు రాజా ఇండిపెండెంట్‌గా వున్నా వారూ కాంగ్రెసులోకి రావాలంటున్నారు ఈ చివర నుండి ఆ చివరవరకు రాజులు రారాజులు, మహారాజులు, తరాజులు విజయనగరం రాజా, చల్లపల్లి రాజా కపారర రాజా, బొబ్బిలి రాజా ఇలా రాజులందరినీ మీరు పెట్టుకొని స్వతంత్రపార్టీలో రాజులున్నారని చెప్పటం ఏమి సబబు, ఏమి మర్యాద? ఫుడ్ విషయంలో ముఖ్యమంత్రిగారు తమ పాలసీ ఏమిటో ప్రకటించవలసిన ధర్మం వుంది మీరు మాట్లాడేదేదో మీరు మాట్లాడండి నేను తరువాత చెబుతానని అనటం ప్రజాస్వామ్య సాంప్రదాయం కాదు మాకు మెజారిటీ వుంది కాబట్టి మేమేదైనా చేస్తామని చెప్పవచ్చు కాని కాలం వచ్చినప్పుడు అన్నీ తెలుస్తాయి 1952 ఎన్నికలలో ఆంధ్ర ప్రాంతములో కాంగ్రెసు అధినేతలందరు తుడుచుకొనిపోవటం ఎందుకు జరిగిందో జ్ఞాపకం వుంచుకోవాలని మనవిచేస్తున్నాను ఆనాడు వున్న కంట్రోల్ కాంగ్రెసుకు

బుద్ధిచెప్పింది మళ్లా కంట్రోల్ తెచ్చి వచ్చే ఎన్నికలలో దెబ్బతినవద్దు మీరే వుండి, న్యాయంగా పరిపాలన చేయండి మేము వాటాలు కోరలేదు కదా, పర్మిట్లు అడగలేదు కదా, కంట్రాక్టులలో వాటా అడగలేదు కదా, మేము అడుగము ఉడగదలచుకోలేము, ఆ మర్యాదను వుంచుకోండి ఈ రాష్ట్రంలో తిరిగి కంట్రోల్ పెట్టారా చాలా అరాచక పరిస్థితి తీసుకువచ్చినవారు అవుతారు అంతకంటే పంచమహా పాతకం మరొకటి వుండదని మనవిచేస్తున్నాను. ప్రొక్యూర్‌మెంట్ ఆఫ్ ఫుడ్ గ్రెయిన్ ఓల్ అక్కడ పెట్టారు దేశంలో లంచగొండితనం పోవాలని నందాగారు సదాచార సంఘం తరపున బ్రహ్మాండమైన ప్రచారం చేస్తున్నారు సంతోషం కాని లంచగొండితనం ఎక్కడ పుడుతున్నదో అది వదిలి ఊరంతా గోల పెడుతున్నాడు లంచగొండితనం దేశంలో పోవాలంటే, అధిక ధరలు దేశంలో తగ్గాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి ధైర్యం వుంటే, స్థయిర్యం వుంటే విశ్వాసం వుంటే వెంటనే కేంద్ర ప్రభుత్వానికి మొట్టమొదట చెప్పవలసింది ప్లానింగ్ కమీషన్‌ను తీసుకువెళ్ళి బే ఆఫ్ బెంగాల్‌లో పారేయమని, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌ను తీసుకువెళ్ళి అరేబియా సముద్రంలో పారేయమని, అప్పుడే దేశానికి మోక్షం, ముక్తి వస్తాయని, ఆ రెండూ దేశానికి అనర్థాలు తెస్తున్నాయి ఆ రెండూ దేశాన్ని పాడు చేస్తున్నాయి ప్లానింగ్ వల్ల దేశంలో ఎలాంటి అనర్థం వచ్చిందో తోటి మిత్రులు మనవిచేశారు రష్యాలో 45 సంవత్సరాల స్వాతంత్ర్య పరిపాలన తరువాత, ఏకచ్ఛత్రాధిపత్యం తరువాత, ప్లానింగ్ పద్ధతిలో పరిపాలన చేసిన తరువాత రష్యాకు, ఆస్ట్రేలియాకు గోధుమలు దేహీ అని అడిగే పరిస్థితి ఎందుకు వచ్చింది? అక్కడి ప్రభుత్వం అనుకొన్నది అక్షరాలా జరగవలసినదే అక్కడ ఆహార కొరత వచ్చింది, క్రుశ్చేవ్ ఎక్కడ వున్నాడో కన్పించకుండా పోయాడు. ఫెయిర్ ప్రైయిజ్ షాప్స్ పెట్టారు మా జిల్లాలో కూడా పెట్టారు 22 లక్షలకు పైగావున్న జనాభాకు 50 షాపుల యిచ్చారని చెప్పారు పల్లెటూర్లలో ఒక ప్రక్క జనం చస్తుంటే పట్టణాలలో ఎక్కువగా జనాభా వుంటారు, వారు గోల పెడతారని అరుస్తున్నవాటికి బిస్కత్తు ముక్కలు వేసినట్లు, కొద్ది షాపులు పట్టణాలలో పెడుతున్నారు అంతేతప్ప ఎక్కడ అవసరమో చూడటం లేదు బలరామిరెడ్డిగారు గుంతకల్లు వచ్చినప్పుడు ఫెయిర్ ప్రైయిస్ షాప్స్‌గురించి అడిగాను మమ్మల్ని ఏమి చేయమంటారు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్టాక్స్ యిస్తామని చెప్పింది, వారు స్టాక్స్ యివ్వలేదు కాబట్టి మేము సప్లయి చేయలేమని వారు సమాధానం చెప్పారు ఆ రోజు బియ్యం బజారులో కిలో 14 అణాలకు దొరికాయి ఫెయిర్ ప్రైయిస్ షాప్‌లో రు. 0-12-8 వైనట్టు పెట్టారు వాటిలో సగం నూకలు, సగం తవుడు, సగం రాళ్లు, మిగిలినవి విరిగిపోయిన బియ్యం. ఇవి ఫెయిర్ ప్రైయిస్ షాప్స్‌లో నమ్ముతున్న బియ్యం. ఇది కాదని అంటారా? ప్రజలను తిండి తిననివ్వకుండా వారు వస్తువులను తెచ్చుకొంటుంటే ఆటంక పరని అత్తగారి పెత్తనం లాగా పుర్రచేయి లోపలపెట్టి తెనివోని తద్దినాలు ఎందుకు తెచ్చిపెట్టుకొంటారని అడుగుతున్నాను. ఇది అనవసరమైన ఆత్మహత్య ఇందాక వేలు గాంధీగారు చెప్పినది

చదివినదానిలో వున్నది క్రమంగా controls అన్నీ తీసివేసే ప్రస్తుతం వున్న సమస్య పరిష్కారం కావడానికి ఇప్పుడు మనకు కొన్ని లక్షలు నష్టం రావచ్చు Food మీద నష్టం వచ్చినా పరవాలేదని నాయనవి ఇప్పుడు 43 లేక 36 లక్షలు నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద తగలేశారా నీటిలో పారేశాముగా 36 లక్షలో, 43 లక్షలో దీనిక్రింద ఒక 2 కోట్లు తగలేసినా ప్రజలకు పోయి అని నేను మనవి చేస్తున్నాను అందరు వర్తకుల మాదిరిగా ప్రభుత్వం మార్కెటుకు పోయి మంచి ధాన్యం కొని వారు తక్కువ ధరలకు అమ్మడానికి ఎక్కడెక్కడ పోయి open చేయడం—ఇది ఎంతోకాలం కాదు ఇది కాస్త ఒక 3 నెలలపాటుగా మీరు నడిపారంటే వ్యవహారాలు అన్నీ settle అయిపోతాయి దేశంలో ఆహారం ఉన్నది కాదని మీరు తప్పుడు లెక్కలు తయారుచేసి ప్రజలకు—ఈ తప్పుడు లెక్కలను గురించి నేను ఇప్పుడు library అంతా వెదికాను, నాకు సాధ్యంకాలేదు తమకు అర్థంకావా జ్ఞాపకం ఉండాలి కిద్వాయిగారు నాకు జ్ఞాపకం వున్నంతవరకు 1952 అక్టోబరో, నవంబరో నాకు జ్ఞాపకంలేదు లేకపోతే 53 మొదటి కాలంలోనో డీకంట్రోల్ చేస్తూ పార్లమెంటులో ఒక statement ఇచ్చారు "నేను పార్లమెంటు హౌస్‌లో మాట్లాడుతున్నాను, నా డిపార్టుమెంటుయొక్క లెక్కలు ఎంత తప్పుడువో నాకు తెలుసు, మీకు తెలియదు ఆయన చెబుతూ decontrol చేశారు Decontrol చేసినతరువాత ధరలు తగ్గాయి మనకు అనేకరాలా నిదర్శనాలున్నాయి ప్రత్యక్షమైన ఋజువులు అందువల్ల లేనిపోని control గురించి ఇప్పుడు ఎందుకు తాపత్రయపడడం అందువల్ల ఏ పరిస్థితులలోను control సమస్య ఎత్తవద్దనిమాత్రం నేను మనవి చేస్తున్నాను ఇక కోరె రెండవది firing ల విషయమై ఇందాక ముఖ్యమంత్రిగారు చెప్పారు అదిగో నిర్మల్‌లో నేను వేశాను ఇదిగో రామలింగం గురించి నాకు జవాబు వచ్చింది, మేము జడ్జిని enquiry చేయమన్నామని ఇందులో చేయక పోవడానికి కారణం ఏమిటో చెప్పరు తృప్తిపడ్డారా ? అందులో వేసినాక ఇందులో ఎందుకు వేయకపోవాలి నిజముగా మీరు వేస్తే మిమ్ములను ఏమి అనడానికి వీలులేదుగా ఇప్పుడు మీరు అనవసరంగా ఈ కాల్పులు బ్రహ్మానందరెడ్డి గారో, బలరామిరెడ్డిగారో దగ్గర ఉండి చేయించారని ఎవరూ అనలేదుకదా ! అక్కడ వున్న సందర్భాలనుబట్టి అధికారులు కాల్పులు చేశారా, న్యాయమైన కాల్పులా, ముందు వార్నింగ్ ఇవ్వనక్కరలేదా ? లాఠీఛార్జి చేయక్కరలేదా ? ఇవన్నీ దాటిపోలేదా కాల్పులు ఇవన్నీ చేశారని మీ రిపోర్టులలో ఉన్నాయని మీరు చెప్పగలరా ? ఇది ఎందుకు ఊరుకుని—ఒకచోట మంచిచేసి—30 మంచి చేసి ఒక చెడు చేస్తే చెడే గవర్నమెంటుకు మిగులుతుందికాని 30 మంచి ఎప్పుడూ లెక్కలోకి రావు అది ఎప్పుడూ జరగదు ప్రాణాలు పోయినటువంటి సంఘటన ఇది ఈ ప్రాణాలు పోయిన సంఘటనలో వెంటనే మీరు ఒక Judicial Officer ను వేసి ఉన్నట్లయితే ఇంతవరకు దీనిగురించి చర్చ వచ్చేది కాదుగా పోనీ ఈ శాసనసభ మొట్టమొదటిరోజున మీరు ఒక statement ఇచ్చి దీనినిగురించి చర్చ పెట్టకపోయినా Judicial Officer కు అయినా మీరు వ్రాసి ఉన్నట్లయితే దానికి ఎంతో గౌరవం వుండేది ఆ పని చేయకపోవడంమాత్రం వాళ్ళ అసమర్థతవల్లనే

నా మనవి ఇప్పటికైనా ప్రభుత్వం గమనించి దానిగురించి ఒక judicial enquiry వేసి తమయొక్క నిర్మలత్వాన్ని రుజువు చేసుకోడానికి మీరు పూనుకోవడం మంచిదని నా మనవి మరి మీరు చెప్పేది మేము చేస్తామా అంటే అది మరి వెనకటికి ఏదో సామెత వుంది మేము చెప్పినది చేయరని మాకు తెలుసును కాని చెప్పవలసిన పరిస్థితిలో మేము ఉన్నాము చెప్పక తప్పదు మీరు చేసినా చెయ్యక పోయినా ఈ విశ్వాసరాహిత్య తీర్మానం అరణ్యరోదనమన్న సంగతి మాకు తెలుసును తెలిసినా మా duty మేము చేయాలనే మేము ప్రవేశపెట్టము ఏదైనా ఏ క్షణాన్నైనా పొరపాటునో గ్రహపాటునో కొంచమైనా కూడా ఒక విషయంలోనైనా మీకు మంచి స్ఫురిస్తుందేమోననే ఆశచేత ఈ విశ్వాసరాహిత్య తీర్మానం ప్రవేశపెట్టామే కాని మీరు పడిపోరనే సంగతి మీకు తెలుసు అందువల్ల నేను మనవిచేసేది లోకానికి తెలుసు అందువల్ల నేను మనవి చేసేది—రెండవది administration విషయంలో ముఖ్యమంత్రిగారికి నాకు కొన్ని ఉత్తరాలు జరిగినాయి ముఖ్యమంత్రిగారికి ఏ విషయం వ్రాసినా వారిదగ్గర P A లు ready గా ఉంటాయిగా stereo typed letters అచ్చు వేసి పంపించటానికి—మీ ఉత్తరం అందినది—ముఖ్యమంత్రిగారికి మీరు వ్రాసిన ఉత్తరం అందినది అని మేము P A కే వ్రాసుకోవచ్చునండి, ముఖ్యమంత్రిగారికి ఎందుకు దండగ అది చాలా అపసవ్యమైనటువంటి విధానము నాకు ముఖ్యమంత్రి గారు ఇచ్చినటువంటి సమాధానం, నాకు తీరుబడి లేదు, అసలు మీది వచ్చినదని acknowledgement మాత్రం P A చేత ఇప్పిస్తున్నాను పరిస్థితి తెలిసినతరువాత సమాధానం అవసరమైతే రాస్తానని సమాధానం ఇస్తే ఇది ముఖ్యమంత్రియొక్క హోదాకు తగినటువంటి, మర్యాదకు తగిన జవాబా అని అడుగుతున్నాను

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి — అదికాదండి అధ్యక్షా గౌ సభ్యులు ఏదైనా ఉత్తరం రాస్తారు ఏదైనా administration గురించో, subject ను గురించో, scheme ను గురించో లేకపోతే మరొకదానిని గురించో రాస్తారు.

శ్రీ జి లచ్చన్న — ప్రైవేట్ విషయం ఎవరూ వ్రాయరండి

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —పబ్లిక్ గానే వ్రాస్తారు మేము ఇచ్చేటటువంటి సమాధానంకూడా ఇంకా more public ఉన్నవిషయం ఏమిటంటే ఏదైనా ఒక administration గురించి వ్రాస్తే he wants me to write to him immediately what has happened It is not possible When an hon Member writes it is our duty to send it to the department concerned get a reply as to what is being done and give him a reply అందుకని ఎవరు వ్రాస్తే ఏమిటి ? నేను వ్రాసినా దానికి సమాధానం మీరు ఫుల్ గా ఎక్స్ప్లెయిన్ చేసి వ్రాయడం లేదని చెబుతున్నారు అది అసాధ్యం. ఇప్పటికి సాధ్యమయ్యేది కాదు, రేపటికి సాధ్యమయ్యేది కాదు నేను మనవి చేసేది ఇప్పుడు ఏదైనా ట్రివియల్ మ్యాటర్, లేక నా నాలెడ్జ్ లో ఉన్నటువంటి మ్యాటర్ రాస్తే మేము వెంటనే సమాధానం వ్రాస్తాము. ఎడ్మినిస్ట్రేషన్ లో ఒక సబ్జెక్టును గురించో, ఒక స్కీమును గురించో లేక ఇంకో దానిని గురించో వ్రాసినప్పుడు దానిని నార్మల్ గా డిపార్టుమెంటుకు

ంపించి ఆ ఇన్ ఫర్ మేషన్ తెప్పించి సమాధానం వ్రాయాలనా? లేకపోతే ఏమి రాయాలి పోనీ మేము ఎక్ నాలెడ్జ్ అయినటువంటి మాట అయినా రాయకపోతే మీరు ఎట్ లీస్ట్ ఎక్ నాలెడ్జ్ మెంటు అయినా రాయలేదని ఇదివరకు ఎసెంబ్లీలో కంప్లెయింట్సు వస్తూ ఉండె మేము ఫస్ట్ లెటర్ వచ్చిన తరువాత ఎక్ నాలెడ్జ్ మెంట్ పంపిస్తాము దానిని డిపార్టుమెంటుకు పంపించి ఆ ఇన్ ఫర్ మేషన్ తెప్పించిన తరువాత సభ్యులకు సమాధానం రాయడం అదీ పద్ధతి

(Mr Speaker in the chair)

శ్రీ జి లచ్చన్న — ఇప్పుడు నా మనవి— ఆ పద్ధతి గురించి ఎసెంబ్లీ రూల్సులో ఏమిలేదు కాబట్టి దానిని గురించి పద్ధతి అని ఎవరు మాట్లాడలేరు కాని దానికి కొన్ని సాంప్రదాయాలు, మర్యాదలు పాటించాలి వారు చెప్పినది ఏమిటంటే ఎక్ నాలెడ్జ్ మెంటు మా గుమాస్తా యిస్తాడు నాకు వీలువుంటే ఎప్పుడో వచ్చే 4 వ ప్రణాళికలో వీలుంటే సమాధానం ఇస్తాము అనే ధోరణిలో నాకు సమాధానం వచ్చింది అధ్యక్షా అది ఎప్పుడు సాధ్యమవుతుందో ఒక సభ్యుడు ఏదైనా ఒకటిరాస్తే ఏదో ఒక సమస్యగురించి వ్రాస్తాడు కాని ప్రయివేటు విషయం పెర్సనల్ విషయం ముఖ్యమంత్రికి వ్రాసుకోడు పబ్లిక్ విషయమే వ్రాస్తాడు పబ్లిక్ విషయం ఒక మెంబరు వ్రాసినప్పుడు మీఉత్తరం అందినదని మంత్రిగారు సంతకం పెట్టడానికి కాస్త ఆచేయి సంతకానికికూడ ఒక నిముషము తీరుబడి ఉండదనా? అది మంత్రిగారు రిప్లయి యివ్వవలసిన మర్యాద అని నా పాయింటు అది గుమస్తాగారు ఎక్ నాలెడ్జ్ చేస్తారు, తరువాత నాకు విషయం తెలిస్తే నేను మీకు వ్రాస్తానులే, తెలియకపోతే ఊరుకుంటానులే అని చెప్పడం ఉదాసీనత అని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను తరువాత మీరు మంత్రిగారు ఏ మర్యాద పాటించకున్నా పాటించుకోవచ్చు, ఏమీ అభ్యంతరం లేదు ఇకపోతే బ్యాక్ వర్డ్ క్లాసెస్ గురించి ఈ విశ్వాసరాహిత్య తీర్మాణం ఎంతటి అరణ్యరోదనమో బ్యాక్ వర్డ్ క్లాసెస్ సమస్యకూడ అంతటి అరణ్యరోదమే బ్యాక్ వర్డ్ క్లాసెస్ సమస్యలు ఈ రోజున అధ్యక్షా తమరు గమనించి ఉంటారు ప్రభుత్వం యిప్పుడు అమలుపెట్టినటువంటి విషయం రు 150 కంటె తక్కువ ఆదాయం వచ్చేవారంతా బ్యాక్ వర్డ్ క్లాసెస్ దానిలో ఉన్నటువంటి వాడికే గవర్నమెంట్ సహాయం అంటే ఏమిటి? హైయర్ గ్రేడ్ టీచర్లుగా ఇద్దరు భార్యాభర్తలు ఉంటే వాళ్ళ బిడ్డలకు ఎప్లయిచేసే అవకాశం లేదు ఎందుకంటే 150 రూపాయలు దాటిపోయింది. ఇప్పుడు హైయర్ గ్రేడ్ వాడికి రు 80 లు యిస్తున్నారు కదా? భార్యాభర్త ఇద్దరు హైయర్ గ్రేడ్ టీచర్సు అయితే వాళ్లు ప్రభుత్వ సహాయం అడగవలసిన అవసరం లేదు ఎందుకంటే ఉద్యోగస్తులు ఎవరూకూడ వాళ్ళ ఆదాయం దాచికోలేరు వాళ్ళ ఆదాయం ఉద్యోగస్థులు ఎవరుకూడ దాచుకోడానికి వీలు వుండదు ఇంక భూములు వున్నవాళ్ళు వాళ్ల ఆదాయం, ఎంతభూమి ఉన్నదనేది, పట్టా నా పేరున ఉంటుంది మరి అన్న తమ్ముడో, మేనల్లుడో ఎవరోఒకరు దరఖాస్తు పెట్టుకోవచ్చు నెలకు రు.5 అని. 5 రూపాయిలు అని దరఖాస్తులు వచ్చి వున్నాయి మెరిట్ అనేది భగవంతుడు యిచ్చినది చదువుకొన్నవాడి కొడుకుకు చదువ తెలివితేటలు ఉంటాయి.

చదువులేనివాడికొడుకుకు ఉండకపోవచ్చు ఫెయిల్ అయినవారికి సహాయం చేయమంటే తప్పుగాని పరీక్షలు ప్యాస్ అయి కనీసపు అర్హతలు ఉన్నటువంటి వారికి సహాయం చేయాలి తరతరాల నుండి, ఈనాడు బ్రహ్మానందరెడ్డిగారు తెచ్చిపెట్టినటువంటి వెనుకబడినతనమంటే తప్పు అది ఏదో తరతరాల నుండి వచ్చినది, కాలానుగుణంగా, కర్మను అనుసరించి బ్యాక్‌వర్డ్ క్లాసెస్ అని తమకు ఇదివరకు మనవి చేశాను ఇప్పుడు ఆ చరిత్రలోకి వెళ్లటానికి నాకు వ్యవధిలేదు ఏ విధంగా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ పేద వాళ్లు వారికి ఏ విధంగా సహాయం చేస్తున్నాము అనేది గమనించాలి ఇప్పుడు మెరిటినుబట్టి యివ్వడానికి డి పి ఐ డిపార్టుమెంటులో ఒక గ్రాంటు వుంది డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ ద్వారా అగ్రజాతి వర్గస్థులలో ఉన్నటువంటి తెలివిగల పేదవాళ్లందరికి సహాయం చేసే ఎలాట్‌మెంట్ గ్రాంట్ ఏమో నడుస్తూనే ఉంది అది ఎవరూ తీసేయమని చెప్పలేదు తీయమని చెబితే తప్పు అది ఇంకా ఎక్కువ చేసినా యిష్టమే ఈ సంవత్సరం ఎక్కువ చేసుకున్నారు 10 లక్షలు మెరిట్ గ్రాంట్ అని చెప్పి ఎక్కువ చేశారు చేయవచ్చు నాకు అభ్యంతరం లేదు సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు అనేది ఇంకా నడుపుతున్నారు ఆ సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు తాలూకు గ్రాంటుకూడ ఈయొక్క చక్కని నిర్వచనంలోనే 150 రూపాయలకు తక్కువవచ్చే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ అనే నిర్వచనంలో పెట్టి అందులో మెరిట్ ఎవరికైనా అనిచెప్పి మీరు పంచుకోవడంకంటె ఆ సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు ఎత్తివేస్తే మంచిదేమో, మంచిదని నా మనవి ఇది ఏదో కేసులు వేసుకున్నాము, దాని తగవువేరు అది తరువాత తెలుస్తుంది మొత్తం మీద ఈ సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు అనే నాటకం ఎందుకు ఉండాలి ఆ గ్రాంట్సు అన్నీకూడా డి పి ఐ దానిలోనే పెట్టి అది ఏ రకంగా ఎవరికి కావలసినది వారు పంచుకుంటే ఏమీ అభ్యంతరం లేదు ఇప్పుడు ఎవరు అడ్డువచ్చేవారు లేరుగా, ప్రైవేటు లిమిటెడ్ కంపెనీగా నడుస్తున్నది అందువల్ల దానికి అడ్డు మరేమీలేదు ఆ విధంగా చేసుకుంటే బాగుంటుందని కాస్త ఆలోచించుకుంటే మంచిదని మనవిచేస్తున్నాను అధ్యక్షా, మరొక విషయం ఎడిషనల్ ఎసెస్‌మెంట్ లాండ్ రెవిన్యూమీద దావాలువేసి ఇప్పటికి 10 మాసాలు అయినది అధ్యక్షా, ఎప్పుడూ గవర్నమెంటు వాయిదాలు కోరడమేనా ఏమిటి వాళ్లకు వున్న డిఫికల్టీ? కౌంటర్ స్టేట్‌మెంటు ఎందుకు ఫైల్ చేయలేదు నాకు అర్థంకాలేదు ఎడిషనల్ ఎసెస్‌మెంట్ ఆక్టు తప్పుఅని వ్యాజ్యం ఒకటి కాదు 12 వ్యాజ్యాలు ఉన్నాయి. ఎప్పుడూ గవర్నమెంటు వాయిదాలు కోరడమేనా మొన్నమొన్న 2 వారాలు వాయిదా కావాలన్నారు ఈ వ్యాజ్యాలలో ఒకమారు స్టే యిచ్చి వున్నారువారు అందరూ హైకోర్టుకు వచ్చి స్టే తెచ్చుకుంటేనేకాని ఈ గవర్నమెంటులో బ్రతుకులేరా? ఎందుకు ఈ విధంగా వున్న వ్యవహారం—ఒక సమస్య ఎప్పుడైతే చర్చకు వచ్చినదో అది వెంటనే తేల్చకుండా దాని వ్యవహారం జరుపుతున్నారు దానిని గురించికూడా ఈ విధంగా చేస్తే ప్రతిదీ మొత్తం మీదను ఈ విషయాలు మీదృష్టికి ఎందుకు తెస్తున్నామంటే ప్రభుత్వం [illegible] కష్టం వచ్చినతర్వాత [illegible] తరువాత చూచుకుందాములే ఇప్పుడు ఏమి పోయింది అని ప్రక్కకు పెట్టడం, తమకు అవసరం

అన్నది మాత్రం ముందుకు తీసుకొని రావడం ఈ విధంగా వ్యవహారం చేయడం చేస్తూవుంది ఇప్పుడు ముఖ్యంగా మనవిచేసేది, అందరి పట్ల న్యాయంగా ఉన్నామని ప్రభుత్వము గనుక చెప్పదలచుకొన్నట్లయితే, గత 1962 నుంచి ఏయే జిల్లాలలో ఏయే Department క్రింద ఎంత ఖర్చు పెట్టారో ఒక statement గనుక తమరు ఇప్పిస్తే, దానివల్ల తెలిపోతుంది ఈ యీ జిల్లాలకు ఇదిగో ఇన్ని లక్షలు జనాభా ఉన్నది. ఇది ఇంత విస్తీర్ణం గల జిల్లా, ఇది ఇంత revenue ఆదాయం గల జిల్లా, దీనికి నీటిని గురించి ఇంత ఖర్చు పెట్టారు రోడ్లు కొరకు ఇంత ఖర్చు పెట్టాము, minor irrigation గురించి ఇంత ఖర్చు పెట్టాము scholarships కు ఇంత ఖర్చు పెట్టాము అని చెప్పి ఒక statement తయారు చేసి పెట్టితే, ప్రభుత్వము యొక్క నిజాయితీ, విశాల భావము, సమభావము అందులో స్పష్టంగా రుజువు అవుతుందని నేను మనవి చేస్తున్నాను అప్పుడు నేను దానికి ప్రయత్నిస్తూ అడుగుతూ ఉంటే, నాకు ఎక్కడా దొరకడంలేదు అది ఎక్కడా సాధ్యపడడం లేదు. అందు వల్ల వచ్చే Budget సమావేశములో నయినా, తమరు ముఖ్య మంత్రిగారిని ఒప్పించిగాని, మెప్పించిగాని ఒక statement గనుక వారిచే ఇప్పించి నట్లయితే, బాగుంటుంది మేము చెప్పినదాంట్లో తప్పులున్నట్లయితే, దిద్దు కొంటాము, మేము అనవసరంగా ఆపోహపడుతున్నాము, ఇది మా తెలివి తక్కువ పని అని ఒప్పుకోడానికి మాత్రము నేను తయారుగా ఉన్నానని మనవిచేస్తున్నాను. కనుక ఆ statement ముఖ్యమంత్రిగారు సభముందు పెట్టి, తద్వారా వారి యొక్క విశాల భావాన్ని సద్భావాన్ని రుజువు చేసుకోవలెనని కోరుతున్నాను. నేను ముఖ్యంగా మనవిచేసేది ఈ administration విషయంలో, ఈ మధ్య ముఖ్యమంత్రిగారు కొన్ని Committees వేశారు వాటిలో పార్టీలన్నిటికి ప్రాతినిధ్యం ఇస్తున్నామని అంటున్నారు నిజంగా వాటన్నిటికి ప్రాతినిధ్యం ఇవ్వాలనేది మనస్సులో హృదయపూర్వకమైనటువంటి సాంప్రదాయం అయి నట్లయితే, ఫలాన కమిటీకి మీరు ఎవరి పేరు ఇస్తారని ఆ పార్టీని అడగాలి అధ్యక్షా, ఇప్పుడు తమరు, అసెంబ్లీలో Statutory Committees constitute చేస్తున్నారు పార్టీలను consult చేసి, వారు ఇచ్చిన పేర్లు ప్రకారంగా చేస్తున్నారు ఏమైనా contest ఉంటే, రాజీకి ప్రయత్నిస్తున్నారు పార్టీలకు ఇవ్వవలసిన ప్రాతినిధ్యం న్యాయంగా ఇస్తున్నారు కాని గవర్నమెంటుకు ఆ ఆలోచన లేదు, అధ్యక్షా, ఎవరిని ఏ కమిటీకి పంపుకోవడం అనేది ఆ పార్టీ నిర్ణయించుకోవాలి గాని మా యిష్టం అయిన వారిని మేము వేసుకొంటాము అన్నట్లయితే, ఇక ఆ కమిటీ లెందుకు ? ఒకరొకరికి ఒక విషయంలో నాలుగు మాటలు చెప్పడానికి, తెలుసుకో డానికి అవకాశం ఉండవచ్చు అందరికి అన్ని విషయాలు తెలుసుకోడానికి అవ కాశం ఉండదు అది కాస్తా పార్టీకే విడిచి పెట్టినట్లయితే బాగుంటుంది మీరు Planning Committees మొదలైనవన్నీ వేస్తున్నారు ఆ కమిటీస్ వేసేటప్పుడు, ఎక్కడ నుంచో ఆకాశరామన్న ఉత్తరం లాగా ఒక ఉత్తరం రావడము, ఈ కమిటీకి మీ పేరు వేస్తున్నాము, మీ consent పంపిస్తారా అని వస్తుంది ఆ పేరు ఎవరిని అడిగి వేశారు ? ఏమిటి ఆ సాంప్రదాయం ఈ సభాసాంప్రదాయం,

parliamentary సాంప్రదాయం ఇదేనా అని నేను అడుగుతున్నాను ఇలాంటి చిన్న చిన్న విషయాలు వారు గౌరవంగా, మర్యాదగా నడుపుకొన్నట్లయితే, తరువాత వారి policie , programmes సరైన రాలానుగుణంగా ఆ వ్యవహారం మారతుంది

తరువాత హొందూరు election గురించి ఒకమాట చెప్పాలి మేము దానికి con st చేశాము ఓడిపోయాము ఆరువేల వోట్ల తేడాతో ఓడిపోయాము కాంగ్రెసు ఆ విధంగా గెలివినందుకు ప్రజలకు Congress మీద ఎంత విశ్వాసము న్నదో చూడండని ముఖ్యమంత్రిగారు చెప్పుతారు సహజమే-చెప్పవలసిందే, అది చెప్పక తప్పదు, తప్పక ఆ విధంగా చెప్పుకొంటారు చెప్పకపోతే తప్పు అవు తుంది అయితే అది ఏ విధంగా జరిగింది జిల్లా పరిషత్తు జీపులు సమితి జీపులు మంత్రులు ఒకరి తరువాత ఒకరు ఆ C సుబ్బారెడ్డిగారు బ్రహ్మానంద రెడ్డిగారికి హొందూరు నియోజక వర్గమునకు సంబంధించినంతవరకు వారి Conలో (private) అని bracketsలో ఉన్నది కాని అధికారులు వెంటరావడం జిల్లా పరిషత్తు జీపులు సమితి జీపులు రావడం ఇదంతా private గా వచ్చాయేమో నాకు తెలియదు అది auditors ఎప్పుడయినా చూస్తే తెలుస్తుందేమోగాని నాకు తెలియదు పోలీసులు రావడం ముందు బందోబస్తు, వెనుక బందోబస్తు ఇదంతా private క్రింద వస్తుందో, public క్రింద వస్తుందో నాకు తెలియదు ఆఖరుకు Co operative మంత్రిగారు పర్యటన అయిపోయిన తరువాత A C సుబ్బారెడ్డి గారు తిమ్మారెడ్డిగారు వారిపర్యటన అయిపోయిన తరువాత ప్రచారము open గా జరిగింది, అధ్యక్షా తమరు విచారణ చేయిస్తే మేము రుజువు చేయిస్తాము రుజువు చేయకపోతే, మాది తప్పు అని ఒప్పుకొంటాము ఏ సమితిలో ఎక్కువవోట్లు వస్తే కాంగ్రెసుకు, దానికి లక్ష రూపాయలు grant ఇవ్వడానికి మన లక్ష్మణ దాసుగారు హామీ ఇచ్చారు ఇప్పుడు లేదనవచ్చు అనక తప్పుతుందా? అందుచేత ఇటువంటి ఒక propaganda వ్యవహారం సాగింది అందువల్ల ఇదే ప్రజాస్వామ్యం గనుక ఈ విధంగా, ఈ తీర్మానం ప్రవేశపెట్టవలసి వచ్చిందని మనవి చేస్తున్నాను

మిస్టర్ స్పీకర్ —ఈ allegations రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నారని అంటున్నారు It will be a very good ground for election petition, you can make this one of the grounds to set aside election Why tell all these in the House

శ్రీ జి లచ్చన్న —ఇది election petitionకు ground నిజమే కాని election petition తేలే సరికి 67 త్వరలో వస్తుందని నా మనవి శాసనసభ వ్యవహారం కాబట్టి తమ దృష్టికి తెస్తున్నాను

మిస్టర్ స్పీకర్ —అది వాస్తవమేమరి Judges 4,5 సంవత్సరాలు అంటే కొత్త list ఇచ్చినప్పుడు ఇంకా ఎవరు ఉన్నారు ఉంటే రాండి అని పిలిచి చేస్తూ ఉంటే, దానికి వాళ్ళు ఏమి చేయగలరు రోజూ పదిమంది సాక్షుల లిస్టు వాళ్ళకు అందిస్తూ ఉంటే, వాళ్ళందరిని summon చేసి వాళ్ళందరిని విచారిస్తూ ఉంటే, నాలుగేళ్ళు అయినా జరుగుతుంది వాళ్ళందరినికూడా మీరు

Tribunal కు refer చేసి 2 సంవత్సరాలకు బదులు, 5 సంవత్సరాలకు జరపమని ప్రభుత్వంవారు అంటున్నారంటే మీరు ఆ ఆరోపణ చేయవచ్చు

శ్రీ జి లచ్చన్న — కాదండి tribunal లో 3 సంవత్సరాలు 4 సంవత్సరాలు ఎందుకు జరుగుతుంది అంటే Tribunal Judgeని మీరు విచారిస్తే తెలియాలి ఎప్పుడూ నాకు Tribunalకు పోయే అలవాటు లేదు, ఇంక ఎప్పుడైనా పోవలసి వస్తుందో తెలియదు గాని ఇంత వరకు మాత్రం కోర్టుకు పోలేదు పోకుండా ఉందామని అనుకొన్నాను అందువల్ల ఎంతమంది సాక్షులు పెట్టాలి అంటే ఒక కేసులో ఎంతమంది సాక్షులు అవసరం ఉంటే అంతమంది సాక్షులను పెట్టుకొంటారు

మిస్టర్ స్పీకర్ — కాని, మొట్టమొదటలోనే ఒక list 40 మంది, 50 మందిది file చేసి దాని ప్రకారం వారందరిని విచారిస్తూ ఉండగా మధ్యలో తిరిగి కొత్తగా ఇంకొక 20 మంది 30 మంది పేర్లు పంపించి 6 మాసాల తరువాత ఇంకా కొంతమందిని, మళ్ళీ ఇంకొక list ఈ విధంగా అయితే, ఎన్నాళ్ళయినా జరుగుతుంది ఏమైనా అవుతుంది

శ్రీ జి లచ్చన్న — ఏమవుతుందో petition దార్లు, ప్రతివాదులు జడ్జీలను అడిగితే వారు చెప్పాలి గాని గౌతులచ్చన్నను అడిగితే ఎట్లా చెప్పగలడు

మిస్టర్ స్పీకర్ — ఈ విచారణ విషయంలో చెప్పమన్నాను మీరు రోజూ paper చూస్తున్నారు కదా! paper లో రోజూ ఒక list దాఖలు చేస్తున్నారు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — ఏ కేసులోనైనా దాఖలు చేశారా అట్లా?

మిస్టర్ స్పీకర్ — రోజూ proceedings చూస్తున్నారా లేదా Press report బట్టి నేను చెప్పుతున్నాను All right కానివ్వండి

శ్రీ జి లచ్చన్న — తమరు ఇచ్చిన సలహా చాలా ఉత్తమమైన సలహానే గాని కేసు వ్యవహారాలు, డబ్బులు, తరువాత 67 దగ్గరకు వస్తున్నది కదా, ప్రస్తుతానికి ఈ కోర్టుకు వెళ్ళే దానికంటె ఉన్న విషయాలు కాస్తా ప్రజలలోనే చెప్పుకొంటె ఈ అరణ్య రోదనం అనగా అనగా ఎన్నటికైనా ఒక దారి దొరుకుతుందేమోననే ఆత్మవిశ్వాసం ఉన్నది కాబట్టి ఈ court వ్యవహారాలు నేను పెట్టుకోలేదని మనవిచేస్తున్నాను

ఇక పోతే, administration విషయంలో ఒక స్పష్టమైనటువంటి విధానం లేదు ఎవరైనా ఒక petition పెట్టుకొంటె, దానికి అవునా, కాదా అనే సమాధానంరాదు నా దగ్గర అనేక instances ఉన్నాయి వాటిని తీసుకు రాలేదు క్షమించాలి 1962 సంవత్సరంలో వ్రాసిన వానికి 1964 సంవత్సరం ఆఖరులో సమాధానాలు వస్తున్నాయి ఆ విధంగా కాకుండా, దానికి ఒక time limit పెట్టి, శాసన సభ్యులే కాకుండా, ప్రజలు ఎవరు ఏ petition పెట్టుకొన్నా, దానికి ఔను, కాదు అనే సమాధానము ఆ time limit లోపల రావాలి ఇప్పుడు petition పెట్టుకొనడానికి stamp కూడా పెట్టుకొన్నారు ఒక రూపాయి stamp పెట్టి దరఖాస్తు పెట్టుకోవలసి యుంటుంది

దీనివల్ల ఆదాయం కూడా వస్తున్నది ఆ విధంగా ఒక రూపాయి stamp పెట్టి దరఖాస్తు పెట్టుకొన్నట్లయితే, అది taluk level లో గాని, జిల్లా level లో గాని, వెంటనే 15 రోజులలోగా వారికి ఒక సమాధానం తప్పని సరిగా వచ్చే విధానం అమలు పెట్టవలసిన అవసరం ఉన్నది ఆ విధంగా పెట్టడం అవసరం రెండవది మామూలుగా మహజర్లు సెక్రెటేరియట్ లెవెల్ లోకూడ మంత్రిగారికి ఇచ్చినటువంటిది సెక్రటరీగారికి వెళ్ళుతుంది అక్కడ నుంచి డిపార్ట్మెంటల్ హెడ్ కు వెళ్ళుతుంది, అక్కడ నుంచి డిస్ట్రిక్ట్ హెడ్ కు, డివిజనల్ హెడ్ కు, అక్కడ నుంచి తాలూకా హెడ్ కు, ఆఖరుకు ఫిర్కా హెడ్ కు వెళ్ళుతుంది మళ్లీ క్రింద నుంచి పైకి వెళ్లాలి ఇదంతా అయ్యేటప్పటికి ఒక పంచవర్ష ప్రణాళికా కాలం దాటిపోతోంది-కనుక నా మనవి మంత్రిగారిని వెంటనే ఆర్డరు వేయమనికాదు, వారికి ఒక పిటీషన్ వచ్చిన తరువాత పి ఎ లచేత పరిశీలన చేయించి అది తాసిల్దారుకు సంబంధించిన వ్యవహారం అయితే ఆ concerned Tahsildar కు వెంటనే దానిని పంపి ఆ విషయం జిల్లా అధికారులకు తెలియజేస్తే పరిపాలనలో తొందరగా రిపోర్టురావడానికిగాని, తొందరగా పనులు జరగటానికిగాని ఉపయోగకరంగా ఉంటుంది ఇదివరకు ఆంధ్ర గవర్నమెంటులో దానిని గురించి ప్రయత్నం జరిగింది, ఆ విధంగా చేయుటకు తగినటువంటి చర్యలు తీసుకొనేందుకు ముఖ్య మంత్రిగారు ఆలోచిస్తారని ఆశిస్తున్నాను

శ్రీ యల్ లక్ష్మణదాసు — అధ్యక్షా, గత రెండు దినాల నుంచి జరుగుతున్న చర్చలు చూస్తూంటే ఈ అవిశ్వాస తీర్మానము ఎందుకు తెచ్చారా? అనిపిస్తున్నది ఆహారసమస్య గురించి ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చియుండవలసినదని లచ్చన్నగారు చెప్పారు ఆహారసమస్యగురించియే మనము ఇక్కడ చర్చించుకుంటే ముఖ్యమంత్రిగారు ఆ వివరాలన్నీ తెలియజేసి యుండేవారు ప్రభుత్వముమీద No-confidence motion తెస్తున్నారంటే ఏ సమస్యలు తెస్తారో ఏమి చెబుతారో? ఆ మూడు పార్టీలు ఏకగ్రీవంగా మాట్లాడుతారో? లేక ఎవరిమట్టుకు వారు మాట్లాడుతారో - అవన్నీ వినకుండా ముఖ్యమంత్రిగారు ఏమి చెబుతారు అని అడుగుతున్నాను ఇవ్వాళ లచ్చన్నగారు కంట్రోల్సు వద్దు అన్నారు నిన్న సుందరయ్యగారు కంట్రోలు ఉండి తీరాలి అన్నారు ఈ విధంగా అభిప్రాయ భేదాలతో ఉన్నవారు కలిసి ఈ తీర్మానము ఇచ్చారు నేను ముఖ్యంగా చెబుతున్నాను - ఈ సభా సాంప్రదాయాల గురించి లచ్చన్నగారు అంత జోరుగా మాట్లాడటం న్యాయంకాదు మనము ఈ లాండ్ రెవెన్యూ విషయములో 4, 5 దినాలు ఇక్కడ చర్చించుకొని ఒక నిర్ణయానికి వచ్చి ఈ శాసనసభయొక్క ఆమోదము పొందినతరువాత వారు సత్యాగ్రహమనే పేరుతో ఈ శాసనసభను ఎంత గౌరవించారని అడుగుతున్నాను అందుచేత మన తప్పులు ఏమిటో గమనించకుండా ప్రభుత్వముపై అపవాదులు వేయుట న్యాయంకాదు ఆహార సమస్య విషయములో కూడ తమకు తెలుసు —స్వరాజ్యము వచ్చిన ఆనాడు ఆహార సమస్య వచ్చింది బర్మా, పాకిస్తాన్ లు విడిపోయినందున దేశంలో ఆహార సమస్య వచ్చిన తరువాత కాంగ్రెసు ప్రభుత్వాలు ఈ 17 ఏండ్లలో ఎంతటి అభివృద్ధి కార్యక్రమాలు

సాధించుకుంటూ వస్తున్నారో ఈ ఆహార సమస్యను ఎంత జాగ్రత్తగా నడుపుకు వస్తున్నారో - తీవ్రంగా ఆలోచించినపుడు లచ్చన్నగారు సంతోషించియుందురని భావించాను కాని ఏదో అవకాశం దొరికిందికదా అని మన ప్రభుత్వాన్ని తిట్ట డమే ప్రధానంగా తీసుకొంటే తిట్టవచ్చును, తప్పులేదు నిన్న నాగిరెడ్డిగారు ఈ కాంగ్రెసు ప్రభుత్వ పక్షములో రాజకీయ చైతన్యము, విజ్ఞానము లేదని చెప్పారు నిజమే మాకు రాజకీయ విజ్ఞానమే ఆనాడు ఉండడంవల్ల 1942 లో కమ్యూనిస్టులు చేసిన దారుణకృత్యాలు ఈనాడు వారు ఏ అండమానులలోనో ఎక్కడో యుండిపుండవలసింది కాని భారతదేశ ప్రజలు వారిని అంగీకరించారు అంతేకాదు చైనావారు మోసంచేసి మన దేశంపై దండెత్తిన తర్వాత వారి శిష్యులుగా వారి ఫొటోలు తీసుకవచ్చి ఆంధ్రదేశం గడ్డపైన పెట్టిననాడు ప్రభుత్వం చాల కఠిన చర్య తీసికొనిఉంటే న్యాయంగా ఉండేది కాని కాంగ్రెసు ప్రభుత్వంలో ఉన్న మంచితనాన్ని వారు అపార్థం చేసుకొని రాజకీయ చైతన్యం లేదని చెప్పటం న్యాయం కాదు ఈ సందర్భములో వెంకటేశ్వర్లుగారిని నేను అభినందిస్తున్నాను ఈ చైనా కమ్యూనిస్టులను దూరంచేసి కనీసం మన శాసనసభలో అయినా నాయకత్వంనుండి వారిని తొలగించి తాము నాయకత్వం తీసుకున్నందుకు వెంకటేశ్వర్లుగారికి అభినందనలు అర్పిస్తున్నాను ఎందుకంటే దేశం సహించిందికదా, ఇప్పాళ అందరూ సహకరించాలి, అఖిలపక్ష సహకారం తీసుకొని ఆహార సమస్యను పరిష్కారము చేయండి అనే పెద్దలను ఒకటే అడుగుతున్నాను మీరు సమస్యా పరిష్కారానికి సహాయం చేయడానికి పూనుకుంటున్నారా? ప్రజలను రెచ్చగొట్టి అరాజకం సృష్టిస్తూ తమ పలుకుబడిని పెంపొందించుకొనుటకు ప్రయత్నిస్తున్నారా ? ఈ ప్రతిపక్షాల సహకారం తీసుకుంటే ఈ ప్రభుత్వం ఎన్నో దినాలు నడువదు అని గట్టిగా చెబుతున్నాను నిజంగా ఏ ఇంగ్లండు అమెరికా దేశాల్లాంటివైతే తప్పకుండా ప్రతిపక్షాల సహాయం తీసుకొనియుండేవారు కాని ఈనాడు ప్రతి చిన్న విషయాన్ని పెద్ద చేస్తూ ఈనాడు ఒక క్లిష్ట పరిస్థితిగా ఏర్పడిన ఆహార సమస్యను ఏ విధంగా పరిష్కరించుకోవాలనేది చర్చించుకోవటానికి బదులు ప్రజలను రెచ్చగొట్టి పెద్ద పెద్ద ప్రొసెషన్స్ తీసి అమాయక ప్రజలను వారికి ఎక్కడో కురుపు అయితే అక్కడ కారం వేసి వారికి ఈ బాధ అంతా ఈ కాంగ్రెసు ప్రభుత్వాలే కల్పిస్తున్నాయని ప్రచారం చేస్తున్నటువంటి వారితో ఈ ప్రభుత్వం ఏ విధంగా సహకరించి పని చేయగలదో దీర్ఘంగా ఆలోచించమని కోరుతున్నాను కమ్యూనిస్టులతో ఈ నాడు ముఖ్యంగా Leftist Communists తో ఏ పరిస్థితుల్లో నైనా భారత దేశంలో ఎవరు కూడ సహకరించి ఉండగలమా ?

శ్రీ టి నాగిరెడ్డి —లేకపోతే వారితో నైనా సహకరించగలరా ?

శ్రీ ఎల్ లక్ష్మణదాసు —ఎవరితో సహకరించేది వారికి తెలుసు వెంకటేశ్వర్లుగార్కి ఎందుకు అభినందనలు అర్పించానంటే-మా కైనా ఆగౌరవము చెప్పుకొనటానికి-ఎవరయ్యా మీ అపోజిషన్ అంటే చైనా కమ్యూనిస్టులని చెప్పాలని బాధ పడుతుంటే వెంకటేశ్వర్లగారు మమ్మల్నికనీసం ఆ విధంగా వచ్చి కాపాడాడని అభినందనలు అర్పించాను అందుచేత మనము సమస్యలు జాగ్రత్తగా

ఆలోచించి పరిష్కరించుకోవాలి ఆహార సమస్య వెంటనే తీరి
పోయేది కాదు లచ్చన్నగారు చెప్పినా చెప్పక పోయిన కంట్రోల్సు ఉండ
కూడదనియే నిర్ణయాలు చేసుకుంటూ వస్తున్నాము దీనిని గురించి All India
Congress Committee కూడ సమావేశాలు జరిపి ఆలోచించింది ఢిల్లీ ప్రభుత్వం
కూడ అదే ఆలోచిస్తున్నది ఈ విషయములో ముఖ్యమంత్రిగారికి అభివందనలు
అర్పించాలి ఎంతోపట్టుదల వహించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రాన్ని ఒక జోన్‌గా
తెచ్చి ఆ రాష్ట్రములో ఉన్న ఆహార ధాన్యాలు అక్కడి ప్రజలకు సరిపోగా మిగిలి
నవి ఇతర రాష్ట్రాలకు ఇవ్వాలని ప్రయత్నించడంలో వారు పట్టుదలతో ఢిల్లీ ప్రభు
త్వాన్ని ఒప్పించి తెచ్చినందుకు ప్రతిపక్షాలు కనీసం ఆ ఒక్కదానికైనా అభినంద
నలు అర్పిస్తారని అనుకొన్నాను కాని ఈ విధంగా సహాయ నిరాకరణచేస్తూ
సత్యాగ్రహం పేరుతోనో, లేక 'బంద్' అనో, ఇంకొకటి అనో, సామాన్య ప్రజా
నీకాన్ని రెచ్చగొట్టి వ్యవహరించడం న్యాయం కాదు అది ప్రజాస్వామ్యం కాదు-
ఇప్పుడు ప్రజాస్వామ్యం వెంకట్రావుగారు చెప్పినట్లు 200 % అయినది ప్రతి చిన్న
విషయానికి, హక్కు ఉన్నదిగదా అని దుర్వినియోగం చేస్తున్నారు ప్రతి
పక్షాలయొక్క కర్తవ్యం ఎప్పటికి ప్పుడు మంచి మార్గం చూపించే విధంగా ఉండాలి
గాని 24 గంటలూ బ్రేక్ వేస్తూ ఉంటే మా wheels అరిగిపోవడం, బ్రేక్సు అరిగి
పోవడం, అవసరం వచ్చినప్పుడు బ్రేకు పడక పోవడం. మేమే ఏ hand-brake
తోనో అడ్డుకొనే పరిస్థితి పెట్టుతున్నందుకు విచారిస్తున్నాను పెద్దలు శ్రీ విశ్వ
నాథంగారు వున్నారు, అనుభవంగలవారు, వారు ఇటువంటి సమయంలో నాయ
కత్వం వహించవలసినవారు ఇప్పుడు మనదేశంలో ఆహారధాన్యాల విషయమే
కాదు అనేక క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్నాము పాకిస్థాన్‌తో అనేక తగా
దాల్లో ఉన్నాము, ఇంకా చుట్టు ప్రక్కల దేశాలు మనయందు అభిమానంగాలేవు
అక్కడి మన ప్రజలను పంపించి వేస్తున్నారు ఇటువంటివి ఎన్నో సమస్యలను
తీర్చుకొంటూ వస్తూంటే కాంగ్రెసు ప్రభుత్వానికి అభినందనలు తెలుపనివారినుంచి
ఏ విధంగా సహకారం తీసుకోవాలి ? సుందరయ్యగారు చెప్పినట్లు వారి సహ
కారం తీసుకొని కంట్రోల్సు అమలు పెట్టితే దేశం ఏ పరిస్థితికి వస్తుందని అడుగు
తున్నాను అయితే ఈ ప్రభుత్వంలో ఒక లోటుఉన్నది మహత్తరమైన కార్య
క్రమాలు సాధించుకొంటున్నప్పుడు అవన్నీ ప్రజలకు తెలియ చెప్ప బాధ్యత మన
మీద ఉన్నది లచ్చన్నగారు చెప్పారు—పొందూరు ఎలెక్షన్ గురించి నేను చెబు
తున్నాను-అది ఎటువంటి పరిస్థితులలో వచ్చింది ? ఇక్కడ no Confidence
motion ప్రవేశ పెట్టుతున్న సందర్భంలో ఆ ఎలెక్షన్ ఒక సవాలుగా వచ్చినప్పుడు
అది కాంగ్రెస్ పాలసీ గురించి జరిగింది వ్యక్తుల ప్రాధాన్యత లేదు లచ్చన్న
గారికి తెలుసు రాజగోపాల్ నాయుడుగారు రాలేదు, ఆయనకు తెలియదు
లచ్చన్నగారు చెప్పారు పరిషత్తు జీప్సు, వాన్సు, వాడారన్నారు నేను చెబు
తున్నాను పరిషత్తు జీప్సుగాని, సమితి జీప్సుగాని రాకుండా ఆ ఎలెక్షన్‌లో
లచ్చన్నగారికి అయిన పెట్రోలు ఖర్చు మాకు కాలేదని చెబుతున్నాను

శ్రీ జి లచ్చన్న —అది ఒక్కటే నిదర్శనం, గవర్నమెంటు పెట్రోలు
ఖర్చు అయినదని

శ్రీ ఎల్ లక్ష్మణదాసు :—అది లచ్చన్నగారు రుజువు చేసిన నాడు సంతోషిస్తాము. లచ్చన్నగారి పెట్రోలుకు అయిన ఖర్చంతకూడ మాకు ఎలక్షన్ ఖర్చు కాలేదని చెబుతున్నాను. గవర్నమెంట్ పెట్రోలు కాదు, గవర్నమెంట్ బళ్లుకాదు, కేవలం మాకున్న మూడు బళ్లతోనే తిరిగాము. లచ్చన్నగారు 20 బళ్లు కృష్ణా, గుంటూరు జిల్లానుండి ఇంపోర్ట్ చేసి అక్కడ తిరిగిన సంగతి లచ్చన్నగారికే తెలియాలి.

శ్రీ జి. లచ్చన్న :—ఏ బళ్లు వచ్చాయి? అక్కడ తిరిగిన బళ్లు ఏమిటో వారు చూసి మాట్లాడాలి.

శ్రీ ఎల్ లక్ష్మణదాసు :—అధ్యక్షా, వారు తిరిగిన బళ్లయొక్క బోర్డు నెంబరు మీద ఎ. పి. కె. అని ఉన్నదండి. అటువంటప్పుడు అవి కృష్ణా జిల్లావని అనుకొంటాముగాని, సోంపేటవని అనుకొంటామా? వారు ఎన్నికల సందర్భంలో ప్రచారంచేస్తూ, మా ప్రభుత్వంవస్తే పన్నులే ఉండవు, ఫ్లానే ఉండదు, అప్పులు తేము, అని ప్రజలను ఆకర్షించడానికి ప్రయత్నంచేసినా, వారు వోట్లు సంపాదించుకోలేకపోయారు. వెంగళ్రావుగారు చెప్పినట్లు ఇతర పార్టీలు ప్రజావిశ్వాసం పోగొట్టుకొంటున్నాయి. ఏదో అవకాశం తీసుకొని ప్రభుత్వంపై దండెత్తి, ప్రభుత్వానికి చెడు చేద్దామనే ఆలోచనతో ప్రయత్నంచేస్తే—అది సాగదని చెప్పుతున్నాను. కర్నూలులో నో-కాన్ఫిడెన్స్ మోషన్ తీసుకువచ్చి ప్రభుత్వాన్ని పడగొట్టామని నిన్న వెంకటేశ్వర్లుగారు అన్నారు. దాని ఫలితం ఏమైందో వారికే తెలుసు. నో-కాన్ఫిడెన్స్ మోషన్ వచ్చిన తర్వాత ఎలక్షన్‌లో ప్రజలు ప్రభుత్వ పార్టీపై ఏవిధమైన విశ్వాసం చూపించారో వారికే తెలుసు. మాలో ఉండి వారిలో కలిసిన దొంగలు ఏమైపోయినారు అన్నది కూడ వారిని నేను అడుగుతున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఆ నాడు విశ్వనాథంగారియొక్క, లచ్చన్నగారియొక్క సహాయం తీసుకొని గెలిచారు. ఇప్పుడు ఇంత ప్రగల్భాలు చెబితే ఎట్లా?

శ్రీ ఎల్ లక్ష్మణదాసు :—విశ్వనాథంగారి సహకారం, లచ్చన్నగారి సహకారం పొందిన తర్వాత—కాంగ్రెస్‌కు మావల్లనే అది పెరిగిందనే ఒక అపోహ వారిలో వచ్చినందువల్ల, వాళ్లు మళ్లీ దురదృష్టవశాత్తు విడబడిపోయిన తర్వాత, 1962 ఎన్నికలలో మళ్లీ ప్రజానీకం మమ్మల్ని అఖండ విజయంతో గెలిపించారనే సంగతి నాగిరెడ్డిగారు తెలుసుకోవాలని కోరుతున్నాను. మేము కేవలం ప్రతిపక్షంయొక్క దయాభిక్షంపై ఆధారపడిలేము. కాంగ్రెస్ ఏ సిద్ధాంతంపై స్వరాజ్యం సంపాదించిందో, ఆ సిద్ధాంతం సాధించితీరాలని, ప్రజలు మామీద సంపూర్ణమైన విశ్వాసం చూపిస్తున్నప్పుడు—యీ ప్రభుత్వం ప్రజానీకాన్ని ఏ విధంగా అభివృద్ధిలోకి తీసుకురావాలి అనే ఉద్దేశ్యంతో మా ప్రభుత్వ కార్యక్రమాలు పెడుతున్నాయి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—విశ్వనాథంగారి, లచ్చన్నగారి సహకారం తీసుకొన్నట్లు వారు అంగీకరిస్తున్నారుకదా. తరువాత ఏరు దాటి, తెప్ప తగలేసినట్లు చేశారు.

శ్రీ ఎల్ లక్ష్మణదాసు —'అందరి సహకారంతో గెలిచారు మా సహకారం వల్లనే వీరు నిలబడ్డారు" అని ఒక అహంభావం వారిలో పెరగడంవల్ల మమల్ని వదిలేసి వారు వెళ్లిపోయారు వారు వెళ్లిపోయిన తర్వాత మళ్లీ జనరల్ ఎన్నికలు వచ్చాయి వ్యక్తులు ఎంత గొప్పవారైనాసరే—కాంగ్రెస్ సంస్థక్రింద వాళ్లు తక్కువవారు అని మనం గమనించుకొంటే—కాంగ్రెస్ సంస్థపట్ల యీ దేశంలో ప్రజానీకానికి సంపూర్ణమైన విశ్వాసం ఉంది దానినిమధ్యపెట్టి, అనవసరమైన ప్రచారాలకు ...

శ్రీ తెన్నేటి విశ్వనాథం —అధ్యక్షా, వారేదో మాట్లాడుతున్నారు విశ్వనాథంగారికి అహంభావంచేత బయటకు వెళ్లిపోయారని అన్నారు నేను వారిలో ఉన్నప్పుడు నాకు అహంభావం లేదు కాని మేము సహాయం చేసినపుడు మేము కాంగ్రెస్‌వాళ్లము కాము మేము సహాయం చేసినపుడు, సహాయం చేయనపుడు కూడ ఒక మాదిరిగానే ఉన్నాము లేనిపోనివి ఎందుకు చెప్పడం ?

శ్రీ ఎల్ లక్ష్మణదాసు —విశ్వనాథంగారికి అహంభావమని నేను అనలేదు ఆ పార్టీలలో యీ అహంభావం పెరిగింది అన్నాను నేను వ్యక్తుల గురించి చెప్పలేదు ఆ పార్టీలకు అహంభావం పెరిగింది అన్నాను నాకు విశ్వనాథంగారిపైన బ్రహ్మాండమైన అభిమానంఉంది వారు నిజంగా యీ ఆంధ్రదేశంయొక్క భవిష్యత్‌ను ముందుకు నడిపించుకుపోవాలంటే యీ మూడు పార్టీలను కలిపిచేసి అపోజిషన్‌లో సరైన నాయకత్వం వహించిననాడు మనం చాలా స్పీడ్‌గా అభివృద్ధి కార్యక్రమాలు సాగించుకొంటామనే విశ్వాసం నాకుంది నేను ఎవరిని న్యూనత పర్చాలనే ఉద్దేశ్యం కాదు శ్రీకాకుళంజిల్లాలో గిరిజనుల విషయంలో సంజీవరెడ్డిగారు వచ్చారు ఏదో స్టేట్‌మెంట్ ఇచ్చారు దానిని సక్రమంగా చేయలేదు అని చెప్పారు సంజీవరెడ్డిగారు వెళ్లారు, అక్కడ చూశారు గిరిజనులను బాగుచేయాలని ఆయిన ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు దానిగురించి ఒక చర్య తీసుకొంటామని చెప్పారు వారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను అవకాశంగా తీసుకొని అక్కడి ప్రజలను రెచ్చగొట్టి—ప్రజలు ఆ భూములపై హక్కులు సంపాదించటానికి ప్రభుత్వందగ్గరకు కాగితాలు తీసుకువచ్చి, అవి జమిందార్లవి కావు, అవి భూస్వాములవి కావు, ఆ భూములు మావి అని వాదించి కోర్టుకు తీసుకుపోవటం మానేసి—సంజీవరెడ్డిగారు చెప్పారు కాబట్టి ప్రజలతో—మీరు యీ విధంగా దోపిడీ చేయండి, చేనులు కోయండి—అని చెప్పే కమ్యూనిస్టుల సంగతి ఏవిధంగా సమర్థిస్తారని అడుగుతున్నాను వాస్తవపరిస్థితి మధ్య పెట్టి ఉపన్యాసాలు చేయటం న్యాయం కాదు వాస్తవపరిస్థితులను, జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను మనం గుర్తించాలి కాంగ్రెస్ ప్రభుత్వంలో కొన్ని లోట్లు ఉండవచ్చును ఈనాడు మేము కాంగ్రెస్ చేస్తున్న కార్యక్రమాలలో కాంగ్రెస్ సిద్ధాంతాలు గురించి ఏమి చూపించటానికి ఒక్కరికి కూడ తాహతు లేదు కాని దురదృష్టవశాత్తు కొందరు ఉద్యోగస్థులు చేసిన కార్యక్రమాలవల్ల, దానిని సక్రమంగా అదుపులో పెట్టలేకపోవుటంవల్ల నిజంగా ఏదైనా చెడు పేరు వస్తున్నదంటే—అందుకు మేము కూడ బాధపడుతున్నాము రెండు మూడుసార్లు ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేశాము అందుకు ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కావాలి అని దానికి ఒక

కమిటీని వేశార నేను ఉద్యోగస్థులకు కూడ విజ్ఞప్తిచేస్తున్నాను, హెచ్చరిక చేస్తున్నాను—మీరు కూడ సక్రమమార్గంలో నడవాలి, ఈ దేశం మనది, మీరు ఉద్యోగం చేసిన, మేము శాసనసభ్యులముగా ఉన్నా, ఇంకొకరు ఏ కాలములో దున్నుకొన్నా,—యీ దేశాన్ని అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత మనపైన ఉన్నది అని గుర్తించుకోవాలి అని వారికి విజ్ఞప్తి చేస్తూ, హెచ్చరిక చేస్తున్నాను ఈ ఎడ్మినిస్ట్రేటివ్ రిఫాంమ్స్ జరిగిన తరువాత అసలు ఇతర పక్షాలకు పరిపాలన గురించి విమర్శించేందుకు తావు ఉండదని అనుకొంటున్నాను డెమాక్రసీలో ప్రతిపక్షాలు ఉండవలసినదే ప్రతిపక్షం లేకపోతే డెమాక్రసి ఏమవుతుందని బాధపడేవారిలో నేను ఒకడని అయితే కమ్యూనిస్టుపార్టీ మన దేశానికి మంచిది కాదు దీనివల్ల అనేక అనర్థాలు ఉన్నవి దానిలో గొప్ప వర్కర్స్ ఉన్నారు వెంకటేశ్వర్లుగారంటే నాకు చాలా అభిమానం ఈ పార్టీని మార్చి డెమాక్రటిక్ సిద్ధాంతంమీద ఏర్పాటుచేయాలి తాము ఏదో చెబుతుంటే, మేము ఏదో చేస్తున్నామని ప్రతిపక్షం చెప్పటం సరైనదికాదు మేము మొగల్ సామ్రాట్టులము కాదు, లేక చైనా కమ్యూనిస్టులు మావోలాంటి వారము కాదు మేము ప్రజలవద్దనుండి వస్తున్నాము ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రజలదగ్గరకు వెడుతున్నాము పొందూరు బై ఎలక్షన్ తర్వాత ప్రతిపక్షంవారు యీ నో-కాన్ఫిడెన్స్ మోషన్ విత్‌డ్రా చేసుకొంటారని అనుకొన్నాను ఇది పెద్దటెస్ట్, నో-కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చిన తర్వాత పొందూరు బై ఎలక్షన్ జరిగింది ఆ ఎలక్షన్‌లో ప్రజలు ఇచ్చిన తీర్పువల్ల వారు ఆ తీర్మానం విత్‌డ్రా చేసుకొని ఉండవలసినది గవర్నమెంట్ జీపులు తీసుకురావటంవల్ల కాంగ్రెస్‌కు వోట్లు వచ్చాయని మధ్య పెట్టి చెప్పటం మంచిదికాదు అదృష్టవశాత్తు మనకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంచి నాయకత్వం ఉన్నది బ్రహ్మానంద రెడ్డిగారు ఐరన్ మనిషి ఎవరు ఏమి చెప్పినా—ఆయన అనుకొన్న కార్యక్రమాలపట్ల జాగ్రత్తగా చేస్తున్న మనిషి మనకు దొరికారు దానిని వినియోగించుకొని, వచ్చే ఐదేండ్లలో మనం నాలుగవ పంచవర్ష ప్రణాళికద్వారా రైతాంగాన్ని బాగుచేసుకోవాలి దేశాన్ని అభివృద్ధి చేసుకోవాలి ఆహారసమస్య విషయంలో చాలా జాగ్రత్తఅయిన సలహాలు ఇచ్చి దేశాన్ని ముందుకు నడిపించుకోటానికి ప్రయత్నం చేయాలి అల్లరలకు అవకాశం ఇవ్వకూడదు ఆహార సమస్యతో మనం చెలగాటాలాడటం న్యాయం కాదు ప్రజలు అర్థం చేసుకొంటారు ప్రొహిబిషన్ విషయంలో ఆనాడు చెలగాటం ఆడి ప్రభుత్వాన్ని కొట్టామంటే—ప్రజలు తీర్పు ఇచ్చారు ఈ ఆహార సమస్య గురించి ప్రతిపక్షం సామాన్య ప్రజానీకాన్ని రేకెత్తించటం న్యాయం కాదు, సమంజసం కాదని నేను మరొకసారి ప్రతిపక్ష సభ్యులకు హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను వారు దేశంయొక్క క్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. కమ్యూనిస్టులకు యీ డెమాక్రసీమీద నమ్మకంలేదు, ఏదోవిధంగా వారు ప్రభుత్వంలోకివచ్చి, ప్రభుత్వం స్వాధీనం అయిన తర్వాత—స్వతంత్ర పార్టీవారుతాము అధికారంలోకివస్తే పన్నులుతీసివేసేటట్లుగానే—కమ్యూనిస్టులు ప్రజల వోట్లు వేసే హక్కు తీసివేస్తారనేది అందరికీ తెలుసు కాని అటువంటి పరిస్థితికి మాత్రం యీ దేశం ఒప్పుకోదు

మన భారత దేశంలో దరిద్రం ఉండవచ్చు విద్యలేకపోవచ్చు కాని విజ్ఞానం ఉన్నది ఈ దేశంలో నైతికశక్తి ఉన్నది దాని ద్వారా మనం స్వరాజ్యం సంపాదించాము ఆ నైతికశక్తిద్వారనే మనం వేసుకుంటున్న ప్లానులు కూడ అభివృద్ధి చేసుకుంటాము అనె విశ్వాసం ఉన్నది plan ఎందుకు అంటున్నారు 3 తయారు ప్లానులలో దేశంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినవా లేదా? ప్రతి ప్రాంతంలోన జరిగినవి అయితే గ్రామానికి వచ్చినదా రాదా అనేది question కాదు నాగార్జున సాగర్ ప్రాజెక్టు కడ తున్నారు అంటే అది శ్రీకాకుళం వ్యాకు ఉపయోగ పడక పోవచ్చు కాని 30 లక్షల ఎకరాల భూమి అక్కడ సాగు అవుతున్నది దాని క్రింద అంటే భారత దేశంలో ఉన్న ప్రతి ఒక్కడు గర్వించ వలసియున్నది ఇవ్వాళ ఆ Dam అవుతుంది రేపు ప్రొద్దున ఇంకొక కోట కట్టుకుంటాము మనం అందరము కూడ ఒకటే దృష్టిలో పెట్టుకోవాలి 35 పండ్లు 40 పండ్లు కత్తితో తుపాకితో పరిపాలన చెస్తున్న రష్యాలో కూడ యివ్వాళ ఆహార సమస్య పరిష్కారం కాలేదు కొన్ని చిక్కులు ఉన్నాయి ఎంత దరిద్ర పరిస్థితులలో మనకు స్వరాజ్యం వచ్చింది? దేశంలో తినడానికి తిండి లేని పరిస్థితులలో ఉన్నది చదువులేదు ఎక్కడ School లేదు కొన్ని వందల పండ్లు యితరుల పరిపాలన క్రింద నలిగి పోయినాము అటువంటిది యివ్వాళ ఈ stage కి వచ్చాము అంటే నిజంగా ప్రతి ఒక్కరము గర్వించాలి 15 పండ్లు ఒక మానవుని జీవితంలో పెద్దది అయి ఉండవచ్చు కాని ఒక దేశ జీవితంలో అవి సామాన్యమైన విషయమని మనం గమనించుకోవాలి నిజంగా ప్రతి భారతీయుడు గర్వించాలి స్వరాజ్యం వచ్చిన ఈ కొద్ది సంవత్సరాలలో యింత అభివృద్ధి పొందాము అంటే సామాన్యమైన విషయంకాదు ఇంకో 20 పండ్లు 30 పండ్లు కష్టపడి దేశంలో సంపూర్ణమైన ఆర్థిక స్వాతంత్ర్యం సంపాదించడానికి అవకాశం కలుగుతుంది భూస్వాములను వీళ్ళు వెంటవేస కొని పోతున్నారుఅని చెబుతున్నాను నాకు తెలుసు భూస్వాముల సంగతి మాకు కూడ అనుమానం ఉన్నది భూస్వాములు కొందరు, ధనవంతులుకొందరు ఈ కమ్యూనిస్టులకు లోపాయికారిగా డబ్బుయిచ్చి వాళ్ళచేత రెచ్చగొట్టించి మామీద వాళ్ళను వదేటప్పుడు మళ్ళీ మమ్మల్ని కాయడానికి గొడుగులు వేసుకొని మాదగ్గరకు వస్తున్న సంగతి మాకుతెలుసు ఈ నాడు దేశంలో కేవలం వ్యవసాయ భూములే కాదు పట్టణాలలో ఉన్న ఆస్తులు, బ్యాంకులలో ఉన్న డబ్బు అన్నీ కూడ పరిమితం చేయాలని అఖిల భారత కాంగ్రెసు తీర్మానం చేసిన విషయంకూడా ఎవరూ మరచి పోవడానికి వీలులేదు దానిని యివ్వాళ కాకపోతే 10 ళ్ళ నాకైనా అమలు పెడతాము జమీందారులను మహారాజులను చక్రవర్తులను అందరినీ తీసిపారేసింది కాంగ్రెసుగాని మరొకటి కాదు నాకుతెలుసు స్వతంత్రపార్టీకి భవిష్యత్తు లేదు స్వతంత్రపార్టీ నిలవదు అందుకనివారు ఎన్ని తిట్టినా వారిని తిట్టదలచుకోలేదు వాళ్లు ఎవేళ కాంగ్రెసులో చేరుతారోనని వారిని తిట్టదలచుకోలేదు కమ్యూనిస్టులకు మాత్రం నేను హెచ్చరికచేస్తున్నాను ఇప్పటికైనా వారి మతాన్ని మార్చుకోమని నాగిరెడ్డిగారికి చెపుతున్నాను మా రాజకీయ విజ్ఞానాన్ని వారు చూడదలచుకొంటే మేము చూపిస్తాముఅని గట్టిగా చెపుతున్నాను దేశంలో

ఎం ఫొటోలు లేవా? లేపోతే నాగిరెడ్డిగారి ఫొటో అక్కడ పెట్టుకొని ఊరేగింపు చేయకూడదా? ఎవరో మావో మనకు పరమ శత్రువు దేశద్రోహి అయి దేశానికి మనకు అన్యాయం చేసి, మన స్నేహాన్ని సంపాదించి మనకు మిత్రద్రోహం చేసినవాడి ఫొటో పేపర్లో న్యాస్తుంచే ప్రతి ఒక భారతీయుని యొక్క రక్తం ఏ విధంగా ఉడికిందో నాగిరెడ్డిగారికి ఈ వేళ తెలిసేదు 1952 లో తెలుసుకుంటేసి మనవి చేస్తున్నాను ఇందాక లచ్చన్నగారు రాధాకృష్ణన్ గారి ఉపన్యాసం చదివారు రాధాకృష్ణన్ గారి ఉపన్యాసం public life లో ఉన్న ప్రతి ఒక్కడికి వర్తిస్తుంది అన్నారు ఒక్క కాంగ్రెసు వాడే కాదు శాసన సభ్యుడు అయిన వాడు public field లోకి వచ్చిన ప్రతి పెద్దమనిషిని, గుండెల మీద చెయ్యి వేసుకొని అందరిని విచారణ సాగించడానికి ప్రయత్నం చేద్దాము దానిలో తప్పు ఏమీ లేదు ప్రజలు మనలను నమ్మి యిక్కడ కూర్చో పెట్టిన తరువాత మనం తప్పు చేయడం తప్పేనని వారు చెప్పారు public lifeలో ప్రతి ఒక్కరు కూడ జాగ్రత్తగా వుండాలని చెప్పారు ఇదే కాంగ్రెసు వాళ్ళను ఆయన తిట్టారు అని లచ్చన్నగారు ఇంకో అపార్థం చెప్పారు పేపర్ లో ఉన్నది అందము చదివాము public life లో వాళ్ళు వీళ్ళు అనడానికి వీలులేదు ఉన్న వాళ్ళందరము కూడ జాగ్రత్తగానే ఉండాలి సంపిరయ్యగారిని తీసివేసి మిత్రులు నాగిరెడ్డిగారు యిప్పుడు నాయకత్వం వహించారు చాల సంతోషం నాగిరెడ్డిగారు తప్పకుండా తను policy ని మార్చుకొని ఆ చైనా వాళ్ళకు good bye చెప్పి యింకొక పార్టి పెట్టి లేక యింకో democratic party పెట్టినా చాలసంతోషం నాగిరెడ్డిగారుఅంటే నాకు ఉన్న వాళ్ళందరిలోకంటె పెద్ద అభిమానం ఆయన first class అయిన ఉపన్యాసాలు చెప్పడమే కాకుండా house లో life ను create చేసే మనిషి ఆయన అందులో పడిపోయినారు అంటే ఎంతో విచారిస్తున్నాను అందువల్ల నేను వారిని మనవి చేస్తున్నాను ఈ Communist party ని wind up చేయండి దేశాన్ని ముందుకు తీసుకు పోదాము దేశద్రోహకరమైన ఈ పార్టి మన దేశానికి పనికిరాదని మనవి చేస్తూ యిప్పటి కైనా మించిపోలేదు, వారి no confidenc motion ను withdraw చేసుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను

మిస్టర్ స్పీకర్ — మాట్లాడ దలచుకొన్న సభ్యులు చాలమంది ఉన్నారు వ్యవధి లేదు 45 నిమిషాలుఉన్నది చాలమంది Opposition party నాయకులు మాట్లాడ దలచుకొన్నారు Time లేదు కాబట్టి ఈ రోజు సాయంత్రం మరల 3 గంటలనుండి 5 గంటలవరకు సభసమావేశం అవుతుందని మీకందరికి తెలియ జేస్తున్నాను

శ్రీ ఎస్ వేమయ్య —అధ్యక్షా, ప్రతి పక్షాలు ప్రతిపాదించిన విశ్వాస రాహిత్య తీర్మానం శాసన సభముందు వచ్చింది ప్రభుత్వం మీద ఏదో రాజకీయ ప్రాబల్యం సంపాదించుకోడానికి లేక తిట్టడానికి గాని దీనిని సాధనగా ఉప యోగించుకొని శాసన సభ ఎదుట తీసుకువచ్చారు అని చెప్పడం న్యాయం కాదు ప్రభుత్వం చేసేపనులు, ప్రభుత్వం అవలంబించే విధానాలవల్లనే ప్రధానంగా ఈ అవిశ్వాస తీర్మానం ఈ సభముందు రావడం సంభవించింది. ప్రభుత్వం ఏ

ఏ విధానాలు అయితే అవలంబిస్తున్నదో ఆ విధానాలు అన్నీ ప్రజా వ్యతిరేక విధానాలుగాను, సామాన్య ప్రజలకు కనీసం తిండిగింజలు లభించకుండా పోయే పరిస్థితి రావడం, ఆ తిండి గింజ పెట్టమని అడిగే ప్రజల మీద ప్రభుత్వం అవలంబించే విధానం చాల రాక్షస ప్రవృత్తిగా కూడ కనబడుతున్నది. ఇది సామాన్యంగా జరిగినటువంటి ఘటనలు. ఇప్పుడు మిత్రులు చెప్పేటటువంటి అనేక విషయాలు తీసుకొన్నట్లయితే ప్రభుత్వం అవలంబించేటి ఇటువంటి విధానాం. ముఖ్యంగా ఆహార సమస్య మీద ఈ ప్రభుత్వం అవలంబించిన విధానం ఏ విధంగా విఫలం అవుతున్నదో మనకు స్పష్టంగా ఈ ఘటనలన్నీ తెలియజేస్తున్నాయి. కాని దాని కంటె కూడ యిది కృత్రిమంగా నిర్మించబడినటువంటిది. ఈ కరువు Stocks పెట్టుకొని కూడ ధాన్యం లేనటువంటి పరిస్థితి మిగులు రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఈ విధానాన్ని సహించడానికి వీలులేదు. ప్రభుత్వం ముఖ్యంగా ఆహారమంత్రి ఈ విషయంలో తప్పకుండా resign చేయవలసిన పరిస్థితి ఉన్నదని నేను గట్టిగా చెపుతున్నాను. ప్రభుత్వం నిర్ణయించిన ధరలు ఉన్నాయి. కంట్రోలు ధరలు పెట్టకపూర్వం ధాన్యం బాగా దొరుకుతున్నాయి. 50, 60 నయాపైసలకు నెల్లూరు పట్టణంలో బియ్యం దొరుకుతున్నాయి. ఎప్పుడైతే ధరలు నిర్ణయించారో అప్పుడు ఒక కిలో 80 నయాపైసలు, 90 నయాపైసలు ఒక రూపాయి వరకు ధర పెరిగింది. ప్రభుత్వం యొక్క విధానంలోనే ఈ లోటు మనకు స్పష్టంగా కనబడుతున్నది. ఈ విధానాలు మార్చుకొనే నిమిత్తం సరైనటువంటి విధానాలు అవలంబించి సామాన్యమైన కార్మికులు, చిన్న చిన్న ఉద్యోగస్థులు, చిన్న వ్యాపారస్థులు, చేనేత కార్మికులు, వ్యవసాయ కార్మికులు గనులలోను వగైరా పని చేసేవారు అనుభవించే యమయాతన, తిండిగింజలు దొరకకుండా పోయే ఈ బాధను కనీసం వ్యక్తపరచుకొని తిండిగింజలు అడిగినటువంటి వారిని తుపాకి గుండ్లతో జవాబు చెప్పిన ప్రభుత్వం మీద ఈ విశ్వాస రాహిత్య తీర్మానం రావడం అంటె ఆశ్చర్యం ఏమీలేదు.

(Mr. Deputy Speaker in the Chair)

అనకు తాను తెచ్చుకొన్నటువంటిది ఈ తీర్మానాన్ని వారు తమ పద్ధతులను మార్చుకొని ప్రజాబాహుళ్యానికి అనుగుణమైన విధానాన్ని అవలంబించి ప్రజలను రక్షించాల్సిన బాధ్యత స్వీకరించడానికి ఈ తీర్మానం తీసుకురాబడింది. కాని మరొక విధంగా రాజకీయ ప్రాబల్యం కోసం తీసుకురాబడలేదు. Red-tapism ఉన్నది. కొన్ని కేసులు స్వయంగా నాకు తెలుసు. Bonus గాని, Provident fund గాని pending గా ఉన్నట్లయితే ఆ మనిషి చచ్చిపోయేంత వరకురాదు. ఈ మధ్య నేను రెండు మూడు సంవత్సరాలనుంచి deal చేస్తున్నాను. ఆ మనిషి చచ్చిపోయాడు. Still under consideration అని జవాబు వచ్చినది. అంతేకాదు. మన Table మీద పెట్టిన పుస్తకాలు ఉన్నాయి. 8 పుస్తకాలు Table మీద పెట్టారు. Municipal Administration reports 56 సంవత్సరం పెట్టాల్సిన reports 4 సంవత్సరాల పుస్తకాలు 56-57 మొదలుకొని 61-62 వరకు యిక్కడ పెట్టారు. ఎంత ఆలస్యమో! Redtapism ఏవిధంగా ప్రబలంగా ఉన్నదో Table మీద పెట్టిన పుస్తకాలే స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

అంతేకాదు హరిజనులు, హరిజనులు అని వారిపై ఎంతో ప్రేమ వొలకబోస్తున్నట్లుగా యీ కాంగ్రెసు ప్రభుత్వం మాట్లాడడం కద్దు. పత్రికలలో అనేక పైలట్ స్కీమ్సుగూర్చి వ్రాస్తూవుంటారు, చెబుతూ వుంటారు. ఇళ్లు కట్టుకొడానికి ఇళ్ల స్థలాలు, మంచినీటి బావులు ఉద్యోగాలలో రిజర్వేషన్స్ వీటిగూర్చి చెబుతూ వుంటారు. ఒక్క ఉద్యోగాలలో రిజర్వేషన్స్ గూర్చి చూడండి, పరిస్థితి ఏ విధంగా వున్నదో తెలుస్తుంది. ఇక్కడ మనముందు ప్రశ్నలు వస్తూ వుంటాయి. నిన్న టేబుల్‌పై పెట్టారు 21 మందికంటే ఎక్కువ ఆ కేడర్ లేరని. కాని, యీమధ్య 559 జి. ఓ. కు సంబంధించి ఆ రూల్సు అమెండుచేసి హరిజనులకు, యితర బాక్‌వర్డ్ క్లాసెస్‌కు యివ్వాలి అన్నారు. అమెండు చేశారా? అమెండు చేసినచోట యిచ్చారా? అమలు జరుపలేదు. హరిజనులపై ప్రేమ ఆ విధంగా చూపిస్తున్నారు. సెక్రెటరీస్ స్థాయిలో యీ రూల్సు అమెండు చేశారా, ఇంప్లిమెంట్ చేశారా? లేదు. చేయబోగా—నేను వ్రాశాను, ఛీఫ్ సెక్రెటరీగారికి నాకు జవాబు వచ్చింది—అసిస్టెంటు సెక్రెటరీస్, డెప్యూటీ సెక్రెటరీస్ స్థాయిలో రూల్సు అమెండు చేశామని, కాని తగిన వారు ఎవరూ లేరని అన్నారు. సెక్రెటేరియట్‌లో వున్నారని స్పష్టంగా నాకు తెలుసు. ఈ జవాబుచూసి నేను చాలా ఆశ్చర్యపోయాను. ఇంత ఇన్‌కరెక్ట్ రిపోర్టులు వస్తున్నాయి. శాసనసభలో యీ ఉదయం జరిగినట్లుగా, వాస్తవానికి విరుద్ధమైన రిపోర్టులు, సంజాయిషీలు వ్రాతపూర్వకంగా యిచ్చే జవాబులు వుంటున్నాయి. చాలా నిర్లక్ష్యంగా వస్తున్నాయి జవాబులు. అందుకు రైవ్ అయి తగినవున్న కాండెడేట్సు లేరు అన్నారు మొదట. అంతటితో అయిపోలేదు. మరల మాసంరోజులు పోయిన తర్వాత మరో జవాబు వచ్చింది. ఇద్దరు మాత్రం వున్నారు అన్నారు ఆ జవాబులో. మొదట యిచ్చిన ఇన్‌ఫర్మేషన్ మోడిఫై చేసుకోవాలి అన్నారు. ఆచరణలో యీవిధంగా జరుగుతున్నది. హరిజనులపై చాలా ప్రేమ, అభిమానం వున్నట్లుగా మాట్లాడతారు. సర్వీస్ కమిషన్ మెంబర్‌షిప్ హరిజనుడికి యిస్తామని దానిని ప్రెసిడెంటుగా పెట్టారు. ఇప్పుడు ఎందుకు యివ్వడంలేదు. హరిజన మినిస్టర్ అని ఊరిస్తున్నారు. లోబరచుకునే విధానంతప్ప సమస్యను పరిష్కరించడానికిమాత్రం ప్రయత్నించడం లేదని మనవిజేస్తున్నాను.

అలాగే యీనాటి ముఖ్యమైన సమస్య ఆహార సమస్య. దీనిని పరిష్కరించడానికి అనేకమైన విధానాలలో ఒకటి భూసంస్కరణలను అమలు జరుపకపోయినా బంజరుభూములనైనా పంచిపెడతారా? మన రాష్ట్రంలోనే 15 లక్షల ఎకరాలవరకు బంజరుభూమి వున్నప్పుడు ఎందుకని పంచడానికి పూనుకోవడం లేదు? పంచకపోగా, సాగుచేసుకుంటున్న వ్యవసాయ కార్మికులను భూముల నుండి తొలగించడానికికూడా పూనుకుంటున్నది యీ ప్రభుత్వం. ఇది ఆహార సమస్యను పరిష్కరించడానికి తోడ్పడుతుందా? అని నేను మీద్వారా ప్రభుత్వమును అడుగుతున్నాను. ఈనాడు 50 సంవత్సరాలనుండి సాగుచేసుకుంటున్నవారు వున్నారు. వారంతా పేదలు. మా నెల్లూరు జిల్లాలో 12 వేల ఎకరాలు సాగుక్రింద వున్నది. ఎకరానికి 1200 దాకా వారిపై అపరాధాలు

విధిస్తున్నారు ఇర్రెగ్యులర్ ఇర్రిగేషన్ అంటున్నారు 419 జి ఒ వున్నది కలెక్టర్లయొక్క డిస్క్రిషన్‌కూడా తీసివేసి చాలా అక్రమంగా ప్రవర్తిస్తున్నారు. మరొకప్రక్క ధాన్యం ఉత్పత్తి ఎక్కువ కావాలంటున్నారు సాగుచేసుకొనే పేదలను భూమిపైనుండి తొలగించి లక్షల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తికి అవరోధం కల్పిస్తున్నారు ఈ 419 జి ఒ ను పెద్దపెద్ద పట్టాదార్లపై గాకుండా చిన్నచిన్న వ్యవసాయ కార్మికులపైమాత్రం ఆయుధంగా ఉపయోగిస్తున్నారు ఇదిగనుక ప్రయోగించకపోయినట్లయితే ఆహార ధాన్యాల ఉత్పత్తి ఇంకా ఎంతో దోహదం జరిగివుండేదని మనవిజేస్తున్నాను ఈ జి ఒ ను తప్పకుండా విరమించుకోవాలి వెంటనే బంజరు భూములలో సాగుచేస్తున్న వ్యవసాయ కార్మికులకు పట్టాలు యివ్వాలని, అందుకు స్పెషల్ స్టాఫ్‌ను వెయ్యాలని మనవి జేస్తున్నాను అంతేకాదు విశాఖపట్నం జిల్లాలోని నరిసీపట్నం ప్రాంతంలో అనేకమంది పేదలు సాగుచేస్తున్నారు అక్కడ వారిని ఎవిక్ట్ చెయడానికి ప్రయత్నిస్తున్నారు నా దగ్గరవున్న యీ కాగితాలు, ఫోటోలు సభ్యులంతా అధ్యక్షులవారిద్వారా చూడవచ్చు అక్కడ జరిగిన ఘోరం అంతా మీకు తెలుస్తుంది పంట సిద్ధమై, పదిహేను రోజులలో చేతికివచ్చే సమయంలో ఎవిక్షన్ నియమం పేరుతో ఆ పైరునంతా పశువులచేత మేపించారు, కోయించేశారు కావాలంటె పంటను ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవచ్చుగదా, కనీసం వారు కలెక్టరుకు అపీలు చేసుకునేటైము వున్నదిగదా ఆ టైము అయ్యేవరకు ఆగవచ్చునుగదా పదిహేను రోజులలో చేతికి రానున్న పంటను నాశనంచేసే యీ ప్రభుత్వ విధానాలను సరకంగా సమర్థించమంటారు? వీరు అవలంబిస్తున్న యిటువంటి విధానాలవలననే యీ అవిశ్వాసతీర్మానం తీసుకు రాబడిందని మనవిజేస్తున్నాను, ధాన్యం వున్నచోట ఆర్టిఫిషియల్ స్కేర్సిటీ సృష్టిస్తున్నారు నిర్మల్, మార్కాపురం, గుంతకల్లు మొదలైనచోట్ల కాల్పులు జరిపారు అంతేగాక నెల్లూరు, పూడి మొదలైనచోట్ల అరెస్టులు తీవ్రంగా జరిగాయి ఎవరిని అరెస్టు చేస్తున్నారు? స్టాకు పెట్టుకుని, డిక్లరేషన్ యివ్వకుండా అడ్డుపడే పెద్దపెద్ద స్టాకిస్టులపై ఏమీ చర్య తీసుకోవడంలేదు నెల్లూరులో ఒక కిలో ఎక్కువ ధరకు అమ్మాడని పట్టుకున్నామని అన్నారు ఒకటి, రెండు కిలోలు యిటువంటి చిన్నచిన్న వర్తకులమీద తప్ప పెద్దపెద్ద స్టాకిస్టులను, లాండ్ లార్డులను మాత్రం ఏమీచేయరు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరు యీ ప్రభుత్వం మిదుమిక్కిలి వారికి అండగా వుండి పేద ప్రజలు, చిన్నచిన్న ఉద్యోగులు, కార్మికులు వారిపైమాత్రం యీ ఆయుధాన్ని ఉపయోగిస్తున్నది నరిసీపట్నంలో జరిగిన సంఘటనకు సంబంధించి నా వద్ద ఫోటోలు కూడా వున్నాయి ఏ విధంగా వారు అక్కడ ప్రవర్తించారో గమనించవచ్చు వారు అవలంబించే విధానాలవలననే యిటువంటి పరిస్థితి తీసుకువచ్చారుతప్ప మరొకటి కాదని మనవిజేస్తున్నాను కమ్యూనిస్టు రైలు ఎక్కితే చనిపోతాడు అని వెంగళరావుగారు చెప్పారు ఎగబడి వెడుతున్నామన్నారు చచ్చిపోవడానికి మాత్రం వెళ్లడంలేదని, అదేమీ జరగదని నేను చెబుతున్నాను గుంటూరులో బ్రహ్మాండంగా జరుపుకున్నామన్నారు విదేశాలనుండికాదు, మేము వసూలు చేసినది చిన్నచిన్న కార్మికులనుండి, పేదలనుండి చందాలరూపంలో వసూలు

చేసినవి వారిలాగా బ్లాక్‌మార్కెటీర్స్‌నుండి, కంట్రాక్టర్సునుండి వసూలుచేసి, ప్రభుత్వ యంత్రాంగాన్ని కేంద్రీకరింపచేసి డబ్బును దుర్వినియోగం చేయలేదు రెండవది—విదేశాలనుండే గనుక మాకు డబ్బు వచ్చినట్లయితే యీ ప్రభుత్వం అసమర్ధతతప్ప మరొకటి కాదు ఏమి చేస్తున్నది యీ ప్రభుత్వం ? అని నేను ఖచ్చితంగా అడుగుతున్నాను ఈ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలే యీ అవిశ్వాస తీర్మానానికి కారణం ఇప్పుడైనా నిద్రపోతున్న యీ ప్రభుత్వం లేచి కూర్చుని ప్రజానుకూలమైన విధానాలను అమలుజరపడానికి పూనుకుంటుందనే ఉద్దేశంతో యీ తీర్మానమును మేము తీసుకువస్తున్నాము ఇది యీ ప్రభుత్వాన్ని బాగుపరచడానికేనని, దీనివలన ప్రభుత్వం చెడపోదని, బాగుపడడానికే యిది ఉపయోగపడుతుందని మనవిజేస్తూ సెలవు తీసుకుంటున్నాను

Sri C D Naidu — Mr Speaker, Sir, the no-confidence motion moved by us, the Opposition, is really the clear expression of the opinion and the will of the public of Andhra Pradesh I rise before you and add my voice to the Opposition to ask this Government to offer an explanation for the serious situation that is going on in our State and in the country also I know they cannot offer any sustainable or convincing explanation, for the reason that this crisis is caused only on account of their faults, failures and defects

The primary and the foremost duty and responsibility of any Government is to guarantee food for the people, which is very necessary and essential for their sustenance and existence The greatest problem that is facing our country to-day is hunger and long and prolonged queues has become the order of the day It is very pathetic to see the plight of the people in the streets forming queues, very lengthy queues, consisting of thousands of people, men, women, boys and girls, and staying there for six to seven hours every day, leaving even their coolies The queue consists of common men who cannot afford to stand there for so long hours and, in fact, this procedure of waiting in the queue every day from 8 a m to 12 noon is going on in every town even from the villagers, the non-agricultural coolies People are floating to the towns to form into queues and to stand there for long hours losing even their cooly, that is the real situation We cannot be blind to facts, we cannot be blind to truth After all, the stage has come when we have to realise that the people are actually suffering every day, every minute, for want of food

This situation has happened in a very normal period—absolutely in the country there is no war and there is no famine—and the Congress Government is very consistently ruling this nation for the past 17 years and this has happened after a period of 3½ five-year plans, very mighty plans with mighty targets and having spent very collosal sums raised all through heavy taxation and making the country indebted to the largest extent "The king does no wrong" was the conception of the mediaeval times, but here the king does all the wrong but throws the blame on others As rulers they are, they should be made to bear the burden and the blame too The Congress policies, their theoretical and uneconomical plans, their extravagence, etc, are the causes for creating this crisis in the country Therefore, it is right time when

they should realise, if they are capable of any realisation, their own failures and defects and resign accepting their defeat If they do not resign, they exist, they might exist further, but I am sure, they have no moral existence and absolutely there is no satisfaction even in such existence.

Economic planning is very much in the wrong, spending should be productive and this kind of planning has enriched only the anti-social elements and not developed our nation In the first and second five-year plans, Rs 2,000 crores was spent in agricultural development In the third plan, more stress was made for the development of agriculture, but the production has remained the same and there is absolutely no appreciable increase for the money spent with reference to the increase of population by 2 3 to 2 4 every year in this country The production figures are

1960/61	80 87 million tons	
1961/62	81 04	,,
1962/63	78 77	,, (set-back by 3)
1963/64	82 00	,, expected

Therefore, you will have understood how these 3½ five year plans have failed to improve the country and to feed the people There are Chief Ministers' Conferences and Food Ministers' Conferences going on Why should they hide the truth and the facts ? Planning should be revised and rectified and it should be practical, and not theoretical The Planning Commission has become a white elephant which would eat away the nation in a few years more, that is the conception of any great economist of any country "Produce or perish" should be the order of the day To produce more, the Government should work with zeal and will and give top priority to minor irrigation, rural electrification, equip the farmer with better fertilizers good seeds and crop insurance and bring more land into cultivation Now, as it is, there is only 65 to 70% of the land being cultivated and it is very desirable that more land is brought into cultivation

I may recall here the words of the late Jawaharlal Nehru "If we fail on the food front, these plans are of no avail" There are also number of defects in trying to meet the crisis that is created by the Government itself They have introduced controls They have passed jungle of laws, Grain Control Order, Licensing Order, Essential Good Order, Ordinance which prohibits, I mean, any kind of trader from doing his trade They have introduced controls It is our past experience that black-marketing and corruption are the by-products of these controls After all, we should at least be guided by our own experiences in the past Therefore, in distributing these centres, monopoly should not be given only to a very selected favourite people and favourite organisations but more rice depots should be opened in every town and the licensing dealers also should be encouraged to do this because we have passed enough orders and we have got the capacity, if the Government has got the capacity to implement it, there is absolutely no fear in trying to encourage the dealers who are also licence holders

There is one more aspect which not only this Government but the whole Central Government has to take note of, that is, to curb the inflationary tendencies by stopping the excessive supply of money While in 1951/52 the money in the circulation was Rs 1,848 crores, in 1964 it is Rs 3 834 crores The value of the rupee is reduced to 17 nP and, therefore, the prices of all articles have abnormally gone up This economic element has to be understood not only by the Government and by every Minister but by every member and every citizen of this country and they must work to uplift the country economically

Democracy is a strange thing, as we see in our country The political party and the Government are one and the same thing also in our State I could give examples Many were given by the Opposition members I would only state very briefly The Guntur A I C C session and the Congress boss calling the conference of Government Secretaries are two ideal examples that can be said that the Government and the Congress party are one and the same in our State

Corruption is a charge and it is a great charge too, with reference to all departments There is corruption in Medical, Prohibition, Engineering Police and every other department but there is what is called top class corruption committed by top class men which should be detected and punished Recently I saw in the Indian Express a case where a ward boy in a hospital having taken one rupee for permitting to see an inpatient was watched and trapped by the C I D and was convicted for three months

That is no way of dealing with corruption The top-class man must be trapped, must be convicted and punished, he must go down from top-class to bottom-class If a ward boy is convicted for an offence of corruption of a rupee or two, it is an absolute fraud

About favouritism, I would advise the Government not to pass G Os for individual cases G Os are meant only for the benefit of a community or a class of people and not for the benefit of an individual Therefore, Government should always be guided to bring in G Os for the benefit of community as a whole or class of people

In regard to red-tapism, long delays are being caused This is accepted by all—by all members of the Assembly and the Government also admits delays now and then Recently, I remember to have seen in the papers that on the spot decisions would be taken by the Government It was already six or seven months since that statement was published in papers Many problems can be decided on the spot, if they are good for the community Therefore, I would urge that on the spot decisions should be taken whenever the good of the people is involved

On the question of wastage, the reports of the Public Accounts Committee and the Estimates Committee should guide the Government in reducing the wastage Those Committees and the members of those committees, to whichever party they might belong, are interested in the people at large These reports indicate the wastage that is being caused by the Government I suggest the Government should

not ignore the recommendations of those committees, but should take them sincerely and try to reduce the wastage

There is also discrimination Very recently, it was on the 16th of this month I think, throughout the State there was hunger strike by the employees of the Telephone Department Their grievance might relate to Rs 3 or Rs 5 or this or that But the assurance given by the Minister for Power and Irrigation, as it was represented to me, was that he would look into the grievances On the strength of that assurance, they called off the strike Later, these assurances were not at all given effect to The result now is they have gone on hunger-strike, because, the assurance that was given by a responsible Minister was not accepted by the Government and it was not implemented Let them therefore sit and think for five minutes and go into the matter and understand the real situation and see why there has been so much dissatisfaction When there is such dissatisfaction amongst all sections of people and all sections of society, Government is not worth any more stay, "Quit" is the demand of the people

In conclusion, Sir, by the Government not serving the first and foremost needs of life of the people, they have done the worst to the people

శ్రీ టి వి రాఘవులు (గోపాలపురం) —అధ్యక్షా, శాసన సభలో ప్రభుత్వం మీద అవిశ్వాసం ప్రకటించడానికి తీర్మానం తెచ్చిన ప్రతిపక్షం వారికి కూడా ప్రభుత్వం పడిపోతుందనే ఆశ లేదు అయినప్పటికిని వారు ప్రజానీకానికందరికి సంబంధించినంత ముఖ్యమైన సమస్య ఆహార ధరవరలను గురించి అందులోని క్లిష్ట పరిస్థితిని గురించి తెలియ చేయడానికి మాత్రమే ఉద్దేశించాము సదుద్దేశంతో ప్రజా సేవ చేయాలని దీక్షతో ఒక భాగంగా, ప్రజాస్వామికంలో ఈ శాసన సభలో మాకు ఉన్న హక్కులను పురస్కరించుకుని చేస్తున్నట్లు వారు చెప్పారు కాని వారి ఉపన్యాసాల ధోరణి చూస్తే ఇంత వరకు తేలిన సారాంశము ఏమిటంటే రాజకీయ ప్రయోజనాలు సిద్ధించడం కోసం ప్రజలలో ముఖ్యంగా అమాయకులైన ప్రజలలో, ప్రస్తుత పరిస్థితులను మసిపూసి మారేడుకాయ చేసి వారికి అసంతృప్తి రేకెత్తించి ఆ రకంగా వారిలో పలుకుబడి సంపాదించడం ప్రయోజనంగా పెట్టుకుని చేస్తున్నారని అనిపిస్తుంది ఈ సమస్య చాలా గడ్డు సమస్య అనేది వారు చెప్పడమే కాదు—లోకంలోని వారందరికి తెలుసు, రాజేంద్రప్రసాద్ గారు, కిద్వాయిగారు పాటిల్ గారు మొదలైన వారందరి కాలం నుంచి ఇప్పటి వరకు ఆహార సమస్య ఇంతగడ్డు సమస్య అనేది గుర్తించి దానికి కావలసిన తరుణోపాయంగా రక రకాలైన సాధనలు చేస్తున్న విషయం మనకందరకు తెలుసు, కేవలం ఇప్పుడే పుట్టి చేతిలో పడిన పిల్లవాడు మొదలుకుని కాటికిపయనం సాగించుటకు సిద్ధంగా ఉన్న వృద్ధుడు వరకు లక్షాధికారి మొదట భిక్షాధికారి వరకు ఆహారం ఎంత అవసరమనే విషయంలో ఏమీ వివాదం లేదు ఈ సమస్య అనుకున్నంత తేలికగా పరిష్కరించబడేది కాదని అందరము గ్రహించాలి ఒక రకంగా చూస్తే దీర్ఘకాలంగా వస్తున్న రోగమా అనిపిస్తుంది, జాడ్యమా అనిపిస్తుంది ఒక్క రోజున వచ్చిన వ్యవహారం కాదు, ఒక్క మన దేశానికి సంబంధించిన వ్యవహారం

కాము, ప్రపంచానికి సంబంధించిన వ్యవహారం, freedom from want అనేది యునైటెడ్ నేషన్స్ ఛార్టరులో ఒక ఆశయంగా సాధించవలసిన లక్ష్యంగా పెట్టుకున్నాము మన దేశంలోని పరిస్థితులలో వచ్చిన ఇబ్బందులను అన్ని గమనించాలి. వాటిని విస్మరించి మరుగుకు త్రోసి ప్రజలలో ఉన్న ఇబ్బందిని గోరంతలు కొండతలు చేసి చెప్పడం భావ్యంకాదు సమగ్రమైన దృష్టి కాదని సవినయంగా మనవి చెస్తున్నాను ఈ సమస్య పట్ల ప్రదర్శించవలసిన సమగ్ర దృక్పథం వారికి లేదు, పాక్షిక దృక్పథంతోనే చెబుతున్నారు ఎవరికి వారు విడదీసే సమస్యగా చెబుతున్నారు తప్ప సమగ్రమైన వ్యవహారంగా దీనిని ఆలోచించి ప్రభుత్వం చేసే చర్యలను ఎంతవరకు న్యాయమైనవి, ఎంతవరకు కావు అనే సంగతి విమర్శ చేసి ఉంటే—సహేతుకమైన విమర్శ చేసి ఉంటే—నేను చాలా సంతోషించే వాడిని శాస్త్రీయంగా ఆలోచించుకుందాము ఒక నిముషము, మనం ప్రణాళికా బద్ధమైన ప్రగతి సాధించాలని ఆహార సమస్యను ఎదుర్కోవాలని ప్రణాళికలు ప్రారంభించి ఇంతవరకు సాధించిన వ్యవహారలను అంకెలలో వేసి జ్ఞాపకం చేసుకుందాము మనం పుట్టినప్పుడు స్వరాజ్యం వచ్చినపుడు దేశం విభాగం జరిగిన ఫలితంగా ఆనాడు యుద్ధంవల్ల వచ్చిన పరిస్థితులు ఫలితంగా లోటులో పుట్టాము, చెంబు పట్టుకొని begging bowl తో—మాకు అన్నంలోటయింది పెట్టండి, గోధుమలను ఇవ్వండి అని అమెరికాలో అడిగిన రోజులున్నాయి. ఆ పరిస్థితిలో పుట్టిన భారత స్వాతంత్ర్యం తరువాత ఇంతవరకు తీసుకురావడానికి ఆహోరాత్రులు నిర్విరామంగా కృషిచేసిన వ్యవహారం — ప్రణాళికలో వ్యవసాయానికి, నీటి పారుదలకు, విత్తనాలకు, ఎరువుల సప్లైకి వివిధ కార్యక్రమాలపట్ల ప్రభుత్వం ఆసక్తి చూపలేదు అనడానికి అంకెలు జ్ఞాపకం చేస్తాను వ్యవధి స్వల్పంగా ఉందికాబట్టి, బాగా ఆలోచించినట్లయితే ఇది ఉత్పత్తికి సంబంధించిన ప్రశ్న This is a problem one of production and productivity ఎకరానికి ఎంత హెచ్చుగా పండించగలము, ఎంత హెచ్చుగా పండించాము అనే వ్యవహారం ఒక్క రోజులో పరిష్కరించే సమస్య కాదు అది దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం శ్రద్ధగా ఈ సమస్యపట్ల ఆలోచన చేసినదా, కృషి చేసినదా, లేక నిద్రపోతోందా అనే సంగతి చూస్తే ప్రణాళికలలో వ్యవసాయానికి ఎంత కేటాయించారు, ఈ లక్ష్యాలు ఎంతవరకు సాధించారో చూడవలసి వుంటుంది ఆ రకమైన సమీక్ష ప్రతిపక్షంలోని సభ్యులు చేయకపోవడం చాలా శోచనీయమని మనవిచేస్తున్నాను మొట్టమొదటి ప్రణాళికలో 291 కోట్లు రూపాయలు ఖర్చు చేయబడింది 54 మిలియన్ల టన్నుల నుండి 66 మిలియన్ల టన్నులవరకు ఆహారోత్పత్తి పెరిగినట్లు తెలుస్తున్నది రెండవ ప్రణాళికలో 600 కోట్లకు పెరిగింది, 78 మిలియన్ల టన్నులవరకు పెరిగింది ఆ రకంగా ఆహారం పేరుమీద ఇప్పటికి 24 వందల కోట్ల రూపాయిలు వ్యయమైనట్లు అందులో 800 కోట్లు staff మీద ఖర్చు అయినట్లు ప్రతినిత్యం విమర్శ చేసేవారు, రంధ్రాన్వేషణబుద్ధితో ప్రతినిత్యం ఆలోచించి స్వరాజ్య పత్రికలో కూడా వ్రాస్తున్నారు 2400 కోట్ల రూపాయిలు ఆహారంమీద వెచ్చిస్తూ, ఇతర రాష్ట్రాలనుంచి అప్పులు తెచ్చుకుంటూ దయా దాక్షిణ్యాలతో ఇచ్చేవి స్వీకరిస్తూ ఉంటే ఏమీ చేయలేదని, నైతికంగా ఏవిధమైన విశ్వాసం లేదని, ప్రజలను

విస్మరించింది అని చెప్పడం న్యాయంకాదు ఇటీవలనే పశ్చిమగోదావరి జిల్లాలో సాంద్ర వ్యవసాయ ఉత్పత్తికై ఉద్యమంగా ప్రారంభించాము దీనిద్వారా ఇతోధికంగా రైతులకు కావలిసిన ఎరువులు, సత్రజని లోపం పోవడానికి, భూసారం బాగా పెరగడానికి, ఒకే ఎకరంలో హెచ్చుస్థాయిలో పండించడానికి కావలిసిన డబ్బు ఖర్చుచేశారు అదేరకంగా అధికోత్పత్తికి సంబంధించిన movement ఒకదానిని డెల్టా జిల్లాలు అన్నింటిలో ప్రారంభించారు ఉన్న ఉత్పత్తి పెంచడానికి ప్రభుత్వం చేయవలసిన కృషిలో ఏమైనా ఏమరుపాటు చేసినదా, నిర్లక్ష్యం చేసినదా, అని ఒకరైనా సహేతుకంగా ఆలోచన చేసివుంటే బాగుండేది ఇటువంటివన్నీ జాగ్రత్తగా చేసినదని చెప్పక తప్పదు పెద్దవారందరికి ఒకటి మనవి చేస్తున్నాను ఏ రంగంలోనైనా ఈ లక్ష్యం చేరుకోవాలని ఆశ పెట్టుకోవడం, కాని చేరలేకపోవడం అనేదానికి విలుంటుంది పారిశ్రామిక రంగంలో కొంతవరకు ఫరవాలేదు ప్రకృతిమీద ఆధారపడిన వ్యవసాయ రంగంలో targets పెట్టుకుని అవి చేరలేకపోతే అంతమాత్రంచేత ప్రభుత్వమంతా విఫలమైపోయిందనడం న్యాయం కాదు మనం చూస్తున్నాం రైతుబిడ్డగా, రైతు వ్యవహారంగా, పల్లెటూరివారిగా నేను చెబుతున్నాను వ్యవసాయం చేస్తున్నాం పంట ఇంటికి వచ్చేవరకు గాలిలో దీపంలాంటిది దినదిన గండం లాటరిలో అనుకూల పరిస్థితులు లేకపోవడంవల్ల సస్యం చెడిపోవచ్చు వరదవల్ల చెడిపోవచ్చు తెగుళ్ళవల్ల చెడిపోవచ్చు చెట్టుమీదనుంచి క్రింద పడినవాడికి ఎన్ని గాయాలు తగులుతాయో అన్ని రకాలైన ప్రమాదాలతో కూడినది వ్యవసాయం వ్యవసాయరంగంక్రింద అనుకున్న targets reach కాలేకపోయాం అన్నమాత్రం చేత కేవలం ప్రభుత్వంయొక్క లోటుగా అశ్రద్ధగా భావించి చిత్రించడం న్యాయం కాదు ప్రతిపక్షంవారు ప్రభుత్వాన్ని నిందించడంలో ఏకాశయులుగా ఏకోన్ముఖంగా ఉన్నప్పటికీ వారుచేసే వాదనలు పరస్పర విరుద్ధముగా ఉన్నాయి మనం మన ఆశయం ప్రకారం భూసంస్కరణలను ప్రవేశపెట్టాము భూమిమీద దున్నుకునే వారికి ఆసక్తి పెరగాలి అధికంగా పండించాలి అనే ఉద్దేశ్యంతో అనేక శాసనాలు భూసంస్కరణలకు సంబంధించి చేశాము దీనికి కమ్యూనిస్టు సోదరులు, కమ్యూనిస్టు శాసనసభ్యులు అనుకూలురే కాని స్వతంత్రపార్టీ వారికిమాత్రం వారితో ప్రభుత్వాన్ని నిందించడంలో చేతులు కలిపారు గాని వారికి సుతరామూ కిట్టదు మీ కో-ఆపరేటివు ఉద్యమం పనికిరాదు కో-ఆపరేటివు వ్యవసాయం పనికిరాదు. సమిష్టి వ్యవసాయం పనికిరాదు Collective farms పనికిరావు దేశంలో భూములు 16 వ శతాబ్దంలో ఉండేవో అలాగే సంఘం ఉండిపోవాలి దీనిలో ముట్టుకోకండి ఈ సంస్కరణలవల్ల రైతులో సృజనాత్మక శక్తి పోయింది నీరసించి పోయారు Initiative నాశనం అయిపోయింది" అని చెబుతున్నారు స్వతంత్రపార్టీవారు ఒకరకంగా జమీందారీ రద్దు మొదలు కొని మనం ఈ రకంగా వెళుతూ ఉంటే కొంతకాలం మనతోవచ్చినవారు చెబుతూ ఉండేది ఏమిటి ? ఈ సంస్కరణలుకూడా 17వ సవరణ బిల్లు తేవడం వల్లనే రైతుకి కావలసిన స్వేచ్ఛ, ఉత్పత్తిదారునికి ఉండవలసిన initiative నాశనం చేసినందువల్ల ఈ ప్రమాదం వచ్చింది, పెనుభూతాన్ని తీసుకువచ్చారు సృష్టించారు బుద్ధితక్కువగా వ్యవహారం చేశారనే విమర్శ చేస్తున్నారు

వారిమాట నమ్మాలా ? లేకపోతే కమ్యూనిస్టు సోదరులమాట వినాలా ? ఈ సంగతికూడా గమనించాలి. ఇంకా భూసంస్కరణల విషయంలోకూడా వారు సుతరాం వ్యతిరేకిస్తున్నారు. రెండవది ఉత్పత్తిదారునికి గిట్టుబాటుధర వచ్చేదిగా చూడాలని ఈ సంవత్సరం చేసిన పనికి ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అభినందించవలసి ఉన్నది. కోతలు కోయకముందు కనీసధరలు నిర్ణయించడానికి ఏర్పాటుచేశారని ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు. ఎందుచేతనంటే నాసిరకం రైతు సన్నకారురైతు చిన్న చిన్న స్వల్పధరలకు అమ్ముకున్న తరువాత ధరలను నిర్ణయించడం పరిపాటి అయినది. అది దురదృష్టకరమైన విషయం, కాని బలరామరెడ్డిగారు చాల సబబైన వ్యవహారం, రైతుబిడ్డగా అర్థంచేసుకుని పంట రాకముందు పంటకి కనీసధర నిర్ణయించడం చాల సంతోషించవలసిన వ్యవహారంగా ఉందని మనవిచేస్తున్నాను. అయితే విమర్శచేసేటప్పుడు సమస్యపట్ల కేవలం objective గా ఆలోచించకుండా వ్యక్తులకు కాస్త మసిబూయడానికి ప్రయత్నం చేయడం మంచిదికాదు. బలరామిరెడ్డిగారు కేవలం ఎక్కడ నుంచోవచ్చినవారు కాదు. చిన్న రైతు. ఆయనకు వ్యవసాయంలో అనుభవంఉంది. రైతుగా దేశాన్ని పోషించవలసిన బాధ్యత తనకు ఉందని తెలుసును. అప్పుడు జంటనగరాలలో ఆహారపరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పుడు ప్రచ్ఛన్నవేషములో మంత్రిగారు క్యూలో నిలబడి samples తెచ్చినటువంటి వ్యవహారం పత్రికాముఖంగా చూశాము. నేను ఆ టైములో హైదరాబాదులో ఉండడంవల్ల పత్రికలలో చదివినదానికి సంతోషించి ఆనాడు రాముడు ప్రజల కష్టసుఖాలు తెలుసుకోనడానికి చాకలి పేటలో ప్రచ్ఛన్నంగా సంచారం చేసినట్లు విన్నాం. అదే విధముగా ప్రచ్ఛన్నంగా వెళ్లి ప్రజాభిప్రాయము ప్రజల యొక్కట్లు తెలుసుకొనడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల మీద అభిమానం యింత ఉన్నందుకు చాలా సంతోషం అని నేను వారికి మనవిచేస్తున్నాను. అంత కష్టపడి పని చేసిన మనిషి మీద నీలాపనిందలు పుట్టిస్తూ పత్రికా రచన, పత్రికా స్వాతంత్ర్యం పేరు మీద నీలాప నిందలు వేస్తూ వ్రాయడం మంచిదికాదు. మనం fair గా ఉండాలి. Criticism చేయడంలో శాస్త్రీయంగా, చక్కగా సమగ్రంగా చేస్తే బాగుంటుంది. రైతుకి గిట్టుబాటుధర, కనీసమైన న్యాయమైన ధర రావాలనేది విస్మరించడానికి వీలులేదు. కేవలం నిరుపేదలుగా ఉండే వ్యవసాయ కూలీలు, పారిశ్రామిక కూలీలు వీరందరూ కటకటలాడకుండా ఉండడానికి వారికి కూడా అందుబాటులో ఉండే వ్యవహారంగా చూడాలి. ఒకవైపు ఉత్పత్తిదారుయొక్క కనీసమైన ధర రాబట్టడానికి వీలుగా, మరొకవైపు నిరుపేద కూలీలకు చెట్టూపుట్టా లేనటువంటి వారికి, కూవసతి లేనటువంటి వారికి, కేవలం వ్యవసాయం మీద, బుద్ధిశ్రమ మీద బ్రతికే ఉద్యోగస్థులకు అందుబాటులో ఉండే ధర కూడ చూడాలి. వీరికి వారికి కలిపే వ్యాపారస్థులు ఉన్నారు. వారి సంగతి కూడా విస్మరించడానికి వీలులేదు. ఈ ముగ్గురితో కూడిన సమస్యను సమగ్రంగా ఆలోచించి సమన్వయం చేయడానికి వీలుంది. అయితే స్వతంత్రపార్టీ వారు చెబుతున్నారు "వ్యాపారస్థులకు స్వేచ్ఛ యివ్వడంలేదు" రైతుకి స్వతంత్రం యివ్వడంలేదు, కంట్రోలు అనకండి ఏది అనకుండా పూర్తిగా వారికి వదలిపెట్టినట్లయితే ఈ దేశంలో కొరతనేమాట లేదు, సృష్టిస్తున్నారు, అభూత కల్పన చేస్తున్నారు" అన్నారు. వారు

చెప్పేది ఎలా ఉంది అంటే తోడేలు గొల్లవానితో అన్నదట, " నువ్వు యింత శ్రమపడడం ఎందుకు? గొంగళి వేసుకుని కునికిపాట్లు పడడం ఎందుకు, నువ్వు పో, గొర్రెల్ని కాస్తాను నేను పెచీపూచీ లేదు " అన్నదట ఆ విధముగా వారు చెబుతున్నారు ప్రభుత్వం బాధ్యతారహితంగా anti social elements కి అప్పచెప్పడం న్యాయమంటె మరి బాధ్యతారహితంగా బెంగాలు క్షామం సంగతి తెలుసును బెంగాలులో పంటలేక కాదు అప్పుడు వ్యాపారస్థులంతా కూడా లాభమే ప్రధానంగా పెట్టుకుని డబ్బే ప్రధానం అనుకుని వ్యవహరించారు కోన ప్రాణంతో ఉన్న జనులను నక్కలు నడివీధులలోకి ఈడ్చిన విషయం బెంగాలు క్షామం సందర్భంలో తెలుసును అటువంటి అనుభవం ఉన్నప్పుడు కేవలం వ్యాపారం స్వేచ్ఛ వాణిజ్య స్వాతంత్ర్యం అనే పేరుతో అప్ప చెప్పడం న్యాయం కాదు అందుచేత ప్రభుత్వం దీనిమీద ప్రత్యేక దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా చూడవలసిన వ్యవహారం ఉంది అందులో వరద ఉంది ప్రకృతి మనదేశంలో లేకపోతే మనవిచేశాను ప్రకృతిమాత అనుగ్రహం మీద ప్రజలు బ్రతికేవాళ్లము ప్రకృతిమాత చిద్విలాసం మనకు అనుకూలంగా లేదు ఇదివరకు అనుభవంలో లేని దురదృష్ట కరమైన పరిస్థితి, భీభత్సం ఎంత జరిగిందో తెలుసును ఇటీవలనే వచ్చిన గోదావరి జిల్లా, తూర్పు గోదావరి జిల్లా, కృష్ణాజిల్లాలో పంట ఎంత దెబ్బతిందో తెలుసును లక్షలాది ఎకరాలు, కోట్ల ప్రజలకు పనికివచ్చే ఆహారం నీటమునిగి పోవడం జరిగింది నాశనం జరిగింది అయితే అటువంటి వరద నివారణకు సత్వర చర్య ప్రభుత్వం తీసుకోవడానికి యిప్పుడిప్పుడే దీర్ఘకాలంగా ఆలోచన చేసి ప్లాన్సు వేస్తున్నది అనేది చాలా సంతోషం ఈ రకమైన ఉగ్రమైన వృష్టి వచ్చి నప్పటికీ ప్రభుత్వం ఏమీ చేయలేక పోయిందనీ, ప్రభుత్వానికి ప్రజల పట్ల ఏ విధమైన సానుభూతి లేదనీ, తన విద్యుక్త ధర్మాన్ని విస్మరించిందనే అపోహ వచ్చేటట్లు చిత్రించడం అమాయకుల మధ్య తేలికే మోగాని మంచిది కాదనే సంగతి మనవి చేస్తున్నాను మనది రాజ్యాంగం అమలులో ఉన్న దేశం ప్రతి నిముషం కూడా ప్రజాస్వామిక హక్కులనుగురించి చెప్పుకునే మనం భారత దేశంలో రాజ్యాంగం ఉన్నంతకాలం వీధులలో మాకు మేమే వ్యవహారం పరిష్కరిస్తాం అంటూ శాసనానికి విరుద్ధముగా శాసనోల్లంఘనాన్ని పురికొల్పుతూ ప్రజలలో అశాంతిని రేకెత్తించి ఈ బందు, ఆ బందు రాబందు అని బందులను లేపి పోలీసులను provake చేసి గవర్నమెంటును సవాలుచేసి ఈ రకమైన ప్రమాదమైన పరిస్థితి తేకూడదు సానుభూతి ఉన్నవారు సహృదయం ఉన్నటువంటి వారు ప్రజానీకానికి సేవచేయాలని constructive గా ఆలోచించాలి

Mr Deputy Speaker —The House will meet again at 3-0 P M

The House adjourned for lunch till three of the clock

The House re-assembled at three of the clock

(Mr Deputy Speaker in the Chair)

Motion Expressing want of Confidence in the Menistry

(శ్రీ) టి వి రాఘవులు —అధ్యక్షా, ఆహార సమస్యలో మరొక భాగము పంపిణీకి సంబంధించిన వ్యవహారము దీనిలో కూడ ప్రభుత్వాన్ని విమర్శించిన ప్రతి పక్షాలు రెండు సిద్ధాంతాలను పురస్కరించుకొని అభిప్రాయము చెప్పినట్లుగా కన్పిస్తున్నది 1 స్వేచ్ఛా వ్యాపారము తరపు నుంచి వచ్చిన సిద్ధాంతము,

స్వతంత్ర పార్టీవారు స్వేచ్ఛా వ్యాపారమనే పేరుతో ఎటువంటి కంట్రోల్స్‌గాని, నిబంధనలుగాని వుండడానికి వీలులేదని చెబుతున్నారు కంట్రోల్, లైసెన్సు పెర్మిట్సు అన్నట్లయితే వారికి చీమలు బెల్లములు ప్రోత్సహించినట్లుగా వుంటుంది ఇది సుతరామూ పనికి రాదని చెబుతున్నారు కేవలం స్వేచ్ఛగా విడిచి పెట్టండి అని చెబుతున్నారు అంటే దీనిని మరొక రకముగా చెప్పాలంటే లైసెజ్ ఫేర్ సిద్ధాంతానికి వ్యాఖ్యానము అనిచెప్పవచ్చు అది వారి భావము అందుచేత కంట్రోలు అనగానే civil కంట్రోల్ అనగానే black market కంట్రోల్ అనగానే ప్రమాదము అని చెబుతున్నారు ఇక రెండవ పక్షము బెంగాలులో జరిగిన అనుభవాన్ని పురస్కరించుకొని కేవలము లాభ దృష్టితో, ఆహార క్లిష్ట పరిస్థితిని ద్రవ్యముగా మార్చుకోవాలని, క్షామాన్ని మరింత హెచ్చుచేయడము ప్రలోభ బుద్ధిని అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చెబుతున్నారు ఇందులో ప్రభుత్వానికి ఎటువంటి నమ్మకము వుందో అటువంటి నమ్మకమె కమ్యూనిస్టు సోదరులకువుంది వారు బలపరుస్తున్నారు ఇది ముఖ్యముగా గమనించవలసిన విషయము సంఘములో అట్టడుగున వున్నవారు భూమిలేని నిరుపేద కార్మికులు, పారిశ్రామిక కార్మికులు In months లో కటకటలాడిన వ్యవహారము మనకు తెలుసు వారికొరకు చౌకడిపోలు పెట్టడం జరిగింది 48, 50 మైళ్లకు మించకుండా సెంటరు దగ్గరనుంచి తెచ్చిన ఆహార దినుసులు పంచిపెట్టడం జరిగింది వారి క్షేమము విస్మరించామని చెప్పడానికి వీలులేదు అయితే అనుకొన్నంత బాగా పరిష్కారము చేశామా అంటే ఒక్క రోజులో చేసే వ్యవహారము కాదని మనవి చేస్తున్నాను ఈ సందర్భములో కమ్యూనిస్టు సోదరులకు ఒక మనవి ఇతర దేశాలనుంచి తెచ్చిన ఆహార దినుసులు దిగుమతి అయ్యే సందర్భములో అమాయక కార్మికుల కోర్కెలు అనే పేరుతో సమ్మెచేసి దిగుమతి కాకుండా సక్రమముగా అందుబాటు కాకుండా వుండడము-ఇది ప్రభుత్వముతో సహకరించే విధానమా అని అడుగుతున్నాను నిర్మాణాత్మకముగా ఆహార సమస్యను అర్థముచేసుకొని పరిష్కరించే మార్గము ఇదేనా అని అడుగుతున్నాను ఎమాయిక ప్రజల దగ్గరకు వెళ్ళి వెంటనే అక్కడ stocks ఉన్నవి, ఇక్కడ దొంగనిల్వలున్నవి మేమే తీసుకుపోతాము అని చెప్పేదానికన్న law ను మనచేతిలోకి తీసుకొనేదానికన్న బాధ్యతప్రకారముచేసే ప్రభుత్వముద్వారా ఇది చేయిస్తే బాగుంటుంది

ఇక ధరవరలగురించి చెప్పవలసివుంది ధరలు పెరిగినవనేది నగ్నసత్యము ఎవరూ కాదనరు దీనికి కారణము ఒకరకముగా ప్రభుత్వము అని అంటే తప్పుకాదు ప్లానుపేరిట ఎంతోడబ్బు తీసికొనివచ్చి ప్రచారములో పెట్టాము ఈ డబ్బు ప్రజలలోకి వచ్చింది Production పెరగడానికి, expenditure rate కి మధ్య తారతమ్యము వుండడమువల్ల ఈ ప్రాజక్టులన్నీ ఫలోన్ముఖం అయ్యేవరకు డబ్బు విరివిగా ప్రచారములో వుండడం రూపాయి విలువ పడిపోవడమువల్ల ధరలు పెరిగినవి ధరలు పెరిగినవి కనుక Dearness Allowance పెంచాలని అంటున్నారు ఈ సందర్భములో గవర్నమెంటు ఇచ్చిన లెఖ్ఖలు దొంగ లెఖ్ఖలు అని ఒకరకముగా చెబుతున్నారు ఆ లెఖ్ఖలలో నుంచి కొంత భాగము తీసుకొంటున్నారు ఇది సరికాదని నామనవి ఒక సంగతి మరచి

పోకూడదు. జనాభా పెరుగుదల ఎంత విపరీతముగా పెరుగుతోంది నేది ఆలోచించాలి. కుటుంబ నియంత్రణ గురించి శాస్త్రీయముగా ఆలోచిస్తున్నాము. ఆధునిక ప్రపంచముతో పాటు దీనిని ఎదుర్కోడానికి ప్రభుత్వము సిద్ధము కావుందని మనవి చేస్తున్నాను. ఈ విషయములలో బాధ్యతాయుతముగా చేయగలిగినది ప్రభుత్వము అని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Point of order, sir, కాబినెట్ పైన No-confidence motion. కాబినెట్ హోదా కలిగిన మంత్రులు ఇక్కడ హాజరు కాలేదు.

మిస్టర్ డిప్యూటీస్పీకర్ :—ఎవరో ఒకరు మంత్రులుంటే చాలదా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇక్కడున్నవారిలో కాబినెట్ హోదాగలవారు లేరు.

Sri P. V. Narasimharao :—We are both members of the Council of Ministers.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కాబినెట్ అన్నపుడు కాబినెట్ మంత్రి వుండాలి. 5 నిమిషాలు చూస్తాను. ఎవరూ రాలేదు.

Mr. Duputy Speaker :—They will come.

శ్రీ వి. కె. ఆదినారాయణ రెడ్డి (గూటీ) :—అధ్యక్షా, ఈ రోజు ఒక పెద్ద మిగులు రాష్ట్రానికి ఈ మంత్రులు అధినేతలు. బహుశా భారతదేశంలో ఇంత మిగులు రాష్ట్రం ఇంకోటి లేదు. అయితే ఇంతమందిని పొట్టన పెట్టుకొన్న ప్రభుత్వం కూడా మరొకటి లేదు. మిగులు రాష్ట్రానికి అధినేతలయిన వీరు ఆహార సమస్యా పరిష్కారానికి అవలంబిస్తున్న పద్ధతులేమిటని చూస్తే లాఠీలతో కొట్టటం, తుపాకులతో కాల్చటం, ఉద్యోగుల ద్వారా లంచగొండితనం జరిపించటం, బంధుప్రీతి చూపటం, భూస్వాములు, హోల్ సేల్ వ్యాపారస్థులపట్ల పక్షపాతం చూపటం. ఈ రోజు గుంతకల్లులోను, మార్కాపురంలోనూ, ఇంకా ఇతర చోట్లను అక్రమ పద్ధతిలో జరిగిన కాల్పుల సంఘటనలను విచారించటానికి బ్రహ్మానందరెడ్డిగారు జంకుతున్నారంటే దానికి కారణం ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలే అని చెప్పవలసి వుంది. లేకపోతే ఆయనకు గుంతకల్లు, మార్కాపురంలో జరిగిన కాల్పుల గురించి విచారణ జరుపుటకు వారికి భయం ఎందుకు ? జ్యుడిషియల్ ఎంక్వయిరి జరిపించటానికి ఎందుకు బాధ పడుతున్నారు ? వారి పాపకార్యం, వారి ద్రోహచింతన జ్యుడిషియల్ ఎంక్వయిరిలో బయటపడ తుందని వారి భయం. గుంతకల్లు, మార్కాపురం కాల్పులకు, అక్కడవున్న ధరల పరిస్థితికి, అక్కడవున్న ఆహార పరిస్థితికి బాధ్యులు ఎవరో విచారించటానికి జంకుతున్న మంత్రులకు ఈ రోజు పరిపాలించే నైతిక హక్కువున్నదా అని అడుగుతున్నాను. గుంతకల్లులో కాల్పులు జరగటానికి ఒక నెల ముందు నుండి బియ్యంలేవు. ప్రభుత్వం అక్కడ 60 వేల జనాభాకు నాలుగు చౌక డిపోలుపెట్టి కుటుంబానికి నెలకు ఒక శేరు చొప్పున ఇచ్చి దానితో మీరు బ్రతకండి అని చెప్పిన ప్రభుత్వానికి, కాల్పులు జరిపే అధికారం ఏమి వుందని అడుగుతున్నాను. నెలకు కుటుంబానికి శేరు బియ్యం ఇస్తే అపాయకరమయిన

పరిస్థితి వస్తుందని వ్రాసిన జాబులకు పట్టిన గతి ఏమిటని అడుగుతున్నాను వాటిని వేస్ట్ పేపరుబాస్కెట్‌లో పడేసిన బాధ్యత ఎవరిదని అడుగుతున్నాను ఒక శేరు రూపాయికి కూడా దొరకని పరిస్థితి వున్నప్పుడు అక్కడ లూటీ జరిగినప్పుడు జరిగిన కాల్పులను పరిశీలించటానికి మంత్రి భయపడుతున్నారంటే వారి పాపభీతి, నేరం బయటపడుతుందనేదే కారణం కాదా అని అడుగుతున్నాను కాల్పులు జరిగిన రోజు గుంతకల్లులోవున్న 50 వేల బస్తాలలో కాల్పులు జరిగిన తరువాత మూడోరోజు ఒక్కటైనా కూడాలేదు, ప్రజలను కాల్చటానికి చూపిన శ్రద్ధ ఈ ధాన్యం బైటకు పోకుండా అరికట్టటంలో ఎందుకు చూపలేదు 50 వేల బస్తాల ధాన్యాన్ని బళ్లారి ఇతర ప్రాంతాలకు పంపటానికి ప్రత్యక్షంగా రక్షణ ఇచ్చిన పోలీసు అధికారులమీద ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి ?

శ్రీ ఎ బలరామిరెడ్డి —కాల్పులు జరిగిన తరువాత నేను గుంతకల్లు వెళ్లాను గౌరవసభ్యులు అక్కడనే వున్నారు నేను వారిని స్వయంగా అడిగాను వ్యాపారస్థులవద్ద ఎక్కడయినా ధాన్యం వున్నదా, ఇక్కడి వ్యాపారస్థులు మంచివారేనా అని దానికి వారు ఇక్కడి వ్యాపారస్థులు మంచివారు, ఇక్కడ ఎక్కువ స్టాక్స్ లేవు అని చెప్పారు అది అబద్ధం అంటారా ?

శ్రీ వి కె ఆదినారాయణరెడ్డి — స్టాక్స్ లేవు అని చెప్పలేదు స్టాక్స్ అమ్మటంలేదు అని చెప్పాను కాల్పులు జరిగిన మూడు రోజుల తరువాత ధాన్యం అమ్మటం మానేశారు షాపులు తెరవకపోతే తెరిపించమని మంత్రిగారికి చెప్పాను ఆ మూడు రోజులలో రైలు ద్వారా వెళ్లింది తక్కువ ధాన్యం అయినా లారీల ద్వారా ఎక్కువ ధాన్యం బైటకు పోయింది అనేక మంది హోల్ సేల్ వ్యాపారస్థులు అనంతపురం జిల్లా కలెక్టరు నుండి పర్మిషన్ తీసుకొని నెల్లూరువెడితే అక్కడి హోల్ సేల్ వ్యాపారస్థులు ధాన్యం ఇవ్వటానికి తిరస్కరించిన ఘటనలు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చినప్పుడు మంత్రిగారు డి ఎస్ ఓ ను పిలిపించి ధాన్యాన్ని నెల్లూరు హోల్ సేల్ వ్యాపారస్థుల నుండి తీసుకువచ్చి ఈ జిల్లాకు అందజేయాలని చెప్పారు ఆ ఉత్తరువుకు పట్టిన గతి ఏమిటో మంత్రిగారికి తెలుసునా ? డి ఎస్ ఓ పదిహేను రోజులు నెల్లూరులో మకాం వేసి సేకరించిన ధాన్యం పదిహేను టన్నులు మాత్రమే అక్కడి వ్యాపారస్థులు ధాన్యం ఇవ్వటానికి తిరస్కరించారు అలా తిరస్కరించిన వారిపై చర్య తీసుకొనటానికి మంత్రిగారు ఏమి చర్య తీసుకొన్నారు ? చర్య తీసుకొనటానికి జంకారు తమకున్న అధికారాన్ని ఉపయోగించుకోలేకపోయారు సాధారణ ఎల్ డి సి మాదిరిగానే ప్రవర్తించారు బాధ్యత గల మంత్రి హోదాలో వుండి ఎందుకు చర్య తీసుకోలేకపోయారని అడుగుతున్నాను అక్కడ పక్షపాతం చూపారు ఈ రోజు అనంతపురం జిల్లాకు 2 వేల టన్నుల ధాన్యం ఢిల్లీభోగాలు వచ్చాయి దానికి ప్రభుత్వం విధించిన కంట్రోలు రేటు ఎంత, వారు అమ్ముతున్న ధర ఎంత అని విచారిస్తే ప్రభుత్వం పాస్ చేసిన చట్టాలపై వారికే గౌరవం వున్నదా మంత్రులు నిర్ణయించిన కంట్రోలు ధరపై వారికే నమ్మకం వున్నదా ? 70 పైసలకు ఒకప్రక్క అమ్మమంటే కలెక్టరు 85 పైసలకు అమ్మమంటున్నాడు కనీసం కంట్రోలు రేటుకు అందించే బాధ్యత లేదా ? పది నయాపైసలకు

ఎందుకు పెంచి అమ్మించాలి? నెల్లూరు హోల్ సేల్ వ్యాపారస్థులంటే అంత ప్రీతి ఎందుకు? నెల్లూరు బియ్యం పంపిపని మన ఎ సి సుబ్బారెడ్డిగారు చెబుతూవుంటారు. చార్జిలు పెట్టుకొని వ్యాపారస్థులు నెల్లూరు వెడితే లైసన్సు వున్నా ధాన్యం ఇవ్వటానికి నెల్లూరు హోల్ సెల్ వ్యాపారస్థులు తిరస్కరించిన సంగతి ప్రభుత్వానికి తెలుసునా? గవర్నమెంటు రేటు 75 పైసలు అయినప్పుడు హోల్ సెల్ వ్యాపారస్థులకు 85 పైసలు చెల్లిస్తేనాని ధాన్యం అనంతపురం రాలేదు. ప్రభుత్వం దొంగ వ్యాపారులను రక్షించటానికి పూనుకొన్నది. వారికి ఎక్కువ ధర ఇప్పించటానికి పూనుకొన్నది, అని మనవి చేస్తున్నాను. మీరు (ప్రభుత్వం) పెంచిన ధరలు చూసుకొంటే వ్యాపారస్థుల కోర్కెలు అంగీకరించారని తెలుస్తోంది. 25 పల్లాలకు పైన వున్నవారు తమ ధాన్యం ఎంతో తెలియచేయాలన్నారు. మిల్లర్సు అందరకూ టాంటాం వేసి ప్రకటించారు. వెస్టు గోదావరి, ఈస్టుగోదావరి జిల్లాకలెక్టర్లు ఇంతవరకూ ఏనాటి ప్రయత్నమూ చేయలేదు. మరి వారిపై తీసుకొన్న చర్య ఏమిటి? ఈ దేశంలో అసలు ప్రభుత్వం వున్నదో లేదో తెలియటంలేదు. బ్రహ్మానందరెడ్డిగారు మా జిల్లా వచ్చారు. మేము, కాంగ్రెసు ఎం ఎల్ ఏ లు అంతా కలసి ఫలానా ఫలానావారి పేర్లు చెప్పి వారికి చౌక డిపోలు ఇచ్చినప్పటికి ఇంతవరకూ తెరవలేదని అమ్మలేదని చెబితే బ్రహ్మానందరెడ్డి గారు కలెక్టరును పిలిచి చిదంబరరెడ్డిగారి వంటి బాధ్యుడు, ఉస్మానలీఖాన్ వంటి బాధ్యుడు నేరం ఆరోపిస్తుంటె వారిని వెంటనే తొలగించకుండా ఏమిచేస్తున్నావు అని అడిగారు, ముఖ్యమంత్రిగా చెబుతున్నాను, అలాంటివారికి వెంటనే రద్దు చేసి ఆ పదవులు తీసివేయాలని చెప్పారు. బ్రహ్మానందరెడ్డిగారినుండి అంతకంటె ఎక్కువ ఏమీ నేను ఆశించలేదు. ఆదినారాయణరావు ప్రతిపక్ష సభ్యులు బాధ్యతాయుతంగా చెబుతారని చెప్పే సాహసం ఉదార స్వభావం బ్రహ్మానందరెడ్డిగారిలో వుంటాయని నేను అనకోను. నిజం చిదంబరరెడ్డిగారు ఉస్మాన్ అలీఖాన్ గారు, వారు దొంగలు, అమ్మటంలేదు అని చెప్పితే బ్రహ్మానందరెడ్డిగారు కలెక్టరుకు వారిని వెంటనే తొలగించు అని చెప్పినందుకు సంతోషమే. కాని ఇది చెప్పి ఇప్పటికి మూడునెలలు అయినది. కలెక్టరు బ్రహ్మానందరెడ్డి అయ్యాడో, లేక బ్రహ్మానందరెడ్డి కలెక్టరు అయ్యాడో నాకు తెలియదు. కలెక్టరు ముఖ్యమంత్రిగా ప్రవర్తించాడో, లేక ముఖ్యమంత్రి కలెక్టరుగా ప్రవర్తించాడో నాకు తెలియదు. కాని ఇంతవరకూ ధాన్యం పంచబడలేదు, ఆ వ్యాపారస్థులు యథాప్రకారం అట్లాగే వున్నారు. జిల్లాలోని సంఘటనలు నేను చెబుతున్నానంటే ఇవి కొన్ని సంఘటనలుమాత్రమే. ఇలాంటివి ఎన్నో వున్నాయి. ఇలాంటి పెద్దపెద్ద వ్యాపారులను పట్టుకోటానికి ప్రయత్నిస్తే అలా ప్రయత్నం చేసిన ప్రజలపై దాడి చేసి వ్యాపారస్థులకు అన్ని రక్షణలు ఇచ్చి పరిపాలన చేస్తున్న ఈ ప్రభుత్వం ఈ రోజు ప్రజలకు ఆహారం న్యాయంగా అందించటానికి ప్రయత్నిస్తుందని నమ్మటానికి వీలులేకుండా వున్నది. చూస్తుంటే ఈరోజు ప్రభుత్వం గ్రామాలకు చక్కెర కాని, బియ్యంకాని అమ్మించకూడదని నిర్ణయం తీసుకొన్నట్లు కన్పిస్తున్నది. ఉదయం నుండి మాట్లాడిన కాంగ్రెసుసభ్యులు మేము మెజారిటీతో ఎన్నికలలో గెలిచాము, ప్రజలే గెలిపించారు అని చెప్పారు. మీరు ఎన్నికలకు నిలబడేముందు "మేము ఈ కాలంలో రైతులకు, గ్రామాలలో కూలీలుగా వుండేవారికి బియ్యం అందిం

చము, మాకుమాత్రం ఓటు ఇవ్వండి" అనే నగ్న సత్యాన్ని వాస్తవంగా, గాంధి శిష్యులుగా చెప్పి ఓటు సంపాదించారా అని అడుగుతున్నాను ఇది ఖండాలమైన నిర్ణయం ఉన్న జవాబాకు ఈ సౌకర్యం అందుబాటులో వుండకూడదని చేసుకొన్న నిర్ణయం ఏమి నిర్ణయం? అధికారంలో వున్న మీరు దోషులుగా కోర్టులో నిలువవలసినది పోయి గుంటూరులో అమాయకులైన వారిపై తప్పుడు కేసులు పెట్టటం ఏమి న్యాయమో ఆలోచించవలసినదిగా కోరుతున్నాను కనీసం మీరు చేసిన నేరం ఒప్పుకోవాలంటే ఆ కేసులను రద్దు చేసుకోవాలని, ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను

ఇక, ఈరోజు ఆంధ్రదేశం మొత్తంమీద లా అండ్ ఆర్డర్ లేదు ఈరోజు వా అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలలో వున్న దొంగతుపాకులు, రైఫిల్స్ ఒక బెటాలియన్‌కు సరిపడేటిగా వున్నాయి అయినా ఆ సంగతి నాకు తెలియదని హోంశాఖామంత్రి అంటారు ఒక్క తాలూకాలో రెండు నెలలలోనే 6 గ్రామాలలో తుపాకులు కాల్చుకొన్నారు కాని అధికారులు ఆ తుపాకులు పట్టుకోటానికి ప్రయత్నం చేయలేదు ఈ దొంగ వస్తువులను వుంచుకొన్నవారంతా కాంగ్రెసు అభిమానులే కనక వారు అలా చేస్తున్నారు గ్రామాలలో ఈరోజు మానవుడు బయటకు వెడితే క్షేమంగా, సౌఖ్యంగా తిరిగి రాగలిగే పరిస్థితి రాయలసీమలో మృగ్యమైనది ఆ సంగతి నేనే కాదు, నిన్న స్పీకర్‌గారు కూడా చెప్పారు తుపాకులు కాల్చేవారంతా పోలీసులతో మిలాఖత్ అయి మంత్రులు వచ్చినప్పుడు వారితో తిరుగుతూ టీపార్టీలు, డిన్నర్‌పార్టీలు ఇచ్చి తరువాత తమ పనులు యథాప్రకారం నడుపుకొంటున్నారు ఈ విధంగా గ్రామాలలో అలజడి, అరాచకం ప్రబలితే ఆ బాధ్యత ప్రభుత్వానిదేనని మనవి చేస్తున్నాను జిల్లాలకు వెడితే అక్కడ డి వై ఎస్ పి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, డాక్టరు అంతా వారి బంధువులే వారితో ప్రజలకు న్యాయం కలుగుతుందనుకోవటం అసాధ్యం

ఇక, మన ప్రభుత్వం ఈ నాలుగైదు సంవత్సరాల కాలంలో తలసరి ఆదాయం ఏమీ పెరగలేదని ప్రభుత్వం అంగీకరించింది అయినా వెనుకబడిన ప్రాంతాలకు కరువు ప్రాంతాలకు మీరు తీసుకొనే చర్యలు ఏమీ లేవు బ్రహ్మానందరెడ్డిగారు మీరో రూపాయి ఇవ్వండి, మేమో రూపాయి ఇస్తాము, లేకపోతే కమ్యూనిటి ప్రాజెక్టుల పని ఏమీ జరగదు అని చెప్పారు మీరొక రూపాయి ఇవ్వటానికి సిద్ధంగా వున్నా వెనుకబడినవారు, కరువు ప్రాంతాలలోనివారు ఒక్క రూపాయికూడా ఇవ్వటానికి సిద్ధంగా లేరు అందువల్లనే ఈనాడు వెనుకబడిన వారు మరీ వెనుకకు పోవటం, అభివృద్ధి అయిన ప్రాంతాలు మరింత అభివృద్ధి కావటం జరుగుతున్నది ఎ సి సుబ్బారెడ్డిగారు నిత్యం చెబుతూవుంటారు మేము ప్రాజెక్టు కట్టేటప్పుడు లాభాలుగాక వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొంటాము అని నిన్ననే ఒక కొత్త సంగతి తెలిసింది 6 సంవత్సరాలు ఒక చెరువు నిండకపోతే ఆ చెరువు కట్టే అవసరం లేదని చెరువు 6 సంవత్సరాల వరకు నిండకపోతే ఆ బాధ్యత ప్రజలది కాదు మావులూరు చెరువుకు 16 లక్షలు టెక్నికల్ శాంక్షన్ ఇచ్చి ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అయినతరువాత ఈరోజు

అది నిండుతుందా లేదా అని ఆలోచనలో పడి దానిని రద్దుచేయటానికి పూను కొన్నారు

(The bell was rung)

శ్రీ జి బాపనయ్య — అధ్యక్షా, మంత్రివర్గంమీద విశ్వాసం లేదు అనే తీర్మానాన్ని ప్రతిపాదించాము ఆ తీర్మానం ఎందుకు ప్రతిపాదించటం జరిగింది అనే విషయం మనం ఆలోచించాలి మొదటి రెండు ప్రణాళికలు ముగిసి మూడవ ప్రణాళికకూడ ముగియవస్తున్నది వాటిలో కోట్లకొలది డబ్బు ఖర్చు పెట్టాము, పెడుతున్నాము దేశం ముందుకు పోవటానికి, నేషనల్ వెల్త్ పెరగటానికి, దేశం సిరిసంపదలతో వుండాలని పెడుతున్నాము కాని ఆ ఆశయాలు నెరవేరాయా అంటే నెరవేరలేదు గ్రామాలలో వున్న పేద ప్రజలు ఏ స్థితిలో వున్నారనేది చూడాలి ఈనాడు 80 పర్సెంటు మంది చేతుల్లో పొలాలు లేవు శ్రమపడి పండించే రైతులపేర పొలాలు లేవు ప్రభుత్వం విదేశాలనుండి బియ్యం తెప్పించము, మన స్టెర్లింగ్ నిల్వలు ఫారిన్ ఎక్ఛేంజ్ ఖర్చు పెట్టము, మనదేశం స్వయంపోషకం కావాలి అని ప్రకటించింది కాని ఇంతవరకు స్వయం పోషకత్వం కాకపోవటానికి కారణం ఏమిటి ? ఏదో పొరబాటు వుండాలి కోట్లకొలది డబ్బు, ప్రణాళికల ద్వారా ఖర్చుపెట్టే డబ్బు పేదప్రజలకు అందటంలేదు ఆ రకంగా పేద ప్రజల స్థితి ఏమీ బాగుపడటంలేదు. మంత్రిగారు గాని ఎవరైనాగాని ఆలోచించండి ఇదివరకు, 18 సంవత్సరముల క్రిందట ఉన్న పేదవారు పేద హరిజనుడు, ఆ పూరి గుడిసె, అది అలాగే ఉన్నదా లేదా చూడండి అతను ఏమైనా బాగుపడినాడా అంటె, అతని పరిస్థితి అట్లాగే ఉన్నదని మనము చెప్పవలసిన అవసరం ఉన్నది అంతేకాదు, ఈ సిరిసంపదలంతా కూడా, ఈ plan వల్ల వచ్చే పరిస్థితి చూడండి అసలు ఏమి జరుగుతున్నది! ఎవరికైతే కొద్దిగా పెట్టుబడి ఉంటుందో, అతను తన పెట్టుబడిని హెచ్చించుకొని, తన పొలాన్నో, తన ఊరినో, తన నూతినో బాగుచేసుకొనే దానికి అవకాశం ఉన్నది కాని ఆ పేదవాడు ఏమీ పెట్టుబడి పెట్టుకోలేక ఇంకా పేదవాడు అయిపోయి, నిర్భాగ్యుడైపోయి ఉన్న కొంచెము అమ్ముకొనే పరిస్థితి ఏర్పడుతుంది అందుకని మన ఆర్థిక వ్యత్యాసాలను తీసివేయాలని పార్లమెంటులో చెప్పుకొన్నాము ఇంకొక చోట కాంగ్రెసువారు Socialisam మా ధ్యేయము, ఇదివరకు Socialist నమూనా సమాజము, ఇప్పుడు అదికాదు, సోషలిజమే నిర్మిస్తున్నాము అని చెప్పారు Socialism అంటే వారిమాటలలో అర్థం ఏమిటంటె, ఒకరు తిండి లేకుండా చావడం, ఒకరు సంపన్నుడుగా మిగలడం తప్ప రెండవ అర్థం ఈ కాంగ్రెసు హయాములో కన్పడటం లేదు అంతేకాదు, ఆంధ్రరాష్ట్రము మిగులు రాష్ట్రమని చెప్పుతున్నాము మనము 70 లక్షలు టన్నులు మనము పండిస్తున్నాము అందుకని 8 లక్షల టన్నులు ఇతర దేశాలకు అమ్ముతున్నామని వ్యవసాయశాఖ మంత్రిగారు చెప్పుతున్నారు ఈ ప్రాంతము మిగులు ప్రాంతమన్నప్పుడు, మిగులు ప్రాంతములో ఎందుకు బియ్యము లేకుండా పోవాలి బెజవాడ పట్టణములోగాని, మదనపల్లిలోగాని, తిరుపతిలోగాని బియ్యం కొరకు క్యూలో ఎందుకు నిల్చుకోవాలి, బియ్యం కొరకు ఎందుకు బాధపడాలి ? అంటె, దీనికి సమాధానం ఏమీలేదు, మనకు ఉండవలసిన ధాన్యము ఉంచుకొని,

మిగిలింది ఇతర ప్రాంతాలకు అమ్మవలసియున్నది కదా! అటువంటప్పుడు ఎందుకని మనము ఇక్కడ క్యూలో నిల్చుకోవాలి, గ్రామాలలో ఇంకా పాత ధాన్యం అమ్ముకొనే గ్రామాలు ఉన్నాయి, ధాన్యం ఉన్నది కాని ఆ గ్రామంలో పేద వాడికి ధాన్యం కొనుక్కొనేదానికి దిక్కులేదు, ఎవరూ ధాన్యం ఇవ్వరు ఈ విషయం గురించి ఆలోచించేనాథుడు లేడు ధాన్యం కొరతగా ఉన్నదని చెప్పరు పైగా ఎకు, వగా ఉన్నదని చెప్పుతున్నారు ఇది మన ప్రభుత్వము యొక్క విధానము ఇది మన ఆంధ్ర దేశములో కలుగజేసినటువంటి కృత్రిమమైన కరువు తప్ప నిజమైన కరువుకాదు ఉదాహరణకు చెప్పాలంటె, మా ప్రాంతములో 9 అణాలు శేరు బియ్యము దొరికినాయి ఆ ధర నెమ్మదిగా నెమ్మదిగా జూన్ నుంచి పెరుగుతూ ఇప్పుడు 12 అణాలకు పెరిగింది ఇప్పుడు ఆ ధరకే ప్రభుత్వము ఆమోద ముద్రవేసి అదే ధరను అంగీకరిస్తున్నది అంటే ఏమిటి ధాన్యం దాచుకొని blackmarket లో అమ్ముకొనే దానికి ప్రభుత్వము licence ఇచ్చేశారన్నమాట వారిపని ఏమిటంటె, షావుకార్లు మిల్లు యజమానులు ధరలు పెంచుకొంటూపోతే, దాని మీద వీరు ముద్రవేయడము ఇది వారిపని బ్రహ్మానందరెడ్డిగారు తన statement లో చెప్పారు బలరామిరెడ్డిగారి తన statement లో చెప్పారు అందుకని ఏమిటంటె, వాళ్లకు కళ్లెములేని గుర్రముల లాగా పెంచుకొంటూ పోవడమే పని అయిపోయింది ఈ విధంగా ఇంకా ధరలను పెంచడానికి అవకాశము కలుగజేయడానికే ఈ ప్రభుత్వము ఉన్నది తప్ప మరేమీ కాదు. ఈ plan లో, ఈ దేశంలో బీదలు కూడా ఒక భాగమని ఈ ప్రభుత్వము గుర్తించాలి శ్రమపడేవారు బాధపడుతున్నారని గుర్తించాలి కాని వాడికి plan లో ఏమీలేదు, సరుకులన్నీ కూడా పెరిగిపోయినాయి ఇంకా పైగా మన వ్యవసాయ కార్మికులకు చాలా పని రోజులు తక్కువైనాయి కొంతమంది చెపుతున్నారు పని రోజులు ఎక్కువయినాయని చాలా తక్కువైనాయి మా ప్రాంతములో ఇదివరకు కోతపనులు, 4 నెలలు, 6 నెలలు ఉంటె, ఇప్పుడు అవి తగ్గిపోతున్నాయి వలస ప్రాంతాల నుంచి ఒక ప్రాంతము నుంచి ఇంకొక ప్రాంతమునకు ప్రజలు ఎక్కువ వస్తున్నందువలన నెల రోజులు ఉన్నటువంటి కోతలు ఇప్పుడు 20 రోజులకు కూడా ఉండడం లేదు అందుకని, 12 నెలలు బ్రతకవలసినవాడు, తప్పనిసరిగా 4 నెలల కూలితోనే బ్రతకవలసిన పరిస్థితి యున్నది మరి ఆ విధంగా ఎట్లు బ్రతకగలడని మనము ఆలోచించవలసి యున్నది అనేక రకాలుగా ఇబ్బందులపాలు అవుతున్నాడు అందుచేత వీళ్లకు తిండిపెట్టే బాధ్యత మనము వహించడంలేదు తరువాత ధాన్యము కొరత విషయంలో, బందరు పట్టణములో ఏమీ కొరత లేదు కొన్ని వేల బస్తాలు మిల్లులలో ఉన్నాయి కాని fair price shops కు వెళ్లితే 3 కిలోలకంటె ఎక్కువ అమ్మరు మిల్లుకు వెళ్లితే బస్తా ఇస్తారు రసీదు చూపించవద్దంటారు ఇంతెందుకు మామూలుగా అమ్ముకోనివ్వరాదా? అదికాదు మూడు కిలోలకు ఎక్కువ అమ్మకూడదని చెప్పుతారు దీనివలన ఏమవుతున్నదంటె, మంచి మనిషి కూడా దొంగతనంగా తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది అటువంటి పరిస్థితి ఈ ప్రభుత్వము కలుగజేస్తున్నది అందువల్ల ఇది చాలా లోపభూయిష్టమైన విధానము ఇది పెరగడానికి ఇంకా కొన్ని

కారణాలు ఉన్నాయి పెద్ద పెద్ద భూస్వాములకు బ్యాంకులు పెట్టుబడి పెట్టు తున్నాయి దానితో తాను ధాన్యాన్ని తాకట్టు పెట్టి ఆ ధాన్యాన్ని release చేయకుంటే, బాగా ధర పెరిగినప్పుడు అమ్ముతాడు అది కూడా ఈ ధరలు పెరగడానికి కొంత కారణం అవుతుంది ఆ రకంగా పెద్ద వారైతే అప్పు, పెట్టుబడి దొరుకుతుంది దానితో ఇంకా బాగా అభివృద్ధి అవుతాడు కాని పేద రైతుకు అప్పు దొరకక, పెట్టుబడి పెట్టుకోలేక మరి అధ్వాన్న పరిస్థితిక వస్తాడు పెద్ద రైతులకు, భూస్వాములకు ఆ ఇబ్బంది లేదు ఇంకొకటి చూడండి Inter state కు మనము బియ్యము పోనివ్వకుండ లేదు అంతేకాదు, ఇతర జిల్లాలకు కూడా పోనియకుండా చేస్తున్నారు నేను నెల్లూరు పట్టణం వెళ్ళాను అక్కడ గూడూరు బియ్యము తీసుకువెళ్లడానికి దొంగతనంగా రైలులో దిగి వెళ్ళు తున్నారు మరి ఈ విధంగా ఒక జిల్లాలోనే రైతు ఒక చోటనుంచి ఇంకొక చోటికి తీసుకుపోవడానికి వీలులేకుండా చేసినారు దాని వలన దొంగతనంగా తీసుకుపోవలసి వస్తున్నది దాని కొరకు T S Os పెట్టి, clerk posts పెట్టారు అక్కడికి గుమాస్తాలుగా ఉన్నవాళ్లను కొంతమందిని పంపిస్తున్నారు ఆవిధంగా checking ఉన్నది ధాన్యము ఎగుమతి కాలేదనుకొంటే పొరబాటు వారికి మామూళ్ళు ఇచ్చి తీసుకొని పోతున్నారు ఇదివరకు rationing అంటె ప్రజలు భయపడిపోయేవారు ఇప్పుడేమి జరుగుతున్నది, ఎవరైనా రైతు ఒకబస్తా తీసుకు వెళ్లలేకపోవడం అనే సమస్య లేదు అంని చేతిలో ఒక రూపాయో, అర్థ రూపాయో వేస్తే వెళ్లిపోతుందిన్నమాట మరి ఈరకంగా rationing ఉంటె, corruption ఇది అన్నదమ్ములుగా ఉన్నాయి మరి దీనిని ఏరకంగా avoid చేయాలో ఆలోచించవలసియుంటుంది దీని సాధక బాధకాలు ఆలోచించకుండా ఈ సమస్యను పరిష్కారం చేయలేరు దీనిపైన ప్రజలు వచ్చి ఏదైనా చెప్పుకొంటె, కాల్పులకు దిగుతారు నేను ఇంకొకటి అడుగుతున్నాను మనము 70 లక్షల టన్నులు పండిస్తున్నామని, కనుక నే అందులో 8 లక్షలు బయటికి పంపిస్తున్నామని అంటున్నారు మరి ఈకరువు ఎందుకు వచ్చిందని బియ్యము అంతా ఏమై పోయింది? ఎక్కడికి పోయింది అని ఆలోచిస్తే, బియ్యం అమ్ముకొనేవాళ్లకు తమ సరుకు దాచుకొని అమ్ముకొనేటానికి ఒక incentive కలుగజేస్తున్నారు ప్రభుత్వము ఎందుకంటె ఎంత ఎక్కువ దాచుకొంటె, అంత ఎక్కువ ధరలు వస్తాయికనుక అటువంటి incentive వ్యాపారస్థులతో ప్రభుత్వము create చేస్తున్న దని నా విశ్వాసము బందరు వెళ్ళండి, చాలా బియ్యము ఉన్నవి గుడివాడ వెళ్ళండి, చాలా బియ్యం ఉన్నవి ఇదంతా వ్యాపారస్థులు దాచుకొంటున్నారు. ఇవన్నీకూడా ఆలోచించండి ఇంకొకటి ఉన్నది పేదవాళ్ళందరుకూడా భూములు చేసుకొంటారు ఇంగ్లీషువారి హయాములోకూడా ఎక్కడపడితే అక్కడ భూములు చేసుకొనేవారు కరువు వచ్చిందంటె, ఇప్పుడేమిటంటె, ఒకరమే చేసు కొంటామంటారు ఇంకొకరు ఏమిటంటె మాకు నీరు supply లేదు, కనుక నెలవులేదు సాగులేదు అని అంటున్నారు కాని అటువంటివారిపైనకూడా 5 రెట్లు, 10 రెట్లు penalties వేస్తున్నారు పేదవారు చాలా భూములు చేసు కొంటున్నారని 419 G O చేసి నెలవులేని సాగుక్రింద, వారిమీదకూడా అధిక పన్నులు వేస్తున్నారు. ఈ సంవత్సరం అయిదురెట్లుకంటె తగ్గించకూడదని అంటె

ఒకరోజుకిమీద ఒక ఎకరాకు 130 రూపాయలవరకు వేసినారు దానిద్వారా తొందరగా భూములు విడిచిపెట్టి వెళ్ళిపోతున్నారు ఈవిధంగా పేదవాళ్ళకు, హరిజనులకు చాలా నష్టము కలుగుతున్నది అందువల్ల ప్రభుత్వము ఈవిధానాన్ని అవలంబించడం చాలా పొరబాటని, దీనిని తప్పనిసరిగా సరిదిద్దుకోవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను ఆఖరున, ఇంకొక విషయము గిరిజనులు విశాఖ జిల్లాలో అనాదిగా పోడుకొట్టుకొని వ్యవసాయం చేస్తున్నారు కాని ఇప్పుడు మైదానప్రాంతాలలోనుంచి వెళ్లినటువంటి రైతాంగం, ఆ భూములను కాజేస్తున్నారు వారి భూములను కాజేయకుండా ఉండడానికి ఒక G.O కూడా ఉన్నది కాని అదేమీ అడ్డుకోవడంలేదు దానిని అమలు చేయడంలేదు వారేమో భూములు కాజేస్తున్నారు ఈరకంగా గిరిజనులకు అన్యాయం జరుగుతున్నది ఇటువంటి సమస్యలన్నీకూడా వున్నాయి ఈ పేదవాళ్ళగురించి ప్రభుత్వం ఏమీ చేయడం లేదు ఉదాహరణకు, Social Welfare Department వున్నది దీంట్లో హరిజనులకు, వాళ్ళందరికి scholarships ఇస్తున్నారుకాని ఇప్పుడు నవంబరు వచ్చిందికదా, ఈ రోజువరకు కూడా Central scholarships గా, renewal of scholarships, ఈరోజువరకు వారికి అందలేదు ఈ విధంగా అయితే, వారు ఏరకంగా చదువుకొంటారు, ఏరకంగా బడికి పోగలరు Administration లో ఆ రకమైన ఒక redtapism బయలుదేరి, ఇచ్చే నాథుడు ఎవరో, ఇవ్వని నాథుడు ఎవరో తెలియకుండా వున్నది దీనికి కొన్ని కారణాలు వున్నాయి ఎవరైతే ఇక్కడికి హైదరాబాదుకు వస్తారో వారికి sanction అవుతుంది అంతేకాదు, ఈ scholarships అన్నీ జిల్లా పరిషత్తులకు ఇచ్చారు కాని ఇంతవరకు ఎన్నెన్ని scholarship forms వచ్చాయో, ఎవరికి ఇవ్వాలో lists ఏమీ లేవు ఏమి చేయలోకూడా తెలియదు ఏమి చేయాలోకూడ లెదు ఎందుకని? తనయొక్క బిడ్డఅయితేగదా ఎక్కెక్కి ఏడ్చేది? నాకు రావడంలేదుకదా, ఎవడికో నేను ఎందుకు ఇవ్వాలి అని ఉదాసీనభావం ప్రబలి ఎవరూకూడ చూడటంలేదు అందువల్ల ఈ రకంగా వచ్చిన benefits ఒకరకంగా తీసేసుకొనడంగా వున్నది ఎన్ని Acts చేసినా, బీదవారికి ఎన్ని కమిటీస్ వేసి పరిశీలించినా, బీదవాడు బీదవాడే అవుతున్నాడు, కలిగినవాడు ఇంకా భాగ్యవంతుడు ఉన్నాడు కనుక ఈ రాజ్యాంగంలో బీదవానికి భాగం లేదు అందువల్ల ఈ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని మీరందరూ ఆమోదించాలని కోరుతూ విరమిస్తున్నాను

శ్రీ తెన్నేటి విశ్వనాథం — Food Minister ను అడుగుతున్నాను గత సంవత్సరం rice production ఎంత? ఈ సంవత్సరం estimated production ఎంత? అది చెబితే discussion కు సులభం అవుతుంది

శ్రీ ఎ బలరామిరెడ్డి — Last year's production—43 5 lakhs and something ఈ సంవత్సరం ఇంకా అంకెలు రాలేదు This year ఇంకా forecast కాలేదు It is more than that అంటున్నారు

Sri P Anthony Reddy —Mr Speaker Sir, after hearing the members of the Opposition, condemning the Government for all the sins committed by the officers, by the people and by everybody in the world, I came to the conclusion that the Government is absolutely

bad But I do not think, in this world of ours every Minister is some body directly descended from heaven They are all human beings like everyone of us They are not omnipresent or omniscient or omnipowerful If such is the case in this administration, certain lapses are likely to occur For these lapses which might have been done by the officers or might be due to some other people, you cannot blame the Government Sometimes our opposition members were getting examples out of context This reminds me of an eccentric preacher who was preaching and supporting suicide When somebody asked him why he is supporting suicide, he said 'Bible enjoins him to do so' When he was asked to quote, he said 'Judas went and hanged himself', and again he quoted 'go and do likewise' If you have got examples out of context, one is likely to be mis-understood and put the blame on innocent man too In this affair of our food policy and to some extent the supposed failure of the Government in solving this food problem, I think, the approach of the opposition members has not been constructive On the other hand they are the people who brought the scare that the country and the State are short of food. No doubt the country is short But the creation or the propagation of scare naturally put some sort of fear in the individual and some sort of aid of gain in the merchants

When the scare is created it is understood that in due course the prices will shoot up and naturally the merchant began hoarding Thus, the Opposition Parties to a great extent, are responsible for the hoarding of these foodgrains both by the individuals and the merchants If, on the other hand, their approach had been more constructive, I think, things would not have gone to this extent Secondly the Opposition members' approach was not constructive in another way too They began to organise in some cases even looting and when the police fired they said, the Police has been in the wrong

Sri T Nagi Reddy -On a point of order I am sorry to interrupt When the hon'ble member says that the Opposition Parties organised looting, he should give us some examples, otherwise, he should withdraw it

Sri P Anthony Reddy —I have said, in some cases, Opposition Members seemed to have organised looting At least the information I have got is that in Guntakal, where I enquired some of my friends, it was stated that they were instigated by them—because Congress people will never instigate the looting of the Central Stores in Guntakal

Sri T Nagi Reddy —In my statement I had said that there are people who are capable in Guntakal of doing certain things and I would like to bring to the notice as to who was responsible for the bigger damage that was caused on that day I would like to get that information and I am sure, the Government will find out the culprit

Sri P Anthony Reddy —Next also Sir, I feel that the Opposition Members' approach was not constructive They organised hartals in some of the towns I know when they insisted on the closure of shops, some sort of threat was used and some of the hotel-keepers

shop-keepers in Anantapur town were threatened and the hoardings were looted and therefore they had to close the shops to safeguard these

Sri T Nagi Reddy —It is not correct

Sri P Anthony Reddy -Such an approach was not constructive If, on the other hand, the Opposition Members had approached the problem more constructively, I think, things would not have gone to such an extent and the problem would have been solved in a more peaceful way No doubt the country is short in food Nobody denies it After all till 1936, India was almost self-sufficient It is in 1936 Burma was separated from India With the separation of Burma from India, naturally the supply of Burma rice was almost precluded from coming to India Thus the shortage of food, in addition to growth of population, almost came in existence During the world war, I think, in 1943 also, you remember, that there was a famous Bengal Famine It was, to some extent, due to the separation of Burma and another extent due to the war situation in the country Then, I remember, the British Government was in power They began the slogan of Grow More Food In another four years Pakistan was separated from India In India it is 80 per cent of the population and Pakistan it is only 20 per cent We had rice supplying areas and wheat supplying areas India lost to an extent of 65 per cent Thus the food shortage was aggravated after the separation of Pakistan from India Added to that, Sir, in Pakistan about 45 per cent of the cultivable land was irrigated while in India it was only 20 per cent Thus our food production, to a great efftent, affected due to the separation of Pakistan from India Added to that, as we were not sure of getting enough supply of jute and cotton from Pakistan, some of the lands where we can cultivate jute and cotton have been converted and thus the problem was still further aggravated Knowing the actual need of the country now the problem arises whether our Government, both at the Centre and at the State level, have been tackling this problem, were they aware of the fact that the country is short of food ? In the First Plan period itself our Government had given priority for agriculture They were aware of the problem and they want to tackle the problem as quiclkly as possible Therefore, in the First Plan, Second Plan and even in the Third Plan, they gave highest priority for agriculture In tackling this problem, they have to face rather they have to tackle it from two fronts—first tackle the problem to solve the minimum necessity and also to takle the problem at long-range Therefore, the Government began to encourage minor irrigation, began to encourage digging of wells at almost every place easily and freely began to give loans to the ryots to carry on this digging of wells and adopt intensive method of agriculture They also encouraged to give fertilizers, pesticides on subsidised basis as well as on loan basis Thus we see that the Government was doing all they could do in order to increase agricultural production Later on with a long range view, they took up major irrigation works to bring in as many acres of land as possible under irrigation in due course The Nagarjuna Sagar and various other big projects have been taken up or began to be constructed with this long range view But still we have to depend mostly on the monsoon Everyone of us know that the monsoon has its own

vagaries It gives rains when we do not require and it does not give any rain when we do require Thus, very often, we are effected by natural calamities like floods as well as drought In such case any Government will not foresee such things and will not be able to tackle the food problem just in a few months Therefore, I would like to request the Government, rather I would give a few suggestions to the Government that hereafter intensify agriculture It is said, in America about 7 per cent of the population have taken to agriculture Thus the 7 per cent of the population, supplying the national needs, are exporting more than 50 per cent of the products If Americans can intensify their agricultural products, why not we ? I suggest to the Government to study these methods—not only American methods—and see whether we can adopt a few of them and see that our agricultural production is double or tribled or even four times increased Secondly, we must also bring in a slogan, lease them a well, a motor and three acres for every individual In this case our Minister for Electricity should come to the rescue The rules that are existing for laying up lines for agriculture purposes are so difficult for the places like Anantapur, Chittoor and Cuddapah districts They are from a decade The present rules will always be not paying, if you want to supply power for agricultural purposes I would like to suggest to the Minister that till the transformer is fixed, the expenses of the lines should be borne by the Department itself or by the Government or by the Planning Commission Once the transformer is fixed, the lines from the transformer to the well should be charged and percentage of amount should be calculated If this system is adopted, I think, almost every village, especially in Rayalaseema districts, can bring in about 100 to 200 acres of land under intensive system and this will go a great way to solve the food problem of our country Lastly Sir, I commend the Government for what all they are doing for the intensive cultivation by subsidising loans, by offering loans, fertilizers, encouraging digging up wells I request that they should adopt the new method of supplying power I think, in due course, every village can be self-sufficient and to a very great, extent our food problem would be solved

శ్రీ పి గున్నయ్య (కొత్తూరు): —అధ్యక్షా, అపోజిషన్ వారు ఆహార సమస్యపై ప్రభుత్వంమీద విశ్వాసరాహిత్య తీర్మానం యీనాడు తీసుకువచ్చి నందుకు నేను విచారిస్తున్నాను ఇది సబబుగా లేదని నేను అనుకొంటున్నాను ఈ విషయం చాలా సామాన్యమైనది ఒక నాన్ ఆఫీషియల్ రోజున మనం డిస్కస్ చేసుకొని ప్రభుత్వదృష్టికి తెస్తే, సరిపోయే విషయానికి ప్రభుత్వంమీద విశ్వాసంలేదని యీ తీర్మానం పెట్టటం సరైందికాదు ఈ నెలలోనే శ్రీకాకుళం జిల్లాలో పొందూరు నియోజకవర్గంలో బై ఎలక్షన్ జరిగింది ఏదో యీ నెలలోనే ఆహారపదార్థాల సమస్యను చాలా గడ్డుసమస్యగా పరిగణించినమాట నిజమే ఆహారదినుసులు ప్రజలకు సప్లయిచేయటానికి మన రాష్ట్రంలో విశాఖ పట్నం, విజయవాడ మొదలైన ముఖ్యమైన పట్టణాలలో రేషనింగ్ పెట్టాలి అన్నదానిమీదట కొంత అలజడి వచ్చింది దానిని సరిదిద్దుకోటానికి అప్పుడే తగిన ప్రయత్నాలు ప్రభుత్వం చేసింది పొందూరు నియోజకవర్గంలో ఉన్న ప్రజలు యీ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్‌ను గెలిపించింది

అక్కడ అపోజిషన్ పార్టీ ఉంది, స్వతంత్ర పార్టీ ఉంది కాంగ్రెస్ వారు, ముఖ్య మంత్రి, ఇతర మంత్రులు గవర్నమెంట్ కార్లు జిల్లాపరిషత్ జీపులలో తిరిగి కాంగ్రెస్‌ను గెలిపించారని ఇందాక అచ్చన్నగారు అన్నారు కృష్ణా, గోదావరి జిల్లాలనుండి అచ్చన్నగారి పార్టీకి చెందిన చిన్న కార్లు అక్కడకు ఎన్ని వచ్చాయో అక్కడ ఉన్న ప్రజానీకానికి తెలుసు ఆ నియోజక వర్గంలో మూడు రోడ్లు ఉన్నవి నేను-అక్కడ 60 పోలింగ్ స్టేషన్స్ ఉంటే, ఆ 60 పోలింగ్ స్టేషన్స్, నడిచి, బస్సులలో వెళ్లినపుడు, ఆ రోడ్లమీద ఎక్కడ చూసినా అచ్చన్నగారి కార్లు కొత్తవి కనబడేవి మేము ఎక్కడ బస్సు ఎక్కబోయినా, వారి కారులే అగుపించేవి ముఖ్యమంత్రిగారు రైలుదిగి, ఎవరో ఒక పాత కారు ఇస్తే, దానిలో తిరిగి, రెండు మూడు చోట్ల వారియొక్క సందేశం ఇచ్చి వెళ్లి పోయారు అలాగే పి డబ్ల్యు డి మంత్రిగారు వచ్చి, ఎవరికారులోనో తిరిగి వెళ్లారు మేము ఎంతో డబ్బు ఖర్చుపెట్టామని చెబుతున్నారు కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగారు ఒక జీపు పట్టుకొనివస్తే, ఆ జీపునే మేము ఉపయోగించు కొని పనిచేశాము మేము ప్రతి గ్రామం వెడితే, అక్కడ ప్రజలు మాతో ఇలా అన్నారు "ఈ ప్రభుత్వము, యీ బై ఎలక్షన్ ఎవరిది? మాది మన ప్రియతమ నాయకుడైన బ్రహ్మానందరెడ్డిగారికె నా వోటు, కాంగ్రెస్ సంస్థకే నేను ఓటు ఇస్తున్నాను మన సుస్థిరమైన యీ ప్రభుత్వాన్ని బలపరస్తున్నాను, ప్రతిపక్షాల వారు ప్రభుత్వం ధాన్యంధరలు హెచ్చుచేశారని భూమిశిస్తు పెంచారని అనేక మైన కల్లబొల్లిమాటలు చెబుతున్నారు, ఆ మాటలు మేము ఎంతమాత్రము నమ్మము, నూటికి నూరుపాళ్లు కాంగ్రెస్‌నే బలపరుస్తాము కాంగ్రెస్ ప్రభుత్వం మాది, మీది కాదు, పదిహేను సంవత్సరములనుండి మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మహా నాయకులు పరిపాలించిన ప్రభుత్వం ఇది ఏదో కొద్దిగా నూటికి ఒక పాలు ఏదైనా లోటు ఉంటే, మేము చెబితే తీరుస్తున్నారు, మహానాయకులు పరిపాలనచేసి యీనాడు మన బ్రహ్మానంద రెడ్డిగారికి పరిపాలన ఇచ్చారు, బ్రహ్మానందరెడ్డిగారు రైతు కూలీ లోకానికి చాలా ఆనందాన్ని కలుగజేస్తున్నారు, కాబట్టి, తప్పకుండా కాంగ్రెస్ విజయం మా విజయము" అని ప్రజలు భావించి, ఉత్సాహంతో కాంగ్రెస్‌ను అక్కడ గెలిపించారు అక్కడ 12 వేల చిల్లర కాంగ్రెస్ అభ్యర్థికి వోట్లు వచ్చాయి స్వతంత్ర అభ్యర్థికి 4 వేల చిల్లర వచ్చాయి ఒక వెయ్యి వోట్లు ఇండిపెండెంట్ అభ్యర్థికి వచ్చాయి మాకు మెజారిటీ వచ్చినన్ని వోట్లుకూడా ఆ రెండు పార్టీలవారికి రాలేదు ప్రజలలో అపోజిషన్ పార్టీ ఎడల విశ్వాసం పోయింది, అనటానికి అదే ఋజువు ప్రతిపక్షంవారు ఎన్నో ప్రయత్నాలు చేశారు, ఎన్నో అనరాని మాటలు అని ప్రచారం చేశారు కమ్యూనిస్టులను ప్రజలు నమ్మలేరు ప్రజలకు వారిపై విశ్వాసంలేదు ఎట్లాగూ యీ విశ్వాసరాహిత్య తీర్మానం గెలవలేరు అను కోండి అయితే మేము ప్రభుత్వాన్ని అడిగాము, గట్టిగా మాట్లాడాము అని తాము ప్రజలకు చెప్పుకొటానికి ఇప్పుడు ఇక్కడ మాట్లాడుతాము అని వారు అనుకొంటే—అధ్యక్షా, మేము కూడ మాట్లాడుతున్నాము మేము కూడ హెచ్చు ధరలు తగ్గించే ప్రయత్నం చేయండని, రైతులకు సరైన ధరలు ఇచ్చి, కూలీలకు, పేద ప్రజలకు సక్రమధరలకు ధాన్యం అందించాలని మా నాయకునితో చెప్పుకొన్నాము, మేము మా నాయకుని వెంట ఉన్నాము [illegible]

నూరుపాళ్లు ప్రజానీకానికి సహాయం చేస్తామని హామీ ఇస్తున్నారు అలాంటి పరిస్థితిలో ప్రతిపక్షంవారు యీ ప్రభుత్వం పోవాలని విశ్వాసరాహిత్య తీర్మానం తీసుకురావటం ఏమాత్రం సరిగా లేదని, నేను చెబుతున్నాను

ఇదివరకు 1954 లో కర్నూలులో అలాగే నాగిరెడ్డిగారు చాల కోపంతో మమ్మల్ని యింటికి పంపించారు వాళ్ళందరు యింటివద్గర ఉండిపోయారు 60 మందికి 20 మందో ఎందరో వచ్చారు అధ్యక్షా, అలాంటి పరిస్థితులలో ఆంధ్ర దేశంలోగాని లచ్చన్నగారు శ్రీకాకుళం జిల్లాలోగాని మరొక election పెట్టించి ఈ issue మీదనే వారు పోటీ చేయండి మేము పోటీ చేస్తాము ప్రజలలో నుంచి విశ్వాసరాహిత్య తీర్మానం గెలిపించుకోవాలి ఇక్కడ ఏదో నలుగురు ఉన్నాము పెద్దగా మాట్లాడుతున్నాము అంటే మాకు time యివ్వరు వారికి ఎక్కువ time యిస్తారు కాబట్టి వారు మాట్లాడుతారు అన్నవారు మాట్లాడవచ్చు కాని ప్రజలలో మట్టుకు ఈ ప్రభుత్వం మీద 100కి 99 పాళ్ళు విశ్వాసం ఉన్నది ఒక పాలు చిన్న లోటు ఉన్నది ఆ రామ రాజ్యంలోను ఉన్నది కృష్ణుని పరిపాలనలో ఉన్నది భారతములోకూడ ఉన్నది అలాంటప్పుడు ఏదైనా ఉంటే పెద్దలు విశ్వనాథంగారు, నాగిరెడ్డిగారు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు పరిపాలన చేస్తున్నటువంటి లీడరుగారితో సంప్రదిస్తే తప్పకుండా ఆ లోటును భర్తీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది Minor irrigation విషయమై మా లచ్చన్నగారు మాట్లాడారు మా జిల్లాకే ఈ సంవత్సరం 80 లక్షల రూపాయలు చెరువుల మరమ్మతుకోసం యిచ్చారు ఇంకా hospital గురించి మాట్లాడారు మా జిల్లాలో హాస్పిటల్స్ ఎన్నో అభివృద్ధి అయినాయి ఇచ్ఛాపురం హాస్పటల్‌కు ఒక్కదానికే 8 లక్షల రూపాయలు యిచ్చారు ఒరిస్సా గవర్నమెంటు ఈ అభివృద్ధి కార్యక్రమం చూసి ఆంధ్ర దేశంలో ఆంధ్రప్రభుత్వం ప్రజలకి చేస్తున్నటువంటి కృషి వైద్య సౌకర్యం, విద్య, విద్యుచ్ఛక్తి, నీటి పారుదల మొదలైనవన్ని ఒరిస్సాలో జరగలేదని ఆ ఒరిస్సా ప్రభుత్వంతో అచ్చటకు దగ్గరగా ఉన్నటువంటి ప్రాంత ప్రజలు దెబ్బలాడుతున్నారు ఇలాంటి ఆదర్శమైన పనిని ప్రభుత్వం , చేస్తున్నది చేస్తున్నప్పటికి కూడ ఏదో విధంగా లేనిపోని అల్లరిని ప్రజలలోనుంచి రెచ్చగొట్టడానికి opposition వారు లేవడం మంచిదికాదని నా ఉద్దేశ్యం హరిజనుల విషయంలో జాపనయ్యగారు చెప్పారు హరిజనుల విషయంలో 100 కి 99 పాళ్ళు ప్రభుత్వం ఎంత చేయాలో అంతా చేస్తున్నది ఇంకా చేయడానికి కూడ ప్రయత్నం చేస్తున్నది ఈ దినమే పురపాలకశాఖ మంత్రిగారు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు ఎప్పుడూ కని విన నటువంటిది, వ్యవసాయ కూలీలకు కూడ యిండ్లు కట్టుకోడానికి స్థలాలు, యిండ్లు కట్టుకోడానికి తగినటువంటి డబ్బు యిస్తాము అని ఈ House లోనే చెప్పారు అలాగే కార్మికులకుకూడ కావలసిన యిండ్లు కట్టుకోవడం జరుగుతుంది ఈ పట్టణానికి 5 6 రోజుల క్రితం వచ్చాము బియ్యం కరువు కరువు అని చెపుతున్నారు ఏ దుకాణం దగ్గరికి వెళ్ళినప్పటికి, రూపాయ డబ్బులు పట్టుకెడితే బియ్యం యిస్తున్నారు రైతులకు 33 రూపాయిలు ధర యిచ్చారు అని మా లచ్చన్నగారు చెపుతున్నారు రైతుల దగ్గరకు వెళ్ళి రైతులకు అన్యాయం చేస్తున్నారు మీమీద

శిస్తులు వేస్తున్నారు అని చెపుతూఉన్నారు ఇక్కడ House లో రైతులకు డబ్బుయిస్తే తప్పుఅని చెప్తున్నారు మరి రేపు opposition వారు రైతులకు ఎలాగు చెప్పగలరు? ఒక న్యాయమైనటువంటి opposition తప్పకుండా ఉండాలి విశ్వనాథంగారు నాగిరెడ్డిగారు పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు రాజగోపాలచారిగారి దగ్గరనుంచి మద్రాసులో ఎంతో power గా అడిగేవారు, చేయించేవారు ప్రభుత్వం చేయవలసినదంతా opposition చేయించాలి కాని అసలు పీకేపట్టుకుంటాము అని చెప్పడం చాలాఅన్యాయం అవిశ్వాసతీర్మానం ఈ చిన్నవిషయానికి, 15 ఏళ్ళనుండి శాసనసభ్యులుగా వస్తున్నటువంటి నాగిరెడ్డిగారు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు విశ్వనాథంగారు తేవడం నాకు విచారకరం దయచేసి ఈ చిన్నవిషయానికి వారు మామీద కోపపడకుండా ఈ ప్రభుత్వాన్ని వారుపూర్తిగా బలపరిచి ఈ తీర్మానాన్ని withdraw చేసుకుంటారని వారిని వినయపూర్వకంగా ప్రార్థిస్తూ శెలవుతీసుకుంటున్నాను

శ్రీ కె లక్ష్మీనరసింహారెడ్డి (వరదన్నపేట) —అధ్యక్షా, ఆహారసమస్యపై అధికోత్పత్తి సాధించలేకపోయింది అని ఈ చర్చలవల్ల తెలుస్తున్నది మన ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన సంఘటనలవల్ల కూడ తెలుస్తున్నది ఇంతడబ్బు ఖర్చుచేసి యిన్ని సంవత్సరాలనుంచి అధికోత్పత్తి సాధించలేనందుకు చాలా విచారం వెలిబుచ్చుతూ ప్రభుత్వం ఈ డబ్బునంతా జీత భత్యాలకు ఎక్కువ ఖర్చుచేసి రైతులకు సదుపాయాలు పూర్తిగా చేయలేదని నేను భావిస్తున్నాను వారికి సక్రమంగా సకాలంలో అందించినట్లయితే ఎక్కువపంట పండించి దేశానికి సేవ చేసినవారు అవుదురు ఇప్పుడు సాంద్ర వ్యవసాయం అని తలపెట్టినారు దాహం అయినప్పుడు బావిత్రవ్వకోడానికి ప్రయత్నించిన తీరుగా, కరువువచ్చినదని రైతులు సాంద్ర వ్యవసాయ పథకం అని ఎక్కువ డబ్బు ఖర్చుచేయాలని ప్రయత్నం చేస్తున్నారు అదే యింతకుముందు చేస్తే బాగా వుండేది దానికైనా కావలసిన సూచనలు, ఎరువులు మొదలైనవి సకాలంలో యివ్వాలి ఇప్పుడుకూడ యిస్తున్నారు అనుకోండి నగదుమీద, ఎన్నోకాగితాలమీద వ్రాయించుకొని యిస్తున్నారు సకాలంలో యిస్తే వాళ్ళుఎక్కువ ధాన్యం పండించగలుగుదురు ఇంకొకవిషయం ధరలుపెరగడం బ్లాక్ మార్కెట్— ఎక్కువ కావడానికి ప్రభుత్వ విధానమే కారణం అని భావిస్తున్నాను

(Sri B Srirramamurthy in the Chair)

వస్తువులు కంట్రోలు చేస్తున్నారు అవసరం ఉన్నవాళ్ళకు సకాలంలో సక్రమంగా కావలసినంత యివ్వకపోవడంవల్ల బ్లాక్ మార్కెటింగ్, ఎక్కువ ధరలు అవుతున్నాయి కొంతమంది తెలిసినవాళ్ళు పైరవీ చేసుకోగలిగిన శక్తి ఉన్న వాళ్ళకు కంట్రోలు వస్తువులు దొరుకుతున్నాయి అవసరం ఉన్నవాళ్ళకు దొరకడం లేదు వీరిదగ్గరనుంచి వారు తీసుకొనడం కొరకు కొంతడబ్బు హెచ్చించి తీసుకోవలసివస్తుంది కొంతమంది యిదేపనిపెట్టుకొని చేస్తున్నారు దానివల్లచాల అవకతవకలు జరుగుతున్నవి ఈ ప్రభుత్వంలో ఏవైతే అవకతవకలు ఉన్నాయో—ఇంటి లక్షణాలు గోడలతో తెలుస్తున్నాయి అన్నట్లు మన ప్రభుత్వరంగంలో చేసే ఏచిన్నపని అయినా దానిని చూస్తే ఎంత పటుత్వంగా

ఉన్నదో తెలుస్తున్నది బస్సులు జాతీయం చేసినారు బస్సులునడిపిస్తున్నారు ప్రైవేటు వాళ్ళు నడిపించేవి ఎంతో లాభం గడిస్తున్నారు ఇన్నిసౌకర్యాలు ఉండి, ఇంత monopoly గా ఉన్నా, గవర్నమెంటుకు లాభంలేదు ప్రజలకు సౌకర్యం లేదు ఆ రెండు లేకపోయినాగాని గవర్నమెంటుకు నష్టం, ప్రజలకు అసౌకర్యం కలుగుతున్నది. ఇటువంటివి ఎన్నో డిపార్టుమెంటులలో ఎన్నో రంగాలలో జరుగుతున్నది ఇటువంటివి సరిచేస్తే బాగాఉండును అవినీతి, లంచగొండితనం, ప్రబలిపోయిందని ఎందరో పెద్దలు చెపుతున్నారు కాని దానిని సరిచేసేదానికి సరైన చర్యలు తీసుకోవడంలేదు చర్యలు తీసుకుంటున్నారుగాని సరైనచర్యలు తీసుకోవడం లేదు District level లో గాని తహసీల్ level లో గాని ఒక ఫిర్యాదు చేస్తే—అక్కడవాళ్ళమీద నమ్మకం లేకుంటేనే ఆంధ్రప్రదేశ్ మంత్రికో secretariat level కో అప్లికేషన్ యిస్తారు మళ్ళీ దానిని విచారణచేసేదానికి సంవత్సరం అయినతరువాతనో 6 నెలలు తరువాతనో మరల అదే district level కు తహసీల్ level కు పంపించి విచారణ చేస్తారు అంతలోపల వాళ్ళు ఏవైతె లోపాలు ఉన్నాయో, వాటిని సరిదిద్దుకొని, వాళ్ళుచేయ వలసినవి అన్నీ సక్రమంగా చేసుకొని ఏమి ఋజువుకాకుండా అవినీతి లంచగొండితనం పట్టుకోడానికి వీలులేకుండా అవుతున్నది ప్రభుత్వం గట్టిచర్యతీసుకోకుండా విఫలంఅయిపోయింది చాలామందిచెప్పినారు పొరపాట్లు, తప్పులు ప్రతిమానవునివల్ల అవుతాయి అదినిజమే అయితె అవి సర్దుకోవడం కూడ మానవుని లక్షణం మనవాని దగ్గర అన్ని సుగుణాలు ఉన్నాయిగాని రెండేలేవు, చెపితేవినడు తనకుతోచదు అన్నట్లు మనప్రభుత్వంలో అటువంటి విధానంఉన్నట్లు నేనుభావిస్తున్నాను వేరెవాళ్ళు ఎవరైనా సూచించినప్పుడు నిజమా అబద్ధమా తెలుసుకొని దానిని సక్రమంగా చేస్తే బాగాఉంటుంది ఎవరి వీపువారికి కనబడదుఅన్నట్లు వారుచేసేపొరపాట్లు వారికి కనబడవు వారికి తెలియదు ఎవరైనా చెబితే మమ్మల్ని ఏదోబహిరంగంగా వీళ్ళంతా వ్యతిరేకిస్తున్నారు అనే భావంలేకుండా మంచిసూచనలు యిస్తున్నారు అని వారు హృదయ పూర్వకంగా విచారించుకొని చూస్తే దేశంబాగుపడుతుంది అందరికి లాభం అవుతుందని నేను భావిస్తున్నాను

శ్రీ వి వి కృష్ణంరాజు (తుని) — అధ్యక్షా, ఇంతవరకూ అపోజిషన్ పార్టీవారు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ జరుగుతూ వస్తున్నది పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు మొట్టమొదట మాట్లాడుతూ మొదట్లో తాము కర్నూలులో అవిశ్వాస తీర్మానం తీసుకువచ్చామని, అప్పుడు సఫలీకృతమయ్యామని చెప్పారు అప్పుడది వారిప్రయోజకత్వమేమీ కాదని, అప్పట్లో శంకరరెడ్డి, కాంగ్రెసుపార్టీలో వున్నా ప్రజాపార్టీ వగైరాలతో కలిసి ఆనాడు ఆ విధంగా జరిగిన మాట వాస్తవమేకాని, అప్పుడు మాత్రం అది కమ్యూనిష్టు పార్టీ వారి యొక్క ప్రయోజకత్వం కాదని మాత్రం అందరికీ తెలుసు తదుపరి ఎలక్షన్సు జరిగిన తరువాత, ప్రజలు కాంగ్రెసు ప్రభుత్వంపై వుండే అగ్రమైన ప్రేమాతిశయాలు అందజేశారు చరిత్ర చూస్తే ఆ విషయం తెలుస్తుంది అయితే

యీనాడు యీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి ఒక ప్రత్యేకమైన కారణం వుందని నా అభిప్రాయం ఇది ఒక్క మన రాష్ట్రంలోనే కాదు, ఇది బహుశా ఆలిండియా పాలసీగా యీ కార్యక్రమాన్ని జరిపే అవకాశ మున్నట్లుగా కనిపిస్తున్నది అయితే ప్రజాపార్టీ, స్వతంత్రపార్టీ వగైరాలన్నీ యిప్పుడు కమ్యూనిస్టుపార్టీతో కలిసి యీ తీర్మానాన్ని బలపరచడం అనేదిమాత్రం చాలా విచారకరమైన విషయమని మనవిజేస్తున్నాను ఎందుకంటే యీ నాడు ప్రజా పార్టీవారుగాని, పి యస్ పి వారుగాని యిదివరకు జాతీయోద్యమంలో కాంగ్రెసు సంస్థలో వుండి, ఎంతో సేవచేసి, స్వరాజ్య సముపార్జనకు ఎంతో కృషి చేసిన వ్యక్తులు యీనాడు దేశం అపారమైన విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో వారితో చెయి కలపడం చాలా విచారించవలసిన విషయం ఈ విషయాన్ని ప్రత్యేకంగా ఎందుకని చెప్పవలసివస్తున్నదంటే—యిది మన రాష్ట్రస్థాయిలోనే కాదు, ఆలిండియా స్థాయిలో జరుగుతున్నదని, జరుగబోతున్న దని మనవిజేస్తున్నాను చైనావారి ఎగ్రెషన్‌దృష్ట్యా, యిక్కడ చైనా సానుభూతి పరులు తీసుకున్న స్టాండ్‌దృష్ట్యా దేశంలో ఆసేతు హిమాచల పర్యంతం ప్రజల్లో వారి పలుకుబడి తగ్గిపోవడం అందరికి తెలిసినదే ఈ సమయంలో ఫుడ్ ప్రాబ్లెం వగైరాలను తీసుకొచ్చి ప్రజలను పురిగొల్పి వారి సానుభూతిని పొందాలని యింకా గత్యంతరం లేక యిలాంటివాటకి దిగడం తప్ప వేరుగా ఏమీ కాదని మనవి జేస్తున్నాను చైనావారు చూస్తే లఢక్, నేఫా ప్రాంతాలలో వచ్చి కూర్చు న్నారు ఎప్పుడు ఎలాంటి పరిస్థితి వస్తుందో చెప్పలేము గత పదేళ్లలోను వారు అనేకరకాలైన ఉపన్యాసాలు ప్రజలలో చేసి ప్రజలను మోసగించడం, వారు ఆ విషయం తెలుసుకోనడం జరిగింది ప్రజలు అందువలననే ప్రతిసారీకూడా కాంగ్రెసుపై తమకుగల ప్రేమాతిశయాలను తెలియజేస్తూ వచ్చారు ఇప్పుడు యీ అవిశ్వాస తీర్మానము పేరు చెప్పుకొని కొంత పలుకుబడిని సంపాదించుకోవా లని ప్రయత్నిస్తున్నారు అక్కడ చైనావారు హిమాలయ పర్వత కనుమలలో కూర్చున్నారు ఇక్కడ వుండే హిల్‌ట్రైబ్స్ మధ్య పలుకుబడి సంపాదించి అక్కడ గుడారాలను వేసుకోవాలని భవిష్యత్తులో ఒక పెద్ద ప్రోగ్రాం వేసుకుని యీ విధంగా యిప్పుడు చేయడం జరుగుతున్నదని కొంతమంది విజ్ఞులు చెప్పిన విషయాలు తమద్వారా మనవిజేస్తున్నాను ఎందుకంటే—యీ మధ్య శ్రీకాకుళంలో అక్కడ వుండే హిల్‌ట్రైబ్స్‌ను ప్రోత్సాహపరచి, అక్కడ భూస్వాముల సస్యాలను కోసుకోవడం, వాతావరణాన్ని ఉద్రేకపూరితం చేయడం, తద్వారా వారిని వశపరచుకుని అక్కడ స్థావరాలను ఏర్పాటు చెసుకోవడానికి ప్రయత్నించడం జరిగింది ఈనాడుకూడా అలాంటి కార్యక్రమముతోనే యీ అవిశ్వాస తీర్మానమును తీసుకువచ్చి సానుభూతి సంపాదించుకోవాలని ప్రయత్నిస్తున్న సంగతి అందరికీ తెలుసు ఆ కార్యక్రమానికి యిది నాంది ప్రభుత్వము ఏదో చేసిన దానిపై వచ్చిన తీర్మానము కాదిది

ఇంక రెండవ విషయం ఆహారసమస్య ఇందులో ఒక ముఖ్య విషయం మనం గుర్తుంచుకోవాలి భారతదేశానికి స్వరాజ్యం రాకముందు యితర దేశాల నుండి వెయ్యికోట్ల విలువగల ఆహార ధాన్యాలను తెచ్చుకోవలసి వచ్చేది

స్వరాజ్యము వచ్చిన తరువాత, ప్రణాళికా బద్ధంగా మనం కార్యక్రమాలను కొనసాగించుకొనడం మొదలుపెట్టి మొదటి ప్రణాళిక ముగిసి, రెండవ ప్రణాళిక పూర్తి కావస్తున్నదనే సమయానికి 750 కోట్ల విలువగల పదార్థాలను తెప్పించుకొనే స్థితికి వచ్చింది మూడవ ప్రణాళిక అంటే 64 వ సంవత్సరానికి వచ్చేటప్పటికి 600 కోట్లకు ఎచ్చినదంటే అందుకు మన ప్రణాళికబద్ధమైన కార్యక్రమం, ప్రభుత్వం ద్వారా వచ్చిన అనేక కట్టడాలు, సబ్సిడీ వెల్స్, ఫెర్టిలైజర్స్ సకాలంలో యిచ్చి రైతును ప్రోత్సహించడం మొదలైన వాటివలన పర్ కాపిటా ఇన్‌కమ్ పెరగడం పంటకూడ అధికం కావడం జరిగిందని మనవిచేస్తున్నాను లెక్కలు చూస్తే యీ విషయం మనకు స్పష్టంగా తెలుస్తుంది అంతేగాక, దేశంలో ఆహార కొరత వున్న ప్రాంతాలలో సరసమైన ధరకు బీదప్రజలకు అందజేయవలయుననే ఉద్దేశంతో 62—63 వ సంవత్సరంలో 27 కోట్ల 15 లక్షల రూపాయలు నష్టపరచి—అంటే తక్కువధరకు సబ్సిడీస్‌గా యిచ్చి—ఫెయిర్ ప్రైస్ షాప్స్ పెట్టించి తద్వారా దేశ వ్యాప్తంగా చేసిన సంగతి తమకందరకూ తెలుసు దానిక్రిందనే 63—64 వ సంవత్సరంలో 30 కోట్ల 91 లక్షలు వెచ్చించి బీదప్రజలకు సరసమైన ధరకు యివ్వడానికి ఫెయిర్ ప్రైయిస్ షాప్స్ క్రింద కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిన సంగతి తమకు తెలుసు లెక్కలు వున్నవి అయితే యీనాటి యీ పరిస్థితికి కారణం ఏమిటి? పాకిస్తాన్‌వారి దురంతాలవల్ల పాకిస్తాన్‌లో భారతీయులు లక్షలాదిగా కాందిశీకులుగా రావడం, బర్మా వగైరా దేశాలనుండి రావడం వారికి మనం ఆహారం సరఫరా చేయవలసిరావడం, దానికితోడు కొన్ని ప్రాంతాలలో కరువు కాటకాలు ప్రవేశించడం, అన్నపూర్ణ అయిన ఆంధ్రదేశంలో ఎక్కువగా పండినప్పటికి, ప్రక్కనే వున్న కేరళ మొదలైన రాష్ట్రాలకు ఏటా ఏడెనిమిది లక్షల టన్నులు సరఫరా చేయవలసిరావడం యీ కారణాలన్నింటివలన యీ సమస్య యీనాడు మనముందుకు వచ్చినది ఆ తర్వాత మనం ముఖ్యంగా చెప్పుకోవలసిన విషయం—మన ముఖ్యమంత్రిగారి ప్రత్యేక కృషివలన మనకు ప్రత్యేక జోన్ వచ్చినది ఇంతకుముందు కేరళనుండి ప్రైవేటు వర్తకులు అనేక మంది వచ్చి హెచ్చు ధరకు కొనుక్కొని హెచ్చుధరలకు అమ్మడంవలన ధరలు పెరగడానికి అవకాశం కలిగింది మనం ప్రత్యేక జోన్ పెట్టుకున్నతరువాత మన రాష్ట్రంలోని ఆహారపదార్థాలను ప్రభుత్వమే ఖరీదుచేసి ఆ ప్రభుత్వానికి అందజేస్తే సక్రమంగా అందడం, ధరలు విపరీతంగా పెరగడానికి అవకాశం లేకపోవడం జరుగుతుంది ఇదివరకు ప్రత్యేకం జోన్ లేకపోవడంవలన ప్రైవేటు వర్తకులు హెచ్చుధరకు కొనడం, హెచ్చుధరకు అమ్మడం, దాయడం జరుగుతూ వస్తున్నది సాధారణంగా మానవసహజమైన విషయమేమంటే—ఎప్పుడైతే కంట్రోలు అనే మాట వస్తుందో, రేషన్ అనేమాట వస్తుందో రోజుకు కుంచెడు సరిపోయేవారు నాలుగు కుంచాలు కొనుక్కొని నిలవచేసుకోవాలి? అమ్మేవారుకూడ ధర ఎక్కువ వస్తుందని దాచివేయడం జరుగుతుంది ప్రభుత్వం యీ విషయాన్ని తెలుసుకుని ప్రజలకు సక్రమంగా సరఫరా చేయాలనే ఉద్దేశంతో పార్టీతో అన్ని విషయాలు సంప్రదించి, మేము చెప్పిన విషయాలు ఎంతో సానుభూతితో విని ప్రణాళిక- బద్ధమైన మార్గములో వెళుతున్నది

తరువాత విషయం బంజరుభూములకు సంబంధించినది ఎక్కడా యివ్వడం లేదు బీదప్రజలకు నష్టం కలుగజేస్తున్నారు అని అంటున్నారు దీనినిగురించి చెప్పవలసిన దేమంటే—స్పెషల్ డ్రైవ్ రాబోయేముందు మన రాష్ట్రంలో 28 లక్షల 72 వేల 95 ఎకరాలు వున్నమాట వాస్తవమే 63 మార్చి 31 నాటికి సుమారుగా 9,72,253 ఎకరాలవరకు ప్రభుత్వం లాండ్ లెస్ పూర్‌కు యివ్వడం జరిగింది ఇంకా హెచ్చుగా వున్నప్పటికి, కొండప్రాంతాలు కావడం ప్రాజెక్టుల కొరకు, మొదలైనవాటికొరకు కొంత భూమి వుండడం జరిగింది కొంత సహకార సేద్యం చేయవలయుననే ఉద్దేశంతో ఏర్పాటు చేసినప్పటికి 7,59,907 ఎకరాలు వున్నమాట వాస్తవమే సుమారు 3 లక్షల ఎకరాలలో పట్టాలు యివ్వకపోయినా సాగుచేస్తున్నమాట వాస్తవమే ఎమర్జెన్సీ వచ్చినప్పుడు హిమాలయాలలో దేశం కొరకు ఎంతో శ్రమపడి పోరాడుతున్న సిపాయీల కుటుంబాలకొరకు యివ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొంతవరకు యివ్వలేదుగాని బీదప్రజల విషయంలో ప్రభుత్వము సానుభూతితోనే ఆలోచిస్తున్నదని మనవి చేస్తున్నాను

బంజరుభూముల విషయంలోకూడ చెప్పారు ఈ అవిశ్వాస తీర్మానం మీద మాట్లాడుతూ లూటీలు జరుగుతున్నాయి, పోలీసు చర్యలు అని చెప్పారు కాని వారి ప్రచారంవల్ల అమాయక ప్రజానీకాన్ని రెచ్చగొట్టి లూటీలు, దహనాలు చేస్తున్నారు శాంతియుత సహజీవన సిద్ధాంతంలో ప్రభుత్వం శాంతికోసం చేస్తోంది తప్ప అంతకంటే ఏమీలేదు ఈ నాడు సభావేదికమీద ప్రభుత్వానికి వ్యతిరేకంగా అపోజిషనుపార్టీలవారందరూ మాట్లాడారు. చైనాలోగాని, రష్యాలోగాని యిట్లాంటి మాటలు మాట్లాడితే వారి బుజాలమీద బుర్రలు వుండవు ఈ సంగతి అందరికీ తెలిసినదే, అటు చైనా, రష్యా సిద్ధాంతాలు-ప్రజానీకానికి యిక్కడ స్వేచ్ఛనిచ్చి ప్రభుత్వం సహనంతో పరిపాలన చేస్తున్న సంగతి అందరికీ తెలుసు అటువంటప్పుడు యీనాడు అవిశ్వాస తీర్మానం పెట్టడం సమంజసం, సముచితంకూడ కాదని మీ ద్వారా ప్రతిపక్షాలకు మనవిచేస్తున్నాను వారు దీనిని విరమించుకోవడం మంచిదని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ కె గోవిందరావు (అనకాపల్లి) —అధ్యక్షా, ఈ తీర్మానంపైన ప్రభుత్వపక్షం నుంచి మాట్లాడిన అనేకమంది సభ్యులు ఆహార సమస్యవిషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అంగీకరించడానికి బదులుగా ఆపరిస్థితికి ప్రతిపక్షాలవారే ప్రధానకారణమన్నట్టుగా మాట్లాడడం చాలా విచిత్రంగా కనబడుతోంది ఉన్నవాస్తవాన్ని గుర్తించి అర్థం చేసుకోకుండా, ప్రజల్లోవచ్చిన తీవ్రమైన బాధను తొలగించడానికి ప్రయత్నించకుండా ప్రతిపక్షాలే ఇదంతా చేస్తున్నాయంటే వారు వాస్తవాన్ని యిప్పటికీ గుర్తించలేదని మరోసారి అర్థమవుతోంది లక్ష్మణదాసుగారు, వెంగళరావుగారు అపోజిషనువారు ప్రజలను రెచ్చగొట్టుతున్నందువల్లనే యీ ఆహార సమస్య ఏర్పడుతోందన్నారు ఈ అవిశ్వాస తీర్మానంవల్ల ఆహారసమస్య పరిష్కారమవుతుందా అన్నారు మేము ఆ మాట ఎన్నడూ చెప్పలేదు అయితే యీ సమస్యరావడానికి కారణమేమిటనేది వారు అర్థం చేసుకోలేకపోతున్నారనేదే మా బాధ ఇది కేవలం ప్రతిపక్షాలు చేస్తున్న వ్యవహారంమాత్రంకాదు అధికారంలో వున్నది ప్రతిపక్షాలా

లేక ప్రభుత్వమా ? మనరాష్ట్రాన్ని పరిపాలించడానికి కావలసిన విధానాలను చేపట్టుతున్నది ప్రభుత్వమా లేక ప్రతిపక్షాలా ? ఈ సమస్య యీ వేళే ప్రారంభం అయినట్లు మాట్లాడడం కంటే వాస్తవాన్ని గుర్తిస్తే మంచిది కొన్ని సంవత్సరాలుగా ధరలు రోజురోజుకు పెరిగిపోతూ వుంటే ప్రజల్లో గగ్గోలు పెరిగిపోతూవుంటే అనేకవైపులనుంచి-ఎన్ జి వో లు, బ్యాంక్ ఎంప్లాయీస్, మధ్యతరగతి ప్రజలు, కార్మికులు, వ్యవసాయ కూలీలు అనేక మందిలో గగ్గోలు వస్తుంటే ప్రభుత్వం కదలకపోతే అనేక మార్గాలను మేము చూపినప్పటికీ ప్రభుత్వం అర్థం చేసుకోకపోతే అప్పుడు యీ తీర్మానం తేవలసి వచ్చింది కళ్లంలో ధాన్యం కొనేసి చట్టా వ్యాపారస్థులు మిల్లులలో ఒక్కొక్క వ్యాపారస్థుడు 30 వేలు 20 వేలు బస్తాలు పెట్టుకుంటున్న సంగతి మనకు తెలుసు అవి ఆంధ్రప్రాంతంలో వుంది ధాన్యం యీవిధంగా నిలవచేసి కృత్రిమంగా ధరలు పెంచేస్తున్నారు అనేకసార్లు బ్యాంకులను నేషనలైజ్ చేయమని మేము చెబుతున్నాము కనీసం బ్యాంకులు అట్టి వ్యాపారస్థులకు అప్పులివ్వకుండా చూడండి అని నిర్మాణాత్మకమైన సూచనలు ఎన్ని చెప్పినప్పటికినీ ప్రభుత్వం పెడ చెవిని పెట్టి ప్రకృతి చికిత్స అమలుచేసి—వాటంతట అవేతగ్గుతాయిలే, కొత్త పంట వస్తోంది కదా, ఎట్లాగూ తగ్గిపోతుందని తాత్సారం చేయడంవల్ల కృత్రిమ మైన ఆహారసమస్య ఏర్పడింది కాని ఇది ప్రతిపక్షాలు తెచ్చినది కాదని గుర్తించడం మంచిది ఇక్కడ ప్రభుత్వ పక్షంవారు మాట్లాడినట్లుగా వారిని యోజకవర్గాలకు వెడితే మాట్లాడరని నాకు తెలుసు విశాఖపట్టణం జిల్లాలో ఏ పట్టణాని కాపట్టణం, ఏ పల్లెకాపల్లె కరువు బాధలకు తట్టుకోలేక పోతుంటే కాంగ్రెసు లెజిస్లేటర్స్ సహితం మేము చేస్తున్నట్లుగానే టెలిగ్రాములమీద టెలిగ్రాములు వేయడం—ఇది అందరికితెలుసు ప్రభుత్వంకొన్నితప్పుడువిధానాలవలంభించడంవల్ల ధాన్యంమిల్లు ఓనర్సుకు వత్తాసుగా నిలబడి,వారివిధానాలు కొనసాగించే అవకాశం కల్పించినందు వల్ల మాత్రమే యిదిజరిగిందని గుర్తిస్తే ఆంధ్రదేశానికి మేలు కలుగుతుందని నేనను కుంటున్నాను ప్రభుత్వానికిప్పుడు పూర్తి నిస్సహాయత వచ్చింది ఈ విషయంలో ఏమి చేయాలో అర్థం కావడంలేదు అంతా ఎక్స్‌పీడియన్సీ సత్యాగ్రహమో, అల్లరో జరిగితే చేతనైతే కాల్పులు సాగించి అణుద్దామని మాకు కొన్నిచోట్ల ప్రజలలో ఆందోళన వచ్చినప్పుడు ఫెయిర్ ప్రైస్ షాపులు పెట్టకపోతే గొడవ వస్తుందని తాత్కాలికంగా కొన్ని పెడుతున్నారు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఉద్యోగస్థులు, డి ఎస్ ఒ లు, టి ఎస్ ఒ లు అక్కడ ఆఫీసులలో కూర్చుంటే గొడవ ఎక్కువ అవుతుందని ఆఫీసులలో కూర్చోకుండా అటూ యిటూ వెళ్ళి పోతున్నారు కేంద్ర ప్రభుత్వం వేసిన ఆర్డర్సు రాష్ట్రప్రభుత్వం అంగీకరించదు రాష్ట్రప్రభుత్వం పాస్‌చేసిన ఆర్డర్సు జిల్లా కలెక్టరులు అనుసరించరు. జిల్లా కలెక్టరులు చెప్పినది క్రిందవున్న ఆఫీసరులు అమలుజరుపరు విశాఖపట్టణం జిల్లా తరుగుజిల్లా ప్రక్కనవున్న తూర్పుగోదావరి జిల్లానుంచి శ్రీకాకుళం జిల్లా నుంచి యీ జిల్లాకు ధాన్యం తెచ్చుకోవడం నార్మల్ ట్రేడ్ ఛానల్‌లో జరుగుతూ వచ్చింది మా జిల్లాకు 2 లక్షల టన్నులు కావలసివుంటే ఒక లక్ష టన్నులవరకు పండిస్తున్నారు మిగతా లక్ష టన్నులు యీ రెండు జిల్లాలనుంచి తెచ్చుకు-

టున్నారు జోన్‌లోవున్న ఒక రాష్ట్రానికి ఇంకొక రాష్ట్రానికి, ఒక ప్రాంతం నుంచి ఇంకొక ప్రాంతానికి ధాన్యం వెళ్లడానికి ఏరకమైన నిర్బంధాలుకూడ లేవు అని చెప్పారు ఇక్కడ అడిగినప్పుడు బలరామిరెడ్డిగారు రెస్ట్రిక్షన్స్ ఏమీ లేవని చెబుతారు కాని, జరిగిందేమిటి? ఈనాటికికూడ తూర్పుగోదావరి జిల్లా నుంచి విశాఖపట్టణం జిల్లాకు రైస్ రావడానికి ఒక చెక్‌పోస్ట్ పెట్టి ఆటంక పరుస్తున్నారు అనేక బాధలు కలుగుతున్నాయి మా ప్రాంతంలోవున్న హోల్‌సేలర్స్ వెళ్ళి స్మగుల్ చేయాలి లేకపోతే మాకు బియ్యంలేవు లారీకి 50, 100 రూ లు చెక్‌పోస్ట్ దగ్గరవున్న అథారిటీకి యిచ్చుకొని తెచ్చుకోవడం జరుగుతోంది నేను విన్నదేమంటే తుని దగ్గరవున్న చెక్‌పోస్ట్‌లో వున్న అధికారులకు రోజుకు 4, 5 వేలు వచ్చిందని తరువాత, పర్మిట్ సిస్టం పెట్టారు యీ రెస్ట్రిక్షను ఎవరు పెట్టారు? దీనికి రాష్ట్రప్రభుత్వం కారణమా లేక తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు కారణమా? ఇది లీగలేనా? కేంద్ర ప్రభుత్వానికి వీరికి సంబంధం లేదా అని అడిగితే సమాధానం లేదు రిస్ట్రిక్షన్స్ లేవు, రెగ్యులేట్ చేస్తున్నాము అంటున్నారు విశాఖ పట్టణంలో డి ఎస్ ఒ యిచ్చిన పర్మిట్ తూర్పుగోదావరి జిల్లాలోవున్న డి ఎస్ ఒ అమలుచేయడు అథవా, ఆయనకూడ పర్మిట్ యిస్తే మిల్లోనరు దగ్గరకు వెడితే స్టాకు లేదంటాడు గట్టిగా అడిగితే ఎందుకూ పనికిరాని చెత్తబియ్యం యిస్తుంటారు ప్రజలను కంప్లీట్ హెల్ప్‌లెస్ సిట్యుయేషనుకు తీసుకురావడం జరిగిందనేది వాస్తవం గోధుమలు, మైదా, సూజీ, రవ్వ మొదలైన వాటికి wholesalers ను పెట్టారు మన రాష్ట్రంలో ఇద్దరు wholesalers ను పెట్టారు - ఒకటి విశాఖ flour mills, రెండవది East coast Food products అని మద్ది సుదర్శనంగారి కంపెనీ, తాడేపల్లిలో నుంచి, అనకాపల్లి నుంచి కొంతమంది షావుకారలు వెళ్ళారు, పర్మిట్ తీసుకుని వెడితే మాదగ్గర ఏమీలేవు అన్నారు మరొకసారి రమ్మన్నాడు మరల డబ్బు ఖర్చు చేసుకుని వెడితే అప్పుడుకూడా లేదుపొమ్మన్నారు ఆ తరువాత వస్తే పర్మిట్ lapse అయినది లాభంలేదుఅన్నారు whole salers కు వారికి వుండే బాదరాయణ సంబంధం ఏమిటో తెలియదు కాని షావుకార్లవద్ద ఎందుకు ఇంత ineffctive గా తయారవుతున్నారో తెలియదు ఆహార సమస్య విషయంలో మాత్రం సంపూర్తిగా విఫలం అయినారని స్పష్టంగా తెలిపోతోంది 1 జనవరినుంచి క్రొత్త ధాన్యం కళ్ళంలో కొంటాము అంటున్నారు కోతలు పూర్తిఅయి డిసెంబరు ఒకటినాటికి ధాన్యం రెడీగా వున్నప్పుడు డిసెంబరు 1 నుంచి కొనడానికి సిద్ధంగావుండాలి కాని ఒక నెల పోయినతరువాత ధాన్యం అంతా అమ్మకం అయినతరువాత దొంగలు పడ్డ ఆరు నెలలకు మేలుకొంటే ప్రయోజనంలేదు డిసెంబరు 1 నుంచే ధాన్యం కొనడానికి ప్రభుత్వం పూనుకుంటే తప్ప ఉపయోగం లేదని అనుకుంటున్నాను ఇక బర్మా కాందిశీకల సమస్య వుంది ఏ సమస్య తీసుకుని చూచినా ప్రభుత్వం నిస్సహాయమైన స్థితిలో వున్నదే కాని, ఆత్మవిశ్వాసంతో పరిష్కారం చేయాలనే సంకల్పంతో వున్నట్టులేదు బర్మా కాందిశీకులు 6 వేలమంది కోస్తా జిల్లాలకు వచ్చారు విశాఖపట్నంలో ship లోనికి కలెక్టరుగారు వెళ్ళి ఫోటో తీయించుకుని ఆహ్వానము చేసినట్లు చూపించారు అంతవరకు అందరూ సంతోషించాము, ఆచరణలో

వారికి కావలసినది కనీసమైన shelter, భోజనం - అవికూడా ఇవ్వలేని స్థితిలో వున్నామంటే విచారించవలసిన విషయం, సిగ్గుపడవలసిన విషయం, ఇతర దేశాల నుంచి repatriates గా వస్తూండేవారికి కనీస సౌకర్యాలుకూడా కలుగజేయలేని ప్రభుత్వంపై ఏ రకంగా విశ్వాసం పెట్టుకోవాలో ఆలోచించాలని కోరుతున్నాను ఏజెన్సీ సమస్యలు ఒకటి రెండు ఉన్నాయి శ్రీకాకుళం జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలపట్ల రెచ్చగొడుతున్నారని, భూస్వాముల భూములను ఆక్రమిస్తున్నారని అన్నారు నేను కూడా పార్వతీపురం ఏజెన్సీ ప్రాంతానికి వెళ్లాను ఎన్ని జి వో లు ఉన్నా, కొండజాతి ప్రజల భూములను వారు స్వాధీనం చేసుకుని కైంకర్యం చేస్తున్నప్పుడు ఎన్ని విధాలుగా చెప్పినా ప్రభుత్వం వినకపోతే ఎక్కడో ఒక చోట ఎదురుతిరక్క తప్పదు, ఏ చట్టం అమలు చేయలేని స్థితి వచ్చినపుడు ప్రజలు తమకు తోచిన పద్ధతులను అవలంబించవలసి వస్తుంది అటువంటి పరిస్థితి ఎందుకురావాలి? నేను స్వయంగా చూచినవి వున్నాయి కృష్ణదేవపేట ఏజెన్సీలో పాలికల పాడు అనే గ్రామంలో 28-7-64 తేదీన అక్కడవుండే ఫారెస్టు అఫిషియల్సు ప్రజలపై దండెత్తి రాత్రికి రాత్రి వారందరి కొంపలుపీకి పంటలు కోసి ఇళ్ళనుంచి తరిమిపారేసారు ఎందుకు ఈ రకమైన పద్ధతులు అమలుచేసారు? ఈ సంఘటనలు తెలిసిన వారు బాధపడుతున్నారు ఇటువంటి సంఘటనలు జరుగకుండా చేస్తే మంచిది తరువాత అసంతృప్తి వచ్చింది అనుకొని ఏమీచేయలేము కోఆపరేషన్ డిపార్టుమెంట్ అనేది కరప్షన్‌తో నిండిపోయిందని నేను క్రొత్తగా చెప్పవలసిన విషయంకాదు అనేక లోపభూయిష్టమైన పద్ధతులలో కోఆపరేటివ్ డిపార్టుమెంటు function చేస్తున్నది కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలనేవి ఉన్నాయి కొన్ని వేల మంది షేరుహోల్డర్లు తమ షేర్లను ఆ సంస్థలలో పెట్టుకున్నారు చివరకు ఇవి వ్యక్తిగత సంస్థలుగా అయిపోతున్నాయి ఇది దురదృష్టకరమైన విషయం ప్రభుత్వానికి తెలిసివుంటుందని అనుకుంటున్నాను వారి చేతులలోనికి ఈ సంస్థలు వెళ్ళడంతో వారి చిత్తంవచ్చినట్లు సాగుతోంది ఈ మధ్య తుమ్మపాల కోఆపరేటివ్ షుగర్ ఫాక్టరి జనరల్ బాడీ జరిగింది ఒక షేరుహోల్డరు లేచి తన అనుమానం తీర్చాలని సెక్రటరీకి ఇస్తే ఈ రకంగా వస్తే జాగ్రత్త, ఒళ్లువలిచేస్తాం, నీ షేరు కావలిస్తే తీసుకువెళ్లుకాని నువ్వు అడగడానికి వీలులేదు అన్నారు కార్మికుల విషయంలో వారు అమలు చేసే విధానం చూస్తే మరీ ఆశ్చర్యంగా ఉంది నీకు మూడుపళ్లు ఉండిపోయాయి కాబట్టి పనికిరావని termination notice ఇవ్వడం జరిగింది ఒకరిని బోదకాలు ఉంది కాబట్టి పనికిరావని అన్నారు పదిహేను సంవత్సరాలుగా ఉన్న బోదకాలు ఇప్పుడే అడ్డం వచ్చింది ఈ విధంగా ఉన్న కో-ఆపరేటివ్ డిపార్టుమెంటును overhaul చేయకపోతే వాటివల్ల ప్రయోజనం లేకుండా పోతుందని నమ్ముతున్నాను, వాటికి సరియైన audit పెట్టడమే కాకుండా ఒక పరిశీలక సంఘాన్ని వేసి ప్రతి ఫ్యాక్టరీని వివరంగా జాగ్రత్తగా చూడకపోతే ప్రజలసొమ్ము వృథా అయిపోతుందని మరొకసారి చెబుతూ విరమిస్తున్నాను.

श्री रामचन्द्रराव देशपाडे (नारायनखेड) —सभापतिजी। २८ तारीख से अविश्वास प्रस्ताव पर चर्चा प्रारभ हुअी। काग्रेस बेंचेस से जो भाषण हुअे उनमे यह कहा गया कि यह कोअी समस्या ही नही है और इसको एक राजकीय समस्या बनाकर खडा करदिया गया है। मेरी समझमे नही आता कि यदि खाने पीने की कोअी समस्या नही कपडे की कोअी समस्या नहीलोगो ने रहनसहन की कोअी समस्या नही है तो आखिर सरकार के सामने कौनसी समस्या समस्या कहलासकती है। मुझे याद है महात्मा गाधीजी ने यह वादा किया था कि देश मे हर एक आदमी के लिये रोटी कपडे और मकान का इन्तजाम होगा इसाफ और इलाज का इन्तेजाम होगा। पडितजी ने भी यह विशेष प्रतिज्ञा की थी और उनका यह दृढ विश्वास था लोकशाही का कोअी अर्थ ही नही यदि लोकशाही मे बहुत से इनसान भूखे मरते है। आज देश उसी राष्ट्रपिता के दिखाये हूअे मार्ग पर चलरहा है। हम पडितजी की याद को लेकर आगे बढरहे है, उनके काम को आगे बढारहे है। लेकिन आज हरजगह अन्न की कमी है। अन्न का सकट है। मै आपको हमारे सविधान से एक चीज याद दिलाना चाहता हू। सभापतिजी। हर एक को २६ जनवरी को सविधान के प्रति शपत लेनी पडती है और हमेशा हम उस शपत को दोहराते है हम सविधान के प्रति विश्वास रखेगे और सविधान के प्रति हमारा जो कर्तव्य है उसको इमानदारी के साथ पूरा करेगे और अुसके अनुसार राजकारोबार मे सहकार करेगे लेकिन सविधान मे एक मूलभूत चीज बताअी गई है। सविधान मे वादा किया गया है कि लोगो को न्यट्रीशस फुड दिया जायेगा, आप यह वादा किये है कि भारत के ४४ करोड लोगो को खाना देगे। लेकिन आज हमारे आध्र प्रदेश मे क्या होरहा है। आज हमारे पास गुतगल और मारकापूर के वाकेआत देखनेके बाद एक ही चीज की याद आती है। मै लोक सभा डिबेट्स पढरहाथा उसमे एक जगह यह लिखा गया है कि

मागी रोटी मिली जेल
देखो काग्रेस शासन का खेल

आज यहा वही हालत है। जहा कोअी रोटी मागता है तो उसको गोली मिलती है उसपर लाठी चार्ज किया जाता है। मेरी समझमें नही आता कि यदि आप इस समस्या को समस्या न कहे तो फिर आप कौनसी समस्या को समस्या कहेगें। आखिर यहा किस समस्या पर बात की जासकती है। इसपर जितना भी कहाजाये कम है। आजकल अन्न का जो सकट है उसके लिये आप को कारण बतलाते है वे समझमें आनेवाले नही है। आप इसके दो तीन कारण बतलाते है। एक कारण यह बतलाया जाता है कि होरडिग (hoarding) होरही है गल्ला जमा किया जारहा है और इस प्रकार स्टाक्स रूकने के कारण यह गडबड होरही है। यही एक मुख्य कारण बताया। काग्रेस बेंचेस से यह भी कहा जाता है कि हजारों जन सख्या जो बढती चली जारही है वह भी इस अन्न धान परिस्थिति का कारण है और इसी कारण हम इस समस्या को हल नही करपारहे है। यह भी कहा जाता है कि स्प्रालिग आफ फुड प्राइसेस के कारण रेट्स बढते चले जारहे है। इसी लिये अन्न की कठनाअी बतलाअी जाती है। लेकिन मै एक बात पूछना चाहता हू। यह जो कहाजाता है कि जन सख्या बढने के कारण हमें इस समस्या को नही हल करपारहे है तो मै पूछताहू क्या हिन्दुस्तान ही एक असा देश है जहा की जन सख्या बढी है। यदि आप इतिहास को देखे और आकडो को देखे तो

21 261

मालूम होगा इजराईल अैसा देश है जहा की जन सख्या चार साल मे दोगुनी होगई है। इसको आकडो से सिद्ध करने के लिये तैयार हू। लैकिन मुझे अधिक समय नही है इसलिए विस्तार मे जाना नही चाहता। लैकिन इजराईल की सख्या जो दोगुनी होगई है तो आप वह देखिये कि क्या होरहा है। वहा उत्पादन बढान के लिय भी सरकार पूरा पूरा प्रयत्न कररही है। लैकिन हमारे पास वैसा प्रयत्न नही किया जाता ओर यह भी एक कारण है जिसकी बिना पर हमारी आवश्यकताओ को पूरा करने मे कमी पडरही है। और यह जो होरडिग के संबन्ध मे कहा जारहा है मैं इस होरडिग ही के अर्थ को समझने से मजबूर हू। मैंने कई कट्रोल आर्डर्स को देखा एसेनशल कमोडिटीज एक्ट को देखा लैकिन कही भी शब्द होरडिग की व्याख्या नही की गई है। मैं कहूगा कि एक बात जरूर है। अनाज या धान अैसी चीज नही जो खेत से आते ही एक ही रोज मे इस्तेमाल करलीजाये। मोसम पर अनाज आने के बाद उसको एक जगह एकट्ठा करके रखा जाता है। और आहिस्ता आहिस्ता बाहर निकालाजाता है ताकि उप्योक्ताओ को मिल सके। मै एक चीज ओर कहूगा हमारे पास मिनिमम और मेगजिमम प्राइसेस रखे गये है और नाना प्रकार के कट्रोल लगाये गये है। लैकिन जनता के पास जो अनाज है उसको लेनेके लिये कोअी डाइरेक्ट एजेनसी (direct agency) फील्ड (field) मे नही है। एक जगह यह कहा गया है कि "The Government will be ready to take the stocks if offered for sale at minimum prices" मेरी समझमे नही आता कि आपने जो मेनिमम और मेगजिमम रखा है उसका रेट क्या होना चाहिये। जब माल अच्छा है तो फिर यह मिनिमम रेट क्यो हो आप उसको मेगजिमम या मेगजिमम से एक आध रुपया कम करके देसकते है। यह भी कहा गया है कि अनाज मे जो कूडा करकट है उसके लिये भी मिनिमम मे से कुछ कम करके देगे। मेरी समझमें नही आता कि यह भी कोअी रेट है। मै तो समझताहू कि सरकार के दिये जाने वाले रेट म और किसी बनये की पालिसी मे कोअी फर्क नही है। और कही भी किसी गवर्नमेट स्पोक्समेन ने स्टोरिग और होरडिग मे फर्क नही बतलाया है। गवनमेट के एक्टसमे और रेगुलेशन्स में कही भी यह नही बतलाया गया है कि कहा स्टोरिग खत्म होती है और होरडिग शुरू होजाती है। यह बात सब को मालूम है कि हारवेस्टिग सीजन मे किसान को बराबर रेट नही मिलता। वह कोशिश करता है कि उसको कुछ अधिक मुनाफा मिले और इसके लिये वह समय की प्रतिक्षा करता है। क्योकि उसको भी जिन्दा रहना है अपनी जरूरियात पूरी करना है। और इसके लिये उसके पास केवल अनाज ही का साधन होता है। हारवेस्टिंग के समय उसको अच्छा रेट भी नही मिलता और सरकार भी उसको अच्छी कीमत नही देती मिनिमम प्राइस देती है। अैसी सूरत में होरडिग व्याक होता है। यदि आप इस होरडिग व्याक को होरडिग कहे तो यह ठीक बात नही। इस प्रकार हमारी खाद्य समस्या के कारण कुछ और ही है। मेरी समझमें जो कारण आते है वे है हमारा जोनल सिस्टम बारडर मूवमेंट कट्रोल चेक और अनआथराइज्ड एक्शन्स (unauthorised actions) जो बारडर पर होरहे है। यदि इन तमाम चीजो पर विचार किया जाये तो हमारी समस्या वास्तव में क्या है। यहा मैं एक और बात भी कहूगा कि हमारे राग स्टेटिसटिक्स (wrong statistics) भी इस परिस्थिति के जिम्मेदार है। मै आपको एक छोटी सी मिसाल देता हू। एम. एल. एज.

कोअी स्टार्ड प्रश्न पूछते हैं तो वह २४ घटोमे उत्तर देने का लेबल लगकर नीचे तहसील तक चला जाता है। वहा से वही लेबल लगकर पटेल पटवारियो के पाम चला जाता है। उन लोगो को भी २४ घटो के अन्दर उत्तर भिजवाना पडता है। पटेल पटवारी या तहसीलदार या कलेक्टर जो भी होते हैं वे यह देखते हैं कि उन्हे २४ घटो मे किसी तरह मवाद भिजवाना है। वे एक जगह बैठकर इस मवाद को तैयार करदेते हैं जिसे देहात की भाषा मे "हनुमान पहानी" कहा जाता है। यानी वह रिपोर्ट जो हनुमान के मदिर के पास बैठकर तैयार करदीजाती है। ओर उसी स्टेटिसटिक्स हमारी फुड पालिसी बनती है। यह नही मालूम होता कि वास्तविकता क्या है। हमारे पास अन्न है या नही।

एक और बात यह भी कहूगा कि हमारे पास जो खाद्य समस्या निर्माण हूअी है उसका एक महत्वपूर्ण कारण राज्य सरकार और केन्द्रीय सरकार की टेक्जेशन पालिसी भी है। भूमी पर नाना प्रकार के टेकसेस लगाये गये हैं और सरकार की लेन्ड पालिसी के कारण लोगो मे एक प्रकार की अनसरटनटी या असमाधानता पैदा होगई है। लोगो मे इस बात का विस्वास नही रहा कि हमारे पास जमीन रहेगी भी या नही यदि रहेगी भी तो उसमे उत्पादन करसकेग या नही और जो उत्पादन होगा उसका उपयोग भी करसकेगे या नही। लोगो मे यह जो असमाधानता उत्पन्न होगई है वह सरकार की पालिसी का नतीजा है। इसी कारण हमारा प्रोडकशन गिरता जारहा है और यही रूट काज (root cause) है। मैं आपको दो मिनट मे यहा से कुछ भाग पढकर सुनाना चाहता हू यह बताया गया है कि

"It is obvious that agricultural and taxation policies of the Government are not calculated to infuse a farmer whose initiative and zest do not find adequate reward "

"The land policies followed at present times are at the root of the food situation and it is the policy which should be examined without any nervousness, shame or bias "

इस प्रकार से हमारी फुड पालिसी लेड पालिसी पर निर्भर है। इसी लिये मैं कहूगा कि हमे सबसे पहले अपनी लेड टेक्जेशन पालिसी को चेज करने की आवश्यकता है। बाद मे आप कट्रोल कीजिय। हमारे पास तीन प्रकार के कट्रोल है। स्टाक कट्रोल मुव्हमेंट कट्रोल और प्राइस कट्रोल। मैं केवल दो कट्रोल्स के बारे मे कुछ कहूगा क्योकि इस बारे मे दूसरे सदस्यो ने बहुत कुछ कहा है। मुव्हमेंट कट्रोल के बारे मे जहातक मैंने अध्ययन किया है मैं समझताहू कि यह जिस रेगुलेशन के तहत आता है वह है सदरन स्टेट्स रेगुलेशन आर्डर १९६४। इसके सिवा चावल और धान के सबन्ध मे कोअी और रेगुलेशन नही है। इसमे कहा गया है कि स्टेट से बाहर लेजाना हो तो यह उसपर लागू होगा। स्टेट ही में मुव्हमेंट हो तो उसपर कट्रोल नही है। लेकिन आज हम जिलहो मे देखते हैं कि हर कलेक्टर सट्रल गवर्नमेंट है। हर तहसील दारटो यस ओ डी यस ओ सट्रल गवर्नमेंट है। जिसका नतीजा हम देखरहे हैं कि एक ही स्टेट के अन्दर एक ही ताल्लुके से दूसरे ताल्लुके मे एक ग्राम से दूसरे ग्राम में अनाज लेजाना हो तो उसके लिये रुकावटे पैदा कीजाती है। मैं अपने की निर्वाचन क्षेत्र नारायनखेड की बात बतलाता हू वहा एक वीकली बाजार भरता है। वहा से लोग अपनी आवश्यकतानुसार अनाज खरीद कर घोडो और ऊटों पर लादकर ग्रामो में लेजाते हैं। अैसी सूरत में वह घोडो

और ऊटो को रोककर उनका चालान कियाजाता है। मै नही समजसका कि यह हमा फुड पालिसी कैसी है। किस रेगुलेशन के तहत अैसा किया जाता है। इसी तरहके कट्रोल कारण यदि बिलाक मारकेटिग नही होगी तो और क्या होगा। मै कहूगा कि यदि स्टेट एरिया से बाहर कोअी लेजारहा हो तो आप उसपर कट्रोल कीजिये। लैकिन जनता स्टेट अदर ही अपनी आवश्यकताओ को पूरा करने के लिये अनाज लेजाती है और यह रीजन अदर ही है तो उस मुव्हमेट मे रुकावट पैदा करके समस्याअे उतपन्न करना किसी तरह ठीक नही।

Sri P Narasa Reddy (Nirmal) —Mr Speaker, Sir, I oppose the no-confidence motion tabled by the Opposition One thing is 100 per cent sure that this motion is going to fizzle out and would be an utter failure At the very outset, all the leaders of opposition have conceded that this motion is not meant to dislodge the Government or to see that the Congress is thrown out of power but only to focus the attention of the Government to the food situation and to some other policies which they have tried vehemently to assail without any substance, of course Further, according to them, by this motion, they wanted the co operation of the Government in implementing the plans and the schemes that are envisaged I do not think the attitude of the Opposition, whatever it might be, would lead to any of the objects which they are trying to put up

Firstly, the question of food is naturally a burning issue now-a-days. The issue is whether this State Government alone, by its act or omission, is responsible for this food scarcity in the State or it is a matter of consequence and a matter that has been confronted to all the States of India or it is only prevailing in Andhra Pradesh So far as the food situation is concerned, it has been a chronic disease to independent India since the British were driven out from our motherland Since then, the Government by various methods have been trying to step up food production in the country Both the Central and State Governments have been making great endeavours and trying their level best to step up food production So, in this context, it is incorrect to state that the Government has been complascent enough or is not caring to step up food production and has been wilfully neglecting this prime necessity of feeding the mases Even the Opposition members are quite aware that so far as the food position is concerned in Andhra Pradesh right from the inception it had not been so bad as that but since Andhra Pradesh was a part of the South Zone and since the conditions prevailing in some of the neighbouring States were more grave than in other parts of India, then Andhra Pradesh had to make some sacrifice by sending food products to other States Now a propaganda has been made out that it is incorrect to state that Andhra Pradesh is a surplus State and that there has been some manipulation in the statistics to show that about 8 lakhs of tons or so have been produced in surplus Now, I would like to ask them through you, Mr Speaker, Sir, if the statistics that had been shown are incorrect, what are the correct statistics Anybody can put up for the sake of argument that the statistics are wrong or the manner in which the statistics are gathered is not correct but so far as the existing revenue

machinery is concerned that is the only viable and best method by which the statistics could be gathered

Now, so far as the reaching of targets is concerned, unlike industrial production, food production is not such an easy matter where the targets could be easily reached whatever endeavours or steps may be taken by the State Government or the people, for the simple reason that food production naturally has to depend more or less on nature and if nature does not assist the producer there would be a shortfall in food production So, there is a likelihood that in the statistics itself there might be some wrong figures So, if the statistics show that Andhra Pradesh is producing more, that itself is not a sin, and if we give some morsel of food even as a sacrifice to neighbouring States where our brother-Indians are starving, I don't think we have done anything wrong or committed any sin For that I don't think the Opposition would be good enough to focus the attention of the Government in saying that Andhra Pradesh should be a water-tight compartment in not lending food-grains saying that they can't afford to give some food grains to the neighbouring States

Now, so far as our Communist leaders are concerned, politically they have always been alleging, propagating or declaring that communism is not confined to any country or any State but that they follow international communism, that is why, they sometimes toe the line of one country and sometimes toe the line of another country because they say this is a cult which is to be prevalent all over the world and it is gradually coming up When the question of economic equality or economic self-sufficiency in our own country comes into question, then it is said that Andhra Pradesh should be a water-tight compartment and we should not try to give grains to other neighbouring States or fall in line with the Central Government in chalking out the food programme. Now, so far as politics is concerned, the learned members of the Opposition have one vision and so far as the economic sphere is concerned they have another vision which perhaps suits their own purpose Therefore, such type of propaganda has been made

Mr Speaker, Sir, so far as the food policy is concerned, by and large, the policy that has been adopted by the Central Government and which has been asked to be followed by the State Governments has been an effort to ease the situation as far as possible Regarding the fixation of prices, Mr Speaker, Sir, you are aware that in the Parliament and in all parts of the country there has been an uproar that so far as the fixed income groups are concerned they are badly hit due to the rise in the prices In that situation, therefore, the fixation of prices was very much necessary and it was also good that the Central Government had taken up this issue very boldly and had fixed the prices So far as prices are concerned, the view of some of our learned members of the Opposition has been that fixation of prices is not at all necessary Now, when the Government has taken the step that they have guaranteed the minimum price to a producer farmer, that the farmer would get this minimum price in the market, if the trader is not willing to buy that on the same rate then the Government would step into and buy that, I don't think this is a wrong

policy as some of our friends have said because although they have joined hands on this issue, for the Government to follow their remarks or suggestions seems to be diametrically opposite So, if we try to take their counsel or suggestions, I don't think we can go forward, because the communist leaders say that the Congress Party is following or toeing the line of the Swatanthra Party and the Swatantra Party leaders say that the Government is following the line of the communist party So, they have no idea in what manner they have to push through or present a thing on which they have now joined hands to attack the Government on all issues or on all matters of policy or even in their own professed principles without being diametrically opposed to each other I don't think they can come to an unholy alliance and offer suggestions to the Government when the Government has been trying its very level best to tackle the food crisis and also the high prices

Thank you

శ్రీ వి విశ్వేశ్వరరావు —అధ్యక్షా, మిత్రులు చాలమంది విశ్వాసరాహిత్య తీర్మానము విషయము మీద మాట్లాడుతూ ఊరకే ఆహార సమస్య విషయము ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడానికి పెట్ట లేగాని ఈ తీర్మానమువల్ల కాంగ్రెసు ప్రభుత్వాన్ని dislodge చేయడము సాధ్యము కాదని వారే ఒప్పుకొన్నారని చెబుతున్నారు వారందరికి ఒక్కటే చెప్పదలచుకొన్నాను. కాంగ్రెసుపార్టీ సమావేశమై whip ఇవ్వకుండా వున్నట్లయితే కాంగ్రెసు పార్టీవారు స్వేచ్ఛగా ఓటు చేయడానికి అవకాశము ఇచ్చివున్నట్లయితే పరిస్థితి ప్రభుత్వానికి అర్థమయివుండేది తీర్మానము వస్తుందని తెలియగానే కాంగ్రెసుపార్టీ సమావేశమవడము వారందరికి whip ఇచ్చి ఈ తీర్మానము మీద గట్టిగా ప్రభుత్వము తరపున నిలబడాలని చెప్పడము జరిగింది లేకపోతే ఈ తీర్మానము పరిస్థితి అర్థమయ్యేది దీనిని విశ్వాసరాహిత్య తీర్మానము అని ఎందుకు చెప్పాలి? ఆహార సమస్యపైన చర్చ అని అనవచ్చుకదా అని అన్నారు ఆహార సమస్యపైన ప్రతి సమావేశములో చర్చిస్తున్నాము జూన్, జులై సమావేశములో ఆహార పరిస్థితిపైన ఒక రోజు చర్చించాము తెనాలిలో బియ్యము లేవు తణుకులో లేవు బెజవాడలో లేవు ఏలూరులో లేవు అని చెప్పడం జరిగింది అక్కడ పెద్ద ప్రదర్శనలు జరుగుతున్నవని చౌక డిపోలు లేవు అని చెప్పినపుడు చౌక డిపోలు పట్టణాలలో పెట్టాము కేంద్ర ప్రభుత్వము నుంచి వచ్చే ఆహార పదార్థాలు సప్లై కాకపోవడమువల్ల ఈ shops లో బియ్యము అందడము లేదు ఇకముందు బియ్యము అందచేస్తాము అని చెప్పారు అప్పుడు ఇక్కడ శాసనసభ జరుగుతూవుండగా కలెక్టర్సు మీటింగ్ [illegible] సమావేశ పరిచారు ఆ సమావేశములో కిలో 60 పైసలకు retailగా అమ్మడానికి అందరూ అంగీకరించారని చెప్పారుండు ఇక్కడ శాసనసభ సమావేశము జరుగుతూవుండగానే కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు [illegible] రాష్ట్రాల [illegible] సమావేశాలు జరిగినవి Civil Supplies Commissioners సమావేశము జరి[illegible] మరి [illegible] సమావేశాలు జరిగాయి [illegible] ఫలితము ఏమిటి [illegible]

తమ హోమీ నుంచి వెనుకకు వెళ్లారని retail price 66 పైసలు అని నిర్ణయించారు 60 పైసలకు అమ్మడానికి నిర్ణయించిన బియ్యం ధర 66 పైసలకు పెంచవలసినఅవసరం ఎందుకు వచ్చింది ఈ రు 6లు మిల్లు యజమానులకు ఇవ్వవలసిన అవసరం ఎందుకు ఏర్పడినది ధర నిర్ణయించే టప్పుడు consumers ని గాని, producers ని గాని సంప్రతించారా? సంప్రతించ లేదు మిల్లు యజమానులతో చర్చ చేశారు మిల్లు యజమానులు చెప్పినదే వేదముగా తీసుకొన్నారు వారిని దృష్టిలో పెట్టుకొని ధర నిర్ణయించారు కాని అప్పుడుకూడ consumers ని గాని రైతాంగాన్ని కాని సంప్రతించలేదు ప్రభుత్వము ఎవరితరఫున వుంటున్నది consumers కి కాని, producers కి గాని సహాయము చేయాలనే ఆలోచన ప్రభుత్వమునకు వున్నదా అని అడుగుతున్నాను ఈ విధముగా రైతాంగము విషయము మాట్లాడుతున్నపుడు'' మేము రైతు ప్రతినిధులమే అని చెప్పడం జరుగుతుంది నిజమే రైతులు చాలామంది ఓటు ఇచ్చారు గెలిపించారా లేదా అంటే కాదని చెప్పనుకాని ఎవరిని సంప్రతించి ధరలు నిర్ణయించడానికి చర్యలు తీసుకొన్నారని అడుగుతున్నాను మిల్లు యజమానులను చర్చించారంటే అతిశయోక్తిలేదు ఈ విధంగా ప్రభుత్వం బ్లాక్ మార్కెట్‌కు ముద్రవేస్తే పెరగకుండా ఏమవుతుంది? ఈ నాడు బెజవాడ అనుభవం వుంది ఒకవైపు 66 పైసలన్నారు ప్రభుత్వం గోడౌన్స్ నుండే రు 67-80 నపైలకు పట్టణాలకు సప్లయి చేస్తుంటే ఇక ఇతర ప్రాంతాలకు బియ్యం ఎలా అందుతాయో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను నర్సా రెడ్డిగారు మాట్లాడుతూ కమ్యూనిస్టులు ఈ స్టేటులోనివి ఇతర రాష్ట్రాలకు వెళ్ల కూడదని ప్రశ్నిస్తున్నారు ప్రభుత్వమే ఈ రాష్ట్రంనుండి మూడు నాలుగు లక్షల టన్నుల ధాన్యం రైలుద్వారా ఎగుమతి అయినది, ఇంకా ఎన్నో లక్షలు లారీలద్వారా ఎగుమతి అయినది, ఇక మిగులు ధాన్యం లేదని ప్రకటించారు అందుచేత ఆ ప్రకటన చేయవలసివచ్చింది మన రాష్ట్రానికి సరిపడ్డ జొన్నలులేవు, కందులులేవు అవి మనకు ఇతర రాష్ట్రాలనుండి రావాలి వాటిని ఇతర రాష్ట్రాల నుండి రానీయకపోవటంవల్ల ధరలు పెరుగుతున్నవని ఒకప్రక్క చెబుతూ రెండవ వైపు మన రాష్ట్రంనుండి ఎగుమతిచేసే బియ్యం లేవని ప్రభుత్వం ప్రకటించింది అయినా ఆ ప్రకటన తరువాత ఎన్నివేల టన్నులు ఎగుమతి చేయటానికి పూను కొన్నదని ప్రశ్నిస్తున్నాను మన రాష్ట్రంలో అదనంగా వస్తువులను ఎగుమతి చేయవద్దని ఎవరూ చెప్పటంలేదు కాని ఎగుమతి చేసేటప్పుడు దానిమీద అజ్మాయిషి పెట్టుకొని ఎగుమతి చేయటానికి పూనుకొన్నామా అని మా ప్రశ్న మన రాష్ట్రంలో ఆహారధాన్యాలు పెరగటానికి మామూళ్ల సమయంలోనే ధరలు నిర్ణయించి రైతులనుండి తీసుకొండని శాసనసభలో ప్రతి సందర్భంలోనూ చెబుతూవచ్చాము కాని ప్రభుత్వం అలాచేయలేదు రైతుల చేతుల్లో నుండి మిల్లు యజమానులు స్వాధీనం చేసుకొన్న తరువాత, వ్యాపారుల చేతుల్లోకి ధాన్యం వచ్చిన తరువాతనే ప్రభుత్వం ధర నిర్ణయిస్తామని చెప్పటం జరుగుతున్నది యిప్పుడుకూడా అలాగే చేస్తున్నారు జనవరి ఒకటినుండి ధాన్యం కొంటామని ప్రభుత్వం చెబుతున్నది కాని కృష్ణా, గుంటూరు, వెస్ట్, ఈస్ట్ గోదావరి జిల్లాలలో డిసెంబరుకే పంట రైతుల చేతిలోకి రావటం, అమ్ముకోవటం కూడా జరుగుతుంది.

ప్రభుత్వానికి చెల్లించవలసిన శిస్తులు, అప్పులు కోసం వెంటనే వారు ధాన్యాన్ని అమ్ముకొంటారు కాని ఆనాటికి ధరల నిర్ణయం జరుగదు జనవరి ఒకటి నుండి ప్రభుత్వం మార్కెటుకువచ్చి ధాన్యం కొంటుందంటే అది మిల్లు యజమానులు, భూస్వాములు అంతకుముందేకొని నిల్వయుంచుకొన్న ధాన్యం కొంటుందన్న మాట దానివల్ల మిల్లు యజమానులకు, భూస్వాములకే లాభంకాని రైతుకు ఏమీ లాభం లేదు ప్రతిపక్షం సరైన సూచనలు చేయటంలేదు అని చెబుతారు కాని మేము ప్రతీసారీ కూడా కళ్లంలోనే ధర నిర్ణయించి రైతునుండి ప్రభుత్వం కొంటే ధరలు కంట్రోలు చేయటానికి రైతుకు సరైన ధర రావటానికి వీలుంటుందని చెబుతున్నా దానిని ప్రభుత్వం ఖాతరు చేయటంలేదు ప్రభుత్వం కన్స్యూమర్ సొసైటీలద్వారా, కోపరేటివ్ సొసైటీలద్వారా ధరలను అదుపులో పెడతామని చెప్పింది అవి సరిగా పనిచేస్తున్నవా అని అడుగుతున్నాను అనేకచోట్ల సొసైటీలు పెట్టారు కాని వాటివల్ల ఏమైనా ఫలితం వస్తున్నదేమో ప్రభుత్వం పరిశీలిస్తున్నదా అని అడుగుతున్నాను అది మేము పెట్టాము, ధరలు తగ్గిస్తాము అని ఉపన్యాసాలు చెప్పటానికి పనికివస్తుంది కాని ఆ సొసైటీలు ప్రజల అవసరాలు తీర్చటం లేదని చెబుతున్నాను

ఆంధ్ర విశ్వవిద్యాలయవ్యవహారం గురించి అనేకసార్లు చెప్పాము నిన్న వెంకటేశ్వర్లుగారు చెప్పారు అక్కడ పరిపాలనా నిర్వహణలో లోటువుందని ఒక ఐ ఎ ఎస్ ఆఫీసరును పంపారు ఆయన వ్రాసింది ప్రభుత్వం గమనించిందా అని అడుగుతున్నాను ఆంధ్రాయూనివర్సిటి వైస్‌చాన్సలర్ తన ఇష్టం వచ్చినట్లు మనవడికి, మనుమరాలి మొగుడికి ఉద్యోగాలు ఇవ్వటానికి రూల్స్ ఏ విధంగా తారుమారు చేసినది ఆయన వ్రాశాడు వాటిమీద ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి? ఎన్‌క్వయిరీ కమిటీవేసి విచారణ చేయిస్తామని చెప్పారు ఆ విషయం ఏమైనది? రూల్స్‌కు విరుద్ధంగా వుందనే కారణంతో ఎంక్వయిరి కమిటి ఉపసంహరించారు రిజిష్ట్రారుగారు వ్రాసిన దానిని విచారించారా? శాసనసభ్యులు ప్రజలు కూడా వ్రాయటం జరిగింది నిన్న గాక మొన్న పత్రికలో వైస్ ఛాన్సలర్ సెలవు పెడుతున్నారు గోపాలరెడ్డిగారు వస్తున్నారు అని వార్త వచ్చింది కాని వారు నేను సెలవు పెట్టటంలేదని చెప్పారని కూడా ఒక వార్త వచ్చింది మనవడికి, మనుమరాలి మొగుడికి ఉద్యోగాలు ఇవ్వటానికి వైస్ ఛాన్సలర్ చేసిన ప్రయత్నాన్ని కప్పిపుచ్చటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా లేక, బయటపెడుతుందా? లేక అది ఎటానమస్ బాడి, మేము ఏమీ చేయలేమని అంటారా? ఎటానమస్ అన్నా దానికి పరిమితులు వున్నాయి శాసన సభ చేసే చట్టానికి లోబడి వుండాలి

[illegible]రు విషయం బెజవాడ అగ్ని ప్రమాదాల విషయంలో [illegible]ల పై [illegible] కేసులు పెట్టారు పొద్దున వెంగళరావుగారు మాట్లాడుతూ [illegible] పెట్టేటప్పుడు చూసేవారుంటారా సాక్ష్యం చెబుతారా? అన్నారు. ప్రభుత్వం ఎన్నో లతలు కూర్చుచేసి ఎంతో మంది మీద కేసులు పెట్టింది చివరకు కేసుల ఫలితం, సాక్ష్యాల ఫలితం ఏమిటి? ఒక్కసారి ఆ కేసులను తెప్పించుకొని చూసే

(The bell was rung)

శ్రీ వీరభద్రరావు — అధ్యక్షా, మన ఆంధ్రదేశంలో ఈ నాడు ఏర్పడిన ఆహార దుస్థితి గురించి, అధిక ధరల గురించి మిగిలిన శాఖలలో వున్న అన్యాయాన్ని గురించి అసంతృప్తితో ప్రతిపక్షంవారు అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చి ప్రతిపాదించటం జరిగింది అందుకు కేవలం ఈర్ష్యతో, అసూయతో చూడటం భావ్యంకాదు ప్రభుత్వంలో వున్న లోపాలను చక్కదిద్దుకోటానికి, ముఖాముఖి యథార్థ విషయాలను బైటపెట్టటం తప్పని భావించటం అన్యాయమని మనవిచేస్తున్నాను ప్రభుత్వంలో వున్న లోపాలను ప్రభుత్వ దృష్టికి తీసుకు రావటానికి ప్రతిపక్షాలు కలసి ఒక పర్యాయం అవిశ్వాస తీర్మానాన్ని ఇచ్చి, ఆ చర్చల సందర్భంలో అన్ని విషయాలను సమగ్రంగా చర్చిస్తే ప్రభుత్వానికి ఎవిధంగా మేలు కలుగుతుందో ప్రభుత్వాధినేతలకు తెలుసు అందుచేత ప్రభుత్వమూ, ప్రభుత్వపక్ష సభ్యులు ప్రతిపక్షం మీద కారాలూ మిరియాలు నూరటం న్యాయం కాదు గ్రామాలలో చౌక డిపోలు తెరిపించటం గురించి ప్రభుత్వం ఇంతవరకు ఏవిధమైన చర్య తీసికోలేదు మన భారతప్రధాని రాష్ట్రాలలోని ముఖ్యమంత్రులందరకూ ఉత్తరాలు వ్రాస్తూ ప్రతి గ్రామంలోనూ పంచాయతీ బోర్డులద్వారా చౌక డిపోలు పెట్టించి గ్రామాలలోని బీద ప్రజానీకానికి చౌక రేటుకు బియ్యం సప్లయి చేయించాలని ఆదేశించారు పట్టణాలలోనే చౌక డిపోల ద్వారా సరిగా బియ్యం సప్లయి చేయలేని పరిస్థితులలో వున్నప్పుడు ఇక పల్లెటూర్లకు ఏవిధంగా పెట్టుకోగలరు అనే సందేహంతో ఇండస్ట్రియల్ లేబర్ పల్లెటూర్లలోని చౌక డిపోల ప్రసక్తి ఎత్తుకోలేదు ఎక్కడైతే ఉన్నారో అసలు అక్కడే చౌక డిపోలు పెడతాము కానిమిగతాచోట్ల పెట్టడంలేదని మాజిల్లాకలెక్టరుగారు చెప్పారు గ్రామాలలోని వ్యవసాయ కూలీలకు, ఇతర పేద ప్రజలకుకూడ చౌక డిపోలద్వారా సప్లయి చేయించవలసి ఉంది పట్టణ ప్రాంతాలలోని కార్మికులు ఆందోళన చేస్తారని అక్కడే చౌక డిపోలు పెట్టడం పల్లెలలో పెట్టకపోవడం మంచిదికాదు

తూర్పుగోదావరి, విశాఖపట్టణం, ఆదిలాబాద్ జిల్లాలలో కొన్ని ప్రాంతాలు ఏజన్సీ ఆక్టు క్రింద డిక్లరేషన్ పొందకుండా ఉన్న ప్రాంతాలున్నాయి వీటిని గురించి నేను శాసనసభలో అనేక పర్యాయములు అడిగి ఉన్నాను సెంట్రల్ గవర్నమెంటుకు పంపించామని చెబుతూ వచ్చారు ఏజన్సీ ఆక్టు క్రింద డిక్లేర్ చేయనందువలన అక్కడ ఉన్నటువంటి భూములను ప్లెయిన్సులోనుంచి వెళ్ళిన వడ్డీ వ్యాపారస్థులు, రైతులు అతిచౌకగా ఎకరానికి 40, 30, రూపాయలకు కొనుక్కొని, దొంగ రిజిస్ట్రేషనులు కూడ చేయించుకొని ఆ భూములను స్వాధీనం చేసుకున్నారు అక్కడ డెవలప్‌మెంటు వర్క్సు జరగడం లేదు పంచాయతీ సమితులను అడిగితే కన్‌ట్రిబ్యూషన్ డబ్బు చెల్లిస్తే చేస్తామని లేకపోతే చేయలేమని చెబుతున్నారు స్వతంత్రం వచ్చి 18 సంవత్సరాలు అయినప్పటికూడ ఆ ఏజన్సీ గ్రామాలలో ఉండే ప్రజల గురించి ఇంతవరకు పట్టించుకోకపోవడం చా అన్యాయమనే మనవిచేస్తున్నాను అధిక ఆహారోత్పత్తి కావాలి ఆహా సమస్య మన పంటపై ఆధారపడి ఉండాలి, ఇతర దేశాలపై ఆధారపడకూడదని అందుకోసం కోట్లకొలది రూపాయలు వెచ్చిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నది. ప్రభుత్వం రైతులవద్దనుంచి ధాన్యం కొనదలచినప్పుడు రైతులకు రసాయనిక

ఎరువులు కార్డు పద్ధతిమీద సప్లయి చేయించాలి ఈ సంవత్సరం రసాయనిక ఎరువులు ఎక్కువగా దొరుకుతున్నాయని చెప్పి కార్డు సిస్టమ్ మీద రైతులకు కంట్రోల్ ధరలకు సొసైటీలద్వారా ఎరువులు కొనుక్కునే అవకాశం తీసేశారు అందువల్ల రైతులకు సరియైన ధరలకు ఎరువులు దొరకడంలేదు అందుచేత కార్డు సిస్టమ్‌ను ప్రవేశపెట్టి రైతులు సొసైటీలద్వారా ఎరువులు కొనుక్కునే అవకాశం కలుగజేయాలని మనవిచేస్తున్నాను తరువాత నాన్ డెల్టా టాంక్సు మీద ఉన్న వాచ్‌మెన్‌ను తీసివేయాలని పి డబ్ల్యు శాఖవారు చర్య తీసుకోబోతున్నారు ఈ వాచర్సు రైతులకు నీరు చెరువులనుంచి సరిగా డిస్ట్రిబ్యూట్ చేయడానికి ప్రయత్నం చేస్తారు ఆ విధంగా వారు చేయకపోతే రైతాంగం వచ్చేనీటిని ఎదలిపెట్టుకోవడమో, తగాదాలు పడడమో జరుగుతుంది ఆ విధంగా జరిగితే అధికాహారోత్పత్తికి చాల దెబ్బ తగులుతుంది కాబట్టి నాన్‌డెల్టా టాంక్సుపై గల వాచ్‌మెన్‌ను రిమూవ్ చేయకూడదని మనవిచేస్తున్నాను అందుకు జి ఓ పాస్ చేయాలని మనవి చేస్తున్నాను తూర్పు గోదావరి జిల్లాలో ఒక పంచాయితీ బోర్డు ఉంది ఆ పంచాయితీ బోర్డులో 4 గ్రామాలు కలిసి ఉన్నాయి ఆ 4 గ్రామాలలో కిర్లంపూడి పెద్ద గ్రామం ఈ కిర్లంపూడి గ్రామంలోనే పంచాయతీబోర్డు ఆఫీస్ ఉంది అక్కడ పొట్టి శ్రీరాములు పార్కు అని 1957 వ సంవత్సరంలో పంచాయితీబోర్డువారు తీర్మానం పాస్ చేసి ఆ పార్కు నిమిత్తమే కొంత స్థలాన్ని కేటాయించారు ఆ స్థలానికి చుట్టూ ప్రహరీగోడ కట్టి, పొట్టి శ్రీరాములు పార్కుఅని పేరు కంప్లీట్‌గా తీసేసి ప్రస్తుతం సహకారశాఖ మంత్రిగా ఉన్నవారి పేరు పెట్టాలనే సంకల్పంతో ఉన్నట్లు ప్రజలలో వదంతులు బాగా వ్యాపించిపోయి ఉన్నాయి ఇటువంటి పనులు చేయడం ఏ పరిస్థితులలోకూడ మంచిది కాదని సహకార మంత్రిగారికి స్పీకర్ గారు, ముఖ్యమంత్రిగారు తెలియపరచి ఇటువంటి లోపాలు జరుగకుండా, పొరపాట్లు జరుగకుండా, ప్రజలలో అశాంతిని రెచ్చగొట్టకుండా ఉండేట్లు శాసించవలసినదిగా వారిని హెచ్చరించమని మనవిచేస్తున్నాను

5-15 P M The House then adjourned till Half past Eight of the clock on Tuesday, the 1st December, 1964